UNIVERSAL LIBRARY
OU_204620
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

శ్రీశంకరాచార్యకృత

'శివానందలహరి,'

సవ్యాఖ్యానాంధ్రటీకాతాత్పర్యము.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారిచే

ప్రకటితము.

1937

All Rights Reserved.

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
at the 'Vavilla' Press,
Madras.—1937.

శ్రీరస్తు.

శివానందలహరీశ్లోకానాం

అకారాదిసూచీపత్రికా.

శ్లోకసంఖ్యా.		పుటసంఖ్యా.	శ్లోకసంఖ్యా.		పుటసంఖ్యా.
61	అంకోలం	101	23	కరోమి	39
95	అతిమృదులౌ	146	1	కలాభ్యాం	5
68	అమితముదమృతం	111	75	కల్యాణినం	120
70	అరహసి	114	52	కారుణ్యామృత	86
87	అశనం	137	34	కింబ్రూమః	55
13	అసారే	23	66	క్రీడార్థం	109
53	ఆకాశేన	89	9	గభీరే	18
46	ఆకీర్ణే	74	2	గళంతీ	7
55	ఆద్యాయామిత	92	42	గాంభీర్యం	68
91	ఆద్యావిద్యా	142	12	గుహాయాం	22
49	ఆనందామృత	80	6	ఘటోవా	14
62	ఆనందాశ్రుభి	102	45	ఛందశ్శాఖి	73
37	ఆమ్నాయాంబుధి	60	69	జడతా	112
71	ఆరూఢభక్తి	115	83	జననమృతి	131
74	ఆశాపాశ	119	85	జలధి	134
99	ఇదంతే	152	32	జ్వాలోగ్రః	52
15	ఉపేక్షా	26	3	త్రయీవేద్యం	9
58	ఏకోవారిజ	97	29	త్వత్పాదాంబుజం	48
80	ఏష్యత్యేష	127	18	త్వమేకో	30
81	కంచిత్కాలం	128	19	దురాశా	32
26	కదావాత్వాం	43	92	దూరీకృతాని	143
24	కదావాకైలాసే	40	39	ధర్మో మే	63
44	కరలగ్నమృగః	71	40	ధీయంత్రేణ	65
27	కరస్థే	45	21	ధృతిస్తంభాధారాం	35

శ్లోకసంఖ్య.		పుటసంఖ్య.
96	ధైర్యాంకుశేన	147
72	ధ్యానాంజనేన	116
89	నతిభిః	140
10	నరత్వం దేవత్వం	19
31	నాలంవాపర	51
33	నాలంవాసకృదేవ	54
79	నిత్యంయోగిమనః	126
57	నిత్యంస్వోదర	95
56	నిత్యాయ	94
43	నిత్యానంద	78
41	పాపోత్పాత	67
86	పూజాద్రవ్య	136
97	ప్రచరత్యభితః	148
14	ప్రభుస్త్వం	25
22	ప్రలోభాద్యైః	37
38	ప్రాక్పుణ్యాచల	62
17	ఫలాద్వా	29
67	బహువిధ	110
82	బాణత్వం	130
77	బుద్ధిస్థిరా	123
36	భక్తోభక్తి	58
76	భక్తిర్మహేశ	122
73	భూదారతా	118
51	భృంగీచ్ఛా	84
7	మనస్తే	15
43	మాగచ్ఛః	70

శ్లోకసంఖ్య.		పుటసంఖ్య.
63	మార్గావర్తిత	104
8	యథాబుద్ధిః	17
88	యదాకృతాంభోనిధి	139
35	యోగక్షేమ	57
60	రోధస్తోయ	99
64	వక్షస్తాడనమంతక	106
65	వక్షస్తాడనశంకయా	107
90	వచసాచరితం	141
11	వటుర్వా	21
30	వస్త్రోద్ధూత	49
16	విరించిః	27
47	శంబుధ్యాన	76
84	శివతవ	133
20	సదామోహః	33
78	సదుపచార	124
50	సంధ్యారంభ	81
54	సంధ్యాఘర్మ	91
4	సహస్రం	11
98	సర్వాలంకార	149
28	సారూప్యం	46
94	సారసనా	145
93	సోమకళాధర	144
25	స్తవైర్బ్రహ్మ	42
100	స్తోత్రేణాలం	154
5	స్మృతౌశాస్త్రే	12
59	హంసఃపద్మవనం.	98

శ్రీరస్తు.

శ్రీశంకరభగవత్పాదప్రణీత

శివానందలహరి

సవ్యాఖ్యానాంధ్రటీకా తాత్పర్యము.

పూజ్యులును దయాసముద్రులును నగు శ్రీశంకరులు పరమేశ్వరనమస్కారమువలన సమస్తపురుషార్థములు చేకూరనగుట యెఱింగి సంసారసాగరము నుండి తాము తరించుటకును ఇతరులను దరింపఁజేయుటకునుంగాఁ బరమేశ్వరస్తోత్రము చేయ నారంభించుచు నిర్విఘ్నముగా గ్రంథము పూర్తియగుటకై పార్వతీ పరమేశ్వర నమస్కార రూపమగు మంగళ మాచరించుచున్నారు:—

కలాభ్యాం చూడాలంకృతశశికలాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటితఫలాభ్యాం భవతు మే,
శివాభ్యామస్తోకత్రిభువనశివాభ్యాం హృది పున
ర్భవాభ్యామానందస్ఫురదనుభవాభ్యాం నతిరియమ్. 1

టీ. కలాభ్యాం = మహావిద్యాస్వరూపులును, చూ...భ్యాం—చూడాలంకృత = శిఖలచే నలంకరింపఁబడిన, శశికలాభ్యాం = చంద్రరేఖలుగలవారును, ని...భ్యాం - నిజతపః = (ఒకరికొకరు) తమతమ నిరాహారాది వ్రతములయొక్క, ఫలాభ్యాం = ఫలమైనవారును, భక్తేషు = భక్తులయందు, ప్ర...భ్యాం - ప్రకటిత = చూపఁబడిన, ఫలాభ్యాం = కర్మఫలములు గల

వారును, అ...భ్యాం - అస్తోక = కొలఁదిలేని, త్రిభువన = ముల్లోకముల యొక్క, శివాభ్యాం = శుభములు గలవారును, హృది = మనస్సునందు (ధ్యానించునప్పుడు), పునర్భవాభ్యాం = (అప్పటికప్పుడు) మరల మరలఁ దోఁచుచుండువారును, ఆ...భ్యాం - ఆనంద = పరమానందముతోఁగూడ, స్ఫురత్ = తోఁచుచుండెడు, అనుభవాభ్యాం = స్వరూపసాక్షాత్కారము గలవారును నగు, శివాభ్యాం = ఉమామహేశ్వరుల కొఱకు, ఇయం = ఈ, మే = నాయొక్క, నతిః = నమస్కారము భవతు = అగుఁగాక.

తా. తమలోఁ దాము చేసిన యుగ్రతపస్సుచేత నొకరికొకరు ఫలముగా నర్ధనారీశ్వరమూర్తులై యెల్లలోకములకు శుభదాయకులై కర్మఫల ప్రదాయకులై భక్తులు ధ్యానముచేయుచట్ల నిమిష నిమిషమునను వారలహృదయములయం దావిర్భవించుచు ముముక్షువుల కానందసాక్షాత్కారముల నొసఁగుచు సమస్త విద్యాస్వరూపులయి యున్న యా గౌరీశంకరులకు నమస్కారము.

⊸ వ్యాఖ్యానప్రారంభః ⊸

అవతరణికా:—

చిత్రం వటతరోర్మూలే వృద్ధాశ్శిష్యా గురుర్యువా,
గురోస్తు మౌనం వ్యాఖ్యానం శిష్యాస్తుచ్ఛిన్నసంశయాః.

అథ తత్రభవాన్ పరమ కారుణికః శ్రీశంకరాచార్యః పరమేశ్వర ప్రణతిమహిమ్నా సకలార్థసిద్ధిమధిగత్య స్వయం భవం తర్తుమన్యాంశ్చ తారయితుం పరమేశ్వరం స్తోతుమారభమాణః, అవిఘ్నేన గ్రంథపరిసమాప్తయే శివయోర్నమనరూపం మంగళమాచరతి:—

వ్యా. మే మమ ఇయ మసౌ నతిః ప్రణామః శివాభ్యాం శివాచ శివశ్చ శివౌ తాభ్యాం పుమాంస్త్రియేత్యేకశేషః. పార్వతీపరమేశ్వరాభ్యాం భవతు అస్తు. నమస్కార్యగుణాన్ ప్రకటయితుమాహ:—కలాభ్యామితి.

కలాభ్యాం శ్రుతి ప్రసిద్ధ సకల విద్యాస్వరూపాభ్యాం చూడాలంకృతశశి కలాభ్యాం చూడాభ్యాం శిఖాభ్యాం అలంకృతే మండితే శశికళే చంద్రకళే యయో స్తాభ్యాం శశికళాతిశాయి చూడావిశిష్టాభ్యామిత్యర్థః. నిజతపఃఫలాభ్యాం నిజే ఆత్మీయే యే తపసీయే నిరాహారాదితదేకనిష్ఠాద్యుగ్రవ్రతౌ తయోః ఫలాభ్యాం ఫలభూతాభ్యాం పరస్పరతపః ఫలభూతాభ్యా మిత్యర్థః. భక్తేషు స్వభక్తేషు ప్రకటితఫలాభ్యాం ప్రకటితే ప్రకాశితే ఫలే ధర్మాది ఫలదానే యాభ్యాం తాభ్యాం పరహస్త ప్రకటితసర్వఫలదానాభ్యా మితి యావత్. అస్తోక త్రిభువన శివాభ్యాం అస్తోకమనల్పం త్రిభువనస్య త్రయాణాం భువనానాం సమాహారస్త్రిభువనం తస్య శివం భద్రం యాభ్యాం తాభ్యాం అనల్ప త్రిభువనభద్రహేతుభ్యామిత్యర్థః. హృది మనసి పునర్భవాభ్యాం పౌనఃపున్యేన ప్రతిధ్యానం జాయమానాభ్యాం యదాయదా ధ్యాయతి తదాతదా నవనవోన్మేషణేనోత్పద్యత ఇతి యావత్. సద్యోజాతం ప్రపద్యామీతిశ్రుతేః. ఆనంద స్ఫురదనుభవాభ్యాం ఆనందేన సాకం స్ఫురన్ అనుభవః స్వరూపబోధః యయోస్తాభ్యాం ఏతైః కలాభ్యామిత్యాది విశేషణై ర్నమస్కార్యవస్తునో వైశిష్ట్యం ప్రతిపాద్యతే.

శివానందము తనచిత్తము నెడబాయకుండ వేడుకొనుచున్నారు:—

గళంతీ శంభో త్వచ్చరితసరితః కిల్బిషరజో
దళంతీ ధీకుల్యాసరణిషు పతంతీ విజయతామ్,
దిశంతీ సంసారభ్రమణపరితాపోపశమనం
వసంతీ మచ్చేతోహ్రదభువి శివానందలహరీ. 2

టీ. హేశంభో = సుఖమునకుఁ గారణమైనవాఁడా! త్వ...తః - త్వత్ =నీయొక్క, చరిత = చరిత్రమనియెడు, సరితః = నదినుండి, గళంతీ = స్రవించి పాఱుచున్నదియు, కి...జః - కిల్బిష = పాపములనియెడు, రజః = ధూళిని, దళంతీ = ఖండించు (అణఁచివేయు) చున్నదియు, ధీ...షు - ధీ=

బుద్ధులనియెడు, కుల్యా = పిల్లకాలువలయొక్క, సరణిషు = స్రోతవలయందు, పతంతీ = ప్రసరించుచున్నదియు, సం...వం-సంసారభ్రమణ = జననమరణ రూపమైన సంసారచక్రమందు తిరుగుటచేఁ గలిగిన, పరితాప = అత్యంత సంతాపములయొక్క, ఉపశమనం=ఉపశాంతిని, దిశంతీ = ఇచ్చుచున్నదియు, మ...వి - మత్ = నాయొక్క, చేతః = చిత్తమనియెడు, హ్రదభువి=మడుఁగునందు, వసంతీ = నిలచియుండునదియునగు, శివానందలహరీ = పార్వతీ పరమేశ్వరుల వలనఁగలిగిన యానందప్రవాహము, విజయతాం = సర్వోత్కర్షముగా నుండుఁ గాక.

తా. ఓశంకరా! భక్తపరిపాలనాది రూపములగు నీచరిత్రములు మహానదులు. వానినుండి స్రవించి పాఱుచు పాపములనియెడుదుమ్ముల నణఁచుచున్న యీశివానందలహరి బుద్ధియను పిల్లకాలువగుండ వచ్చి సంసారసంతాపము శాంతిపఱుచుచు నాహృదయమను పెద్ద చెఱువులోఁ బడినది. ఇది యిఁక నెన్నఁడును పీడకుండ స్థిరముగా నుండున ట్లనుగ్రహింపుము.

అవ. ఏవం మంగళం నిర్వర్త్య స్వచేతసిశివానందస్థైర్యంప్రార్థయతే:—

వ్యా. గళంతీతి. హేశంభో సుఖకారణ త్వచ్చరితసరితః తవ తే చరితమేవ భక్తపరిపాలనాది చరిత్రమేవ సరిత్ వాహినీ తస్యాస్సకాశాత్ గళంతీ స్రవంతీ కిల్బిషరజః కిల్బిషం పాపమేవ రజః ధూళిః తద్దళంతీ ఛిందంతీ ధీకుల్యాసరణిషు ధియః బుద్ధయ ఏవ కుల్యాః కృత్రిమసరితః తాసాం సరణిషు పదవీషు పతంతీ గచ్ఛంతీ సంసారభ్రమణపరితాపోపశమనం సంసారే సంసృత్యాం భ్రమణేన భ్రాంత్యా యః పరితాపః అతిదుఃఖం తస్యోపశమనం శాంతిం దిశంతీ ప్రయచ్ఛంతీ మచ్చేతోహ్రదభువి మమ మే చేతః చిత్తమేవ హ్రదః అగాధ జలప్రదేశః తస్య భూః భూమిః తస్యాం వసంతీ తిష్ఠంతీ శివానందలహరీ శివాభ్యాం శ్రుతచరితాభ్యాం జనితః య ఆనందః దుఃఖరాహిత్య రూపః తస్య లహరీ ప్రవాహః విజయతాం సర్వోత్కర్షేణ వర్తతాం సర్వాభ్యః లహరీభ్యః ఉత్కర్షేణ వర్తతామితి భావః.

శివానందనిలయము శివభజనచేయనిదే కలుగదుగనుక శివభజన మావశ్యకమని సూచించుచున్నారు:—

త్రయీవేద్యం హృద్యం త్రిపురహరమాద్యం త్రిణయనం
జటాభారోదారం చలదురగహారం మృగధరమ్,
మహాదేవం దేవం మయి సదయభావం పశుపతిం
చిదాలంబం సాంబం శివమతివిడంబం హృది భజే. 3

టీ. త్ర...ద్యం - త్రయీ = ఋగ్వేద యజుర్వేద సామవేదములు మూఁటి చేతను, వేద్యం = తెలిసికొనఁ దగినవాఁడును, హృద్యం = హృదయ కమలమున వ్యక్తమగువాఁడును, త్రిపురహరం = స్థూలసూక్ష్మ కారణ శరీరములు మూఁటిని నశింపఁజేయువాఁడును, ఆద్యం = సృష్టికంతకు మొదటన యున్నవాఁడును, త్రిణయనం = మూఁడు కన్నులవాఁడును, జటాభారోదారం = జటాజూటముచేత గంభీరమైనవాఁడును, చ...నం - చలత్ = కదలుచున్న, ఉరగ = పాములనియెడు, హారం = పేరులు గలవాఁడును, మృగధరం = లేడిని దాల్చినవాఁడును, మహాదేవం = గొప్పదేవుఁడును (స్వప్రకాశరూపుఁడు), దేవం = ఆనందస్వరూపుఁడును, మయి = నాయందు, సదయభావం = దయతోఁగూడిన యభిప్రాయము గలవాఁడును, పశుపతిం = బ్రహ్మాది లోకపాలకుఁడును, చిదాలంబం = స్వరూపజ్ఞానమునకు సాధనమైన వాఁడును, అతివిడంబం = సమయానుసరణము గలవాఁడును, సాంబం = పార్వతీ సమేతుండును నగు, శివం = పరమేశ్వరుని, హృది = మనస్సున భజే = సేవింతును.

తా. ఏ మహాదేవుఁడు ఋగ్వేద యజుర్వేదసామవేదములు మూఁటి యందుఁ దెలియఁబడునో, ఏ మహాదేవుండు హృదయకమలమునందు స్ఫురించునో, ఏమహాదేవుఁడు స్థూలసూక్ష్మ కారణ దేహములు మూఁటిని నిర్మూలముచేయునో, ఏ మహాదేవుండు ప్రపంచమునంతయుం సృజించుచు సృష్టికిఁ

బూర్వమందును గలఁడో, ఏ మహాదేవుండు మూఁడుకన్నులును, జటాజూటమును, సర్పహారమును, హస్తమున లేడియుం గలిగి గంభీరమూర్తియై యొప్పునో, యే మహాదేవుఁడు మేర లేని స్వప్రకాశము పరమానందమును స్వస్వరూపముగా వెలుఁగొందునో, ఏ మహాదేవుండు స్వరూప సాక్షాత్కారమునకుఁ బరమసాధనమో, ఏ మహాదేవుండు బ్రహ్మాది నిఖిలలోకములకుఁ బరిపాలకుఁడై లోకానుకరణముతోఁగూడి వర్తించునో, అట్టి పార్వతీ సమేతుండగు పరమశివుని నాహృదయమందు బుద్ధిప్రేరకునిగా భావించెదను.

అవ. శివానందస్య శివభజనమూలత్వా త్తద్భజన మావశ్యక మితి స్వయం భజతే:—

వ్యా. త్రయీవేద్యమితి. అహం త్రయీవేద్యం త్రయ్యా వేదత్రయేణ వేద్యం జ్ఞేయం హృద్యం హృదయాభివ్యక్తం త్రిపురహరం స్థూలాది శరీరత్రయహరం ఆద్యం ఆదౌ భవం సృష్టేః పూర్వమపి స్థిత మిత్యర్థః. త్రిణయనం త్రిలోచనం జటాభారోదారం జటాజూటేన ఉదారం గంభీరం చలదురగహారం ఉరసా గచ్ఛంతీ త్యురగాః సర్పాః చలంతః స్పందమానాః ఉరగాఏవ హారః భూషణం యస్య తం మృగధరం ధరతీతి ధరః మృగస్య ధరః మృగధరః తం హరిణధర మిత్యర్థః. మహాదేవం దీవ్యతీతి దేవః మహాంశ్చాసౌ దేవశ్చ మహాదేవః తం అపరిచ్ఛిన్న స్వప్రకాశరూపమిత్యర్థః. దేవం దీవ్యతేః ప్రమోదార్థత్వాచ్చ ఆనందరూపం మయి మయి విషయే సదయభావం భావనావిశిష్ట మిత్యర్థః. పశుపతిం బ్రహ్మాదిలోకానాం పతిం పాలకం పాశ విమోచన మిత్యర్థః. చిదాలంబం చిదః స్వరూపజ్ఞానస్య ఆలంబం సాధనం సాంబ ముమాసహితం అతివిడంబం ప్రాప్తలోకానుకరణం శివం ఈశ్వరం హృది మనసి భజే భావయే ధీప్రేరకత్వేన ధ్యాయామీత్యర్థః.

దేవత లందఱిలోను శివుఁ డుత్తమోత్తముఁ డని తలంచి నీపాదారవిందభజన మనుగ్రహింపుమని యాతని నే వేఁడుకొనుచున్నారు:—

సహస్రం వర్తంతే జగతి విబుధాః క్షుద్రఫలదా
న మన్యే స్వప్నే వా తదనుసరణం తత్కృతఫలమ్,
హరిబ్రహ్మాదీనామపి నికటభాజామసులభం
చిరం యాచే శంభో శివ తవ పదాంభోజభజనమ్. 4

టీ. జగతి = లోకమునందు, క్షుద్రఫలదాః = తుచ్ఛమైన ఫలముల నొసఁగునట్టి, విబుధాః = (ఇతర) దేవతలు, సహస్రం = వేలకొలఁది, వర్తంతే = ఉన్నారు. (అహం = నేను), స్వప్నేవా = కలలోనైనను, తదనుసరణం = ఆదేవతలను భజించుటగానీ, తత్కృతఫలం = ఆదేవతలు కలుగఁజేయు ఫలమునుగానీ, న మన్యే = తలఁచను (కోరను) - శంభో, శివ = సుఖకారణుఁడవును, మంగళస్వరూపుఁడవునగు శంకరా ! నికటభాజాం = సన్నిధిని చేరియున్న, హరిబ్రహ్మాదీనామపి = విష్ణుమూర్తి, బ్రహ్మదేవుఁడు మొదలగువారలకు సైతము, అసులభం = దుర్లభమైన, తవ = నీయొక్క, పదాంభోజభజనం = పాదపద్మసేవను, చిరం = ఎల్లవేళలను, యాచే = యాచించుచున్నాను.

తా. ఏదో కొంచెము ఫలమిచ్చెడు దేవత లెందఱో కలరు. వారిసేవ, వారిఫలములు నాకు కావలయునను నపేక్ష స్వప్నమందైనను లేదు. వద్దు. ఓ ఈశ్వరా ! ఎల్లప్పుడును సన్నిధానవర్తులైన బ్రహ్మాదులకుఁ గూడ దొరకని మీపాదసేవయే దయచేయుఁడు. మిమ్ము పదేపదే వేఁడుకొనుచున్నాను.

అవ. సర్వదేవతాపేక్షయా శివోత్కర్ష మభిప్రేత్య తత్పాదారవిందభజనం తమేవ యాచతే:—

వ్యా. సహస్రమితి. జగతి భువనే క్షుద్రఫలదాః తుచ్ఛఫలప్రదాతారః స్వల్పఫలదానాదేవ హేతోః సహస్రం సహస్రసంఖ్యాకాః విబుధాః దేవతాః వర్తంతే సంతి అహం స్వప్నే వా వాశబ్దోఽప్యర్థకః స్వప్నేఽపి కిముత జాగ్రదవస్థాయామితి భావః. తదనుసరణం తేషాం భజనం తత్కృత

ఫలం త్వైత ర్ద త్తఫలంచ న మన్యే నాభ్యుపగచ్ఛామి కింతు నికటభాజాం నికటం సన్నిధిం భజంతే సేవంత ఇతి నికటభాజః తేషాం హరిబ్రహ్మాదీనామపి హరిశ్చ బ్రహ్మా చ హరిబ్రహ్మాణౌ తావేవాదీ యేషాం తే తేషామపీత్యర్థః. కర్తరి షష్ఠీ. అసులభం దుర్లభం హేశంభో తవ తే పదాంభోజ భజనం పాదారవిందసేవాం చిరం బాహుకాలికం యాచే అభ్యర్థయే.

ఓరిపిచ్చివాఁడా ! ఈదేవతలతో నీకేల ? వీ రెన్నఁడో ఫలమిచ్చెద రఁట. అదియును కన్నులకుఁ గానరాదు. ఇంతకన్న నొకరాజు నాశ్రయించ రాదు? ప్రత్యక్షముగా వెంటనే ఫలమిచ్చును. అది మెఱుఁగు గదా అను నభి ప్రాయమును మనమునం దుంచుకొని యిట్లు చెప్పుచున్నారు:—

స్మృతౌ శాస్త్రే వైద్యే శకునకవితాగానఫణితౌ
పురాణే మంత్రే వా స్తుతినటనహాస్యేష్వచతురః,
కథం రాజ్ఞాం ప్రీతిర్భవతి మయి కోఽహం పశుపతే
పశుం మాం సర్వజ్ఞ ప్రథిత కృపయా పాలయ విభో.

టీ. స్మృతౌ = మనుస్మృతి మొదలగు స్మృతులయందుఁగానీ, శాస్త్రే = తర్క—వ్యాకరణాది శాస్త్రములయందుఁగానీ, వైద్యే = వైద్యమునందుఁ గానీ, శ...తౌ - శకున = శకునములు చెప్పుటయందుఁగానీ, కవితా = కవి త్వముజెప్పి మెప్పించుటయందుఁగానీ, గానఫణితౌ = సంగీతము పాడి రంజింపఁజేయుటయందుఁగానీ, పురాణే = పురాణములు చెప్పుటయందుఁ గానీ, మంత్రే వా = మంత్రశాస్త్రమందుఁగానీ, స్తు ... షు - స్తుతి = స్తోత్రములుచేసి యుప్పొంగించుటయందుఁగానీ, నటన = నాట్యము సల్పి మోహింపఁ జేయుటయందుఁగానీ, హాస్యేషు = హాస్యములు చెప్పి నవ్వించుటయందుఁగానీ, అచతురః = నేర్పులేనివాఁడను, మయి = (ఇట్టి) నాయందు, రాజ్ఞాం = రాజులకు, ప్రీతిః = ప్రేమ, కథం = ఎట్లు ? భవతి = కలుగును. (ఒకవేళ నిందేదైన నేర్చినను నేర్తునుగాక వారి

ప్రేమవలని లాభంబులమీఁద నా కిచ్ఛయుఁ లేదు). (అతః = కనుక), ప్రథిత =వేదప్రసిద్ధుఁడవును, సర్వజ్ఞ = సమస్తము తెలిసినవాఁడవును నగు, హే పశుపతే = ఓయి సర్వేశ్వరా! కోఽహం = నే నెవ్వఁడనో యెఱుంగని, పశుం = పశుప్రాయుఁడనైన, మాం = నన్ను, కృపయా = దయతో, పాలయ = రక్షించుమా.

తా. సర్వజ్ఞుండవైన ఓయీశ్వరా! శాస్త్రపాండిత్యములేదు. వైద్యము చేతగాదు. కవిత్వము చెప్ప నేరను. సంగీతము పాడరాదు. పురాణము చదువలేను. మంత్రములెఱుఁగను. ఆటపాటలయందు నేర్పులేదు. మెఱమెచ్చుల మాటలు మున్నగునవేవియుఁ జెప్పఁజాల నింక రాజులకు నామీఁద నెట్లు దయవచ్చును? వచ్చియు వారిచ్చు ఫలములు నాకేల? వలదు వలదు. వేదవేద్యా! మహానుభావా! నన్ను నేనే యెఱుఁగని పశువను. నీవు పశుపతివి గదా దయచేసి నీవే నన్ను రక్షింపుము.

అవ. పరోక్షకాలాంతరభావి ఫలదాతృదేవతానుసరణాత్ప్రత్యక్షాశు ఫలదాతృరాజాద్యనుసరణం వరమితి తేనైవ ఫలం సాధ్యమిత్యత ఆహ:—

వ్యా. స్మృతావితి. స్మృతౌ మన్వాదిస్మృతౌ శాస్త్రే తర్కవ్యాకరణాదౌ వైద్యే భిషక్ఛాస్త్రే శకున కవితా గానఫణితౌ శకునం ప్రయాణాది కాలే కాక గరుడ .జంబుకాది సవ్యాపసవ్యగమనవిధినిషేధ శాస్త్రం కవితా కవేర్భావః కవితా ఛందోరూపేణ గద్య పద్య రూపేణచ యథోచితార్థాభిలాషక శబ్దగుంభనం గానం సంగీతం తేషాం ఫణితిః సభాయాం వాచావిష్కరణం తస్యాం పురాణే శైవవైష్ణవాత్మక గ్రంథ విశేషే మంత్రే మంత్రశాస్త్రే వేతి వికల్పార్థే, స్తుతి నటన హాస్యేషు స్తుతిః స్తోత్రం నటనం నాట్యం హాస్యం పరేషాం హాసనానుకూల వ్యాపారః. తే ష్వహ మచతురః అసమర్థః నిపాతనాత్సాధుః. తస్మాత్ రాజ్ఞాం నృపతీనాం మయి ప్రీతిః ప్రేమా కథం కేన ప్రకారేణ భవతి స్యాత్ తత్ప్రీతిజన్యం ఫలం చానీప్సితం అతః హే పశుపతే హేసర్వజ్ఞ హే ప్రథిత శ్రుతిప్రఖ్యాపిత హేవిభో సర్వవ్యాపక.

పశుం పశుప్రాయం కోఽహ మిత్యజానానం మాం కృపయా కరుణయా పాలయ రక్ష.

ఇట్లు దేవుని వేడుకొని తనబుద్ధిని గుఱించి నీయలవాటు చొప్పున సామాన్యమైన శాస్త్రములమీఁదికే పఱుగులెత్తెద వది దురభ్యాసము సుమా! ఇఁక మానుము. శివభజనము చేయుము అని మెల్లఁగా నందుఁ జొప్పించు చున్నారు:—

ఘటో వా మృత్పిండోఽప్యణురపి చ ధూమోఽగ్నిరచలః
పటో వా తంతుర్వా పరిహరతి కిం ఘోరశమనమ్,
వృథా కంఠక్షోభం వహసి తరసా తర్కవచసా
పదాంభోజం శంభోర్భజ పరమసౌఖ్యం వ్రజ సుధీః. 6

టీ. సుధీః=ఓ మంచిబుద్ధీ, ఘటో వా=కుండగానీ, మృత్పిండోఽపి= మట్టిముద్దగానీ, అణురపి=పరమాణువుగానీ, ధూమః=పొగగానీ, అగ్నిః=నిప్పుగానీ, అచలః=పర్వతముగానీ, పటో వా=వస్త్రముగానీ, తంతుర్వా=దారముగానీ, ఘోరశమనం = భయంకరుఁడైనయముని, పరిహరతి కిం = పోఁగొట్టునా యేమి ? తర్కవచసా=(పైఁజెప్పిన) తర్కశాస్త్రమందలి మాటలచేత, వృథా = వ్యర్థముగా, కంఠక్షోభం = కంఠమున కాయాసమును, వహసి = కలిగించుకొనుచున్నావు. (అది మాని), శంభోః = శివునియొక్క, పదాంభోజం = పాదపద్మమును, భజ = సేవించుము. తరసా = శీఘ్రముగా, పరమసౌఖ్యం = మోక్షసామ్రాజ్యమును, వ్రజ=పొందుము.

తా. కుండలు చేయుటకు మట్టి సాధనము, దానికి పరమాణువులు కారణము. కొండమీఁద పొగ కనఁబడుచున్నది గాన నిప్పక్కడనుండును. బట్టలు దారములవలన జనించును. ఈ తర్కశాస్త్రవాక్యములలో నొక్కటియు మృత్యువున కడ్డపడునదిగాదు. ఇవి విడిచేసి వర్ణించి కంఠక్షోభ మేల కలిగించు కొనియెదవు? వద్దు. శివభజన జేసి మోక్షము బొందుము.

అవ. ఏవం సంప్రార్థ్య దురభ్యాసబలేన సామాన్యశాస్త్రే ధావమానాం బుద్ధిం నివార్య శివభజనం కుర్విత్యనునయతి:—

వ్యా. సుధీః హేశోభనబుద్ధే ఘటోవా కలశోవా మృత్పిండః మృద్వికారోఽపి అణుః పరమాణురపి ధూమః స్పష్టార్థః అగ్నిః వహ్నిః అచలః పర్వతః పటోవా వస్త్రంవా తంతుర్వా సూత్రంవా ఏతే న్యాయశాస్త్రవ్యవహ్రియమాణాః శ్శబ్దాః ఘోరశమనం ఘోరః కర్కశశ్చాసౌ శమనః యమశ్చ, 'శమనో యమరాడ్యమ'ఇత్యమరః. తం పరిహరతి కిం దూరీకరోతి కింవేతి సర్వత్ర వికల్పార్థః. తర్కవచసా న్యాయవాక్యేన వృథా వ్యర్థం కంఠక్షోభం గళశ్రమం త్వం వహసి ప్రాప్నోషి శంభోః శం సుఖం భవత్యస్మాదితి శంభుః తస్య పదాంభోజం అంఘ్రికమలం భజ సేవస్వ తరసా ఝుడితి పరమసౌఖ్యం మోక్షసామ్రాజ్యం వ్రజ లభస్వ.

ఇట్లు బుద్ధిని శివభక్తియందుఁ జొన్పి మనస్సు మొదలగు నింద్రియములకుఁ గూడ నితరవిషయాసక్తి లేకుండ పరమశివ కైంకర్యాసక్తి గలుగునట్లు ప్రార్థించుచున్నారు:—

మనస్తే పాదాబ్జే నివసతు వచస్స్తోత్రఫణితౌ
కరశ్చాభ్యర్చాయాం శ్రుతిరపి కథాకర్ణనవిధౌ,
తవ ధ్యానే బుద్ధిర్నయనయుగళం మూర్తివిభవే
పరగ్రంథాన్కైర్వా పరమశివ జానే పరమతః. 7

టీ. హేపరమశివ = ఓపరమేశ్వరా, మనః = మనస్సు, తే = నీయొక్క, పాదాబ్జే = పాదపద్మమందును, వచః = వాక్కు (వాగింద్రియము), స్తోత్రఫణితౌ = స్తోత్రపాఠములను చదువుటయందును, కరః = చేతులు (హస్తేంద్రియము), అభ్యర్చాయాంచ = పూజయందును, శ్రుతిః= చెవులు (శ్రవణేంద్రియము), కథాకర్ణనవిధౌ=చరిత్రలు వినుటయందును, బుద్ధిః = బుద్ధి, (నిశ్చయాత్మకమైన అంతఃకరణవృత్తి), తవ = నీయొక్క, ధ్యానే = ధ్యానమందును, నయనయుగళం = కన్నుదోయి, మూర్తివిభవే=

నీదివ్యమంగళ విగ్రహముయొక్క చక్కదనమందును, నివసతు=స్థిరపడియుండుగాక! అతఃపరం = ఇంకమీఁద, కైర్వా = ఏయింద్రియముల చేత, పర గ్రంథాః = నీకైంకర్యమునకు వ్యతిరిక్తములైన గ్రంథములను, జానే = తెలిసికొందును.

తా. మనస్సు, వాక్కు, హస్తము, శ్రవణము, బుద్ధి, నేత్రము అను నింద్రియము లాఱును సర్వకాల సర్వావస్థలయందును నీకైంకర్యము నందే మగ్నములై యుండఁగా గ్రంథాంతరప్రసక్తి కలుగదు. కావున అట్లు అనుగ్రహింపుమని భావము.

అవ. ఏవం బుద్ధిమనునీయ మన ఆదీనాం కరణానాం పరమశివకైంకర్య పరతాం తత్కైంకర్యా ద్బహిరంగభూత గ్రంథావలోకనాపహ్నవేన ప్రార్థయతే:—

వ్యా. మనస్తే ఇతి. హేపరమశివ తే తవపాదాబ్జే చరణాంభోజే మనః చిత్తం నివసతు. వచః వాగింద్రియం స్తోత్రఫణితౌ స్తూయతే అనేనేతి స్తోత్రం తావక గ్రంథః ఫణితౌ తదుచ్చారణే నివసతు చిరం తిష్ఠతు వాగింద్రియంశివ స్తోత్రాభిలాషీ భవత్విత్యభిప్రాయః. కరః హస్తేంద్రియం అభ్యర్చాయాం త్వత్పూజావిధానే నివసతు హస్తేంద్రియం త్వదభ్యర్చనపరం భవత్విత్యభిప్రాయః, చకారేణానుక్తమపి శివగుణగణ లేఖనం సముచ్చీయతే. శ్రుతిః శ్రోత్రేంద్రియం కథాకర్ణనవిధౌ శ్రవణ విధానే నివసతు శ్రోత్రేంద్రియం తవ చరిత్రశ్రవణే వ్యాపృయతామితి భావః. బుద్ధిః నిశ్చయాత్మకాంతఃకరణ వృత్తిః ధ్యానే త్వద్విషయక ప్రత్యయావృత్తౌ నివసతు త్వామేవ సదా ధ్యాయత్వితి భావః. నయనయుగళమ్ నేత్రేంద్రియయుగ్మం ఏకస్యాపీంద్రియస్య యుగళత్వాభిధానం గోళకద్వయాభిప్రాయం మూర్తివిభవే తను శోభాతిశయే నివసతు దివ్యమంగళవిగ్రహాలోకనం పశ్యత్విత్యభిప్రాయః. ఉక్త రీత్యా షట్సు కరణేషు వ్యాపృయమాణేషు అతఃపరం ఇత ఉత్తరకాలం కైర్వాకరణైః, వాశబ్దః ప్రశ్నే పరగ్రంథాః ఉక్తార్థాద్బహిరంగభూతాః

గ్రంథాన్ జానే జ్ఞాస్యామి, వర్తమానసామీప్య ఇతి భవిష్యదర్థే లట్, ఉక్త కరణజాతం సదా త్వదాదేశకరణం భవత్వితి స్పష్టార్థః.

నన్ను భజించుటచేతనే సర్వాభీష్టములు సిద్ధించునెడల కొందఱిత రుల నేల సేవింతు రను ప్రశ్నయం దిట్లు చెప్పుచున్నారు:—

యథా బుద్ధిశ్శుక్తౌ రజతమితి కాచాశ్మని మణి
ర్జలే పైష్టే క్షీరం భవతి మృగతృష్ణాసు సలిలమ్,
తథా దేవభ్రాంత్యా భజతి భవదన్యం జడజనో
మహాదేవేశం త్వాం మనసి చ న మత్వా పశుపతే. 8

టీ. మహాదేవ = ఓదేవదేవుఁడా! పశుపతే = సకల భూతాధిపతీ! జడజనః = మూఢుఁడు, ఈశం=సర్వనియంతవగు, త్వాం = నిన్ను, మనసి = హృదయమందు, న మత్వా = తలఁచక (ఎఱుఁగక), శుక్తౌ = ముత్యపుఁ జిప్పయందు, రజతమితి = వెండియనియు, కాచాశ్మని = గాజుతాయి యందు, మణిః = మాణిక్యమనియు, పైష్టే = పిండిగలిపిన, జలే = నీటి యందు, క్షీరం = పాలనియు, మృగతృష్ణాసు = ఎండమావులయందు, సలిలం = జలమనియు, బుద్ధిః = మిథ్యాబుద్ధి, యథా = ఎట్లు, భవతి = కలుగుచు న్నదో, తథా = అట్లు, భవదన్యమ్ = నీకంటె యితరుఁడైనట్టివానిని, దేవ భ్రాన్త్యా=దేవుఁడను భ్రాంతిచేత, భజతి = సేవించుచున్నాఁడు.

తా. ముత్యపుఁజిప్పలను వెండియనియు గాజుతాలను మణులనియు పిండినీళ్లను పాలనియు ఎండమావులను నీళ్లనియు భ్రమించునట్లుగా నిన్ను దెలియ నేరనిమనుజుఁడు ఇతరుని దేవునిగా భ్రమించి సేవించుచున్నాఁడు.

అవ. మద్భజనేనైవ సర్వాభీప్సితసిద్ధౌ కేచన మదన్యం కుతో భజంతీ త్యత ఆహ:—

వ్యా. యథా బుద్ధిరితి. హే మహాదేవ అపరిచ్ఛిన్నస్వప్రకాశరూప హేపశుపతే సకలభూతాధిపతే జడజనః త్వత్స్వరూప మజానానో జనః

ఈశం సర్వనియంతారం త్వాం భవంతం మనసి హృదయే న మత్వా మనసా అనవబుధ్యేత్యర్థః. వేదే నానవబుధ్యేతి చార్థః. భవదన్యం త్వదన్యం తథా త్వత్ప్రకారయా దేవ ఇతి భ్రాంత్యా భజతి సేవతే అధిష్ఠానాజ్ఞానస్యాధ్యాసే హేతుత్వాదితి భావః. కింప్రకారా భ్రాంతిరిత్యత ఆహ.—శుక్తౌ మాక్తికోత్పత్త్యాధారభూతే సాముద్రిక వస్తువిశేషే యథా యత్ప్రకారా రజతమితి దుర్వర్ణమితి బుద్ధిః జ్ఞానం భవతి కాచాశ్మని రత్నాభాసే మణివత్ప్రకాశమాన క్షుద్రశిలాయామిత్యర్థః. మణిరితి మాణిక్యమితి బుద్ధిః పైష్టే పిష్టవికారే జలే ఉదకే క్షీరమితి దుగ్ధమితి బుద్ధిః మృగతృష్ణాసు మరుమరీచికాసు సలిలమితి జలమితి బుద్ధిః యథా యత్ప్రకారా తత్ప్రకారయా భ్రాంత్యేత్యన్వయః.

ఏయుపాయముచేనైనను ఈశ్వరప్రసాదము సంపాదింప వలయు నని చెప్పియున్నది. అందు సులభోపాయమెద్దియో చెప్పుచున్నారు:—

గభీరే కాసారే విశతి విజనే ఘోరవిపినే
విశాలే శైలే చ భ్రమతి కుసుమార్థం జడమతిః,
సమర్ప్యైకం చేతస్సరసిజముమానాథ భవతే
సుఖేనావస్థాతుం జన ఇహ న జానాతి కిమహో! 9

టీ. జనః = మనుష్యుఁడు, జడమతిః = తెలివి తక్కువవాఁడై, కుసుమార్థం = పుష్పములకొఱకుఁగా, గభీరే = లోఁతైన, కాసారే = చెఱువునందు, విశతి = దిగుచున్నాఁడు. విజనే = జనులులేని, ఘోరవిపినే = భయంకరారణ్యమందును, విశాలే = విస్తీర్ణమైన, శైలేచ = పర్వతమందును, భ్రమతి = తిరుగులాడుచున్నాఁడు. హే ఉమానాథ = ఓ పార్వతీపతీ! ఏకం = ఒక్క, చేతస్సరసిజం = మనస్సనియెడు పద్మమును, భవతే = నీకొఱకు, సమర్ప్య = సమర్పించి, ఇహ=ఇచ్చట, సుఖేన = సుఖముగా, అవస్థాతుం = స్థిరుఁడైయుండుటకు, న జానాతి = ఎఱుఁగఁడు. కిమహో = ఏమియాశ్చర్యము !

తా. అహహా ! మానవు లెంత వెఱ్ఱులు ! పుష్పములకొఱకుఁ దామటవులలోను కొండలలోను దిరుగులాడుచు లోఁతైనచెఱువులలో నీదులాడుచుం జిక్కులు వడుచున్నారు. తమతమ మనస్సను పద్మమును పరమేశ్వరుని పాదారవిందములయం దర్పించినయెడల నెంత సుకరముగానుండును ?

అవ. యేనకేనాప్యుపాయేన భవత్ప్రసాదస్సంపాదనీయ ఇత్యుక్తం తత్ర సులభః ఉపాయః క ఇతి తత్రాహ:—

వ్యా. గభీరే ఇతి. గభీరే అగాధే కాసారే సరసి విజనే జనరహితే ఘోరవిపినే ఘోరే వ్యాఘ్రాదిభిర్భయంకరే విపినే అరణ్యే విశాలే విస్తీర్ణే శైలే పర్వతేచ, జడమతిః అసులభోపాయజ్ఞః కుసుమార్థం కుసుమం పుష్పం అర్థం ప్రయోజనం యస్మి న్కర్మణి తద్యథా భవతి తథా భ్రమతి సంచరతి హే ఉమానాథ పార్వతీపతే ఏవం సంబోధనం సశక్తికం మహాదేవముపాసనీయం ద్యోతయతి ఏకం ఏకత్వ సంఖ్యాకం చేతస్సరసిజం చేత ఏవ సరసిజం పద్మం వన్యపుష్పవద్బహుత్వాశ్రయసంపాదనక్లేశో నభవతీతి భావః. భవతే తుభ్యం సమర్ప్య ప్రదాయ జనః ఇహ ఏకత్ర అవస్థాతుం నిశ్చలో భవితుం న జానాతి న బుధ్యతి కిమహో కిమేతదాశ్చర్యకరమిత్యర్థః. దుఃఖకరాల్పఫలకబహుదేశభ్రమణాపేక్షయా సుఖకరబహుఫలకైకదేశావస్థానాజ్ఞానమాశ్చర్యం జనయతీతి భావః.

ప్రారబ్ధకర్మవశముచేత నేమేమిజన్మము వచ్చినను రానిమ్ముకాని అన్నిజన్మములయందును నీపాదారవింద స్మరణము మాత్రము కలుగున ట్లనుగ్రహింపుము. అట్లయినఁ గదా చిత్తమును భవదాయత్తముఁ జేయఁగలుగుదును. అని ప్రార్థించుచున్నారు:—

నరత్వం దేవత్వం నగవనమృగత్వం మశకతా
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాదిజననమ్,
సదా త్వత్పాదాబ్జస్మరణపరమానందలహరీ
విహారాసక్తం చేద్ధృదయమిహ కిం తేన వపుషా? 10

టీ. నరత్వం = మనుష్యుఁడుగాఁ గానీ, దేవత్వం = దేవుఁడుగాఁ గానీ, న...త్వం - నగ = పర్వతముగాఁ గానీ, వన = అడవిగాఁ గానీ, మృగత్వం = మృగముగాఁ గానీ, మశకతా = దోమగాఁ గానీ, పశుత్వం = పశువుగాఁ గానీ, కీటత్వం = పురుగుగాఁ గానీ, విహఙ్గత్వాది = పక్షులు మొదలగునవిగాఁ గానీ, జననం = పుట్టుక, భవతు = అగుఁగాక. హృదయం = మనస్సు, ఇహ = ఈపైజన్మములయందు, సదా = ఎల్లప్పుడు, త్వ...క్తం - త్వత్ = నీయొక్క, పాదాబ్జ = పాదపద్మములయొక్క, స్మరణ = స్మరించుట యనియెడు, పరమానంద = మహానందముయొక్క, లహరీ = ప్రవాహమండలి, విహార = విహరించుటకు, ఆసక్తం ఆసక్తిగలిగినది, భవతి చేత్ = అగునేని, తేన = ఆ, వపుషా = శరీరముచేత, కిం = ఏమి భంగము ?

తా. మనస్సు పరమేశ్వరస్మరణము గలదై శివానందలహరియం దోలలాడుచున్నచో నేజన్మ మెత్తినను కొదువ లేదని తాత్పర్యము.

అ. ప్రారబ్ధవశేన తరతమభావాపన్నాని బహూని జన్మాని భవిష్యంతి తత్ర చేతస్సమర్పణం కథం ఘటిష్యత ఇత్యాశంక్య తత్రాపి తత్పాదాబ్జ స్మరణం ప్రార్థయతే:—

వ్యా. నరత్వమితి. విహఙ్గత్వాదిజననం ప్రారబ్ధకర్మ భవతు అస్తు నరత్వం నరభావః. దేవత్వాదీనాం పదానామప్యేవమేవార్థః. హృదయం మమ చిత్తమిహ నరాదిభావేషు సదా సర్వదా త్వత్పాదాబ్జస్మరణపరమానందలహరీ విహారాసక్తం త్వత్పాదాబ్జస్మరణమేవ పరమానందః జన్యజనకయోరభేద వివక్షయా స్మరణస్యానందత్వరూపణం తస్యలహరీ ఆనందస్ఫూర్తి సాంతత్యం తత్రవిహారః ప్రవేశః తస్మిన్నాసక్తం భవతు ఏవం చేత్తేన వపుషా కిం కిమపి న విహన్యేత ఇతి భావః.

ఇట్లేజన్మమెత్తినను విఘాతము లేదని చెప్పి చిత్త మీశ్వరాయత్తము గాక వర్ణాశ్రమాది ధర్మము లెన్ని చేసినను నిష్ఫల మని చెప్పుచున్నారు:—

వటుర్వా గేహీ వా యతిరపి జటీ వా తదితరో
నరో వా యః కశ్చిద్భవతు భవ కిం తేన భవతి,
యదీయం హృత్పద్మం యది భవదధీనం పశుపతే
తదీయ స్త్వం శంభో భవసి భవభారం చ వహసి. 11

టీ. నరః = మానవుఁడు, వటుర్వా = బ్రహ్మచారియైనను, గేహీవా = గృహస్థైనను, యతిరపి = సన్న్యాసియైనను, జటీవా = జటాధారియైనను, తదితరః, యః, కశ్చిత్ = మఱియింకనెట్టివాఁడైనను, భవతు = కానిమ్ము, తేన = అందుచేత, హేభవ = ఓయీశ్వరా ! కిం భవతి=ఏమియగును? (ఏమియుం గార్యము లేదు) పశుపతే = సకలభూతనాయకా ! యదీయం=ఎవనిసంబంధమైన, హృత్పద్మం = హృదయకమలము, భవదధీనంయది = నీ యధీనమయినదిగానుండునో, తదీయః = వానిసంబంధుఁడవుగా, త్వం = నీవు, భవసి = అగుదువు. హేశంభో = ఓ శంకరా ! భవభారంచ = వానిసంసారభారమును, వహసి = (నీవే) భరింతువు.

తా. ఏయేవర్ణములయందున్నను ఏయాశ్రమమందున్నను ఎన్నెన్ని జడలు పెంచుకొన్నను ఎంతవాఁడైనను సరే ఈశ్వరభక్తిలేనిదే లాభ మిసుమంతయు లేదు. హృదయపద్మమునందు నిన్ను ధ్యానించుచు మనస్సు నీయందర్పించి భజించువానికి సంబంధివై వానిభారమంతయుం నీపై వేసికొని కాపాడుదువు. ఈశ్వరాయత్తచిత్తుం డగువాఁడు చతుర్విధపురుషార్థములను బొంది జననమరణప్రవాహమునుండి తొలఁగి పోవునని తాత్పర్యము.

అవ. ఉచ్చనీచజన్మభిస్స్వేష్టావిఘాతముక్త్వా హృదయస్య శివాధీనతామంతరేణ తత్తదాశ్రమధర్మం ప్రాప్యాపి ఫలాభావమాహ:—

వ్యా. వటుర్వేతి. వటుర్వా బ్రహ్మచారీవా గేహీవా గృహస్థోవా యతిరపి సన్న్యాసీవా జటీవా జటాధారీవా తదితరః తదన్యః యః కశ్చిద్వా నరః మర్త్యః భవతు భూయాత్ తేన కారణేన హేభవ శంభో కిం కీదృశం కార్యం భవతి న కిమపీత్యర్థః. హేపశుపతే సకలభూతాధినాయక యదీ

యం యత్సంబంధి హృత్పద్మం హృదయకమలం భవదధీనం యది త్వత్స్వాధీనం చేత్ తదీయః తత్సంబంధీ త్వం భవాన్ భవసి అసి హేశంభో త్వం భవభారం చ సంసారభారం చ వహసి ధారయసి బ్రహ్మచర్యాద్యాశ్రమ చతుష్టయేఽపి జనః త్వయ్యర్పితమనాశ్చేత్తత్ఫలం లభతే నోచేన్నేత్యర్థః. యః పుమాన్ చిత్తం త్వదధీనం కరోతి. తస్య చతుర్వర్గఫలం కరతలామలకమితి చ భవభారమిత్యనేన జననమరణప్రవాహరాహిత్యం భవతీతి చ మంతవ్యమ్.

ఇట్లు వర్ణాశ్రమాదులకన్న శివభక్తి యుత్తమంబని చెప్పి పర్వత గుహాదులయందలి నివాసముకన్నను శివభక్తియే మేలని చెప్పుచున్నారు:—

గుహాయాం గేహే వా బహిరపి వనే వాద్రిశిఖరే
జలే వా వహ్నౌ వా వసతు వసతేః కిం వద ఫలమ్,
సదా యస్యైవాంతఃకరణమపి శంభో తవ పదే
స్థితం చేద్యోగోఽసౌ స చ పరమయోగీ స చ సుఖీ.

టీ. గుహాయాం = కొండగుహయందో, గేహేవా=స్వగృహమందో, బహిరపి = బయట నెచ్చటనో, వనేవా = అడవియందో, అద్రిశిఖరే = పర్వతశిఖరమందో, జలేవా = నీటియందో, వహ్నౌవా = పంచాగ్నిమధ్యమందో, వసతు = నివసించుఁగాక. హేశంభో = సుఖకరుండవగు నోయీశ్వరుఁడా! వసతేః = అట్లు నివసించినమాత్రమున, కిం ఫలం=ఏమిఫలమో, వద = చెప్పుము (ఏమియు ఫలము లేదనుట). యస్య =అట్టివానియొక్క, అంతఃకరణమపి = మనస్సుగూడ, సదా = ఎల్లప్పుడును, తవ = నీయొక్క, పదేఏవ = పాదమందే, స్థితంచేత్ =నిలచియున్నచో, అసౌ = ఇట్లు నిలుచుటయే, యోగః = శివయోగము, సచ = అట్టివాఁడే, పరమయోగీ=నిర్వికల్పసమాధి గల పరమయోగియు, సచ=వాఁడే, సుఖీ = పరమానందము గలవాఁడు నగును.

తా. పర్వతగుహలు అరణ్యములు మున్నగువానియందు నివాసము చేసినంతమాత్రమున ఫలమేమియు లేదు. అంతఃకరణముఁగూడ నీశ్వరధ్యాన

మందుఁ జొన్పి తదేకనిష్ఠాగరిష్ఠుఁ డైయున్నచో శివయోగి యై పరమానందముఁ బొందును.

అవ. ఏవ మాశ్రమచతుష్టయశివభక్త్యోశ్శివభక్తేరేవ వైశిష్ట్యముక్త్వా శైలగుహాగ్నిజలవాసాదిభ్యః శివపదారవిందార్పితనిర్మలాంతఃకరణస్య వైశిష్ట్యం సంపాదయన్నాహ:—

వ్యా. గుహాయామితి. గుహాయాం గిరిగహ్వరే గేహేవా సద్మనివా బహిః బాహ్యప్రదేశేఽపి వనేవా అరణ్యేవా అద్రిశిఖరే పర్వతాగ్రేవా జలేవా సలిలేవా పయస్సివా పంచాగ్నిమధ్యేవా యః పురుషః వసతు వాసం కరోతు వసతేః నివాసాత్ కిం ఫలం కింప్రయోజనం? త్వం ఇదం వద ఘణ అంతఃకరణమపి యస్య పురుషస్యాంతరింద్రియం పూర్వోక్తస్థానవాసయుక్తం తదపి హేశంభో సదా సర్వదా తవ తే పదే చరణారవింద ఏవ స్థితం చేత్ అసౌ అయమేవ యోగః శివయోగః సచ పదారవిందే నిహితాంతఃకరణః జనః పరమయోగీ నిర్వికల్పసమాధిమాన్ సచ సఏవ పురుషః సుఖీ పరమానందభాగ్భవతీతి శేషః.

ఆట్టివాఁడను కాలేక యున్న నన్ను జ్ఞాన మొసఁగి రక్షించుట నీభారమయి యున్నదని చెప్పుచున్నారు:—

అసారే సంసారే నిజభజనదూరేఽజడ ధియా
భ్రమంతం మామంధం పరమకృపయా పాతుముచితమ్,
మదన్యః కో దీన స్తవ కృపణరక్షాతినిపుణః
త్వదన్యః కో వా మే త్రిజగతి శరణ్యః పశుపతే. 13

టీ. హేపశుపతే = ఆత్మజ్ఞానమును పరిపాలించువాఁడా! అజడ = జడములైన దేహాదులకన్న విలక్షణమైన, పరమ = ఓపరాత్పరా! అసారే = సారములేనిదియు, నిజభజనదూరే = ఆత్మానుసంధానము దూరమైనదియు నగు, సంసారే = సంసారమందు, భ్రమంతం = కొట్టుకొను చున్నట్టియు, అంధం = ఆత్మానాత్మవివేకములేమి గ్రుడ్డివాఁడ నైనట్టియు, మాం = నన్ను, కృప

యా = దయతో, ధియా = స్వరూపజ్ఞానము నిచ్చుటచేత, పాతుం = రక్షించుటకు, ఉచితం = యుక్తము. దీనః = సంసారతాపముచేత దీనుఁడైన, మదన్యః = నాకంటె మఱియొకఁడు, తవ=నీకు, కః=ఎవఁడున్నాఁడు? కృపణరక్షాతినిపుణః = దీనులను సంరక్షించుటయందు మిక్కిలి నేర్పు గలవాఁడును, మే = నాకు (నన్ను), శరణ్యః = రక్షించఁదగినవాఁడు, త్వదన్యః = నీకంటె మఱియొకఁడు, త్రిజగతి = ముల్లోకములయందును, కః= ఎవఁడున్నాఁడు?

తా. దేవా! ముల్లోకములయందును దీనరక్షాపరాయణుండవు నీవొక్కఁడవే కలవు. నేనును సంసారసంతాపములను సైపలేక దీనుండనై నీవే దిక్కుగా నీపాలఁబడియున్నాను. నావంటిదీను లింకెందును గానరారు. కనుక దయచేసి ఆత్మజ్ఞాన మొసఁగి యీదీనుని సంసారతాపమునుండి కాచికొనుము.

అవ. అనీదృశస్య మమ జ్ఞానప్రదానేన రక్షణవిధానం తవ యుక్తమిత్యాహ:—

వ్యా. అసారేతి. హేపశుపతే ఆత్మజ్ఞానపరిపాలక అజడ హేజడదేహాదిభిన్న అతఏవ పరమ పరాత్పరత్వేన ప్రసిద్ధ అసారే న విద్యతే సారస్సుఖవిశేషో యస్మిన్ తథోక్తే నిజభజనదూరే నిజస్య స్వస్వరూపస్య పరమేశ్వరస్య భజనమనుసంధానం దూరం విప్రకృష్టం యస్మిన్ తస్మిన్ సంసారే సమ్యక్సరతి విషయాననుధావత్యస్మిన్నితి సంసారః తస్మిన్ భ్రమంతం సారవతా భ్రమేణ చరంతం సారవత్తా భ్రమః కుత ఇత్యత్రాహ—అంధం ఆత్మానాత్మవివేకశూన్యం మాం కృపయా కరుణయా ధియా వివిక్తస్వరూపజ్ఞానప్రదానేన పాతుం రక్షితు ముచితం యుక్తం అజ్ఞాతనిజస్వరూపం మాం ప్రాప్తాత్మలాభం కుర్వితి భావః. సంసారతప్త శరణేన మాయాతాపాన్నివర్తనీయా స్త్వదన్యే సంతి బహవః తన్నివర్తకాశ్చ మదన్యేఽపి సంతి మన్నిర్బంధేన తవ కిం ఫలమితి చేత్తత్రాహ—దీనః సంసారతాపతప్తః మత్ మ

త్తః అన్యః తాపాన్నివర్తనీయస్తవ కోఽస్తి మాదృశో న కోఽపి స్యాదితి భావః. కృపణరక్షాతినిపుణః కృపణః ఆత్మానభిజ్ఞః తద్రక్షాయాం తదజ్ఞాననివర్తనే అతినిపుణః అతీవ సమర్థః మే మమ శరణ్యః రక్షణార్హః అత్ర జగత్యస్మిన్ లోకే త్వదన్యః త్వత్తోభిన్నః కోవాస్తి.

వేదశాస్త్రముల నుల్లంఘించుటచేత నాయాజ్ఞ మీఱితివి. కాన నీ వపరాధివి. నిన్ను రక్షించుటయెట్లు? అందువేమో! నీవాఁడను గనుక నా తప్పు క్షమించుము అనుచు బాంధవ్యమును జూపుచున్నారు:—

ప్రభుస్త్వం దీనానాం ఖలు పరమబంధుః పశుపతే
ప్రముఖ్యోఽహం తేషామపికిముత బంధుత్వమనయోః,
త్వయైవ క్షంతవ్యాః శివ మదపరాధాశ్చ సకలాః
ప్రయత్నాత్కర్తవ్యం మదవనమియం బంధుసరణిః.

టీ. హేపశుపతే=ఓపరమేశ్వరా! త్వం=నీవు, ప్రభుః = దైన్యముఁ బాపుటకు సమర్థుఁడవు (కనుకనే), దీనానాం=దీనులకు, పరమ బంధుః ఖలు= ముఖ్యబంధువుఁడవు గదా, అహం=నేను, తేషాం=ఆదీనులలో, ప్రముఖ్యః= మొట్టమొదటివాఁడను, అనయోః అపి=ఇట్టి మనకును, బంధుత్వం=చుట్టఱికము, కిముత=(ఉన్నదనివేఱె) చెప్పవలయునా, శివ=ఓ ఆనందస్వరూపుఁడా! సకలాః=సమస్తమైన; మదపరాధాః=నాతప్పులు, త్వయైవ=నీచేతనే, క్షంతవ్యాః=క్షమింపఁదగినవి, మదవనం=నారక్షణము, ప్రయత్నాత్=ప్రయత్నము వలన, కర్తవ్యం=చేయఁదగినది, ఇయం=ఇది, బంధుసరణిః=బంధుమర్యాద.

తా. మహాదేవా! నీవు దీనబంధువుఁడవు. నేనుదీనుఁడను. ఇఁక మనకు బాంధవ్యము కలదని వేఱె చెప్ప నక్కఱలేదు గదా? కాఁబట్టి నాతప్పులన్నియు మన్నించి తప్పక నన్ను నీవే కరుణించి రక్షించవలసి యున్నది. ఇదియే గదా బంధువుల పద్ధతి.

అవ. శ్రుత్యాద్యుల్లంఘనరూపేణ మదాజ్ఞాభంగేనాపరాధినం త్వాం

కథం రక్షేయమహామితి చేద్బంధుత్వా న్మమాపరాధస్సోఢవ్య ఇతి వదన్ బంధుతాముపపాదయతి:—

వ్యా. ప్రభుస్త్వమితి. హేపశుపతే త్వం ప్రభుః దీనభావనివర్తన సమర్థః అత ఏవ దీనానాం పరమబంధుఃఖలు ఆపన్నివర్తకః ఖల్వితి ప్రసిద్ధౌ తేషాం దీనానామహం ప్రముఖ్యః అగ్రగణ్యః ఏవంచ సతి అనయోరావయో రపి బంధుత్వమస్తీతి కిముత వక్తవ్యం కిం హేశివ ఆనందరూప సకలాస్సర్వే మదపరాధాః ఆజ్ఞోల్లంఘనరూపాణి త్వదనిష్టాచరణాన్యాగాంసి క్షంతవ్యాః క్షమితుం యోగ్యాః మదవనం మద్రక్షణం ప్రయత్నాదుద్యమరూప మనో వ్యాపారాత్కర్తవ్యం కర్తుం యోగ్యం ఇయం ఇయమేవ బంధుసరణిః బంధూనాం పంథాః అతో బంధుత్వాద్ధేతోః మదపరాధం సర్వం సోఢ్వా త్వయాఽహం సంరక్షణీయ ఇతి భావః.

ఈశ్వరుఁడు తన్నుపేక్షించునేమోనని యట్లు కాకుండఁ జెప్పుచున్నారు:—

ఉపేక్షా నో చేత్కిం న హరసి భవద్ధ్యానవిముఖాం
దురాశాభూయిష్ఠాం విధిలిపిమశక్తో యది భవాన్,
శిరస్తద్వైధాత్రం ననఖలు సువృత్తం పశుపతే
కథం వా నిర్యత్నం కరనఖముఖేనైవ లులితమ్? 15

టీ. పశుపతే=సర్వలోకాధీశ్వరా! ఉపేక్షానోచేత్=(నన్ను రక్షించుటయందు నీ కుపేక్షకలదేమో) అట్లుపేక్ష లేనిచో, దురాశాభూయిష్ఠాం =దుష్టములైన తలంపులతో నిండినదియు, భవద్ధ్యానవిముఖాం=నీధ్యానము నుండి పరాఙ్ముఖమైనదియు, విధిలిపిం=(నాముఖముమీఁది) బ్రహ్మవ్రాఁతను, కింనహరసి=ఎందుకు తుడిచివేయవు, భవాన్=నీవు, అశక్తోయది=అశక్తుఁడవేని, ననఖలు=గోటితోఁద్రుంచ నలవిగాని, తత్=ఆ, సువృత్తం = మిక్కిలి దృఢమైన, వైధాత్రం=బ్రహ్మసంబంధమైన, శిరః=ఐదవ శిరస్సును, నిర్యత్నం=

ప్రయత్నమక్కఱలేకుండ, కరనఖముఖేనైవ=చేతిగోటికొనచేతనే, కథంవా=ఎట్లు, లులితం=త్రుంచివేయఁబడినది?

తా. సాంబశివా! దురిచ్ఛలకును నిన్ను ధ్యానించుటయందు నాశక్తి లేమికిని సూచకముగా నానుదుట బ్రహ్మ వ్రాసిన వ్రాఁత నుపేక్షించక తుడిచి వేయుఁము. నాచేతఁగాదని తప్పించుకొనుటకు వీలుగాదు. ఆబ్రహ్మదేవుని యైదవతలను గోటితోనే త్రుంచితివి గదా!

అవ. స్వస్మిన్ ఈశ్వరస్యోపేక్షామాశంక్య తత్పరిహారాయాహ:—

వ్యా. ఉపేక్షేతి. హేపశుపతే మదవనే తవోపేక్షా భవతీతి ప్రత్యేమి ఏవం నోచేత్ దురాశాభూయిష్ఠాం దుష్టేషు విషయేషు ఆశా ఇచ్ఛా తయా భూయిష్ఠాం తత్ప్రచురాం తదభివ్యంజికామితిభావః. అతఏవ భవద్ధ్యాన విముఖాం భవతో ధ్యానం విజాతీయ ప్రత్యయానంతరితసజాతీయ ప్రత్యయ ప్రవాహః తస్మాద్విముఖాం తదనభివ్యంజికామితి భావః. విధిలిపిం బ్రహ్మణః లిపిం రేఖారూపాం లలాటలిపింకిమితి న హరసి న మార్జయసి తత్రాహమశక్త ఇతి యద్యబ్రూయతే భవాన్ తత్ప్రసిద్ధం ననఖలు నఖేన లవితుం ఛేత్తుం యోగ్యం నఖలు తన్నభవతీతి ననఖలు తత్కథంకుతయిత్యత్రాహ—సువృత్తం సుతరాం వృత్తిమత్ దృఢస్థితిమత్ వైధాత్రం విధాతృసంబంధి శిరః పంచమముత్తమాంగం నిర్యత్నం యథాభవతి తథా త్వయా కరనఖముఖేనైవ హస్తనఖాగ్రేణైవ కథం వా లులితం కేన ప్రకారేణ ఛిన్నం సర్వకర్తృవ్యసమర్థత్వాన్మదుపేక్షా పరిహారణీయేతి భావః. వాశబ్దః ప్రశ్నే.

భక్తుఁడు దీనసంరక్షకుఁడ వగునీకటాక్షమునకుఁ బాత్రుఁ డగుటకుఁగా బ్రహ్మదేవుఁడు వానినుదుట దైన్యరేఖలు వ్రాయుచున్నాఁడు. పాపమాతని యైదవతలఁ ద్రుంచినాఁడవు. కానిమ్ము దానితోపాటు తక్కిననాలుగు తలలను మాత్రము ఛేదింపకుము. ఇంక దీర్ఘాయుష్మంతునిగా నుండ నిమ్మని వేఁడుకొనుచున్నారు:—

విరించిర్దీర్ఘాయుర్భవతు భవతా తత్పరశిర
శ్చతుష్కం సంరక్ష్యం స ఖలు భువి దైన్యం లిఖితవాన్,

విచారః కో వా మాం విశద కృపయా పాతి శివ తే
కటాక్షవ్యాపారస్స్వయమపి చ దీనావనపరః. 16

టీ. విశద=నిర్మలస్వరూపుఁడవైన, శివ=ఓశివుఁడా, విరించిః = బ్రహ్మదేవుఁడు, దీర్ఘాయుః=చిరకాలజీవి, భవతు=అగుఁగాక. భవతా=నీచేత, తత్పర శిరశ్చతుష్కం = ఐదవదిగాక తక్కినవానినాలుగుతలలు, సంరక్ష్యం=రక్షింపఁదగినది, సః=ఆబ్రహ్మ, భువి=భూలోకమందు, దైన్యం=దీనభావమును, లిఖితవాన్ ఖలు=(లలాటమున) వ్రాసెను గదా. దీనావనపరః=దీనరక్షణమం దాసక్తిగల, తే=నీయొక్క, కటాక్షవ్యాపారః = కటాక్షప్రసారము, స్వయమపి= తనంతటతానే, కృపయా=దయతో, పాతి = రక్షించుచున్నది, విచారః= (దైన్యమును వ్రాయుటవలని) విచారము, కోవా = ఏ మున్నది? (ఏమియు లేదనుట.)

తా. ఓసదాశివా! బ్రహ్మదేవుఁడు మాలలాటమందు దైన్యము వ్రాయుచున్నాఁడు. అది మా కుపకారకముగా నున్నదిగాని విచారకరముకాదు. కాఁబట్టియే కదా దీనపోషకమగు మీకటాక్షమునకుఁ బాత్రులమగుచున్నాము. అయినదేమో అయిపోయినది. పోనిమ్ము. ఇంక నాతనినాల్గు తలలు మాత్రము ఛేదింపకుము. ఆబ్రహ్మదేవుఁడు దీర్ఘాయుష్మంతుఁడై యుండుఁ గాక!

అవ. భక్తస్య దీనసంరక్షణతత్పరమశివకటాక్షవిషయతాయాస్సంపాదనేవ పరమోపకారకే దైన్యలేఖనే అధికృతస్య బ్రహ్మణః పంచమశిరశ్ఛేదన ప్రసక్తతదన్యశిరశ్చతుష్కచ్ఛేదనాకరణం తత్ప్రయుక్తదీర్ఘాయుష్ట్వంచ ప్రార్థయతే:—

వ్యా. పద్యస్య పూర్వదళేన దైన్యలేఖనస్య విచారహేతుత్వాద్భక్తోపకారకత్వం కథమితి చేదుత్తరదళేన తద్విశదీకరోతి.—విరించిరితి. హేవిశద నిర్మలస్వరూప శివ ఆనందరూప విరించిః విధాతా దీర్ఘాయుః దీర్ఘజీవీ భవతు అస్తు భవతా త్వయా తత్పరశిరశ్చతుష్కం తస్మాత్పంచమ

శిరసోఽన్యత్ శిరసాం చతుష్కం సంరక్ష్యం పంచమశిరోవస్తూష్ఛిద్యేతేతి భావః. ప్రార్థనా కుత ఇతి చేత్తత్రాహ—సః బ్రహ్మా భువి భూలోకే దైన్యం దీనభావం లిఖితవాన్ ఖలు లలాటే లిలేఖ ఖల్వితి ప్రసిద్ధా యస్మాదేవం తస్మాత్ప్రార్థనాయుక్తేతి భావః. తద్దైన్యలేఖనస్యతన్మంగళప్రార్థనాహేతుత్వం కథమితి చేద్యస్మాద్దీనావనపరః తే తవ కటాక్షవ్యాపారః మాం పాతి రక్షతి తస్మాన్మంగళప్రార్థనాహేతుత్వమితి భావః. ఏవంచ సతి దైన్యలేఖనస్య విచారహేతుత్వమపినాస్తి లాభహేతుత్వాదితి భావః. త్వమివ తవ కటాక్షవ్యాపారోఽపి స్వయమపి మాం పాతీతిహేతోః దైన్యలేఖనప్రయుక్తవిచారో న కర్తవ్య ఇతి భావః.

దేవా! నీపాదారవిందదర్శనముగానిదే యెదురుగా నీకటాక్షప్రసారము నాపైఁ గలుగ నేరదు. అదియును ప్రతిబంధక సామగ్రి వలన దుర్లభముగా నున్నదని చెప్పుచున్నారు:—

ఫలాద్వా పుణ్యానాం మయి కరుణయా వా త్వయి విభో
ప్రసన్నేఽపి స్వామిన్ భవదమలపాదాబ్జయుగళమ్,
కథం పశ్యేయం మాం స్థగయతి నమస్సంభ్రమజుషాం
నిలింపానాం శ్రేణిర్నిజకనకమాణిక్యమకుటైః. 17

టీ. విభో = ఓసర్వవ్యాపకుఁడవైన, స్వామిన్ = పరమేశ్వరా! మమ = నాయొక్క, పుణ్యానాం = సుకృతములయొక్క, ఫలాద్వా = ఫలమువలననో, మయి = నాయందు, కరుణయావా = దయచేతనో, త్వయి = నీవు, ప్రసన్నేఽపి = ప్రసన్నుఁడవైన, భవదమలపాదాబ్జయుంగళం = నిర్మలమైన నీపాదపద్మములను, కథం = ఎట్లు, పశ్యేయం = చూతును? నమస్సంభ్రమజుషాం = నమస్కారముచేయుటయందు తొందరపడుచున్న, నిలింపానాం = దేవతలయొక్క, శ్రేణిః = గుంపు, నిజకనకమాణిక్యమకుటైః = తమతమరత్నాలు చెక్కిన బంగారు కిరీటములతో, మాం = నన్ను, స్థగయతి = అడ్డగించుచున్నది.

తా. సర్వవ్యాపకుండవైన ఓస్వామీ! నాపుణ్యమువలననో నీదయచేతనో నీవనుగ్రహించిన ననుగ్రహింతువుగాని నీపాదదర్శన మగుటయెట్లు? దేవతలందఱును గుంపులు గుంపులుగాఁ గూడి నేను నేను నేనని నమస్కరించుటకు సంతోషముతో తొందరపడుచు వారిరత్నాల కిరీటముల మీపాదముల యందు మోపుచు నా కడ్డమగుచున్నారు.

అవ. త్వత్కటాక్షపతనమాభిముఖ్యేన వినా త్వత్పాదారవిందదర్శనం న ఘటిష్యతే తచ్చ దర్శనం విఘటకసామగ్రీబలాద్దుర్లభమిత్యాహ:—

వ్యా. ఫలాద్వేతి. హేవిభో హేసర్వవ్యాపక మమేత్యధ్యాహారః. పుణ్యానాం సుకృతానాం ఫలాద్వా కరుణయావాకృపయావా హేస్వామిన్ సకలదేవతాసార్వభౌమ మయి మయివిషయే త్వయి భవతి ప్రసన్నే సత్యపి ప్రత్యక్షతః ప్రసాదాభిముఖే సత్యపి భవదమలపాదాబ్జయుగళం భవతః తవ అమలం స్వచ్ఛం శుద్ధసత్త్వరూపమిత్యర్థః. పాదాబ్జే పాదావబ్జే ఇవేత్యుపమిత సమాసః. తయోర్యుగళం ద్వంద్వం త్వచ్చరణారవిందయుగళమిత్యర్థః. అహం కథం పశ్యేయమీక్షేయం నమస్సంభ్రమజుషాం నమసి నమస్కారే సంభ్రమః ఐదంపర్యం తజ్జుషాం తద్భాజాం నిలింపానాం సురాణాం శ్రేణిః పరంపరా నిజకనకమాణిక్యమకుటైః మాణిక్యైః రత్నవిశేషైః ఖచితానీతి మధ్యమ పదలోపః కనకాని కనకవికారాణి చ తాని మాణిక్యఖచితాని చ నిజాని స్వకీయాని చ తాని కనకమాణిక్య మకుటానిచ నిజకనకమాణిక్యమకుటాని తైః మాం స్థగయత్యంతర్హితం కరోతి హేదేవ మమ తవ సాక్షాత్కారః కథం భవేత్?

మోక్షదాయకుఁ డగు నొక్క పరమశివునుండియే హృదయగ్రంథి వీడవలయునని కోరుచున్నారు:—

త్వమేకో లోకానాం పరమఫలదో దివ్యపదవీం
వహంతస్త్వన్మూలాం పునరపి భజంతే హరిముఖాః,
కియద్వా దాక్షిణ్యం తవ శివ మదాశా చ కియతీ
కదా వా మద్రక్షాం వహసి కరుణాపూరితదృశా. 13

టీ. హేశివ = సుఖస్వరూపుఁడవైన యీశ్వరుఁడా! లోకానాం = జనులకు, పరమఫలదః = మోక్షఫలము నిచ్చువాఁడవు, త్వం = నీవు, ఏకః = ఒక్కఁడవే, హరిముఖాః = విష్ణువు మొదలగువారు, త్వన్మూలాం = నీవే కారణముగాఁ గలిగిన (నీవొసంగిన), దివ్యపదవీం=వైకుంఠము మొదలగు దివ్య స్థానమును, వహంతః = పొందుచున్నవారై, పునరపి = మరల (ఉత్తమఫల ప్రాప్తికై), భజంతే=(నిన్నే) సేవించుచున్నారు; తవ=నీయొక్క, దాక్షిణ్యం= భక్తాభిప్రాయానుసరణము, కియద్వా=ఎంత పరిమాణముకలది? (పరిమితి లేనిదనుట), మదాశాచ = నాయొక్క ఆశయు, కియతీ = ఎంతటిది? (ఇంత యని యెఱుఁగననుట), మద్రక్షాం-మత్ = అహంకారమునుండి, రక్షాం = నాసంరక్షణమును, కరుణాపూరితదృశా = సంపూర్ణకటాక్ష వీక్షణముతో, కదా = ఎన్నఁడు, వహసి = చేయుదువు.

తా. ఆనందస్వరూపుండవైన ఓమహాదేవా! మోక్షమిచ్చు మహాను భావుఁడవు నీవొక్కఁడవే. విష్ణ్వాదులు నీదయచేతనే వైకుంఠవాసులైరి. అయ్యును తనివి నొందక నీవలన నున్నత పదవులను గోరుచునే యుందురు. ఆహా భక్తులమీఁద నీకెంతదయ! నాయాశ యెంత యని చెప్పుదు! సాంబ శివా! సంపూర్ణకటాక్షము గలిగి అహంభావమును బాపి నన్ను రక్షించుము.

అవ. ఏకస్మాన్మోక్షప్రదాత్పరమశివాదాత్మనః హృదయగ్రంథినివృత్తిం ప్రార్థయతే:—

వ్యా. త్వమితి. హేశివ సుఖస్వరూప లోకానాం జనానాం పరమ ఫలదః పరమం అభ్యర్హితం త్రిభ్యఃపురుషార్థేభ్యోఽభ్యర్హితం ఫలం స్వాగో క్ష్యాదికమిత్యర్థః. తద్దదాతీతి పరమఫలదః తాదృశస్త్వమేకః కుత ఇతి చేత్ హరిముఖాః హరిఃవిష్ణుః సఏవ ముఖం ప్రథమః యేషాం తే దేవాః త్వన్మూలాం త్వమేవ మూలం కారణం యస్యాస్సా తాం దివ్యపదవీం అమానుషం వైకుంఠాదిస్థానం వహంతః ప్రాప్నువంతస్సంతస్తత్ర తృప్తిమలబ్ధ్వాతతోఽభ్య ర్హిత ఫలప్రాప్తయే త్వామేవ భజంతే సేవంతే యతః తస్మాదిత్యర్థః. తవ తే

దాక్షిణ్యం భక్తాభిప్రాయానువర్తనం కియత్ కిం ప్రమాణం ప్రమాణశూన్య మిత్యర్థః. మదాశాచ మమాపేక్షా కియతీ కియత్ప్రమాణా ఏతావదితి నజాన ఇతి భావః.మత్ అహంకారాత్ రక్షాం మామికాం రక్షాం కరుణాపూరితదృశా పూర్ణకటాక్షవీక్షణేన కదా వహసి కరోషి ధాతూనామనేకార్థత్వాద్వహధాతోః కృఞర్థత్వం వక్తుముచితం మమ హృదయగ్రంథిం ఛిందీతి ముఖ్యభావః.

తన్ను భజించువాఁడని యీశ్వరుఁడు బ్రహ్మ కొనర్చిన యుపకృతిం బరికించి యీశ్వరభజన చేయుటచేఁ దాము కృతార్థులమైతి మని నిశ్చ యించుచున్నారు.—

దురాశాభూయిష్ఠే దురధిపగృహద్వారఘటకే
దురంతే సంసారే దురితనిలయే దుఃఖజనకే,
మదాయాసం కిం న వ్యపనయసి కస్యోపకృతయే
వదేయం ప్రీతిశ్చే త్తవ శివ కృతార్థాః ఖలు వయమ్.

టీ. దురాశాభూయిష్ఠే=దుష్టవిషయములయందలి యాశచే మిక్కుట మైనదియు, దురధిపగృహద్వారఘటకే = దుష్టప్రభువుల మందిరద్వారము లకుఁ జేర్చునదియు, దురంతే = దురవసానముగలదియు, దురితనిలయే = పాపముల కునికిపట్టును, దుఃఖజనకే = దుఃఖహేతువునైన, సంసారే = జనన మరణప్రవాహరూపమైన సంసారమందు, మదాయాసం=నాపరిశ్రమమును, కస్య = బ్రహ్మదేవునియొక్క, ఉపకృతయే = ఉపకారము కొఱకు, న వ్యపన యసికిం=పోఁగొట్టకుంటివాయేమి? వద=చెప్పుము. ఇయం=ఈ (భక్తులయుప కారమును గుఱించిన), ప్రీతిః=ప్రేమ, తవ=నీకు, చేత్ = కలిగియున్నచో, వయమపి = (నిన్నుభజించుచున్నవారమైన) మేమును, కృతార్థాః ఖలు= కృతార్థులమే గదా.

తా. మృత్యుంజయా! దురాశలచేత దుష్టప్రభువుల గృహద్వారముల యందుఁ బడి కొట్టుకొనుచు పలుదుఃఖముల పాలుగావలసిన తుదిలేని సంసార మందలి నాపరిశ్రమల నేల నశింపఁజేయవు ? నీ భక్తుఁడుగా నున్న

బ్రహ్మదేవుని మీఁది వాత్సల్యముచేత నాతని చేతలు చెఱుపనొల్లమిఁ గాఁబోలు. సరే నీవు భక్తవత్సలుఁడ వైనప్పుడు మాకేమి లోపము? నిన్ను భజించి నేనును కృతార్థుఁడ నగుదుఁ గదా!

అవ. పూర్వస్మిన్ పద్యే హరిముఖాస్త్వాం భజంత ఇత్యుక్తం భజమానాయ బ్రహ్మణే ఈశ్వరేణ క్రియమాణాముపకృతిం పర్యాలోచ్య భజమానస్యాత్మనోఽపి కృతార్థతాం నిశ్చినోతి:—

వ్యా. దురాశేతి. దురాశాభూయిష్ఠే నిందితవిషయేషు ఆశా ప్రవృత్తిః తయా భూయిష్ఠే బహులే అతఏవ దురధిపగృహద్వారఘటకే దురధిపాః దుష్టనృపతయః తేషాం గృహాణి మందిరాణి తేషాం ద్వారాణి ప్రవేశమార్గాః తాని ఘటయతీతి తద్ఘటకః తస్మిన్ దురంతే దుర్లభః అంతః అవసానం యస్య తస్మిన్ దురితనిలయే దురితానాం పాపానాం నిలయే స్థానే అతఏవ దుఃఖోత్పాదకే సంసారే జననమరణాది ప్రవాహరూపే మదాయాసం మమ పరిభ్రమణరూపం ప్రయత్నం త్వద్విధేయస్య బ్రహ్మణః ఉపకృతయే తచ్చికీర్షితానుల్లంఘనరూపాయై న వ్యపనయసి కిం నాపనుదసి కిం? కిమితి ప్రశ్నే, వద బ్రూహి. ఇత్థమేవేతి చేత్తత్రాహ.—ఇయం భక్తోపకరణవిషయకా ప్రీతిః ప్రేమా హేశివ తవ సిద్ధా చేత్ భజమానాః వయమపి కృతార్థాః లబ్ధప్రయోజనాః భవిష్యామః ఖల్వితి నిశ్చయే. ఏకత్వే వివక్షితేఽప్యస్మదో ద్వయోశ్చేతి వికల్పేన బహువచన మహం కృతార్థో భవిష్యామీతి పర్యవసితోఽర్థః.

ఇట్లీశ్వరప్రీతిని గోరికొని యిఁకఁ జాంచల్యము దొలఁగించి నాచిత్తమును నీ యధీనము జేయుమని వేఁడుకొనుచున్నారు:—

సదా మోహాటవ్యాం చరతి యువతీనాం కుచగిరౌ
నటత్యాశాశాఖాస్వటతి ఝుడితి స్వైరమభితః,
కపాలిన్ భిక్షో మే హృదయకపిమత్యంతచపలం
దృఢం భక్త్యా బద్ధ్వా శివ భవదధీనం కురు విభో 20

టీ. కపాలిన్ = బ్రహ్మకపాలము ధరించినవాఁడవును, విభో = సర్వవ్యాపకుఁడవును, శివ = ఆనందస్వరూపుఁడవును, భిక్షో=ఆదిభిక్షుఁడవు నగునోదేవా, సదా = ఎల్లప్పుడును, మోహాటవ్యాం=సంసారవాంఛయను మహారణ్యమందు, చరతి = సంచరించుచున్నది, యువతీనాం = జవ్వనుల యొక్క, కుచగిరౌ = స్తనములనియెడు పర్వతమందు, నటతి = ఆటలాడు చున్నది, ఆశాశాఖాసు = దారపుత్రాదులయందలి ప్రేమయను కొమ్మలయందు, అటతి = దుముకులాడుచున్నది, ఝుడితి = శీఘ్రముగా, అభితః = నలువంక లను, అటతి = పరుగులిడుచున్నది, అత్యంతచపలం = మిక్కిలి చంచలమైన. మే = నాయొక్క, హృదయకపిం = మనస్సనియెడు కోఁతిని, దృఢం = గట్టిగా, భక్త్యా=భక్తియనెడు త్రాటితో, బద్ధ్వా = కట్టి, భవదధీనం=నీ వశముగా, కురు = చేసికొనుము.

తా. కోఁతివలె సంసారారణ్యమందు చంచలముగాఁ దిరుగుచున్న నా చిత్తమును భక్తి యను గట్టిత్రాటితో బిగియఁగట్టి నీ స్వాధీనపఱచుకొనుము, నా చిత్తమునకు త్వదేకశరణమైన భక్తి ననుగ్రహింపుమని భావము.

అవ. ఏవమీశ్వరప్రీతిం సంప్రార్థ్య మమ చిత్తచాపల్యం పరిహృత్య మచ్చిత్తం త్వదధీనం కురుష్వేతి ప్రార్థయన్నాహ:—

వ్యా. సదా మోహేతి. భోవిభో సర్వవ్యాపక భోశివ సుఖస్వరూప భోకపాలిన్ కపాలమస్యాస్తీతి తస్య సంబుద్ధిః భోభిక్షో హృదయకపిః సదా సర్వదా మోహాటవ్యాం మోహః సంసారేచ్ఛా సఏవాటవీ అరణ్యాం తస్యాం చరతి సంచరతి యువతీనాం నారీణాం కుచగిరౌ స్తనపర్వతే కుచావేవగిరిః తస్మిన్ నటతి నృత్యంకరోతి ఆశాశాఖాసు ఆశాఏవపుత్రదారాదిషు ప్రేమాణః యఏవశాఖాః విటపాః తాస్వటతి సంచరతి ఝుడితి శీఘ్రం అభితఃఇతస్తతః సైవ్వరం స్వేచ్ఛాచారిహారం యథాతథా అటతి సంచరతి అత్యంతం చపలమతి చపలం మే మమహృదయకపిం హృదయమేవ కపిరితి రూపకం చిత్తవానరం దృఢం నితాంతం భక్త్యాఖ్యయా రజ్జ్వా బద్ధ్వా చేష్టారహితం కృత్వా భవ

దధీనం త్వద్వశం కురు కురుష్వ సంసారనిమగ్నం మచ్చిత్తం సదా త్వదేకశరణం కుర్వితి తాత్పర్యమ్.

ఇట్లు మనస్సు నీశ్వరాయత్తము జేసి యింక దానిని కుటీరముగాఁ జెప్పి యందు నివసింపుమని యీశ్వరుని వేడుకొనుచున్నారు.—

ధృతిస్తంభాధారాం దృఢగుణనిబద్ధాం సగమనాం
విచిత్రాం పద్మాఢ్యాం ప్రతిదివససన్మార్గఘటితామ్,
స్మరారే మచ్చేతస్స్ఫుటపటకుటీం ప్రాప్య విశదాం
జయ స్వామిన్ శక్త్యా సహ శివగణైస్సేవిత విభో. 21

టీ. హేస్మరారే = కామునికి శత్రువయినవాఁడా, భోస్వామిన్ = సకలలోకములను వశపఱుచుకొనినవాఁడా, గణైః = స్వరూపమును విమర్శించెడు గణములచేత, సేవిత = ధ్యానింపఁ బడువాఁడా, హేవిభో = ఓసర్వవ్యాపకుఁడా, హేశివ=అఖండానందస్వరూపుఁడవగు పరమేశ్వరా, ధృ... రాం - ధృతి = ధైర్యమనియెడు, స్తంభ = నిట్రాడు, ఆధారాం = ఆధారముగాఁగలదియు, దృ...ద్ధాం - దృఢ = దృఢమైన, గుణ = త్రిగుణకార్యములగు దేహాదులనియెడు త్రాళ్లతో, నిబద్ధాం = నిలుపఁ బడినదియు, సగమనాం = ఎచ్చటికి కావలయునన్నను పోవునదియు, విచిత్రాం = విచిత్ర (వాసనలనియెడు) నానారంగులుగలదియు, పద్మాఢ్యాం = లక్ష్మియుక్తమును, పద్మములవంటి చిత్రరువులతో నొప్పునదియు, ప్ర...తాం - ప్రతిదివస = ప్రతిదినమందును, సన్మార్గఘటితాం = బ్రహ్మవిచారమందు చేరికగలదియు, రాజమార్గమం దమర్పఁబడినదియు, విశదాం = నిర్మలమైనదియు, మ...టీమ్ - మచ్చేతః = నాచిత్తమనియెడు, స్ఫుటపటకుటీం = స్ఫుటమైనడేరాను, ప్రాప్య = పొంది (ప్రవేశించి), శక్త్యాసహ=పార్వతీదేవితోఁగూడ, జయ = సర్వోత్కర్షతో నుండుము.

తా. కామజయము గలిగి సర్వస్వతంత్రుఁడవును సర్వవ్యాపకుఁడవును పరమానందస్వరూపుఁడవును నగు నోపార్వతీవల్లభా! నాచిత్త మిపు డొక

గుడారముగానున్నది. అది యెట్లన, గుడారమొక నిట్రాటికొయ్యపై నిలచి యుండును, నాచిత్తకుటీరము విషయనిత్యత్వావధారణ మనియెడునిట్రాటిపై నిలిచియున్నది. గుడారము త్రాళ్లతో బిగియఁగట్టి నిలుపఁబడును. చిత్తమును సత్త్వరజస్తమోగుణములవలన జనించిన దేహాదులతో నిలుపఁబడియున్నది. గుడారమెక్కడకు కావలయునన్నను దీసికొని పోవచ్చును. చిత్త మచ్చటచ్చటకుఁ బోవుచుండును గదా! గుడార మనేకరంగులును పద్మములవంటి చిత్రములును గలిగి మంచి మంచి రాజమార్గములయం దమర్పఁబడియుండును. నాచిత్తము నానావిధములగు జన్మాంతరదుర్వాసనలతోఁగూడి నిరతము సంపదను గోరుచున్నది. మఱియు బ్రహ్మవిచారమునందు ఘటింపఁబడియున్నది. ఇట్టి నాచిత్తకుటీరమందు శక్తిసమేతుండవై నివసించియుండుము.

అవ. ఏవం చిత్తస్య తదధీనతాం సంప్రార్థ్య ఇదానీం చేతసః కుటీత్వ నిరూపణేన తత్ర తద్వాసం ప్రార్థయతే:—

వ్యా. ధృతిస్తంభేతి. హేస్మరారే కామశత్రో అనేన జితసర్వవిషయత్వం శివస్య సూచ్యతే భోస్వామిన్ వశీకృతసకలభువన గణైః సేవితగణైః స్వరూపం విమర్శద్భిః సేవిత ధ్యాత భో విభో సర్వవ్యాప్యస్థిత భోశివ అఖండానందస్వరూప పరమేశ్వర ధృతిస్తంభాధారాం ధృతిః విషయ నిత్యత్వావధారణం సైవ స్తంభః కుటీస్థిత్యాధారభూత మధ్యప్రదేశస్థదారువిశేషః స ఏవ ఆధారం ఆలంబనం యస్యాః స్తాం దృఢగుణనిబద్ధాం దృఢైర్బలవద్భిః గుణైః గుణకార్యభూతైః దేహాదిభిః నిబద్ధాం స్థాపితాం అన్యత్ర గుణైః రజ్జుభిః నిబద్ధా మాకృష్య క్లృప్తాం సగమనాం దేశాంతరగమనసహితాం విచిత్రాం వివిధదుర్వాసనా వాసితా మన్యత్ర నానావర్ణాం పద్మాఢ్యాం పద్మయా లక్ష్మీప్రార్థనయా ఆఢ్యాం పూర్ణా మన్యత్ర పద్మాకారచిత్రయుక్తాం ప్రతిదివససన్మార్గఘటితాం ప్రతిదివసం దివసే దివసే సతో బ్రహ్మణః మార్గే అన్వేషణే ఘటితాం యోజితా మన్యత్ర సన్మార్గే రాజమార్గసమీపే ఘటితాం కల్పితాం విశదాం నిర్మలాం మచ్చేతస్స్ఫుటపటకుటీం

మచ్ఛేతఏవ స్ఫుటపటకుటీ మభివ్యక్తపటగృహం ప్రాప్యానుప్రవిశ్య జయ సర్వోత్కర్షేణ వర్తస్వ పంచకోశాతిరేకేణ ప్రకాశస్వేతి భావః. ఆదిమైః పంచభిర్విశేషణైః స్వధర్మసహితం చిత్తస్వరూపం పటకుటీ చ ప్రతిపాద్యతే షష్ఠేన విశేషణేన బ్రహ్మాన్వేషణే చిత్తస్య యోజితత్వం విశదమిత్యేతదైక రూప్యేణ చిత్తపటకుట్యో రుభయత్రాన్వేతి స్మరారే ఇత్యనేన శివస్య జిత కామత్వం బోధ్యతే స్వామి న్నిత్యనేన సర్వస్వాతంత్ర్యం విభో ఇత్యనేన వ్యాపకస్వరూపతా శివేత్యనేనానందరూపతా అతో హేతోః పూర్వోక్త ప్రకారేణ పరమశివప్రార్థనా యుజ్యతే చిత్తపక్షే సర్వాణి విశేషణాని లింగ పరిణామేన యోజనీయాని.

ప్రయత్నపూర్వకముగా బ్రహ్మవిచారణయందుఁ జొనుపఁబడియు దొంగవలె లోభమున ధనాకర్షణాసక్తమైన చిత్తము నోర్వక పట్టి దానితప్పు పోఁగొట్టుమని ఈశ్వరుని కప్పగించుచున్నారు:—

ప్రలోభాద్యైరర్థాహరణపరతంత్రో ధనిగృహే
ప్రవేశోద్యుక్తస్సన్భ్రమతి బహుధా తస్కరపతే,
ఇమం చేతశ్చోరం కథమిహ సహే శంకర విభో
తవాధీనం కృత్వా మయి నిరపరాధే కురు కృపామ్.

టీ. హేతస్కరపతే = చోరులకు ప్రభువైనవాఁడా, హేశంకర = భక్తులకు సుఖముగలుగఁజేయువాఁడా, హేవిభో = ఓమహాప్రభో, ప్రలోభాద్యైః=వశీకరణము మొదలగు నుపాయములచేత, అ...త్రః-అర్థాహరణ= ధనాకర్షణమందు, పరతంత్రః=ఆసక్తిగలవాఁడై, చేతశ్చోరః = చిత్తమని యెడు దొంగ, ధనిగృహే=ధనవంతుని యింటియందు, ప్రవేశోద్యుక్తస్సన్ = ప్రవేశింప నుద్యుక్తుఁడగుచు, బహుధా = అనేకవిధములుగా, భ్రమతి=తిరుగు చున్నాఁడు, ఇమం=ఈ, చేతశ్చోరం = చిత్తమనియెడు దొంగను, కథం = ఎట్లుగా, సహే=సహింతును, ఇహ=ఇప్పుడు, తవ, అధీనం, కృత్వా=నీవశము జేసికొని, నిరపరాధే = అపరాధములేనట్టి, మయి=నాయందు, కృపాం= దయను, కురు=చేయుము. (దొంగను పట్టుట కక్కాదొంగవలననే నెఱవేఱు

వలెను. కావున నా చిత్తచోరుని గడిదొంగవగు నీవే పట్టవలెననియు, దొంగ దొంగలజట్టులోనే యుండవలెగాన నీవే యుంచుకొమ్మనియుఁ జిత్రితము. దొంగను మంచి జేసికొనినచో దొంగలభయము లేదు.)

తా. లేనిపోని కల్లబొల్లిమాటలు చెప్పి ధనికుల చిత్తమును వశపఱచుకొనుట మున్నగాఁ గొన్ని దుష్టోపాయములు పన్ని ధనాకర్షణమునకుఁగా ధనవంతులయిండ్లఁ దూఱుచు తిరుగులాడుచున్న యీ నా చిత్తంబను చోరుని నే నోర్వలేను. నీ కప్పగించెదను. నీ వశము జేసికొని నిరపరాధి నగు నన్ను దయతో రక్షింపుము.

అవ. ప్రయత్నవిశేషేణ బ్రహ్మాన్వేషణే ఘటితమపి చోరవత్ప్రలోభాదినార్థాహరణ పరతంత్రం చిత్త మసహమానః తద్దోషపరిహారాయ తస్య శివాయ త్తతాం ప్రార్థయతే:—

వ్యా. ప్రలోభేతి. భో తస్కరపతే తచ్చౌర్యం కుర్వంతీతి తస్కరాః తద్బృహతోరితి సుట్, తల్లోపశ్చ. తేషాం పతిః కర్మవిశేషణేన ప్రవర్తకో నివర్తకశ్చ తాదృశ శంకర భక్తసుఖదాయక భో విభో ప్రలోభాద్యైః ప్రలోభనం ధనికస్య మిథ్యాలాభప్రదర్శనేన తస్య మనోవశీకరణం తదేవాద్యం యేషాం తైః దురుపాయైః ధనికే ప్రమత్తే తదర్థగ్రహణాభిప్రాయః, ఋణరూపేణ ధనికదత్తస్య ధనస్య ప్రత్యర్పణావసరే తద్దానాపలాపః ఏవమాదయః ఉపాయాః బహువచనే నాకృష్యంతే. అర్థాహరణపరతంత్రః అర్థం ధనం తస్యాహరణ మాకర్షణం తస్మిన్ పరతంత్రః ఆసక్తః తద్విషయే జాగరూక ఇత్యర్థః. అయం చేతశ్చోరః చేతశ్చిత్తమేవ చోరః తస్కరః సః ధనిగృహే ధనమస్యాస్తీతి ధనీ తస్య గృహం గేహం తస్మిన్ ప్రవేశోద్యుక్తస్సన్ ప్రవేశః అంతర్గృహగమనం తదర్థముద్యుక్తస్సన్ ఉద్యోగీ సన్ ప్రయత్నం కుర్వన్నిత్యర్థః. బహుధా అనేకదా ప్రకారార్థేధాల్. భ్రమతి భ్రామ్యతి ఇమ మేతాదృశపాపగుణవిశిష్టం చేతశ్చోరం చిత్తతస్కర మహమిత్యర్థ్యాహార్యం. కథం సహే క్షమే ఇహేదానీం తవ తే అధీనం స్వవశం కృత్వా విధాయ నిరపరాధే నిర్గతః అపరాధః ఆగః యస్మాత్తస్మిన్ మయి మనోభిన్నత్వాత్తస్య నిరపరాధత్వమితి భావః. కృపాం దయాం కురు కురుష్వ.

శివపూజకు ఫలమగు బ్రహ్మత్వవిష్ణుత్వములు గూడ దోషయుక్తములు గాన అవి వలదని నిర్దుష్టమైన మోక్షానందమును గోరుచున్నారు:—

కరోమి త్వత్పూజాం సపది సుఖదో మే భవ విభో
విధిత్వం విష్ణుత్వం దిశసి ఖలు తస్యాః ఫలమితి,
పునశ్చ త్వాం ద్రష్టుం దివి భువి వహన్ పక్షిమృగతా
మదృష్ట్వా తత్ఖేదం కథమిహ సహే శంకర విభో.

టీ. హేవిభో = ఓమహాదేవా! త్వత్పూజాం = నీయారాధనమును, కరోమి=చేయుదును, సపది=తత్క్షణమే, భోశంకర=ఓసుఖకరమైన వాఁడా, మే=నాకొఱకు, సుఖదః=నిత్యసుఖము నిచ్చువాఁడవు, భవ=అగుము, తస్యాః= ఆపూజకు, విధిత్వం = బ్రహ్మయగుట, విష్ణుత్వం = విష్ణువగుట, ఫలమితి = ఫలమని, దిశసిఖలు = ఇత్తువుగదా, పునశ్చ = మరలనిటుమీఁదను, దివి=ఆకాశమందును, భువిచ = భూమియందును, త్వాం = నిన్ను, ద్రష్టుం=చూచుటకు, పక్షిమృగతాం = హంసపక్షిరూపముగానీ వరాహరూపముగానీ, వహన్ = ధరించుచు, అదృష్ట్వా=చూడలేక, తత్ఖేదం=పక్షిమృగములుగాఁ బుట్టుటవలని దుఃఖమును, కథం=ఎట్లుగా, సహే=సహింతును, విభో=మహాప్రభో.

తా. ఓసాంబశివా! నిన్నారాధింతును. నాకు పూజాఫలముగా మోక్షానంద మొసంగుము. కాని బ్రహ్మత్వమో విష్ణుత్వమో దానికి ఫలమని మాత్ర మీయవద్దు. అక్కడనుండి హంసగానో పందిగానో బుట్టి నీపాదములను శిరస్సును కనుఁగొనుటకు పదునాలుగు లోకములుం దిరిగి శ్రమపడలేను. ఆమీఁద తుదకు నిన్ను కన్గొననేరక క్షుద్రజన్మవలని యవమానమును సహింపనేరను. కాన బ్రహ్మవిష్ణులోకానందములకన్న నధికమైన సాయుజ్యముక్తి యను పరమానందము దయచేయుమని తాత్పర్యము.

అవ. విధిత్వ విష్ణుత్వాదికమపి శివపూజాయాః ఫలం దోషదర్శనే నాస్వీకృత్య నిర్దోషం నిత్యసుఖం చ ప్రార్థయతే:—

వ్యా. కరోమీతి. భో విభో అహం తు త్వత్పూజాం తవార్చనాదికం కరోమి సపద్యవిలంబేనైవ భో శంకర మే మహ్యం నిర్దోష నిత్యసుఖప్రదా తా భవ ఏధి తస్యాః పూజాయాః విధిత్వం విధాతృత్వం విష్ణుత్వం హరిత్వం వా ఫలమితి మత్వా దిశసి ఖలు దదాసి హి పునశ్చ ఇతఉత్తరస్మిన్కాలే దివి భువి చ త్వాం ద్రష్టుం వీక్షితుం పక్షిమృగతాం పక్షితాం హంస భావం మృగతాం వరాహభావం వా వహన్ త్వామదృష్ట్వా తత్ఖేదం తద్దుఃఖం పక్షిభావమృగభావప్రయుక్తమదర్శనకృతం శోకం చ కథం సహే కథం క్షమే పూర్వం కిల హరిబ్రహ్మాణావన్యోన్యోత్కర్ష నిష్కర్షానిశ్చయేన వివదమానౌ తన్నిర్ణయాయ పరమశివం శరణం గతౌ సంతౌ తదాజ్ఞయా తత్పాద శీర్షోద్దర్శనాయ మృగపక్షిభావమవలంబ్య ప్రవృత్తౌ తవ దర్శనాదుభావపి పరాభూతావితి పురాణే ప్రసిద్ధిః. విభో ఇతి పునర్వచనమాదరార్థః.

పైఁ జెప్పినసాయుజ్యముక్తికి చేరిక సాధనమైన శివసాన్నిధ్యమును గూర్చిన తత్తఱపాటును జూపుచున్నారు.—

కదా వా కైలాసే కనకమణిసౌధే సహ గణై
ర్వసన్ శంభోరగ్రే స్ఫుటఘటితమూర్ధాంజలిపుటః,
విభో సాంబ స్వామిన్ పరమశివ పాహీతి నిగదన్
విధాతౄణాం కల్పాన్ క్షణమివ వినేష్యామి సుఖతః.

టీ. కైలాసే = శివనివాసస్థానమగు కైలాసమందు, కనకమణిసౌధే= బంగారు రత్నాలమిద్దెమీఁద, గణైస్సహ = ప్రమథగణములతోఁగూడ, శంభోః = పరమశివునియొక్క, అగ్రే = ముందర, వసన్ = ఉన్నవాఁడనై, స్ఫు...టః - స్ఫుటఘటిత = దృఢముగా కూర్చఁబడిన, మూర్ధాంజలిపుటః = శిరస్సునందలి అంజలిబంధముగలవాఁడనగుచు, భోవిభో, భోసాంబ, భోస్వామిన్, భోపరమశివ, పాహి = రక్షింపుము. ఇతి= ఇట్లు, నిగదన్ = పలుకుచున్నవాఁడనై, సుఖతః = అట్టియానందాను

భవమువలన, విధాతౄణాం కల్పాన్ = అనేక బ్రహ్మకల్పములను, క్షణమివ = నిమేషమాత్రముగా, కదా వా = ఎప్పుడు, వినేష్యామి =గడుపుదునో.

తా. శివస్థానమైన కైలాసమునకుఁ జేరి ప్రమథగణములతోఁ గూడ పరమేశ్వరుని యెదుట హే విభో, హే సాంబ, హే స్వామిన్, హే పరమశివ, పాహి, పాహి యని పలుకుచు సంతోషముతో అనేక బ్రహ్మకల్పములు నిమేషంబులుగాఁ గాలమెప్పుడు కడపుదునో గదా!

అవ. శుద్ధసాయుజ్యం సంప్రార్థ్య తదంతరంగసాధనభూతః సపరిజనసాంబసన్నిధివాసః కదా భవిష్యతీతి కాలవిలంబమసహమానోఽనుతపతి:—

వ్యా. కదావేతి. కైలాసే పరమశివనివాసస్థానే తత్రాస్తే కిలేతిచిరంతనప్రసిద్ధ్యా కిలాసః పరమేశ్వరః కిలాసస్యాయం కైలాసః తస్మిన్ కనకమణిసౌధే సువర్ణమణిప్రచురే సుధానిర్మితే సుధయా దగ్ధశర్కరాచూర్ణేన నిర్మిత ఉపరిగృహే గణైస్సహ శంభోరగ్రే పరమశివపురోభాగే వసన్ వాసం కుర్వన్ స్ఫుటఘటితమూర్ధాంజలిపుటస్సన్ అంజలిః పుటమివాంజలిపుటం మూర్ధన్యంజలిపుటం మూర్ధాంజలిపుటం స్ఫుటం వ్యక్తం ఘటితం యోజితం మూర్ధాంజలిపుటం యేన తథా భూతస్సన్ భో విభో భో సాంబ భో స్వామిన్ భో పరమశివ పాహి రక్ష ఇత్యేవం నిగదన్ ఉచ్చైరుచ్చరన్ సుఖతః ఏవం భూతమవస్థానమహం లబ్ధ్వా నితి సుఖానుభవాద్ధేతోః విధాతౄణాం బహూనాం బ్రహ్మణాం కల్పాన్ తత్తదవసితిసమయాన్ క్షణమివ క్షణకాలమివ కదా వా వినేష్యామి యాపయిష్యామి 'వసన్ శంభో మూర్ధస్ఫుటఘటిత బద్ధాంజలిపుట' ఇతి పాఠే త్వయమన్వయక్రమః. శంభో ఇత్యస్య సంబుధ్యంతత్వం బోధ్యం. శంభో సుఖజనక భో విభో నానాకారతయా విద్యమాన భో సాంబ అంబయా సహ వర్తత ఇతి సాంబః తస్య సంబుద్ధిః. భోస్వామిన్ సకలాధ్యక్ష భో పరమశివ నిరతిశయానందరూప అహం కైలాసే గణైస్సహ తేషాం భక్తాగ్రగణ్యత్వాత్ శివసామీప్యనివాస

యోగ్యత్వాచ్చ తత్తుల్య సామీప్యమోక్షానందం ప్రార్థయతీతి పదప్రయోజనం. వస౯ స౯ పాహీతి నిగద౯ ఉచ్చర౯ స౯ మూర్ధ్ని స్ఫుటఘటిత బద్ధాంజలిపుటః అంజలిః పుటమివ బద్ధం చ తత్ అంజలిపుటం చ మూర్ధ్ని శిరసి స్ఫుటం వ్యక్తం ఘటితం యోజితం బద్ధాంజలిపుటం యేన తథావిధస్స౯ 'నిమిష మివే'తి పాఠే విధాతౄణాం కల్పా౯ స్థితిసమయా౯ కదా నేష్యామి యాపయిష్యామీత్యన్వయః. 'వినేష్యామీ'తి పాఠే విపూర్వస్య నీఞ్ ధాతోః వినయార్థకత్వేన ప్రకృతానుపయోగాత్ నిమిషమివ నేష్యామీతి పాఠాంతరం సాధుత్వేన స్వీకృతమ్.

అదియే మఱియొక విధముగాఁ జెప్పుచున్నారు:—

స్తవైర్బ్రహ్మాదీనాం జయజయవచోభిర్నియమినాం
గణానాం కేళీభిర్మదకలమహోక్షస్య కకుది
స్థితం నీలగ్రీవం త్రిణయనముమాశ్లిష్టవపుషం
కదా త్వాం పశ్యేయం కరధృతమృగం ఖండపరశుమ్.

టీ. బ్రహ్మాదీనాం = బ్రహ్మ మొదలగువారియొక్క, స్తవైః = స్తోత్రములతోడను, నియమినాం = నియమవంతులగు మహర్షులయొక్క, జయజయవచోభిః=జయజయధ్వనులతోడను, గణానాం=ప్రమథగణములయొక్క, కేళీభిః = క్రీడలతోడను, మదకలమహోక్షస్య=సంతోషాతిశయమున సొంపుగా నున్నవృషభముయొక్క, కకుది=మూఁపురమునందు, స్థితం = ఉన్నట్టివాఁడును, నీలగ్రీవం = నల్లనికంఠము గలవాఁడును, త్రిణయనం = మూఁడు కన్నులు గలవాఁడును, ఉమాశ్లిష్టవపుషమ్ = పార్వతీదేవిచేత నాలింగనము చేసికొనఁబడిన దేహము గలవాఁడును, కరధృతమృగం = చేతితో పట్టుకొనఁబడిన లేడిగలవాఁడును, ఖండపరశుం = ఖండమైన గండ్రగొడ్డలి గలవాఁడును నగు, త్వాం = నిన్నును, కదావా = ఎప్పుడు, పశ్యేయం=చూతును.

తా. స్తోత్రపాఠములతో బ్రహ్మాదులును జయజయధ్వనులతో మహర్షులును ఆటపాటలతోఁ బ్రమథగణంబులుం గొలువ పార్వతీసమేతుండవై వృషభవాహనముమీఁద వేంచేసియున్న నీసందర్శనము జేయు భాగ్యము నాకెన్నఁడు లభించునో గదా.

అవ. ప్రకారాంతరేణావస్థితం తమేవ స్తౌతి:—

వ్యా. స్తవైరితి. బ్రహ్మాదీనాం బ్రహ్మావాదిర్యేషాం తేషాం సర్వేషాం దేవానామిత్యర్థః. స్తవైః స్తోత్రైః స్తుతిగ్రంథైః స్తుతం నియమినాం వేదోక్తనియమపరిపాలకానామృషీణాంజయజయవచోభిః జయజయేతిశబ్దైః ప్రోత్సాహితం గణానాం నందిభృంగిచండీశ్వరాదిప్రమథగణానాం కేళీభిః తౌర్యత్రికాదివిలాసైః ప్రమోదితం మదకలమహోక్షస్య మదేన హర్షాతిశయేన కలః మధురః మహాంశ్చాసావుక్షా చ మదకలమహోక్షః అచతురేత్యాదినా నిపాతనా దదంతత్వం. తస్య కకుది పిండాకారమాంసోపలక్షితప్రదేశే పృష్ఠస్థాన ఇతి యావత్. స్థితమాసేదివాంసం నీలగ్రీవం నీలా గ్రీవా కంఠః యస్య తం నీలగ్రీవం త్రిణయనం త్రీణి నయనాని యస్య తముమాశ్లిష్టవపుష ముమయా పార్వత్యా ఆశ్లిష్టమాలింగితం వపుః దేహః యస్య తం కరధృతమృగం కరేణ ధృతః గృహీతః మృగః కురంగః యేన తం ఖండపరశుం ఖండః అర్థితః పరశుః కుఠారో యస్య తమేతాదృశగుణవిశిష్టం త్వామహం కదా కస్మిన్కాలే పశ్యేయం సాక్షాత్కుర్యాం స్పష్టార్థః.

అపరమేశ్వరునే యింకొకప్రకారముగాఁ బ్రార్థించుచున్నారు:—

కదా వా త్వాం దృష్ట్వా గిరిశ తవ భవ్యాంఘ్రియుగళం
గృహీత్వా హస్తాభ్యాం శిరసి నయనే వక్షసి వహన్,
సమాశ్లిష్యాఘ్రాయ స్ఫుటజలజగంధాన్ పరిమళా
నలభ్యాం బ్రహ్మాద్యైర్ముదమనుభవిష్యామి హృదయే.

టీ. హేగిరిశ=పర్వతశాయివగు నోయీశ్వరా, త్వాం=నిన్ను,దృష్ట్వా=చూచి, తవ = నీయొక్క, భవ్యాంఘ్రియుగళం = క్షేమకరమైన పాదములను, హస్తాభ్యాం = చేతులతో, గృహీత్వా = పట్టుకొని, శిరసి = శిరస్సునందును, నయనే = నేత్రమందును, వక్షసి = వక్షఃస్థలమందును, వహన్ = చేర్చుకొనుచున్నవాఁడనై, సమాశ్లిష్య = కౌఁగిలించుకొని, స్ఫుటజలజగంధాన్ = వికసించిన పద్మములయొక్క సుగంధమువంటిసుగంధముగల, పరిమళాన్ = పరిమళములను, ఆఘ్రాయ = మూర్కొని, బ్రహ్మాద్యైః = బ్రహ్మమొదలగువారిచేత, అలభ్యాం = పొందశక్యముగాని, ముదం=సంతోషమును, హృదయే= హృదయమునందు, కదావా = ఎప్పుడు, అనుభవిష్యామి = అనుభవింతును.

తా. దేవా ! నిన్నుఁ జూచి నీపాదములను చేతులతోఁ బట్టి శిరస్సునందును నేత్రములయందును ఱొమ్మునను జేర్చి కౌఁగిలించుకొని అందలిపద్మగంధముల నాఘ్రాణించి బ్రహ్మాదులకును దొరకని యానందము నెప్పుడు బొందుదునో గదా !

అవ. తమేవ పరమేశ్వరం భంగ్యంతరేణ ప్రార్థయతే:—

వ్యా. హేగిరిశ గిరౌశయానత్వాం భవంతం దృష్ట్వా తవ భవ్యాంఘ్రియుగళం క్షేమంకరపాదద్వయం హస్తాభ్యాం గృహీత్వా .ధృత్వా శిరసి మూర్ధ్ని నయనే నేత్రే వక్షస్యురసి చ వహన్ సజ్జయ న్నహం సమాశ్లిష్యాలింగ్య స్ఫుటజలజగంధాన్ స్ఫుటాని వికసితాని జలజాని పద్మాని స్ఫుటజలజాని తేషాం గంధఇవ గంధో యేషాం తాన్ పరిమళాన్ విమర్దోత్థగంధానాఘ్రాయ ఘ్రాణేంద్రియేణానుభూయ బ్రహ్మాద్యైః బ్రహ్మాదిసురైరలభ్యాం లబ్ధు మశక్యాం ముదం ప్రీతిం హృదయే మనసి కదా కస్మిన్కాలేఽను భవిష్యామి? తాత్పర్యం స్పష్టమ్.

సర్వసంపూర్ణుఁ డగుపరమేశ్వరున కీయవలసిన దొకటియు లేమింజేసి తనమనస్సు నర్పించుచున్నారు:—

కరస్థే హేమాద్రౌ గిరిశ నికటస్థే ధనపతౌ
గృహస్థే స్వర్భూజామరసురభిచింతామణిగణే,
శిరస్థే శీతాంశౌ చరణయుగళస్థేఽఖిలశుభే
కమర్థం దాస్యేఽహం భవతు భవదర్థం మమ మనః. 27

టీ. హే గిరిశ = పర్వతశాయివగు నోయీశ్వరుఁడా! హేమాద్రౌ = మేరుపర్వతము (బంగారుకొండ), కరస్థే = చేతిలోనుండఁగా, ధనపతౌ = కుబేరుఁడు (ధనవంతుఁడు), నికటస్థే = దగ్గఱనుండఁగా, స్వ...ణే- స్వర్భూజ=కల్పవృక్షములయొక్కయు, అమరసురభి=కామధేనువుయొక్కయు, చింతామణి = చింతామణులయొక్కయు, గణే = సమూహము, గృహస్థే = ఇంటిలోనుండఁగా, శీతాంశౌ = చంద్రుఁడు, శిరస్థే = శిరస్సున నుండఁగా, అఖిలశుభే = సమస్తశుభమును, చరణయుగళస్థే = పాదద్వంద్వమందుండఁగా, కం = ఏ, అర్థం = ఇష్టార్థమును, అహం = నేను, దాస్యే = మీకిత్తును, మమ = నాయొక్క, మనః = మనస్సు, భవదర్థం = నీకొఱకు, భవతు = అగుఁగాక.

తా. కైలాసవాసా! మహాదేవా! బంగారుకొండ కోదండముగా నీచేతనున్నది. మహాధనదుండగు కుబేరుండు మిత్రుఁడుగా నీపజ్జ నున్న వాఁడు. కోరినమాత్రముననే యెల్లకోరికల నిచ్చు కల్పవృక్షములు కామధేనువు చింతామణులును నీయధీనములుగా నీయింటనున్నవి. ఆహ్లాదకరుండగు చంద్రుఁడు భూషణంబుగా నీశిరస్సున నున్నవాఁడు. సమస్తశుభంబులును నీపాదములవలన కలుగుచున్నవి. సాంబశివా! నేనొసంగఁదగిన దొండును గానరాదు గావున నాచిత్తము నర్పించెదఁ జేకొనుము.

అవ. వక్ష్యమాణరీత్యా పరమేశ్వరముద్దిశ్య సిద్ధత్వేన హేతునా దాతవ్య వస్తూనా మయోగాత్ స్వమనసః తదధీనతాం ప్రార్థయతే:—

వ్యా. భో గిరీశ శివ హేమాద్రౌ స్వర్ణగిరౌ కరస్థే కరతలస్థే సతి తత్కరస్థత్వం చ మేరుకోదండత్వాదితి భావః. ధనపతౌ రాజరాజే నికటస్థే

సమీపస్థే సతి సమీపసత్త్వం చ తస్య తత్సఖత్వాదితి భావః. స్వర్భూజామర సురభిచింతామణిగణే స్వర్భూజాః అమరతరవః అమరసురభిః కామధేనుః చింతామణయః చింతితమాత్రదాయినో మణయః తేషాం గణః సమూహః తస్మిన్ గృహస్థే సతి ఈశ్వరస్యానంతశక్తిత్వాత్తేషాం తద్విధేయత్వేన తద్గృహస్థితత్వం సంభవతీతి భావః. శీతాంశౌ చంద్రే శిరస్థే సతి శిరసిస్థితే సతి చంద్రశేఖరత్వప్రసిద్ధేరితి భావః. అఖిలశుభే అఖండమంగళే చరణ యుగళస్థే సతి పాదద్వంద్వగతే సతి తచ్చరణానాం సర్వమంగళసిద్ధేరితి భావః. పూర్వోక్తేభ్యో హేతుభ్యః కేనాపి వస్తూపచారేణ తవ ప్రయోజ నాభావాత్ కంకిదృగ్విధమర్థం పదార్థం భవత్తోషకరమహం దాస్యే దాస్యామి అతో హేతోః మమ మనః త్వదర్థం త్వచ్ఛేషం భవతు భూయాత్ సర్వార్థసిద్ధత్వేనేతరానపేక్షణాద్ధేతోః తవ కర్తవ్య ముపచార మపశ్యన్నహం కేవలం మనసస్త్వదాయత్తతాం ప్రార్థయామీతి భావః.

ఉదాహరింపంబోవు హేతువులవలన నట్టిఫలంబులు చేకూఱుటంబట్టి తాను ధన్యుఁడనైతి ననుకొనుచున్నారు:—

సారూప్యం తవ పూజనే శివ మహాదేవేతి సంకీర్తనే
సామీప్యం శివభక్తిధుర్యజనతాసాంగత్యసంభాషణే,
సాలోక్యం చ చరాచరాత్మకతనుధ్యానే భవానీపతే
సాయుజ్యంమమసిద్ధమత్ర భవతిస్వామిన్కృతార్థోఽస్మ్యహమ్.

టీ. భోస్వామిన్ = ఓసర్వాధ్యక్షుఁడా! తవ=నీయొక్క, పూజనే = పూజచేసినప్పుడు, సారూప్యం = సమానరూపముబొందుటయు, శివమహాదేవేతి సంకీర్తనే = హేశివా హేమహాదేవా అని యిట్లు కీర్తించినప్పుడు, సామీప్యం = సమీపమందుండుటయు, శివ...ణే - శివభక్తి ధుర్య=ఈశ్వర భక్తి యనుభారమును వహించుచున్న, జనతా=జనసమూహముయొక్క, సాంగత్యసంభాషణే = సహవాసము, సల్లాపమును గలిగినప్పుడు, సాలోక్యం = ఒక్కలోకమందునికియు, హేభవానీపతే = ఓసాంబమూర్తీ ! చ...నే -

చరాచరాత్మక=స్థావరజంగమరూపమైన, తను=మూర్తియొక్క, ధ్యానే = ధ్యానముచేసినప్పుడు, సాయుజ్యం = నీతోడనైక్యమును, మమ = నాకు, అత్ర = ఈజన్మమందు, సిద్ధం భవతి = సిద్ధించుచున్నది. (అతః = కనుక) అహం=నేను, కృతార్థః = ధన్యుఁడను, అస్మి=అగుచున్నాను.

తా. దేవా ! నీపూజయందు సారూప్యమును, నీనామసంకీర్తనమందు సామీప్యము, నీభక్తులతోఁ గూడి కథాకాలక్షేపములు చేయుపట్ల సాలోక్యము, చరాచరాత్మకమైన నీమూర్తిధ్యానమందు సాయుజ్యమును గూడ నాకీలోకమందే దయచేయుచుంటివిగాన ధన్యుఁడనైతిని.

అవ. వక్ష్యమాణహేతుభిర్వక్ష్యమాణఫలసిద్ధేరాత్మనా కృతార్థతాం స్మరతి:—

వ్యా. సారూప్యమితి. భో స్వామిన్ సర్వాధ్యక్ష తవ పూజనే కృతే సతి సారూప్యం సరూపతాసిద్ధిర్భవతి భో శివ మహాదేవ ఇతి దేవసంకీర్తనే కృతే సతి తవ సామిప్యం సమీపవర్తిత్వం సిద్ధం భవతి సాంగత్యం సంగతస్య భావ స్సాంగత్య మేకాధికరణవర్తిత్వం చ సంభాషణం సమ్యగాలాపః తయోస్సమాహారస్సాంగత్యసంభాషణం శివే భక్తిశ్శివభక్తిస్సైవ ధూః భార శ్శివభక్తిధూః తాం వహతీతి శివభక్తిధుర్యా జనానాం సమూహో జనతా సాచ సాచ శివభక్తిధుర్యజనతా తస్యాస్సాంగత్యసంభాషణే కృతే సతి సాలోక్యం సమానో లోకో యస్యసలోకస్తస్య భావస్సాలోక్యం సమాన లోకవర్తిత్వమితి యావత్. తత్సిద్ధం భవతి భో భవానీపతే భవస్య పత్నీ భవానీతి యౌగికార్థో న వివక్షితః, అన్యోన్యాశ్రయదోషప్రసంగాత్, కిం తు రూఢ్యా అంబికా అర్థః. తస్యాః పతిః భవానీపతి స్తస్య సంబుద్ధిః భో భవానీపతే తవ చరాచరాత్మకతనుధ్యానే స్థావరజంగమలక్షణమూర్తిధ్యానే కృతే స త్యత్రాస్మిన్ జన్మని మమ సహ యుజ్యత ఇతి సయుక్త స్తస్య భావస్సాయుజ్యం తచ్చ సిద్ధం భవత్యతోఽహం కృతార్థోఽస్మి కృతః ప్రాప్తః అర్థలాభో యస్య సోఽస్మి భవామి.

వేఱొకతెఱంగునఁ బ్రార్థించుచున్నారు:—

త్వత్పాదాంబుజమర్చయామి పరమం త్వాం చింతయా
మ్యన్వహం, త్వామీశం శరణం వ్రజామి వచసా త్వా
మేవ యాచే విభో, వీక్షాం మే దిశ చాక్షుషీం సకరుణాం
దివ్యైశ్చిరం ప్రార్థితాం, శంభో లోకగురో మదీయమన
సస్సౌఖ్యోపదేశం కురు. 29

టీ. హేవిభో=ఓసర్వవ్యాపకుఁడా! పరమం = సర్వోత్కృష్టమైన, త్వత్పాదాంబుజం = నీపాదపద్మమును, అర్చయామి = పూజించుచున్నాను, అన్వహం = ప్రతిదినమును, త్వాం = నిన్ను, చింతయామి=తలఁచుచున్నాను, ఈశం = జగత్కర్తవగు, త్వాం = నిన్ను, శరణం = జననమరణములనుండి రక్షించు దిక్కుగా, వ్రజామి = పొందుచున్నాను, వచసా = వాక్కుచేత, త్వామేవ = నిన్నే, యాచే = (అభీష్టమును) యాచించుచున్నాను, దివ్యైః = దేవతలచేతను, చిరం = చాలకాలముగా, ప్రార్థితాం = ప్రార్థింపఁబడిన దియు, సకరుణాం = ప్రేమతోఁ గూడినదియు, చాక్షుషీం = నేత్రముల సంబంధమైన, వీక్షాం = కటాక్షప్రసారమును, మే = నాకు, దిశ = ఇమ్ము, శంభో=సుఖకరుఁడా, లోకగురో = భక్తలోకమునకు రహస్యార్థములను దెలియఁజేయువాఁడా, మదీయమనసః = నామనస్సునకు, సౌఖ్యోపదేశం = బ్రహ్మోపదేశమును, కురు=చేయుమా.

తా. పార్వతీమనోవల్లభా! నీపాదార్చనము చేయుచుఁ బ్రతిదినము నిన్ను దలంచుచు శరణుబొంది వేఁడుకొనియెద. దయచేసి నిఖిలదేవతా ప్రార్థనీయమైన నీకరుణాకటాక్షమును నాయందు రానిచ్చి జననమరణ క్లేశంబులఁ దొలఁగించుచు బ్రహ్మోపదేశ మొనర్చుము.

అవ. పునః ప్రకారాంతరేణ తం ప్రార్థయతే:—

వ్యా. త్వదితి. హే విభో వివిధేన ప్రకారేణ భవతీతి విభు స్తస్య సంబుద్ధిః సకలభువనవ్యాపకేత్యర్థః. పరమం సర్వోత్కృష్టం త్వత్పాదాం

ఋజం తవ పాదః అంబుజమివేత్యుపమితసమాసః. తదర్చయామి పూజయామ్యర్చాయాః కాయికత్వా ద్ధస్తాదిభిః పూజయామీతి ఫలితో౽ర్థః. అన్వహం దినేదినే త్వా మేతాదృశం భక్తపరాధీనం చింతయామి ధ్యాయామ్యేవం పూజానంతరధ్యానం కృత్వా సంరక్షణం శరణం యాచతే—ఈశం జగత్కర్తారం త్వాం శరణం జననమరణభయనివారకం వ్రజామి ప్రపద్యే వచసా వాగింద్రియేణ త్వామేవ ఏవకారేణ తదితరేషాం యాచ్ఞాకర్మత్వం వ్యావర్త్యతే. ఇష్టం ధాతోర్ద్వికర్మకత్వా దిష్టమిత్యధ్యాహార్యం. యాచే ప్రార్థయే తదిష్టం కిమితి చేదాహ.—దివ్యైర్దేవతాసమూహైః హే శంభో సుఖజనక లోకగురో లోకానాం భక్తజనానాం గురో రహస్యార్థప్రకాశక మే మహ్యం దివ్యైర్దివిభవైర్దైవైశ్చిరం చిరకాలాత్ప్రార్థితాం సకరుణాం కరుణా సహితా మతిప్రీత్యా సహ వర్తత ఇతి సకరుణాం తాం చాక్షుషీం చక్షుస్సంబంధినీం కటాక్షవీక్షణరూపాం దిశ దేహి సుఖమేవ సౌఖ్యం స్వార్థే తద్ధితః. సుఖస్వరూపం బ్రహ్మ తస్యోపదేశం కుర్వాత్మనః బ్రహ్మతాదాత్మ్యబోధనం కుర్విత్యభిప్రాయః. మదీయమనసః మమ సంబంధి మానసస్య సౌఖ్యోపదేశం కురు కురుష్వ విషయసుఖస్యానిత్యత్వేన దుఃఖోత్తరత్వేన చ తదుపేక్ష్య సౌఖ్యం బ్రహ్మేతి బ్రహ్మపర్యంతానుధావనం కృతమితి ధ్యేయమ్.

ఇప్పుడు నే నున్నస్థితిలో నీశుశ్రూష చేయఁజాల నని యనుచున్నారు:—

వస్త్రోద్ధూతవిధౌ సహస్రకరతా పుష్పార్చనే విష్ణుతా
గంధే గంధవహాత్మతాన్నపచనే బర్హిర్ముఖాధ్యక్షతా,
పాత్రే కాంచనగర్భతాస్తి మయి చేద్బాలేందుచూడామణే
శుశ్రూషాంకరవాణి తే పశుపతే స్వామిన్ త్రిలోకీగురో

టీ. హేబాలేందు చూడామణే = ఓచంద్రశేఖరుఁడా! హేపశుపతే = సంసారబంధమోచకుఁడా! హేస్వామిన్ = ఓసర్వశరీరాధ్యక్షా!

త్రిలోకీగురో=మూఁడులోకములకును రహస్యార్థములను ప్రకటించువాఁడా! తే=నీయొక్క, వస్త్రోద్ధూతవిధౌ=వస్త్రోపచారము చేయుటయందు, సహస్రకరతా=సూర్యుఁడగుటయు (వేయికరములుగలుగుట), పుష్పార్చనే=పుష్పోపహారార్పణమందు, విష్ణుతా=విష్ణువగుటయు (వ్యాపకత్వము), గంధే = గంధోపచారమందు, గంధవహాత్మతా=వాయురూపుఁడగుటయు, అన్నపచనే=అన్నము వండుటయందు (హవిరుపచారము చేయుటయందు), బర్హిర్ముఖాధ్యక్షతా= ఇంద్రుఁడగుటయు (అగ్నిముఖుల కధ్యక్షుఁడగుట), పాత్రే = పాత్రోపచారమందు (అర్ఘ్యవిధి), కాంచనగర్భతా=హిరణ్యగర్భుఁడగుటయు (ధనపూర్ణుఁడగుట). మయి = నాయందు, అస్తిచేత్ = ఉన్నయెడల, తే = నీయొక్క, శుశ్రూషాం=సేవను, కరవాణి = చేయఁజాలుదును.

తా. సర్వవ్యాపకా! నీకు వస్త్రోపచారము చేయుటకు వేయిచేతుల వాఁడు గావలయు. నీకు పుష్పోపచారము చేయుటకు వ్యాపకుండు గావలయు. నీకు గంధోపచారము చేయుటకు గంధవహుండు గావలయు. వంట చేసి నీకు హవిస్సు నివేదనచేయుట కగ్నిముఖాధ్యక్షుండు గావలయు. నీకర్ఘ్యపాత్రము సమర్పించుట కాగర్భశ్రీమంతుఁడు గావలయు. అట్టిసూర్యుండును, విష్ణువును, వాయుదేవుఁడును, దేవేంద్రుఁడును, హిరణ్యగర్భుండును నైననే కాక నీ కుపచారముచేయ నాతరమా?

అవ. ఈదృశస్య తవైవంభూతోఽహం శుశ్రూషాం కర్తుం న ప్రభవామీత్యాహ:—

వ్యా. వస్త్రోద్ధూతేతి. హే బాలేందుచూడామణే చంద్రశేఖర హే పశుపతే పశూనాం సంసారబద్ధానాం పతే బంధవిమోచక స్వామిన్ సర్వశరీరాధ్యక్ష నాన్యతోఽస్తి ద్రష్టేతి శ్రుతేః. త్రిలోకీగురో లోకత్రయ స్యాపి గూఢార్థప్రకాశక ప్రథమ తృతీయ సంబుద్ధిభ్యాం తస్య వ్యాపకతా ప్రత్యాయ్యతే. ద్వితీయచతుర్థాభ్యాం పాశవిమోచకత్వం రహస్యార్థబోధకత్వం చ ప్రత్యాయ్యతే. ఏతావన్మహిమ్నస్తవ శుశ్రూషాం తదా కరవాణి విరచయాని కదేతి చేత్ వస్త్రోద్ధూతవిధౌ వస్త్రోపచారవిధానే సహస్రకరతా

సూర్యతా మయ్యస్తి చేత్ కరసహస్రస్య లోకత్రయవ్యాపకత్వేన వ్యాపకీభూతపరమేశ్వరాచ్ఛాదకత్వం సంభవతి నేతరస్యేత్యభిప్రేత్యాత్మని తత్తాసంభావనం పుష్పార్చనే తదనంతరకర్తవ్యపుష్పోపచారవిధానే విష్ణుతా విష్ణోర్భావః విష్ణుతా వ్యాపకత్వం విష్ణుసదృశవ్యాపకత్వమిత్యర్థః. మయ్యస్తి చేత్ గంధే గంధోపచారే గంధవహాత్మతా వాయుస్వరూపతా విలక్షణగంధప్రాపకత్వశక్తేః వాయౌ విద్యమానత్వాత్. తత్తాసంభావనమన్నపచనే పక్వహవిరుపచారే బర్హిర్ముఖాధ్యక్షతా బర్హిరగ్నిర్ముఖం యేషాం తేషామధ్యక్షః ఇంద్రః తత్తా చ మయ్యస్తి చేత్తవ శుశ్రూషాం తదా కరవాణి పాత్రే పాత్రోపచారే కాంచనగర్భతా హిరణ్యగర్భత్వం బ్రహ్మత్వ మర్థపూర్ణత్వం చ మయ్యస్తిచేత్తదా తవ శుశ్రూషాం కరణీవాత్యన్వయః.

పరమేశ్వరునియందున్న లోకోత్తరమైనశక్తిని జూపుచున్నారు:—

నాలం వా పరమోపకారకమిదం త్వేకం పశూనాం పతే
పశ్యన్కుక్షిగతాన్ చరాచరగణాన్ బాహ్యస్థితాన్ రక్షితుమ్
సర్వామర్త్యపలాయనౌషధమతిజ్వాలాకరం భీకరం
నిక్షిప్తం గరళం గళే న గిళితం నోద్గీర్ణమేవ త్వయా. 31

టీ. హేపశూనాంపతే = ఓభూతనాథా! కుక్షిగతాన్ = కడుపులోనున్న, చరాచరగణాన్ = స్థావరజంగమసమూహములను, బాహ్యస్థితాన్ = వెలుపలనున్నవారలను, రక్షితుం = కాపాడుటకు, పశ్యన్ = ఆలోచించుచు, త్వయా = నీచేత, అతిజ్వాలాకరం=మిక్కిలి తాపము కలుగఁజేయునదియు, భీకరం = భయంకరమును నగు, గరళం = కాలకూటవిషము, స...ధం-సర్వామర్త్య = సమస్తదేవతలయొక్కయు, పలాయన = పాఱిపోవుటయనియెడు రోగమునకు, ఔషధం = మందగునట్లుగా, గళే = కంఠమందు, నిక్షిప్తం = నిలుపఁబడినదై, న గిళితం = మ్రింగఁబడలేదు, నోద్గీర్ణమేవ = వెడల నుమియఁబడనులేదు, పరమోపకారకం = మిక్కిలియుప

కారకమైన, ఇదం ఏకం = ఇది యొక్కటియే, నాలంవా = (నీమహిమ దెలియుటకు) చాలదా.

తా. నిఖిలలోకభయంకరమై సంతాపకరమైన కాలకూటమును భయపడి పాఱిపోవుదేవతల నూఱడించుటకుఁగా నీకంఠమందె యుంచుకొని ఉమియక మ్రింగక కడుపులోనివారలకును వెలుపలివారలకును బాధ గలుగకుండ మహోపకార మొనర్చితివి. దేవా! నీమహిమ యెఱుంగుట కీదృష్టాంత మొక్కఁడు చాలదా!

అవ. పరమేశ్వరనిష్ఠ సర్వాతిశాయిశక్తిమత్త్వం ప్రదర్శయితుమాహ:-

వ్యా. నేతి. భో పశూనాంపతే ఏవం సంబోధనేన జగతా మవశ్యభరణీయత్వం సూచ్యతే. కుక్షిగతా నుదరస్థితాన్ చరాచరగణాన్ స్థావరజంగమసమూహాన్ బాహ్యస్థితాంశ్చ తాన్ రక్షితుం నిర్భయాన్ కర్తుం పశ్యన్ పర్యాలోచయన్ భూ స్త్వ మిత్థం పర్యాలోచ్య త్వయా అతిజ్వాలాకర మత్యంతతాపకరం భీకరం భయజనకం గరళం కాలకూటం సర్వామర్త్యపలాయనౌషధం యథా తథా అమర్త్యాః అమరణధర్మకాః సర్వే దేవాః తేషాం పలాయనమసహనేన దిశి దిశి ధావనం తదేవ రోగః ఏకదేశవివర్తిరూపకం తస్యౌషధం నివర్తకం యథా భవతి తథా గళే కంఠే నిక్షిప్తం స్థాపితమతఏవ న గిళితం న భక్షితం నోద్గీర్ణం చ బహిర్నోత్సృష్టం న వాంతం చేత్యర్థః. ఏవకారశ్చార్థః. అవ్యయానా మనేకార్థత్వాదేకం పరమోపకారకమతిశయేనానుగ్రాహకమిద మిత్థంకరణం తవ మహిమావగతయే నాలం వా న పర్యాప్తం వా వా శబ్దః కాకుస్వరసూచకః. తుశబ్దోఽన్యేషామీదృశం మహిమానం వారయ తీత్థంకరణ మనితరసాధారణం త్వన్మహిమానం గమయతీతి భావః.

పరమశివుఁడు తీసికొనిన విషమును గూర్చి మూఁడువిధములఁ బ్రశ్నించుచున్నారు:—

జ్వాలోగ్రస్సకలామరాతిభయదః క్ష్వేళః కథం వా త్వయా
దృష్టః కించ కరే ధృతః కరతలే కిం పక్వజంబూఫలమ్,

జిహ్వాయాం నిహితశ్చ సిద్ధఘుటికా వా కంఠదేశే భృతః
కింతే నీలమణిర్విభూషణమయం శంభో మహాత్మన్వద.

టీ. హేమహాత్మన్=సర్వజ్ఞుఁడవైన యీశ్వరుఁడా! జ్వాలోగ్రః=మంటలచేత సహింపఁగూడనిదియు, స...దః-సకలామర = అందఱు దేవతలకు, అతిభయదః=మిగుల భయంకరమునగు, క్ష్వేళః=విషము, త్వయా = నీచేత, కథంవా=ఎట్లుగా, దృష్టః=చూడఁబడినది? కించ = అంతియకాక, కరే = హస్తమందు, ధృతః = ధరించఁబడినది(చేతితోఁ దాఁకఁబడినది)? కరతలే=అఱచేతియందు, నిహితః=ఉంచుకొనఁబడినది? పక్వజంబూఫలంకిం=పండిన నేరేడుపండా యేమి? జిహ్వాయాంచ=నాలుకయందును, నిహితః=వేసికొనఁబడినది, సిద్ధఘుటికావా = సకలసిద్ధికారియగు నౌషధఘుటికయాయేమి? కంఠదేశే=కంఠప్రదేశమందు, భృతః = భరింపఁబడినది? అయం=ఈకాలకూటవిషము, తే=నీకు, విభూషణం = అలంకారమైన, నీలమణిః కిం=ఇంద్రనీలమాణిక్యమా యేమి? వద=చెప్పుము.

తా. తీవ్రజ్వాలలు గ్రమ్ముచు సకలదేవతలకును భయంకరమైన యీ కాలకూటవిషమును కన్నులతో గాంచుటయేకాక చేతితో యెత్తి అఱచేతిలో నుంచుకొంటి వది నేరేడుపండా ఏమి? ఇదిగాక నాలుకమీఁద వేసికొన్నావు. సిద్ధఘుటికయా ఏమి? మఱియును కంఠమందటులనే యుంచుకొంటివిది యింద్రనీలమాణిక్యమా ఏమి? చెప్పుము.

అవ. పరమశివపరిగృహీతం విషం త్రేధా వికల్ప్య పృచ్ఛతి:—

వా. జ్వాలేతి. భో మహాత్మన్ అపరిచ్ఛిన్నస్వరూప సర్వజ్ఞేతి యావత్. జ్వాలోగ్రః జ్వాలాభిస్సర్వతో వ్యాపినీభిః కీలాభిః "వహ్నేర్ద్వయో ర్జ్వాలకీలా" విత్యమరః. క్ష్వేళస్యాపి వహ్నితుల్యత్వా జ్జ్వాలానాం గౌణ్యా వృత్త్యా తద్ధర్మత్వోపపత్తిః. ఉగ్రః అసహ్యః సకలామరాతిభయద స్సకలదేవతాతిభయంకరః క్ష్వేళః త్వయా కథం వా దృష్టః కించ కరేచ ధృతః గృహీతః కరతలే నిహితశ్చ అతః పక్వజంబూఫలం కిం సఏవ క్ష్వేళః జిహ్వా

యాం నిహితశ్చ అతః సిద్ధఘుటికావా సకలసిద్ధికారిణీ ఘుటికా ఔషధగోల కంవా కంఠదేశే భృతశ్చాతో౽యం తే భూషణం నీలమణిః కిం వద బ్రూహి కింవా శబ్దా సర్వత్ర ప్రశ్నార్థకా. స్పష్టార్థో౽యమ్.

దిగువ నుదాహరింపఁబోవు సాధనములలో నేదేని యొక్కదానిచేత మోక్షము సులభమగుట నూహించి యితరదేవతానుసరణము విఫల మనుచున్నారు:—

నాలం వా సకృదేవ దేవ భవతస్సేవా నతిర్వా నుతిః
పూజా వా స్మరణం కథాశ్రవణమప్యాలోకనం మాదృశామ్,
స్వామిన్నస్థిర దేవతానుసరణాయాసేన కిం లభ్యతే
కా వా ముక్తిరితః కుతో భవతి చేత్కిం ప్రార్థనీయం తదా.

టీ. హేస్వామిన్ = సర్వభూతాధ్యక్షుండ వైనదేవా! భవతః = నీయొక్క, నతిర్వా = కాయికమైననమస్కారమేని, నుతిర్వా = వాక్కుతోడి స్తోత్రమేని, పూజావా = పూజయేని, స్మరణం=మనసులో స్మరించుటయేని. కథాశ్రవణమపి = చెవులతో నీచరిత్రలు వినుటయేని, ఆలోకనం= కన్నులతో నీమూర్తిఁ జూచుటయేని, సకృదేవ = ఒక్కమాఱుమాత్రమే, భవతః=నీయొక్క, సేవా=భజనము, మాదృశాం = నావంటివారలకు, నాలం వా=(ముక్తియొసఁగ) చాలదా? ఇతః=ఈపైయుపాయమును విడిచి, ముక్తిః =మోక్షము, కావా=ఎట్టిది ? కుతో౽పి = పైయుపాయములలోనే యొక దానినుండియైనను, భవతిచేత్ = ముక్తిగలుగునేని, తదా = అప్పుడు, అ... న-అస్థిర=శాశ్వతముగాని, దేవతా=దేవతలయొక్క, అనుసరణాయాసేన= ఆశ్రయించు ప్రయత్నముచేత, కింలభ్యతే = ఏమిలాభమగును. ప్రార్థనీయం =కోరఁదగినదియు, కిం=ఏమున్నది?

తా. ఓస్వామీ ! మహాదేవా ! కాయిక వాచిక మానసికంబు లగు నమస్కారము, స్తోత్రము, స్మరణము మున్నగు నీసేవలయం దొక్కొక్కటియు మోక్షమునకు సంపూర్ణసాధన మగును. ఈయుపాయములను వీడి వేఱ

మోక్షములేదు అస్థిరులయిన యితరదేవతల ననుసరించి యేమిలాభము? వారిని కోరఁదగిన దేమున్నది?

అవ. వక్ష్యమాణానాం సాధనానా మన్యతమేన ముక్తిస్సులభేతి మత్వాన్యదేవతానుసరణే వైయర్థ్యముపపాదయతి:—

వ్యా. నాలమితి. హేస్వామిన్ సర్వభూతాధ్యక్ష దేవ స్వప్రకాశ స్వరూప భవతస్తవ సకృత్సేవా ఆవృత్త్యా వినా భజనం కరణత్రయసాధారణమిదం. ఇదమేవ విశిష్యాహ—నతిర్వా నమస్కారో వా ఇదం కాయికం నుతిః స్తోత్రం వా ఇదం సేవనం వాచికం పూజా వా సపర్యావా ఇదం చ సర్వసాధారణం స్మరణం స్మృతిరిదం సేవనం మానసికం కథాశ్రవణమపి చరిత్రశ్రుతిరపీదం శ్రౌత్రమాలోచనం చ దర్శనం చ చాక్షుష మేతదేవము క్తానా మన్యతమ త్వద్భజనం మాదృశా మస్మద్విధానాం ముక్తిప్రాపణేనాలం వా న పర్యాప్తం వా అంతిమో వా శబ్దః కాక్వర్థః. ఆదిమాః వాశబ్దాః వికల్పార్థాః ఇదమేవ పర్యాప్తమితి పర్యవసితోఽర్థః. ఇతః ఇమమన్యతమ ముపాయం విహాయ ప్రాప్యాముక్తిః కా వా కీదృశీతి ప్రశ్నార్థే కాకుః న కాపీత్యర్థః. ఉక్తానాం మధ్యే కుతోఽప్యుపాయాన్ముక్తిర్భవతీతి చేత్తదా అస్థిరదేవతానుసరణాయాసేన అస్థిరాః యా దేవతాః ఉపాధ్యభిమానప్ర యుక్త మస్థిరత్వం తాసా మనుసరణం భజనం తస్య య ఆయాసస్తదనుకూల ప్రయత్నవిశేష స్తేన కిం లభ్యతే తతః ప్రార్థనీయం కిం న కిమపీత్యర్థః. ఉక్తానాం భజనానాం మధ్యే సకృత్కృతమప్యేకమేవ భజనం ముక్తిప్రాపణే పర్యాప్తమితి భావః.

ఆపరమశివుని తెలుఁగు మఱి యేరికిని రాదని చెప్పుచున్నారు:—

కిం బ్రూమస్తవ సాహసం పశుపతే కస్యాస్తి శంభో భవ
ద్ధైర్యం చేదృశ మాత్మనస్థితిరియం చాన్యైః కథం లభ్యతే,
భ్రశ్యద్దేవగణం త్రసన్మునిగణం నశ్యత్ప్రపంచం లయం
పశ్యన్నిర్భయ ఏక ఏవ విహరత్యానందసాంద్రో భవాన్.

టీ. హేపశుపతే=ఓభూతనాథా! హేశంభో = ఓశంకరా, తవ = నీయొక్క, సాహసం= తెగింపు (అసాధ్యసాధనము), కింబ్రూమః=ఏమనిచెప్పుదుము? ఈదృశం=ఇటువంటి, భవద్ధైర్యం=నీధైర్యము, కస్య=ఎవ్వనికి, అస్తి =కలదు? ఇయం=ఈ (ఇట్టి), ఆత్మనః=తన (నీ) యొక్క, స్థితిశ్చ=ఉనికియును, అన్యైః=ఇతరులచేత, కథం = ఎట్లుగా, లభ్యతే = పొందఁబడును? ఆనందసాంద్రః = ఆనందముతో నిండియున్న, భవాన్=నీవు, భ్రశ్యద్దేవగణం = పడిపోవు దేవతాగణంబును, త్రస్యన్మునిగణం = భయపడుచున్న మునిగణంబును, నశ్యత్ప్రపంచం=మాయమై పోవుచున్న ప్రపంచమునుంగలదియగు, లయం = ప్రళయకాలమును, పశ్యన్ = చూచుచు, నిర్భయః= భయము లేనివాఁడవై, ఏకఏవ=ఒక్కఁడవే, విహరతి=విహరించుచున్నావు.

తా. ఓపశుపతీ! ఏమి నీసాహసము? ఏమి నీధైర్యము? మఱియెవ్వరేని యిట్లు నిలిచియుండఁ గలుగుదురా? నాశోన్ముఖులై దేవతలందఱు నిటునటు పాఱఁజూచుచుండ మునులందఱు గడగడలాడుచు భయకంపితులగుచుండ తుదకు దృశ్యప్రపంచమంతయు నశించిపోవుచుండ నీవొక్కఁడవే గదా నిర్భయుఁడవై పరమానందపరిపూర్ణుఁడవై మహాప్రళయమం దోటులేక విలసిల్లుచుంటివి!

అవ. పరమశివస్య స్థితిరన్యదుర్లభేత్యాహ:—

వ్యా. కిమితి. హే పశుపతే శంభో తవ సాహసం దుర్ఘటకరణం కిం బ్రూమః కిమితి వదామః ఈదృశం వక్ష్యమాణవిషయం ధైర్యం నిశ్చయః కస్యాస్తి నకస్యాపీత్యర్థః. ఇయ మాత్మస్థితిశ్చ ఇత్థంభూతమాత్మనోఽవస్థానం చాన్యై స్త్వదితరైః కథం కేన ప్రకారేణ లభ్యతే త్వదితరే తత్ప్రకారావభిజ్ఞా ఇతి భావః. ఆనందసాంద్రః నిబిడానందస్వరూపః భవాన్ త్వం భ్రశ్య ద్దేవగణం భ్రశ్యన్ స్వస్థానేభ్య శ్చ్యవన్ దేవగణః సురసమూహో యస్మిన్ త్రసన్ మునిగణః బిభ్యన్మునిగణో ఋషిగణో యస్మిన్

నశ్యత్ప్రపంచం ప్రపంచః దృశ్యమాత్రం నశ్యన్ అదర్శనం ప్రాప్నువన్ యస్మిన్ లీయతేఽస్మిన్ సర్వమితి లయః ప్రళయకాలః తం పశ్యన్ సన్ నిర్భయః భయరహితః ఏకఏవ విహరతీతి యత్ ఇయ మవస్థితిరితి పూర్వేణాన్వయః. యద్యపి మహాప్రళయే నాశప్రతియోగిత్వం పరమశివేతరేషాం సర్వేషా మవిశిష్టం తథాపి దేవగణమునిగణయోర్భ్రాంశత్రాసకథనం నాశపూర్వావస్థాప్రదర్శనమితి జ్ఞేయం. మహాప్రళయేఽప్యవస్థానప్రతిపాదనాత్పరమశివస్య నిత్యత్వమవసీయతే.

'పరమశివుని గుణంబులన్నియుఁ దెలిసినట్లేకదా ! ఆతఁడు పరమాప్తుఁడని మాత్రము స్మరించుచుండెదను.' అని ప్రతిజ్ఞ చేయుచున్నారు:—

యోగక్షేమధురంధరస్య సకలశ్రేయఃప్రదోద్యోగినో
దృష్టాదృష్టమతోపదేశకృతినో బాహ్యాంతరవ్యాపినః,
సర్వజ్ఞస్య దయాకరస్య భవతః కిం వేదితవ్యం మయా
శంభో త్వంపరమాంతరంగ ఇతి మే చిత్తే స్మరామ్యన్వహం.

టీ. యో...స్య - యోగ = అలభ్యవస్తువులను లభింపఁ జేయుట యందును, క్షేమ=లబ్ధమైనదానిని పరిపాలించుటయందును, ధురంధరస్య=భారమును వహించినట్టియు, సకలశ్రేయః ప్రదోద్యోగినః = సమస్త శుభంబుల నిచ్చెడు నట్టి యుద్యోగము గలిగినట్టియు, దృ...నః-దృష్టాదృష్ట = ఐహికాముష్మికములకు, మత = సమ్మతమైన యుపాయమును, ఉపదేశకృతినః= ఉపదేశించు నేర్పుగలిగినట్టియు, బాహ్యాంతరవ్యాపినః = బాహ్యప్రపంచమందును నిండియున్నట్టియు, సర్వజ్ఞస్య = సర్వజ్ఞుఁడ వైనట్టియు, దయాకరస్య = దయఁజూచునట్టియు, భవతః = నీయొక్క (సంబంధమైనది), మయా = నాచేతను, వేదితవ్యం = తెలియఁదగినదియు, కిం = ఏమియున్నది? త్వం = నీవు, మే = నాకు, పరమాంతరంగః = అత్యంతాప్తుఁడవు, ఇతి=అని, అన్వహం=ప్రతిదినమును, చిత్తే = మనస్సునందు, స్మరామి=తలఁచుచున్నాను.

తా. ప్రజలయోగక్షేమభారము వహించుట, సకల శ్రేయస్సుల నొసఁగుచుండుట, ఐహికాముష్మికసాధనంబులైన యుపాయముల నుపదేశించుట, ఎక్కడఁ జూచినను తానయై నిండియుండుట, సర్వజ్ఞత్వము, ఎల్లరను దయతోఁ జూచుట, ఇవియన్నియు నీగుణములు గదా! పరమేశ్వరా! మహాదేవా! మహానుభావా! ఇంక నేనేమి తెలిసికొనవలయును! నీవే నాకు పరమాప్తుఁడ వని యెల్లవేళలను దలంతును. అదియే నాకు శ్రేయస్కరమగుఁగాక!

అవ. పరమశివస్య గుణాన్ విదితప్రాయాన్మత్వా తస్య పరమాప్తత్వస్మరణం ప్రతిజానీతే:—

వ్యా. యోగక్షేమ ఇతి. శంభో యోగక్షేమధురంధరస్య ధరతి సహతీతి ధరః ధురో ధరః ధురంధరః అలబ్ధస్య లాభో యోగః లబ్ధస్య పరిపాలనం క్షేమ స్తయోర్ధురంధరస్య సకలశ్రేయః ప్రదోద్యోగినః సకలాని చ తాని శ్రేయాంసి చ తాని ప్రదదాతీతి తత్ప్రద స్సచాసావుద్యోగశ్చ సోఽస్యాస్తీతి సకలశ్రేయః ప్రదోద్యోగీ తస్య దృష్టాదృష్టమతోపదేశకృతినః దృష్టమైహిక మదృష్ట మాముష్మిక మేతదుభయఫలకత్వేనాభిమతో య ఉపాయ స్తస్యోపదేశ స్తత్ర కృతినస్సమర్థస్య బాహ్యాంతరవ్యాపినః బహిర్భవాని బాహ్యాన్యంతర్భవాన్యాంతరాణి తాని వ్యాప్నోతీతి వ్యాప్య తిష్ఠతీతి తద్వ్యాపినస్సర్వజ్ఞస్య సర్వం జానాతీతి సర్వజ్ఞస్తస్య దయాకరస్య కరోతీతి కరః దయాయాః కరః దయాకర స్తస్య భవతః భవత్సంబంధి మయా వేదితవ్యం జ్ఞాతవ్యం కిం కిమస్తీతి శేషః. త్వం మే పరమాంతరంగ అత్యంతాప్తః ఇత్యన్వహ మనుదిన మహం చిత్తే స్మరామి సర్వదా త్వయి పరమాప్తత్వస్మరణం మమ శ్రేయస్కరమితి భావః.

భక్తో భక్తిగుణావృతే ముదమృతాపూర్ణే ప్రసన్నే మనః
కుంభే సాంబ తవాంఘ్రిపల్లవయుగం సంస్థాప్య సంవిత్ఫలమ్।
సత్త్వం మంత్రముదీరయన్ నిజశరీరాగారశుద్ధిం వహన్
పుణ్యాహం ప్రకటీకరోమి రుచిరం కల్యాణమాపాదయన్.

టీ. హేసాంబ = ఓసాంబమూర్తీ! భక్తః = భక్తుఁడనైన నేను, నిజ శరీర = స్వకీయశరీరమనునట్టి, అగారశుద్ధిం = గృహముయొక్క పరిశుద్ధిని (దోషములు లేమి), వహన్ = సంపాదించుచున్నవాఁడనై, రుచిరం = మనస్సునకింపైన, కల్యాణం = మంగళమనియెడు వివాహమంగళమును, ఆపాదయన్ = సంపాదింపఁ బోవుచు, భక్తిగుణావృతే = భక్తియను నూలుపోఁగులతోఁ జుట్టఁబడినదియు, ముదమృతాపూర్ణే = సంతోషమనునట్టి యుదకములతో నిండించఁబడినదియు, ప్రసన్నే=స్వచ్ఛమైనదియు నగు, మనఃకుంభే = మనస్సను కలశమందు, తవ=నీయొక్క, అంఘ్రిపల్లవయుగం = పాదంబులను రెండు పల్లవములను, సంవిత్ఫలం = జ్ఞానంబను కొబ్బరిబోండంబును, సంస్థాప్య = ఉనిచి, సత్త్వం = సత్త్వగుణ ప్రధానమైన, మంత్రం = తారకమంత్రమును, ఉదీరయన్ = ఉచ్చరించుచు, పుణ్యాహం = పుణ్యాహవాచనమును, ప్రకటీకరోమి = ప్రకాశింపఁజేయుదును.

తా. ఓ సాంబమూర్తీ! నేను భక్తుండనై నాశరీరం బనుగృహంబును, నిర్దుష్టముగా శుద్ధపఱచికొని మనఃప్రియంబగు కల్యాణంబును గావింపఁ బూనియందులకుగా భక్తియను నూలుపోఁగులు చుట్టి సంతోషమనుజలంబుతో నించిన నామనస్సను కలశంబున నీపాదపల్లవములను, నీజ్ఞానంబను నారికేళఫలంబును జేర్చి కలశస్థాపనముచేసి తారకమంత్రోచ్చారణపూర్వకముగాఁ బుణ్యాహవాచనము నెఱవేర్తును. ఎల్లవేళలను మనస్ఫూర్తిగా మీపాదపద్మములను స్మరించెద నని తాత్పర్యము.

అవ. పదార్థరూపకేణ పరమశివం ప్రీణయతి.—

వ్యా. భక్తఇతి. హేసాంబ భక్తః నిజశరీరాగారశుద్ధిం వహన్ అహం నిజం ఆత్మీయం శరీరం తదేవాగారం గృహం తస్య శుద్ధిం దోషశూన్యతాం వహన్ సంపాదయ న్నహం రుచిరం మనఃప్రియం కల్యాణం మంగళం తదేవ వివాహం మంగళ మాపాదయ న్సంపాదయ న్ఫలే శతృప్రత్యయః. కల్యాణఫలక ఇత్యర్థః. తథా భూతస్సన్ భక్తిగుణావృతే భక్తిరేవ గుణస్తంతుస్తేనావృతే వేష్టితే ముదమృతాపూర్ణే ముత్సంతోషస్సైవామృతముదకం తే

నాపూర్ణే వ్యాప్తే ప్రసన్నే స్వచ్ఛే మనఃకుంభే మనః మానసమేవ కుంభః కలశ స్తస్మిన్ తవాంఘ్రి ఏవ పల్లవే కిసలయే తయోర్యుగంయుగ్మం సంవిత్ఫలం సంవిద్భవద్జ్ఞానమేవ ఫలం నారికేళఫలం తచ్చ సంస్థాప్య నిక్షిప్య సత్త్వం సత్త్వగుణప్రధానం మంత్రం తారకమంత్రముదీరయన్నుచ్చరన్ పుణ్యాహం పుణ్యాఖ్యాహం కర్మ ప్రకటీకరోమి ప్రకాశయామి మనసా త్వదంఘ్రి యుగళం సదా స్మరామీతి భావః.

విద్వాంసులు వేదసముద్రము తరిచి యందు సారముగా నిన్ను గ్రహింతురనుచున్నారు:—

ఆమ్నాయాంబుధిమాదరేణ సుమనస్సంఘాస్సముద్యన్మనో
మంథానం దృఢభక్తిరజ్జుసహితం కృత్వా మథిత్వా తతః,
సోమం కల్పతరుం సుపర్వసురభిం చింతామణిం ధీమతాం
నిత్యానందసుధాం నిరంతరరమాసౌభాగ్యమాతన్వతే. 37

టీ. సుమనస్సంఘాః = పండితబృందములు (దేవబృందములు), సముద్యత్ = గుణసముదాయముతో నొప్పుచున్న, మనః = మనస్సును, దృఢభక్తిరజ్జుసహితం = అచంచలభక్తి యనుత్రాడుతోఁ గూడిన, మంథానం = కవ్వముగా, కృత్వా = చేసి, ఆమ్నాయాంబుధిం = వేదసముద్రమును, ఆదరేణ=ఆసక్తితో, మథిత్వా=తరిచి, తతః=దానివలన, సోమం = చంద్రుని, కల్పతరుం = కల్పవృక్షమును, సుపర్వసురభిం = కామధేనువును, చింతామణిం = చింతామణిని, ధీమతాం = బుద్ధికి సమ్మతమైన, నిత్యానందసుధాం = శాశ్వతానందప్రదమైన యమృతమును, నిరంతరరమాసౌభాగ్యం = అవిచ్ఛిన్నలక్ష్మీ సమృద్ధిని, ధీమతాం = బుద్ధిమంతులకు, కల్పద్రుమం = కల్పవృక్షమువంటివాఁడును, సుపర్వసురభిం = కామధేనువువంటివాఁడును, చింతామణిం = చింతామణివంటివాఁడును, నిత్యానందసుధాం = అమృతమువంటి నిత్యానంద స్వరూపుఁడును, నిరంతరరమాసౌభాగ్యం = మోక్షలక్ష్మీ సమృద్ధి రూపుఁడునునగు, సోమం = ఉమాసమేతుఁ డగుపరమేశ్వరుని, ఆతన్వతే = విస్తరించి పొందుచున్నారు.

తా. దేవతలందఱును మందరగిరిని కవ్వముగాఁ జేసి సముద్రముమథించి కల్పవృక్షము, కామధేనువు, చింతామణి, అమృతము, చంద్రుఁడు వీనిని సంపాదించినట్లు విద్వాంసులందఱు తమమనస్సును కవ్వముగాఁ జేసి భక్తియను త్రాడు గట్టి వేదంబు లనియెడు మహాసముద్రమును తరిచి యందుండి భక్తిశాలురకు కల్పవృక్ష చింతామణి కామధేనువులవంటివాఁడును నిత్యానంద స్వరూపుఁడును మోక్షలక్ష్మీస్వరూపుఁడును నగు సోమేశ్వరుని సాధించుచున్నారు.

అవ. విపశ్చిత్సమూహాః ఆమ్నాయసముద్రం మథిత్వా తజ్జన్యఫలభూతం త్వాం లభంత ఇత్యాహ:—

వ్యా. ఆమ్నాయాంబుధిమితి. సుమనస్సంఘాః సుమనసాం విదుషాం సుష్ఠు శాస్త్రాభ్యాససంస్కృతం మనః యేషాం తేషాం విదుషాం "సుపర్వాణ స్సుమనస"ఇతి కోశమహిమ్నా దేవానామపి సంఘాః సమూహాస్సముద్యత్ గుణసముదాయం ప్రాప్నువ న్మనః మానసం దృఢభక్తిరజ్జుసహితం దృఢభక్తిరచంచలా భక్తిస్సైవ రజ్జుస్తయా సహితం యుక్తం మంథానం కృత్వా మథనదండం కృత్వా తేన ఆమ్నాయాంబుధి మామ్నాయః వేదఏవాంబుధిః జలధిస్త మాదరేణాసక్త్యా మథిత్వా తత స్తస్మా త్సోమం కల్పతరుం సుపర్వ సురభిం చింతామణిం ధీమతాం నిత్యానందసుధాం నిరంతరరమాసౌభాగ్య మాతన్వతే విస్తరేణ లభంతే ధీమతాం బుద్ధిశాలినామర్థాంతరే నిత్యానందసుధామిత్యస్య విశేషణం ధియః మతే రిష్టాం సమ్మతాం కల్పద్రుమం దేవతరుసదృశం సుపర్వసురభిం కామధేనుసమానం చింతామణిసదృశం నిత్యానందసుధా మమృతతుల్యం నిత్యానందస్వరూపం నిరంతరరమాసౌభాగ్యం శాశ్వతముక్తిలక్ష్మీసమృద్ధిరూపం సోమ ముమాసహితం పరమేశ్వర మాతన్వతే విస్తరేణ లభంతే దేవసమూహాః సముద్రం మథిత్వా చంద్రాదిపదార్థాన్యథా అలభంత తథా వేదాన్సంశోధ్య మథనజన్యసకలపదార్థసమష్టిరూపం పరమశివం లభంత ఇతి భావః.

పరమశివచంద్రునిదర్శనముచేత ఆనందసముద్రము పొంగి యభివృద్ధి నొందును. అందు విబుధులకుఁ బ్రవృత్తి గలుగునని చెప్పుచున్నారు:—

ప్రాక్పుణ్యాచలమార్గదర్శితసుధామూర్తిః ప్రసన్నశ్శివ
స్సోమస్సద్గణసేవితో మృగధరః పూర్ణస్తమోమోచకః,
చేతః పుష్కరలక్షితో భవతి చేదానందపాథోనిధిః
ప్రాగల్భ్యేన విజృంభతే సుమనసాం వృత్తిస్తదా జాయతే.

టీ. ప్రా... ర్తిః - ప్రాక్పుణ్యాచల = పూర్వజన్మమందలి పుణ్యముల గుట్టయొక్క; తూర్పుదిక్కున నుండు పుణ్యాకరమైన పర్వతము (ఉదయగిరి) యొక్క, మార్గ=మార్గమున, దర్శిత = చూపఁబడిన, సుధామూర్తిః = అమృత శరీరము (అమృతమయమగుబింబము) కలవాఁడు, ప్రసన్నః = స్వచ్ఛమైన వాఁడును, శివః = ఆనందస్వరూపుఁడు (ఆహ్లాదకరమైనవాఁడు), సద్గణసేవితః= సజ్జనపుంజముచేఁబూజింపఁబడినవాఁడు (నక్షత్రగణముచేఁ జుట్టుకొనఁబడిన వాఁడు), మృగధరః = లేడినిదాల్చినవాఁడు, పూర్ణః=అంతటను నిండినవాఁడు (షోడశకలాపరిపూర్ణుఁడు), తమోమోచకః = అజ్ఞానము(చీఁకటి)బాపువాఁడు, సోమః = ఈశ్వరుం డనుచంద్రుఁడు, ప్రాగల్భ్యేన = ప్రౌఢిమచేత, చేతః పుష్కరలక్షితః = హృదయాకాశమందు చూడఁబడినవాఁడు, భవతి చేత్ = అగు నేని, ఆనందపాథోనిధిః = ఆనందసముద్రము, విజృంభతే = ఉప్పొంగు చున్నది. తదా=అప్పుడు, సుమనసాం=సంస్కరింపఁబడిన చిత్తముగలవారలకు, వృత్తిః = (అం దోలలాడవలయునను) ప్రవృత్తి, జాయతే = కలుగుచున్నది,

తా. పురుషుఁడు పూర్వజన్మమందు సంపాదించుకొనిన యుదయపర్వత ప్రాయం బగుపుణ్యము మీఁదుగాఁ దనయమృతశరీరంబు భక్తలోకంబులకుఁ గనుపఱచి ప్రసన్నుఁడు ఆనందమయుండు నయి నక్షత్రపుంజంబట్లు సాధు బృందంబులు చుట్టుకొని సేవింప మృగధరుండును పరిపూర్ణుఁడును తమో నివారకుండు నగుచు చంద్రుఁడుంబోలె హృదయాకాశమందు సోమే

శ్వరుండు పరమప్రబోధముతో వెలుఁగొందెనేని ఆనందసముద్రము పొంగును. అప్పుడు శుద్ధాంతరంగులగు విబుధులచిత్తము రంజిల్లును.

అవ. పరమశివం చంద్రదర్శనేనానందసముద్రో వర్ధతే తత్ర సుమనసాం ప్రవృత్తిర్జాయత ఇత్యాహ:—

వ్యా. ప్రాగితి. సోమ ఏవ సోమశ్చంద్రస్స కథం భూతః ప్రాక్పుణ్యాచలమార్గదర్శితసుధామూర్తిః. అచలసదృశం పర్వతసదృశః పుణ్యం పుణ్యాచలః ప్రాక్పూర్వజన్మని సంభూతః పుణ్యాచలః ప్రాక్పుణ్యాచలః స ఏవ ప్రాగ్దిగ్వృత్తిపుణ్యపర్వతస్తస్య మార్గః పంథాః తేన దర్శితా ప్రదర్శితా సుధా అమృతమయీ మూర్తిశ్శరీరం యస్య స తథోక్తః. అన్యత్ర ప్రాక్తనపుణ్యాతిశయేన సంసూచితామృతశరీర ఇత్యర్థః. ప్రసన్నస్స్వచ్ఛః ఉభయత్ర స్వచ్ఛత్వం తుల్యం. శివః ఆనందకరః అన్యత్ర సుఖస్వరూపః సద్గణసేవితః నక్షత్రసమూహపరివృతః అన్యత్ర సాధుసందోహపూజితః మృగధరః ధరతీతి ధరః మృగస్య ధరః మృగధరః ఇదం చోభయత్ర సమానం. పూర్ణఃషోడశభిః కలాభిః పూర్ణః పూర్తిం గతః అన్యత్ర సర్వవ్యాపకస్తమో మోచకః తమః అంధకారస్తస్య మోచకః నివర్తకఃఅన్యత్రాజ్ఞానమోచకః ఏతాదృశస్సోమఃప్రాగల్భ్యేన బోధనశక్త్యా చేతఃపుష్కరలక్షితః హృదయాకాశే లక్షితః దృష్టః భవతి చేదానందపాథోనిధిః ఆనంద ఏవ పాథోనిధిస్సముద్రః స విజృంభతే వర్ధతే తదా సుమనసాం సంస్కృతచిత్తానాం వృత్తిః ప్రవృత్తిర్జాయతే తస్మిన్నిమజ్జనబుద్ధిర్జాయత ఇతి భావః.

ఒక నగరమందు మంచిరాజుండుటంజేసి దేశంబునకు సర్వసమృద్ధి గలిగినట్లు హృదయపుండరీకమునందు పరమేశ్వరుఁ డుండుటంజేసి నాకు సర్వసమృద్ధియుఁ గలిగినదని చెప్పుచున్నారు:—

ధర్మో మే చతురంఘ్రికస్సుచరితః పాపం వినాశం గతం
కామక్రోధమదాదయో విగళితాః కాలాస్సుఖావిష్కృతాః,

జ్ఞానానందమహౌషధిస్సుఫలితా కైవల్యనాథే సదా
మాన్యే మానసపుండరీకనగరే రాజావతంసే స్థితే. 39

టీ. రాజావతంసే = చంద్రుఁడు శిరోభూషణముగాఁ గలవాఁడును (రాజశ్రేష్ఠుఁడును), మాన్యే = సర్వపూజ్యుఁడును (సర్వసమ్మతుఁడును) నగు శివుఁడు (రాజు), మే = నాయొక్క, మానసపుండరీకనగరే = కమలమువంటి మనస్సనియెడు నగరమందు, కైవల్యనాథే = కైవల్యముతోఁగూడిన ప్రభువై, స్థితే = ఉండఁగా, చతురంఘ్రికః = నాలుగుపాదములు గలిగిన, ధర్మః = ధర్మము, సుచరితః = సుఖముగా నాచరింపఁబడినది. పాపం=పాపము, వినాశం = నాశమును, గతం = పొందినది. కామక్రోధమదాదయః = కామము క్రోధము లోభము మోహము మదము మాత్సర్యము ననునవి, విగళితాః = తొలఁగిపోయినవి. కాలాః = పక్షము మాసము సంవత్సరము మొదలగు కాలములు, సుఖావిష్కృతః = సుఖమును ప్రకటించుచున్నవి. జ్ఞా...ధిః - జ్ఞానానంద = జ్ఞానసాధనగ్రంథబాహుళ్య మనియెడు, మహౌషధిః = సిద్ధిసాధనమయిన యోషధి, సదా = ఎల్లవేళలను, సుఫలితా = చక్కఁగా ఫలించినది, భవతి = అగుచున్నది.

తా. ధార్మికుఁడైనరాజు స్వతంత్రాధీశ్వరుఁడై నగరియందుండి పరిపాలించుచుండఁగా దోషములన్నియుఁ దొలఁగిపోయి భూమి ఫలవంతమై సర్వసమృద్ధి గలిగినట్లు నాహృదయపుండరీకమందు పరమేశ్వరుఁడు మోక్షాధినాథుఁడై నివసించియుండ నాకు కామక్రోధాద్యంతశ్శత్రువర్గము పాపములుం దొలఁగిపోయి జ్ఞానసాధనంబు లనియెడు నోషధులు ఫలించి యెల్ల వేళలను సుఖంబు సమకూరినది.

అవ. కస్మింశ్చిన్నగరే సురాజస్థిత్యా దేశస్య సర్వసమృద్ధివద్ధృత్పుండరీకే పరమేశ్వరస్థిత్యా మమ సర్వసమృద్ధిస్సంజాతేత్యాహ:—

వ్యా. ధర్మ ఇతి. రాజావతంసే రాజా చంద్రః అవతంసః శిరోభూషణం యస్య తస్మిన్ అన్యత్రావతంసశబ్దస్య శ్రేష్ఠవాచిత్వా ద్రాజశ్రేష్ఠ ఇత్యర్థః. మాన్యే సర్వపూజ్యే అన్యత్ర సర్వసమ్మతే శివే రాజని చ మే

మమ మానసపుండరీకనగరే మానసం పుండరీకమివ మానసపుండరీకం తదేవ నగరం పురం తస్మిన్ కైవల్యనాథే కేవలత్వ విశిష్టనాథే ఏకనాథ ఇత్యర్థః. అన్యత్ర లోకప్రసిద్ధపుర్యామివ స్థితే సతి కైవల్యనాథ ఇత్యేత ద్విధేయవిశేషణం. చతురంఘ్రికః చత్వారోఽంఘ్రయో యస్య స ధర్మః సుచరిత స్సుఖేనాచరితః అనుష్ఠిత ఇత్యర్థః. పాపం దురితం వినాశం గత మదర్శనం ప్రాప్తం కామక్రోధమదాదయష్షడంతశ్శత్రవో విగళితాః బహిర్నిర్గతాః కాలాః మాస పక్ష సంవత్సరాత్మకా స్సుఖావిష్కృతస్సుఖమేవావిష్కుర్వంతీతి ప్రకాశయంతీతి తథోక్తాః క్లీబంతోఽయం శబ్దః. జ్ఞానానంత్యమహౌషధిః జ్ఞానానాం జ్ఞానసాధనగ్రంథానా మానంత్యం బాహుళ్యం తదేవ మహౌషధిః సిద్ధిసాధనౌషధిః సదా సర్వస్మిన్కాలే సుఫలితా సుతరాం సంజాతఫలా భవతీత్యధ్యాహారః. ధార్మికే రాజన్యేకనాథే శాసతి సతి దేశే సర్వదోషనివృత్తిః సర్వగుణసమృద్ధిశ్చ యథా భవతి జనానాం తథా మమ హృదయపుండరీకే పరమశివే వసతి సర్వగుణసమృద్ధిస్సర్వదోషనివృత్తిశ్చ సంజాతేతి భావః.

ఉదాహరింపంబడు ఫలంబు బొందియున్నందున నాకు దుర్భిక్షము వలనిభయము లేదనుచున్నారు:—

ధీయంత్రేణ వచోఘటేన కవితాకుల్యోపకుల్యాక్రమై
రానీతైశ్చ సదాశివస్య చరితాంభోరాశిదివ్యామృతైః,
హృత్కేదారయుతాశ్చ భక్తికలమాస్సాఫల్యమాతన్వతే
దుర్భిక్షాన్మమ సేవకస్య భగవన్విశ్వేశ భీతిః కుతః? 40

టీ. హేభగవన్=షడ్గుణైశ్వర్య సంపన్నుఁడవైన, హేవిశ్వేశ = ఓ సకలభువనాధిపతీ! ధీయంత్రేణ=బుద్ధియను మోటతో, వచోఘటేన = వాక్కనుబొక్కెనచేత, కవితాకుల్యోపకుల్యాక్రమైః=కవిత్వమనియెడు కాలువలు పిల్లకాలువలు మొదలగువానిగుండా, ఆనీతైః = (హృదయ మను పొలములోనికి) తేఁబడిన, సదాశివస్య = పరమశివునియొక్క, చ...తైః=చరి

తాంభోరాశి=చరిత్రలనియెడు సముద్రముయొక్క, దివ్యామృతైః=మంచినీళ్ల చేతను, హృత్కేదారయుతాః=హృదయం బనుపొలమునఁ బుట్టియున్న, భక్తికలమాః=భక్తియను వరిపైరులు, సాఫల్యం=పంటను, ఆతన్వతే=విస్తరించు చున్నవి. సేవకస్య=నీసేవకుఁడ నగు, మమ=నాకు, దుర్భిక్షాత్ = కఱవు వలన, భీతిః=భయము, కుతః=ఎక్కడిది?

తా. హే భగవన్! విశ్వేశ్వరా! నీచరిత్రం బనుమహాసముద్రము లోని దివ్యామృతము కవిత్వం బనుకాలువలు పిల్లకాలువలు మొదలగువాని గుండ వాక్కనుకుండతో నాబుద్ధి యను మోటవలన హృదయ మనుపొల ములోనికి ప్రవహించి భక్తి యనుసస్యమును ఫలవంతముగాఁ జేయుచున్నది. ఇఁక సెంతకఱవు వచ్చినను నాకేమి భయము? మీచరిత్రలు తలఁచుచు భక్తి తో మిమ్మెప్పుడు సేవించుచుందునని భావము.

అవ. వక్ష్యమాణలక్షణస్య ఫలభాజో మమ న దుర్భిక్షా ద్భీతిరి త్యాహ:—

వ్యా. హే భగవన్ సమగ్రైశ్వర్యాదిసంపన్న ! "ఐశ్వర్యస్య సమ గ్రస్య వీర్యస్య యశసశ్శ్రియః, జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగఇతీర ణా. ఉత్పత్తిం చ వినాశం చ భూతానామాగతిం గతిం, వేత్తి విద్యామవి ద్యాం చ భగవాన్ స ఇతి స్మృతః". ఇతి చ ప్రమాణాత్ హే విశ్వేశ సకలభువనాధిపతే ! త్వత్సేవకస్య మమ ధీయంత్రేణ ధీరేవ బుద్ధిరేవ యంత్రం ఘటీయంత్రం తేన వచోఘటేన వాక్కలశేన కవితాకుల్యోపకుల్యా క్రమైః కవేర్భావః కవితా సాహిత్యం సైవ కుల్యా ఉపకుల్యా చ తస్యాః క్రమైరానుపూర్వీభిః హృత్కేదారం ప్రాపితైః హృదయక్షేత్రం ప్రాపితై స్సదాశివస్య పరమశివస్య తవ చరితాంభోరాశిదివ్యామృతైశ్చరితం చరిత్ర మేవాంభోరాశిస్సముద్రస్తస్య దివ్యామృతైశ్శుద్ధోదకైః హృత్కేదార యుతాశ్చ హృత్ హృదయమేవ కేదారః క్షేత్రం తద్యుక్తాశ్చ భక్తికల మాః భక్త్యయఏవకలమాః శాలీ సస్యాని తే సాఫల్యం సఫలత్వమాతన్వతే విస్తా రయంతి. ఆతన్వత ఇత్యత్ర వికరణభేదాద్బహువచనమితి గ్రాహ్యం. ఏవం

సేవకస్య మమ దుర్భిక్షాత్మకాలాత్ భీతిర్భయం కుతః కా భీతి రిత్యర్థః. సార్వభౌమక్తిక స్తసి. మమ హృదయే సర్వదా త్వాం భజామీత్యభిప్రాయః.

ఈ క్రిందివిషయములయందు మూఁగతనము చెవిటితనము మున్నగునవి రాకుండఁ జేయుమని వేఁడుకొనుచున్నారు:—

పాపోత్పాతవిమోచనాయ రుచిరైశ్వర్యాయ మృత్యుంజయ
స్తోత్రధ్యాననతిప్రదక్షిణసపర్యాలోకనాకర్ణనే,
జిహ్వాచిత్తశిరోంఘ్రిహస్తనయనశ్రోత్రైరహం ప్రార్థితో
మామాజ్ఞాపయ తన్నిరూపయ ముహుర్మామేవ మా మేఽవచః.

టీ. హేమృత్యుంజయ = మృత్యువును జయించినవాఁడా! పాపోత్పాతవిమోచనాయ = పాపం బనునుత్పాతమును బాపుటకొఱకును, రుచిరైశ్వర్యాయ=ఇష్టమైన యైశ్వర్యముకొఱకును, స్తో... నే-స్తోత్ర = (నిన్ను) స్తోత్రముచేయుట, ధ్యాన=(నిన్ను) ధ్యానించుట, నతి=(నీకు) నమస్కారము చేయుట, ప్రదక్షిణ = (నీ) ప్రదక్షిణముచేయుట, సపర్యా=(నీ) పూజ సేయుట, ఆలోకన = (నిను) జూచుట, ఆకర్ణనే = (నీకథలు) వినుట-వీనివిషయమై, జి... త్రైః-జిహ్వా=నాలుకచేతను, చిత్త=మనస్సుచేతను, శిరః=శిరస్సు చేతను, అంఘ్రి=పాదములచేతను, హస్త=చేతులచేతను, నయన = కన్నుల చేతను, శ్రోత్రైః=చెవులచేతను, అహం=నేను, ప్రార్థితః=ప్రార్థింపఁబడితిని. మాం=నన్ను, ఆజ్ఞాపయ=ఆజ్ఞాపింపుము (అట్లు చేయుమని సెలవిమ్ము), తత్ =ఆస్తోత్రాదికమునుగూర్చి, మాం=నన్ను, ముహుః = మాటిమాటికి, నిరూపయ=పురికొల్పుము, మే=నాకు, అవచః = మూఁగతనము, మైవ=కలుగఁ జేయకుము.

తా. ఓ మృత్యుంజయుఁడా! పాపములు బోయి యిష్టార్థము సిద్ధించుటకుఁగాఁ బరమేశ్వరుని స్తుతింపుమని నాలుకయు, ధ్యానింపుమని మనమును, నమస్కరింపుమని శిరస్సును, ప్రదక్షిణము చేయుమని పాదములును పూజించుమని చేతులును, చూడుమని కన్నులును, కథలు వినుమని చెవు

లును నన్ను కోరుచున్నవి. నీయాజ్ఞ లేనిదే ఆకోరిక నే నెట్లు తీర్పఁగలుగుదును? నాకాజ్ఞయిచ్చి పలుమా అట్లు చేయుటకు న న్నలవఱపుము. ఇందు నాకు మూఁగతనము మతిలేమి కుంటితనము గ్రుడ్డితనము మొదలగునవి రాకుండఁ జూడుము. ప్రతిబంధక మేమియు లేకుండఁ జింతితార్థసిద్ధి యొసఁగుమని తాత్పర్యము.

అవ. వక్ష్యమాణార్థజాతే మూకత్వాది దోషపరిహారార్థం ప్రార్థ్యతే:—

వ్యా. పాపోత్పాత ఇతి. హే మృత్యుంజయ మృత్యుః యమః తం జయతీతి మృత్యుంజయ స్తస్య సంబుద్ధిః పాపోత్పాతవిమోచనాయ పాపమేవోత్పాతః విపత్సూచకకాదాచిత్కనిమిత్తం తస్య విమోచనాయ పరిత్యాగాయ రుచిరైశ్వర్యాయ సర్వస్వాతంత్ర్యాయ స్తోత్రధ్యాన నతి ప్రదక్షిణ సపర్యాలోకనాకర్ణనే స్తోత్రం చ ధ్యానం చ నతిశ్చ ప్రదక్షిణం చ సపర్యా చ ఆలోకనం చ ఆకర్ణనం చ ఏతేషాం సమాహారే విషయే జిహ్వాచిత్తశిరోఽంఘ్రిహస్తనయనశ్రోత్రైః సమాహారఘటక స్వస్వవిషయే యథాసంఖ్యం ప్రార్థితోఽహమస్మి. త్వదాజ్ఞాపనం వినా తత్ప్రార్థితమర్థం నిర్వోఢుం న శక్నోమి. తస్మా న్మా మాజ్ఞాపయ ఏవం ప్రార్థితమర్థం కుర్వితి విధేహి తత్సమాహార పదార్థం మాం నిరూపయ ముహుః ప్రదక్షిణ మనుసంధాపయ మే మమ అవచః వచసోఽభావః మూకత్వమితి యావత్. ఏతచ్చ అధ్యాత్మత్వాదీనాం దోషాణా ముపలక్షణం. మూకత్వాదయో దోషాః మైవ భూవన్ మా మేవ మా మేఽవచ ఇత్యత్ర మాం ఏవ మా మే అవచః ఇతి ఛేదః. ప్రతిబంధకేన వినా ప్రార్థితార్థనిర్వాహో మమ భూయాదితి ప్రార్థయితు రభిప్రాయః.

ఈశ్వరుఁడు దుర్గాతిప్రియుఁడు గావునఁ దన మనోదుర్గమున నివసింపుమని వేఁడుచున్నారు:—

గాంభీర్యం పరిఖాపదం ఘనధృతిః ప్రాకార ఉద్యద్గుణ
స్తోమశ్చాప్తబలం ఘనేంద్రియచయో ద్వారాణి దేహస్థితః,

విద్యా వస్తుసమృద్ధిరిత్యఖిలసామగ్రీసమేతే సదా
దుర్గాతిప్రియ దేవ మామకమనోదుర్గే నివాసం కురు. 42

టీ. హేదుర్గాతిప్రియ = పర్వతదుర్గమందు మిగుల ప్రీతి గలిగిన, హేదేవ=ఓయిపరమశివుఁడా! పరిఖాపదం = అగడ్తకు లక్షణముయిన, గాంభీర్యం = గాంభీర్యము (లోఁతు)ను, ఘనధృతిః = దిట్టమైనధైర్యము, ప్రాకారః =కోటగోడయుంను, ఉద్యద్గుణస్తోమః=పుట్టుచున్న సద్గుణపుంజము, ఆప్తబలం= నమ్మకమైన బలమును, దేహస్థితః = శరీరమందున్న, ఘనేంద్రియచయః=కన్ను మొదలగు నింద్రియములు, ద్వారాణి = రాకపోకలకు ద్వారములును, విద్యా =ఈశ్వరునిగురించిన జ్ఞానము, వస్తుసమృద్ధిః=పదార్థసంపత్తియును, ఇతి=ఇట్టి, అఖిలసామగ్రీసమేతే=దుర్గమునకుఁ గావలసిన పదార్థములన్నియు సమగ్రము గానున్న, మామకమనోదుర్గే = నామనస్సను దుర్గమందు, సదా = ఎప్పుడును, నివాసం=నివాసమును, కురు=చేయుము.

తా. మిగుల దుర్గమంబగు కైలాసపర్వతమునఁ బ్రీతితోనివసించుచున్న యోదేవా! నామనంబుగాంభీర్య మగడ్తగను, ధైర్యము ప్రాకారముగను, ఉదయించుసుగుణంబులు బలంబుగను, చక్షురాదీంద్రియములు ద్వారములుగను, పరమశివజ్ఞానము సర్వపదార్థసంపత్తిగను దుర్గలక్షణసమగ్రంబై యున్నది. దుర్గప్రియుండవుగావున నీవిందు నివసింపుము.

అవ. దుర్గాతిప్రియత్వేన హేతునా స్వమనోదుర్గే శివస్య వాసం ప్రార్థయతే:—

వ్యా. గాంభీర్యమితి. హే దుర్గాతిప్రియ దుర్గః దుఃఖేన గంతుమర్హః అచలః అత్యంతం ప్రీతివిషయో యస్య స తథోక్తస్తస్య సంబుద్ధిః హేదేవ పరమశివ పరిఖాపదం పరితః ఖాయతే అవదార్యతఇతి పరిఖాజలదుర్గస్తస్యాః పదం లక్షణం గాంభీర్యం గంభీరభావం అగాధతేతి యావత్ ఘనధృతిస్సాంద్రధైర్యం తదేవ ప్రాకారస్సాలః. ని. 'ప్రాకారో వరణ స్సాల' ఇత్యమరః. ఉద్యద్గుణస్తోమః ఉద్యంతః ఉత్పద్యమానాః గుణా స్సాధుగుణాస్తేషాం స్తోమస్సమూహ స్సఏవాప్తబల మాప్తం విశ్వసనీయం బలమాపన్నివృత్తిసాధకం.

దేహాస్థితః దేహే విద్యమానఘనేంద్రియచయః ఘనేంద్రియాణి చక్షురాదీని తేషాం చయస్సందోహ స్సఏవ ద్వారాణి గమాగమస్థానాని విద్యా శివవిషయకజ్ఞానం సైవ వస్తుసమృద్ధి ర్గోప్యపదార్థసంపదిత్యేవంభూతానాం దుర్గాపేక్షితాఖిలపదార్థానాం సామగ్రీ సమగ్రభావః పౌష్కల్యం తయాసమేతే మామకమనోదుర్గే మమేదం మామకం యన్మన స్తదేవ దుర్గం దుష్ప్రవేశస్థానం తస్మిన్ త్వమిత్యధ్యాహారః. సదా సర్వదా నివాసం వసతిం కురు విధేహీతి ప్రార్థనాయాం లోట్.

పరమశివుఁ డాదికిరాతమూర్తి యగుట దలంచి కిరాతవాంఛితము లన్నియు నాయందున్నవిగాన మఱెందును బోవలదని వేఁడుచున్నారు:—

మా గచ్ఛ త్వమిత స్తతో గిరిశ భో మయ్యేవ వాసం కురు
స్వామిన్నాదికిరాత మామకమనఃకాంతారసీమాంతరే,
వర్తంతే బహుశో మృగా మదజుషోమాత్సర్యమోహాదయ
స్తాన్హత్వా మృగయావినోదరుచితాలాభంచ సంప్రాప్స్యసి.

టీ. హే ఆదికిరాత = ఓయాదికిరాతమూర్తీ! భోగిరీశ = ఓకైలాసవాసా! స్వామిన్ = మహాప్రభో! త్వం = నీవు, ఇత స్తతః = ఇటునటు, మా గచ్ఛః=పోకుము. మయ్యేవ=నాయందే, వాసం=నివాసమును, కురు=చేయుము. మామకమనఃకాంతారసీమాంతరే = నాహృదయంబను నరణ్యప్రాంతమున, మదజుషః = (మమ్మెవ్వరును జయింపలేరను) గర్వముతోఁగూడిన, మాత్సర్యమోహాదయః = మాత్సర్యము, మోహము మొదలగు, మృగాః = అడవిమృగములు, బహుశః=అనేకములుగా, వర్తంతే=తిరుగుచున్నవి. తాన్ = వానిని, హత్వా=చంపి, మృగయావినోదరుచితాలాభంచ = వేటతోఁ గాలముగడపుట యందలి కోరికయొక్క ఫలితమును, సంప్రాప్స్యసి=పొందఁగలవు.

తా. ఓ ఆదికిరాతమూర్తీ దేవా! నీవెందును బోక నామనమునందె యుండుము. నామనంబు మహారణ్యంబు. అందుఁ గామక్రోధాదులను క్రూరమృగంబులు మెండుగా నున్నవి. వాని వేటాడి వేఁటయందలి నీయానందముఁ దీర్చికొందువు.

అవ. పరమశివస్యాదికిరాతభావం సంభావ్య కిరాతలభ్యం ఫలం మయి సులభమితి హేతోర్మత్తోఽన్యత్ర గమనం మాభూదితి ప్రార్థయతే:—

వ్యా. మాగచ్ఛ ఇతి. భో ఆదికిరాత ఆదివ్యాధ అత ఏవ గిరిశ గిరౌ శయాన స్వామిన్ సర్వాధ్యక్ష! త్వమితస్తతః మాగచ్ఛః మైవ వ్రజ. మయి వాసం కురు. మల్లభ్యం ఫలమిహ నాస్తీతి చేదస్తీత్యాహ.—మామకమనఃకాంతారసీమాంతరే మదీయమన ఏవ కాంతారమితరదుర్గమో వనప్రదేశస్తస్య సీమాంతరే మర్యాదామధ్యే మదజుషః అస్మాన్ జేతుం కోపి న సమర్థ ఇతి గర్వభాజః మాత్సర్యమోహాదయః మాత్సర్యం మత్సరభావః అన్యస్మిన్నకారణతః ప్రద్వేషః మోహః అనాత్మన్యహంబుద్ధిరహంకార ఇతి యావత్తదాదయో దోషాః కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాఖ్యా ఏవ మృగాః వనజంతవః బహుశః బాహుళ్యేన ప్రవర్తంతే తాన్ హత్వా హింసిత్వా మృగయావినోదరుచితాలాభం మృగార్థమటనం మృగయా తయా వినోదః కాలయాపనం తస్మిన్ రుచిరిచ్ఛా యస్య సః తస్య భావస్తత్తా తస్యాః లాభః ఫలం మృగహననం తం చ సంప్రాప్స్యసి యథేచ్ఛం లప్స్యసే భవతః ఇష్టలాభాద్ధేతోః మయ్యేవ వాసం కుర్వితి ప్రార్థయితుస్తాత్పర్యం. వినోదమచిరాదాగత్య సంప్రాప్స్యత ఇతిపాఠే ఆరాత్క్షిప్రమేవాగత్య ఏత్య మృగయావినోదం సంప్రాప్స్యసీత్యర్థః.

మహాదేవుని సింహరూపముగాఁ గొనియాడుచున్నారు:—

కరలగ్నమృగః కరీంద్రభంగో
ఘనశార్దూలవిఖండనోఽస్తజంతుః,
గిరిశో విశదాకృతిశ్చ చేతః
కుహరే పంచముఖోఽస్తి మే కుతో భీః? 44

టీ. కరలగ్నమృగః = చేతనిఱికిన మృగముగలవాఁడును, కరీంద్రభంగః = గజాసురుని భంగపఱచినవాఁడును (ఏనుఁగులఁ జంపునదియు), ఘన

శార్దూలవిఖండనః = ప్రబలుఁడైన వ్యాఘ్రాసురుని ఖండించినవాఁడును (పెద్ద పులులఁ జంపునదియు), అస్తజంతుః = తనయందు లీనమగు ప్రాణికోటిగలవాఁడును (జంతువులనిరసించునదియు), గిరిశః = పర్వతమందు శయనించువాఁడును, విశదాకృతిః = తెల్లని శరీరకాంతిగలవాఁడును, పంచముఖః = అయిదు ముఖములుగలవాఁడును (తెఱువఁబడిన ముఖముగలదియు) నగు పరమేశ్వరుఁడను సింహము, మే=నాయొక్క, చేతఃకుహరే = చిత్తంబను గుహయందు, అస్తి=కలదు. మే=నాకు, భీః=భయము, కుతః=ఎక్కడిది?

తా. సింహమునకు మృగములు చేతఁ జిక్కుచుండును. పరమేశ్వరుఁడు మృగమును చేత నిఱికించుకొనియె. అది వ్యాఘ్రముల ఖండించును. ఈయన వ్యాఘ్రాసురుని ఖండించెను. దానిఁజూచి జంతువులన్నియుఁ గనపడకుండఁ బాఱిపోవును. ఆయనయందే జంతుజాలమంతయు లయించును. ఇరువురకును పర్వతమే వాసస్థలము, శరీరకాంతి తెలుపు, పంచముఖత్వ ముభయులకు నున్నది. అట్టి మహాదేవుఁడు సింహములాగున నాచిత్తకుహరమునందు నివసించి యున్నాఁడు. నాకే భీతియును లేదు.

అవ. మహాదేవం సింహత్వనిరూపణేన స్తౌతి:—

వ్యా. కరలగ్నఇతి. పంచముఖః ఏవపంచముఖః పంచముఖానియస్యేతి వ్యుత్పత్త్యా పరమేశ్వరః అన్యత్ర పంచముఖః వ్యక్తముఖః సింహః పచివ్యక్తీకరణే ఇతిధాతోః కర్తరి అచ్ప్రత్యయే పంచేతి రూపసిద్ధిః. మే మమ చేతః కుహరే చేతఏవ చిత్తమేవ కుహరః గిరిగుహా తత్రాస్త్యేవం సతి భీతిర్భయం కుతః కస్మాద్భయం భవిష్యతి న కుతోఽపీత్యర్థః. స కథంభూత ఇత్యాకాంక్షాయామాహ:—కరలగ్నమృగః కరే హస్తే లగ్నస్సంబద్ధో మృగో యస్య తథోక్తః కరీంద్రభంగః కరీంద్రస్య కరిశ్రేష్ఠస్యాన్యత్ర గజాసురస్య భంగో యేన తథోక్తః వ్యధికరణబహువ్రీహిః. ఘనశార్దూలవిఖండనః ఘనోబలవాన్ యశ్శార్దూలః వ్యాఘ్రః అన్యత్ర వ్యాఘ్రాసురః తం వివిధం ఖండయతి ఛినత్తీతి తథోక్తః అస్తజంతుః అస్తాః నిరస్తాః జంతవో యేన అన్యత్రాస్తాః

స్వరూపే లీనాః జంతవో యస్య తథోక్తః గిరిశః గిరౌ శయానః గిరిశత్వ
మభయత్ర తుల్యమేవ. విశదాకృతి ర్విశదా ధవళా ఆకృతిర్యస్య ఇదమప్యు
భయత్ర తుల్యమేవ. స్పష్టార్థోఽయమ్.

పరమశివునియొక్క పాదద్వంద్వమను పక్షిగూఁటిలో తన చిత్తపక్షి
విహరించుటను గోరుచున్నారు:—

ఛందశ్శాఖిశిఖాన్వితైర్ద్విజవరైస్సంసేవితే శాశ్వతే
సౌఖ్యాపాదిని ఖేదభేదిని సుధాసారైః ఫలైర్దీపితే,
చేతఃపక్షిశిఖామణే త్యజ వృథా సంచారమన్యైరలం
నిత్యం శంకరపాదపద్మయుగళీనీడే విహారం కురు. 45

టీ. హేచేతఃపక్షిశిఖామణే = మనస్సనియెడు పక్షిశ్రేష్ఠమా! ఛంద
శ్శాఖిశిఖాన్వితైః = వేదములనియెడు వృక్షములయొక్క కొమ్మలచివరలతో
(వేదాంతములతో), అన్వితైః=సంబంధించిన, ద్విజవరైః = బ్రాహ్మణశ్రేష్ఠుల
(పక్షిశ్రేష్ఠముల)చేత, సంసేవితే=ఆశ్రయింపఁబడినదియు, శాశ్వతే = నిత్య
మైనదియు, సౌఖ్యాపాదిని = సుఖముసంపాదించునదియు, సుధాసారైః =
అమృతరసముగల, ఫలైః = ఫలములతో, ఖేదభేదిని = సంసారదుఃఖమును
(ఆఁకలిని) పోఁగొట్టునదియు, దీపితే = ప్రకాశవంతమైన, శంకరపాదపద్మ
యుగళీనీడే = ఈశ్వరునియొక్క పాదపద్మద్వంద్వమనుగూఁటియందు, విహా
రం=విహారమును, కురు=చేయుము. అన్యైః=ఇతరములతో, అలం=చాలును.
వృథా = నిష్ఫలమైన, సంచారం = సంచారమును, త్యజ=విడువుము.

తా. ఓచిత్తపక్షిసత్తమా! ఇటునటు దిరిగి యేల వృథా శ్రమపడియె
దవు? పరమేశ్వరుని పాదద్వంద్వము చక్కని చిలుకగూఁడు. దానికెన్నఁడును
చలనంబు లేదు. అందుఁ జక్కని వెలుతురు గలదు. అది మిగుల సౌఖ్యావ
హము. అమృతఫలముగలిగి దుఃఖనివారకమై యొప్పుచున్నది. అందు విహ
రించి యానందింపుము. చూడు. అనేక ద్విజసత్తము లాయాశాఖల శిఖరం

ఖులకు సంబంధించియుండి దాని నాశ్రయించుచుందురు. నామనస్సు పరమశివునిపాదారవిందములను మాత్రము దలంచుచుండుఁగాక యని తాత్పర్యము.

అవ. పరమశివపాదయుగళీనీడే చేతఃపక్షీసంచారం ప్రార్థయతే:—

వ్యా. హే చేతఃపక్షిశిఖామణే చేతశ్చిత్తమేవ పక్షిశిఖామణిః పక్షిశ్రేష్ఠస్తస్య సంబుద్ధిస్త్వం ఛందశ్శాఖిశిఖాన్వితే శ్శాఖాః ఏషాం సంతీతి శాఖిన శ్ఛందాంస్యేవ శాఖినః వృక్షాస్తేషాం శిఖాఏవ శిఖాః ఉపనిషద స్తాభి రన్వితే స్సంబద్ధేస్తద్విద్భి రిత్యర్థః ద్విజవరైః బ్రాహ్మణోత్తమైస్తైరేవ పక్షిశ్రేష్ఠై స్సంసేవితే సమ్యగాశ్రితే శాశ్వతే నిత్యే నాశరహిత ఇత్యర్థః. సౌఖ్యాపాదిని సుఖసంపాదిని సుధాసారై స్సుధాయా ఇవ సారో రసః యేషాం తైః ఫలైః జ్ఞానవైరాగ్యాదిభిస్తైరేవ ఫలైర్వృతే ఖేదభేదిని ఖేదం సంసారదుఃఖం తద్భినత్తి భినత్తీతి తద్భేదిని అన్యత్ర క్షుధాజన్యశోక భేదిని దీపితే సంజాతప్రకాశే శంకరపాదపద్మయుగళీనీడే పాదౌ పద్మే ఇవ పాదపద్మౌ శంకరస్య శివస్య పాదపద్మౌ శంకరపాదపద్మౌ తయోర్యుగళీ ద్వంద్వం సైవ నీడః కులాయస్తస్మిన్ విహారం కురు సంచారం విధేహి. అన్యైరితర దేవసంబంధిపాదయుగళీ నీడైరలం తే ఉపేక్షణీయా ఇతి భావస్తత్ర వృథా విఫలం సంచారం త్యజ పరిహర. పరమశివపాదారవిందవిషయమేవ మన్మనోఽస్త్వితి తాత్పర్యమ్.

మానసరాజహంసకు గౌరీపతియొక్క, పాదసౌధాంతరాళమునందు నివాసము విధించుచున్నారు:—

ఆకీర్ణే నఖరాజికాంతివిభవై రుద్యత్సుధావైభవై
రాధౌతేఽపి చ పద్మరాగలలితే హంసవ్రజై రాశ్రితే,
నిత్యం భక్తివధూగణైశ్చ రహసి స్వేచ్ఛావిహారం కురు
స్థిత్వా మానసరాజహంస గిరిజానాథాంఘ్రిసౌధాంతరే.

టీ. హేమానసరాజహంస=ఓమనస్సనురాజహంసమా! నఖరాజికాంతి విభవైః = గోటిపరుసలయొక్క కాంత్యతిశయములచేత, ఆకీర్ణే=నిండియున్న దియు, ఉద్యత్సుధావైభవైః=దినదినము వృద్ధిఁబొందుచున్న చంద్రునియమృత కిరణములు వ్యాపించుటచే (సున్నపుపూఁతలచే), ఆధౌతే = శుభ్రపడినదియు, అపిచ=మఱియును, పద్మరాగలలితే=పద్మములయొక్క యెఱుపువంటి యెఱుపుతో నొప్పునదియు (పద్మరాగమణులు చెక్కినదియు), హంసవ్రజైః=హంస మంత్రధ్యానపరుల సమూహములచేత (హంసలగుంపులచేత), ఆశ్రితే=సేవింపఁ బడినదియు నగు, గిరిజానాథాంఘ్రి సౌధాంతరే=పార్వతీపతియొక్క పాదం బను మేడలోపల, రహసి=రహస్యమందు, భక్తివధూగణైస్సహ = భక్తియను భార్యలతోఁగూడ, నిత్యం=ఎప్పుడును, స్వేచ్ఛావిహారం = ఇష్టమైనసంచార మును, కురు = చేయుము.

తా. ఓ నామానసరాజహంసమా ! నీవా పార్వతీకాంతుని పాదంబను సౌధాంతరాళమునం దేకాగ్రముగ భక్తికాంతాసమేతవై స్వేచ్ఛావిహారము ననుభవించి యానందింపుము. ఆపాదసౌధము గోళ్లపరుసమెఱుంగు సమృద్ధిగా వెలుంగ నాచంద్రశేఖరునిమస్తకంబున నిత్యోదితుండై యుండుచం ద్రునియమృతకిరణప్రసారము సున్నపుఁబూఁతగను పద్మములవంటి రక్తిమ పద్మరాగముల చెక్కడముగను జెలువొంది యున్నది. మఱియు హంస (హంసమంత్రము జపించువారియొక్క, హంసలయొక్క) సముదాయములచే నిత్యము నాశ్రయింపఁబడుచున్నది.

అవ. మానసరాజహంసస్య గౌరీరమణాంఘ్రిసౌధాంతరే వాసం విధత్తే:—

వ్యా. ఆకీర్ణ ఇతి. హేమానసరాజహంస హంసానాం రాజా రాజ హంసః రాజదంతాదిషు పరమిత్యుపసర్జనస్యోత్తరనిపాతః. హంసశ్రేష్ఠ ఇత్యర్థః. మానసమేవ రాజహంస స్తస్య సంబుద్ధిః నఖరాజికాంతివిభవైర్నఖా నాం రాజిః పంక్తిః తస్యాః కాంతిః ద్యుతి స్తస్యాః విభవైర్విభూతిభిస్స

వృద్ధిభిరిత్యర్థః. ఆకీర్ణే వ్యాప్తే ఉద్యత్సుధావైభవై రుద్యతః నిత్యాభ్యుద యం ప్రాప్నువతః మూర్ధ్ని స్థితస్య చంద్రస్య సుధాః అమృతమయకిరణా స్తాసాం వైభవై ర్వ్యాప్తిభి రన్యత్ర సుధా ఏవ సుధాః దగ్ధకర్పూరామా ణ్ణాని తాసాం విభవై ర్వ్యాప్తిభి రాధౌతే ధవళితే అపిచ కించ పద్మరాగ లలితే పద్మస్య రాగ ఇవ రాగః కాంతివిశేష స్సఏవ పద్మరాగాఖ్య రత్న విశేష స్తేన లలితే ఖచితే హంసవ్రజై రాశ్రితే హంసాః హంసమంత్రార్థ ధ్యాన పరా స్త ఏవ హంసాః హంసపక్షిణ స్తేషాం వ్రజైస్సమూహై రాశ్రితే ఉపా సితే అన్యత్రాశ్రితే ఆక్రాంతే గిరిజానాథాంఘ్రిసౌధాంతరే గిరిజానాథస్య పార్వతీనాథస్యాంఘ్రిరేవ సౌధః ప్రాసాదః తస్యాంతరే అంతర్విద్యమానే గృహే తత్ర భవ ఇత్యర్థః. ఆదివృద్ధిశ్చ. రహస్యావృతస్థానే భక్తివధూగణై స్సహ భక్తయ ఏవ వధ్వః భార్యాస్తాసాం గణాస్సంఘాస్తైస్సహ నిత్యంసదా స్వేచ్ఛావిహారం స్వచ్ఛందక్రీడాం కురు విధేహి. మహాదేవస్య పాదారవింద సేవాజన్యసుఖం ప్రియతమాసంగజన్యసుఖసదృశమితి భావః.

హృదయారామమునం దుద్యానలక్షణములు గలవని యనుచున్నారు:-

శంభుధ్యానవసంతసంగిని హృదారామేఽఘుజీర్ణచ్ఛదా
స్స్రస్తా భక్తిలతాచ్ఛటావిలసితా పుణ్యప్రవాళశ్రితాః,
దీప్యంతే గుణకోరకా జపవచఃపుష్పాణి సద్వాసనాః
జ్ఞానానందసుధామరందలహరీసంవిత్ఫలాభ్యున్నతిః. 47

టీ. శంభుధ్యాన = ఈశ్వరధ్యానం బను, వసంతసంగిని = వసంత ఋతుసంబంధముగల, హృదారామే = హృదయం బను పూవులతోఁట యందు, స్రస్తాః = రాలిపోయిన, అఘజీర్ణచ్ఛదాః = పాపంబులనునట్టి పండుటాకులును, విలసితాః = శోభమానములైన, పుణ్యప్రవాళ శ్రితాః = పుణ్యములనునట్టి చిగురుటాకులును బొందినవియును, గుణకోరకాః=సద్గుణము లనునట్టి మొగ్గలుగలవియు, జపవచఃపుష్పాః = జపవాక్కులనునట్టి పుష్ప ములు గలవియు, సద్వాసనాః = సత్కర్మసంస్కారములనునట్టి సువాసనలు

గలవియం నగు, భక్తిలతాచ్ఛటాః = భక్తియను తీవజొంపములును, జ్ఞానానందసుధామరందలహరీ = జ్ఞానము, ఆనందమునను అమృతమకరందముల యొక్క ప్రవాహము, సంవిత్ఫలాభ్యున్నతిః = బ్రహ్మజ్ఞాన మను ఫలాభివృద్ధియును, దీప్యంతే= ప్రకాశించుచున్నవి.

తా. దేవా ! మీధ్యానంబు వసంతకాలముగా సంప్రాప్తమగుటవలన నాహృదయంబనుపూలతోఁటలో పాపములన్నియు పండుటాకులుగా రాలిపోయినవి. పుణ్యములు చిగురుటాకులుగా మొలకలెత్తినవి. వానిమీఁద సద్గుణములు మొగ్గలుగా బయలుదేరినవి. నవనవలాడుచు మీభక్తితీవలుసాగుచున్నది. అందు జపవచనంబులు పుష్పములుగ నుదయించినవి. సత్కర్మ సంస్కారములు సువాసన వెదజల్లుచున్నవి. జ్ఞానానందము లమృతమకరందములుగాఁ బాఱుచున్నవి. బ్రహ్మజ్ఞానము ఫలంబుగా స్ఫురించుచున్నది. ఇట్లు నాహృదయముద్యానగుణంబు లన్నియుంగల్గి యొప్పారుచున్నది. కనుకనే హృదయారామ మనఁదగియున్నదని తాత్పర్యము.

అవ. హృదయారామే ఆరామలక్షణాని సంతీత్యాహ:—

వ్యా. శంభుధ్యాన ఇతి. శంభుధ్యానవసంతసంగిని శంభుధ్యానమేవ వసంతః వసంతసమయస్తేన సంగస్సంబంధోఽస్యాస్తీతి తథోక్తే హృదారామే హృదయోద్యానే స్రస్తాః చ్యుతాః అఘజీర్ణచ్ఛదాః అఘాని పాపాన్యేవ జీర్ణపత్రాణి తే విలసితా శ్శోభమానాః పుణ్యప్రవాళశ్రితాః పుణ్యాన్యేవ ప్రవాళాని కిసలయాని తాని శ్రితాః ప్రాప్తాః ద్వితీయాశ్రితే త్యాదినా ద్వితీయాతత్పురుషః. గుణకోరకా స్సద్గుణాఏవ కోరకాః కుట్మలాః యాసాం తాః జపవచాంసి వ్యక్తవర్ణోచ్చారణాని తాన్యేవ పుష్పాణి యాసాం తా స్సద్వాసనా స్సతాం సాధుకర్మణాం వాసనా సంస్కారస్సైవ వాసనా గంధో యాసాం తాః భక్తిలతాచ్ఛటాః భక్తయఏవ లతాః వ్రతతయస్తాసాం ఛటా స్సంఘాస్తాశ్చ జ్ఞానానందసుధామరందలహరీ జ్ఞానం చానందశ్చ జ్ఞానానందౌ సుధామృతం మరందం మధు సాచ సచతౌ జ్ఞానానందావేవ సుధామరందౌ తయో ర్లహరీ ప్రవాహ స్సా చ సంవిత్ఫలాభ్యు

స్మతి స్సంవిద్బ్రిహ్మజ్ఞానం తదేవ ఫలం తస్యాభ్యున్నతి ర్వృద్ధిస్సా చైతే సర్వే దీప్యంతే ప్రకాశంతే మమ హృదయ ముద్యానసర్వగుణసంపన్న మితి భావః.

పరశివధ్యాన ముత్తమఫలదాయకమని బోధించి యితరదేవతాశ్రయ ణమునుండి మనస్సును మరలించుచున్నారు:—

నిత్యానందరసాలయం సురమునిస్వాంతాంబుజాతాశ్రయం
స్వచ్ఛం సద్ద్విజసేవితం కలుషహృత్సద్వాసనావిష్కృతమ్,
శంభుధ్యానసరోవరం వ్రజ మనోహంసావతంస స్థిరం
కిం క్షుద్రాశ్రయపల్వలభ్రమణసంజాతశ్రమం ప్రాప్స్యసి?

టీ. హేమనోహంసావతంస = ఓమానసరాజహంసమా ! ని...యం- నిత్యానంద = శాశ్వతానందమను, రస = ఉదకమునకు, ఆలయం = ఉనికి పట్టును, సు...యం - సుర = దేవతలయొక్కయు, ముని = పరమహంసల యొక్కయు, స్వాంత = హృదయములను, అంబుజాత = పద్మములకు, ఆశ్ర యం = ఆధారమును, స్వచ్ఛం = నిర్మలమును, సద్ద్విజసేవితం = యోగ్యు లయిన ద్విజుల (రాజహంసల) చేత సేవింపఁబడినదియు, కలుషహృత్ = పాపహరమును, స...తం - సద్వాసనా = సత్కర్మ వాసనలచేత (సువాసనల చేత), ఆవిష్కృతం = ప్రకటింపఁబడినదియునగు, శం...రం - శంభుధ్యాన = ఈశ్వరధ్యానంబను, సరోవరం = మంచిసరస్సును, స్థిరం = స్థిరమైన దానిని, వ్రజ = పొందుమా, క్షు...మం - క్షుద్రాశ్రయ = అల్పుల నాశ్ర యించుటయను, పల్వలభ్రమణ = పడియలనుగుఱించిన త్రిప్పుటచేత, సంజాత = పుట్టిన, శ్రమం = ఆయాసమును, కిం = ఏల, ప్రాప్స్యసి = పొందెదవు?

తా. ఓ నామనోరాజహంసమా! క్షుద్రదేవతల నాశ్రయించుటవల్ల కొన్నిపాపములు తొలఁగినఁ దొలఁగుఁగాక. శాశ్వతానందము చేకూరదు.

అదికేవలము నీరునిలిచెడు చిన్నచిన్నగుంటలకెల్లఁ బోయి శ్రమజెందుటగాని వేఱుకాదు. అట్టి వట్టియాయాస మేలపడియెదవు? శంభుధ్యానము చేయుము. అది మహాసరోవరము. అందుశాశ్వతానందము జలముగను, దేవతలు, మునులు మున్నగువారిచిత్తములు కమలములుగను స్థిరముగా నిండియుండును. బ్రాహ్మణక్షత్రియాదులగు పెద్దలెల్లరును హంసాదిపక్షులుగా నిత్యము సేవించుచుందురు. అది పాపములెల్లఁ బాపును. సత్కర్మసంస్కారమునఁగాని లభింపదు. మంచిమంచివాసనలను వెదజల్లుచుండును. తక్కిన చెఱువులవలె నది యొకప్పుడును తఱుఁగునదికాదు. బహిరంగసాధనములను విడిచి యంతరంగసాధనము నవలంబింపుమని ముఖ్యాభిప్రాయము.

అవ. మనసః శివధ్యానాశ్రయణమేవ సర్వోత్తమఫలదాయకమితి నిర్ణీయాన్యదేవతాశ్రయణవ్యావృత్తిం కుర్వన్నాహ:—

వ్యా. నిత్యానంద ఇతి. హే మనోహంసావతంస హంసానామవతంసః శ్రేష్ఠః రాజహంసః మనఏవ హంసావతంస స్తస్య సంబుద్ధిః నిత్యానందరసాలయం నిత్యానంద శ్శాశ్వతానంద స్సఏవ రసః ఉదకం తస్యాలయం స్థానం సురమునిస్వాంతాంబుజాతాశ్రయం సురాశ్చ దేవాశ్చ మునయశ్చ పరమహంసాశ్చ తేషాం స్వాంతాని హృదయాని తాన్యేవాంబుజాతాని జలజాని తేషా మాశ్రయ మాలయం స్వచ్ఛం మలరహిత మన్యత్ర విజాతీయప్రత్యయానంతరితం సద్ద్విజసేవితం సంతశ్చ తే ద్విజాః బ్రాహ్మణాదయ స్త్రయో వర్ణాస్తై స్సేవిత మన్యత్ర సద్విజాః రాజహంసా స్తై స్సేవితం కలుషహృత్కలుషాణి పాపాని హరతీతి కలుషహృత్ అన్యత్రాపి సమానమేవ సద్వాసనావిష్కృతం సతాం సాధుకర్మణాం వాసనయా సంస్కారేణావిష్కృతం ప్రకటిత మన్యత్ర సద్వాసనా సుగంధ స్తేనావిష్కృతం ప్రకటితం శంభుధ్యానసరోవరం శంభోర్ధ్యానం విజాతీయప్రత్యయానంతరిత సజాతీయప్రత్యయప్రవాహ స్తదేవ సరోవరం వరం సరః శ్రేష్ఠం సర ఇత్యర్థః. తత్త్వం వ్రజ గచ్ఛ స్థిరం ధ్యానసరోవరం ప్రసిద్ధం సర అస్థిరమితి భావః. క్షుద్రాశ్రయపల్వలభ్రమణసంజాతశ్రమం క్షుద్రాః ఉభయ

తారతమ్యానభిజ్ఞా స్తేషా మాశ్రయః పాపేభ్య స్తారణసమర్థం న ముక్తిద మిత్యర్థః. తాదృశం యత్పల్వలం శంభుధ్యానసరోవరాదల్పం తదుద్దిశ్య య ద్భ్రమణం సంచార స్తేన జాతో యశ్శ్రమ స్తం కిం కిమర్థం ప్రాప్స్యసి గమిష్యసి? బహిరంగసాధనం పరిత్యజ్యాంతరంగసాధనమనుతిష్ఠేతి భావః.

శివభక్తిలభ్యమగు ఫలమును గోరుచున్నారు:—

ఆనందామృతపూరితా హరపదాంభోజాలవాలోద్యతా
స్థైర్యోపఘ్నముపేత్య భక్తిలతికా శాఖోపశాఖాన్వితా,
ఉచ్చైర్మానసకాయమానపటలీమాక్రమ్య నిష్కల్మషా
నిత్యాభీష్టఫలప్రదా భవతు మే సత్కర్మసంవర్ధితా. 49

టీ. ఆ... తా-ఆనందా=(శివభక్తియందలి)ప్రేమయను, అమృత=ఉదక ముతో, పూరితా=నింపఁబడినదియు, హ... తా-హర=శివునియొక్క, పదాం భోజ=పాదపద్మమను, ఆలవాల=పాదునుండి, ఉద్యతా = పుట్టి పెరిఁగినదియు, స్థై...ఘ్నం-స్థైర్య=చిత్తస్థైర్యంబను, ఉపఘ్నం=ప్రాఁకును, ఉపేత్య = పొంది, శాఖోపశాఖాన్వితా=చిలవలు పలవలు పొందుకొనినదియు, ఉచ్చైః=ఉన్నత మైన, మా...లీం-మానస = మనస్సును, కాయమాన = పందిళ్లయొక్క, పట లీం = సమూహమును, ఆక్రమ్య=అలముకొని, నిష్కల్మషా = చీడమొదలగు వానిచే శిథిలముగాక, సత్కర్మసంవర్ధితా=పురాకృతపుణ్యకర్మముల (దోహద క్రియల) చేత వృద్ధిఁబొందింపఁబడినవియు నగు, భక్తిలతికా = భక్తియను తీఁగ, మే = నాకు, నిత్యాభీష్టఫలప్రదా = శాశ్వతమైన నాయభీష్టఫలము నిచ్చునది, భవతు=అగుఁగాక.

తా. పరమేశ్వరసేవానురక్తి నీరుపోతగను పరశివచరణకమలము పాదుగను చిత్తస్థైర్యము ప్రాఁకుడుకంపగను నమర బయలుదేరి చిలవల పలవల వల్లుకొనుచుఁ గ్రమముగా నున్నతమైన నామనస్సనియెడుపందిరియం

తట నలముకొని చీడమున్నగు దోషములచే శిథిలము గాకుండనున్న యీభక్తిలతామతల్లి పురాకృతపుణ్యకర్మమను దోహదక్రియలచేఁ బెంపొంది నామనోభీష్టమగు శాశ్వతఫలంబును ఫలించునుగాత.

అవ. శివభక్తిసాధ్యం ఫలం ప్రార్థయతే:—

వ్యా. ఆనందామృతఇతి. ఆనందామృతపూరితా ఆనంద శివభక్త్యా ప్రీతిస్సఏవామృతమంభస్తేన పూరితా సంతర్పితా హరపదాంభోజాలవాలోద్యతా శివపదాంభోజమేవాలవాలః ఆశ్రయభూమిస్తస్మాదుద్యతా ఊర్ధ్వం ప్రసృతా వృద్ధిం గతేత్యర్థః. స్థైర్యోపఘ్నం స్థైర్యం స్థిరభావస్సఏవోపఘ్నః ఆశయః ఉపష్టంభదారువిశేష స్తముపేత్యావష్టభ్య శాఖోపశాఖాన్వితా శాఖాః మహాశాఖాః ఉపశాఖాః అల్పశాఖా అవయవవిశేషాఇత్యర్థ స్తాభిరన్వితా సంయుతా ఉచ్చైర్మానసకాయమానపటలీ ఉత్కృష్టాని చ తాని మానసాని చ తాన్యేవ కాయమానాని లతారోహణార్థం కల్పితచ్ఛదింషి (ఆంధ్రభాషాయాం పందిళ్లు) తేషాం పటలీ సమూహ స్తామాక్రమ్యారుహ్య నిష్కల్మషా శైథిల్యాదిరహితా సత్కర్మప్రవర్ధితా సత్కర్మభిః పురాకృతపుణ్యవిశేషైః సంవర్ధితా వృద్ధిం ప్రాపితాన్యత్ర దోహదాదిభిర్వర్ధితా ఓషధివర్ధక సంస్కారైరిత్యర్థః. భక్తిలతికా భక్తిస్సైవా సైవ లతికా లతా స్వార్థే కః. మే మమ నిత్యాభీష్టఫలప్రదా అభీష్టఫల మైచ్ఛికఫలం నిత్యం శాశ్వతం చ తదభీష్టఫలం చ తత్ప్రకర్షేణ దదాతీతి సా భవత్వస్తు.

ఇప్పుడు శ్రీశైలవాసియగు భ్రమరాంబికాసమేతమల్లికార్జును భజించుచున్నారు:—

సంధ్యారంభవిజృంభితం శ్రుతిశిరస్స్థానాంతరాధిష్ఠితం
సప్రేమభ్రమరాభిరామమసకృత్సద్వాసనాశోభితమ్,
భోగీంద్రాభరణం సమస్తసుమనఃపూజ్యం గుణావిష్కృతం
సేవే శ్రీగిరిమల్లికార్జునమహాలింగం శివాలింగితమ్. 50

టీ. సం...తం-సంధ్యారంభ = సాయంకాలమందు, విజృంభితం = తాండవనృత్యమునవిజృంభించునట్టియు (పుష్పములువికసించునదియు), శ్రు... తం-శ్రుతిశిరస్థానాంతర = వేదములకు శిరస్థానము లైనయుపనిషత్తులను నితరస్థలమందు (చెవులయందును, తలమీఁదను), అధిష్ఠితం = బోధ్యముగా నున్నదియు (అలంకారముగానున్నదియు), స...మం-సప్రేమ=ప్రేమతోఁ గూడిన, భ్రమరా (ర)=భ్రమరాంబికచేతను (తుమ్మెదలచేతను), అభిరామం = మనోహరమైనట్టియు, అసకృత్ = ఎల్లప్పుడును, స...తం-సద్వాసనా=సాధువులయొక్క భావనచేత (మంచిసువాసనచేత), శోభితం = ఒప్పునట్టియు, భో...ణం-భోగీంద్ర = వాసుకి (భోగవంతులకు), ఆభరణం= భూషణముగాఁ గలిగినట్టియు (భూషణమైనట్టియు), స...జ్యం-సమస్త సుమనః=ఎల్లదేవతల (విద్వాంసుల)చేతను (సకలపుష్పములకంటెను), పూజ్యం =పూజింపఁదగినట్టియు, గు...తం-గుణ = సత్త్వగుణముచేత (సుగంధగుణము చేత), ఆవిష్కృతం=ప్రకటితమైనట్టియు, శివాలింగితం = పార్వతీదేవిచేతఁ గౌఁగిలించుకొనఁబడిన, శ్రీ...గం-శ్రీగిరి=శ్రీశైలమందున్న, మల్లికార్జున= మల్లెతీఁగయల్లుకొన్నమద్దిచెట్టుంబోలిన, మహాలింగం = పరమాత్మసూచకమైన మహాలింగమును, సేవే = భజించుచున్నాను.

తా. శ్రీశైలపర్వతమందు వేంచేసి యున్న మల్లికార్జునమహాలింగము మల్లెతీఁగయల్లుకొన్నమద్దిచెట్టుతోఁ బోల్చివర్ణింపఁబడినది. యెట్లన, ఈశ్వరుఁడు సాయంకాలమందు తాండవనృత్యముతో భక్తుల నానందపఱచును. అది పుష్పవికాసములతో నట్లుచేయును. ఆతఁడు శ్రీశైలమందుఁగాక శ్రుతి శిరస్సులనఁగా, ఉపనిషత్తులయందునుండును. దానిపుష్పములు శ్రవణములయందును శిరస్సులయందు నలంకారములుగా నుండును. మల్లికార్జునుఁడు భ్రమరాంబ తోడను అర్జునవృక్షము భ్రమరములతోడను గూడి యొప్పును. ఈశ్వరునికి సద్వాసనయనఁగా, సాధుభావనయొక్క శోభయుం దానికి సువాసనయొక్క శోభయుఁగలదు. భోగీంద్రుఁడు (శేషాహి) శంకరునికాభరణము. భోగీంద్రులనఁగా మహాభోగవంతులకు దానిపుష్పము లలంకారములు. పరమేశ్వరుఁడు

సుమనఃపూజ్యుఁడు అనఁగా సర్వదేవతలచేతనుఁ బూజింపఁబడువాఁడు. దాని పుష్పంబు లన్నిపుష్పములకంటెను మిగుల శ్లాఘనీయములు. భగవంతుఁడు సత్త్వ మువలన దెలియఁబడును. అయ్యది సుగంధగుణంబునఁ దెలియనగును. ఇట్లు శ్రీశైలపర్వతంబునఁ బరమాత్మసూచకంబుగా నవతరించియున్న మల్లికార్జున మహాలింగమూర్తిని భజించెదనని తాత్పర్యము.

అవ. అధునా శ్రీశైలవాసినం శివం భజతే:—

వ్యా. సంధ్యారంభఇతి. శ్రీగిరిమల్లికార్జునమహాలింగం శ్రీగిరౌ శ్రీశైలే విద్యమానం మల్లికార్జునమహాలింగం మల్లికావల్ల్యా సంశ్లిష్టార్జునవృక్షసదృశం మహాలింగం లీనం సూక్ష్మం పరమాత్మానం గమయతీతి లింగమతఏవ మహత్త ల్లింగమహం సేవే భజే ఇతి క్రియాన్వయః. తత్కీదృశం? శివాలింగితం శివ యా పార్వత్యా ఆలింగితం పీఠికారూపయా శక్త్యా ఆవిష్టమితి భావః. ఉభ యో రుపమానోపమేయభూతయో రర్జునమహాలింగయో ర్ధర్మాన్ ప్రతిపాద యితుం శ్లిష్టవిశేషణై రర్జునమహాలింగే విశినష్టి—సంధ్యారంభవిజృంభితం సం ధ్యాయాస్సాయంసంధ్యాకాలస్యారంభే ప్రాదుర్భావే విజృంభితం నర్తనప్ర కటనేన భక్తానుగ్రాహకమన్యత్ర పుష్పవికసనేన శోభితం, శ్రుతిశిరస్స్థానాంత రాధిష్ఠితం శ్రుతీనాం వేదానాం శిరస్స్థానాన్యుపనిషద శ్శైలా దన్యాని స్థానాని స్థానాంతరాణ్యాస్వపదవిగ్రహస్థాన్యధిష్ఠాయాభిధేయతాసంబంధేన స్థితం కర్తరి క్తః. అన్యత్ర శ్రుతిశ్చ శిరశ్చ శ్రుతిశిరసీ కర్ణమూర్ధానౌ తయో స్స్థానాంతరం స్థానభేద స్తదధిష్ఠాయ స్థితం స్వావయవైః పుష్పైరిత్యర్థః సప్రే మభ్రమరాభిరామం ప్రేమయుక్తయా భ్రమరయా భ్రమరాంబికయాభిన్న శక్త్యాభిరామం మనోజ్ఞ మన్యత్ర ప్రేమసహిత చంచరీకై రభిరామ మసకృ త్సర్వదా సతాం సాధూనాం వాసనయా భావనయా శోభితం వ్యాప్తమన్యత్ర సద్వాసనయా సాధుగంధేన శోభితం భోగీంద్రాభరణం సర్పభూషణ మన్యత్ర భోగః ఏషా మస్తీతి భోగిన స్తేషా మింద్రాశ్శ్రేష్ఠాః విషయానుభవితార స్తేషా మాభరణం భూషణం సమస్తసుమనఃపూజ్యం సమస్తై స్సుమనోభి ర్దేవై ర్విద్వ

ద్భిశ్చ పూజ్యమన్యత్ర సర్వేభ్యః పుష్పేభ్యః పూజ్యం పూజ్యకుసుమవిశిష్టం గుణావిష్కృతం గుణే సత్త్వగుణసంబంధేనావిష్కృతం ప్రకాశితమన్యత్ర గంధాదిగుణై రావిష్కృతం ప్రకాశిత మేతాదృశం లింగం సేవేఇతి క్రియా యా మన్వయః. మల్లికార్జునమితి విభక్తిపరిణామేన విశేషణానాం తత్రా ప్యన్వయః స్పష్టార్థోఽయమ్.

భ్రమరాంబాపతిని భ్రమరపతిగా నిరూపించి తన మానసకమలము నందు విహరించుటకు వేడుకొనుచున్నారు:—

భృంగీచ్ఛానటనోత్కటః కరిమదగ్రాహీ స్ఫురన్మాధవా
హ్లాదో నాదయుతో మహాసితవపుః పంచేషుణా చాదృతః,
సత్పక్షస్సుమనోవనేషు సపున స్సాక్షాన్మదీయే మనో
రాజీవే భ్రమరాధిపో విహరతాం శ్రీశైలవాసీ విభుః ౫౧

టీ. భృంగీచ్ఛానటనోత్కటః-భృంగి(గీ) = భృంగియను ప్రమథుని యొక్క (భృంగజాతియొక్క), ఇచ్ఛా=అభిప్రాయముచేత (అపేక్షలను), నటన=వర్తించుటయందు (అనుకరించుటయందు), ఉత్కటః=ఉత్కటేచ్ఛ గలిగినట్టియును, క...హీ-కరిమద = గజాసురుని బలగర్వమును (ఏనుఁగుమదము), గ్రాహీ=అణఁచిపట్టినట్టియు (గ్రహించుస్వభావముగలిగినట్టియు), స్ఫు...దః - స్ఫురత్=ప్రకాశించుచున్న, మాధవ = మోహినీరూపుఁడైన మాధవునియందు (వసంతమందు), ఆహ్లాదః=ఆనందముగలిగినట్టియు, నాదయుతః=ప్రణవనాదప్రతిపాద్యుఁడైనట్టియు (ఝుంకారధ్వనితోఁ గూడినట్టి గు.), మహాత్ = గొప్ప, (అ)-సితవపుః = తెల్లనిశరీరము గలిగినట్టియు (నల్లనిశరీరము గలిగినట్టియు), పంచేషుణా = మన్మథునిచేత, ఆదృతః = బాణలక్ష్యముగను (సహాయముగను) ఆదరింపఁబడినట్టియును, సుమనోఽవనేషు-సుమనః=దేవతల (విద్వాంసుల) యొక్క, అవనేషు=సంరక్షణములయందు (సుమనోవనేషు=పూలతోఁటలయందు), సత్పక్షః=ఉన్నయభిమానము గలిగి

నట్టియు, సాక్షాత్ = కన్నులయెదురనున్నట్టియు, శ్రీశైలవాసీ = శ్రీశైలమందు భక్తుల ననుగ్రహింప లింగరూపమున నున్నట్టియు, విభుః = పలువిధరూపంబు లగుచున్నట్టియు, భ్రమరాధిపః = భ్రమరాంబాపతియనునట్టిభృంగశ్రేష్ఠము, మదీయే = నాసంబంధమైన, మనోరాజీవే = మానసకమలమందు, విహరతాం = విహరించుఁగాక.

తా. హేవిభో! శ్రీశైలవాసా! భ్రమరాంబాధిపతీ! నీవు భ్రమరాధిపతివి అనఁగా తుమ్మెదతేఁడుగావున నాచిత్తకమలంబున విహరింపుము. అదియెట్లన, నీవు నీభక్తుఁడగు భృంగీశ్వరుని యిచ్ఛానుగుణముగా వర్తింపఁజాలుదువు. తుమ్మెదతేఁడు భృంగియనఁగా తుమ్మెదలజాతి, దానియపేక్షననుసరించి ప్రవర్తించును. నీవు గజాసురునిమదమును నిగ్రహించితివి, అదిగజములమదజలము గ్రహించును. నీవు మోహినీరూపముధరించిన మాధవునియందాహ్లాదము స్ఫురించినదిగదా, దానికి (మాధవ అనఁగా) వసంతమునం దాహ్లాదము ప్రస్ఫురించును. నీవు ప్రణవనాదము, దానికి ఝుంకారానాదము.మన్మథుఁడు నిన్నుబుష్పబాణముతో నాదరించెను, దానిని సహాయముగా నాదరించెను.నీవు సుమనోఽవనము = విబుధరక్షణమం దభిమానము, దానికి సుమనోవనము = పుష్పవనమం దభిమానము. కాఁబట్టి నాచిత్తకమలమం దెడబాయకయుండుట సహజమేగదా యని తాత్పర్యము.

అవ. భ్రమరాధిపతిత్వనిరూపణేన స్వమనోరాజీవే విహారణం ప్రార్థయతే:—

వ్యా. వివిధం భవతీతి విభుః సోఽకామయత బహుస్యా మితి శ్రుతేః. శ్రీశైలవాసీ భక్తానుగ్రహాయ లింగరూపేణ శ్రీశైలవాసీభ్రమరాధిపః భ్రమరాంబాయాః అధిపః సఏవ భ్రమరాధిపః భృంగరాజః మన్మనఏవ రాజీవం పద్మం తస్మిన్విహరతాం సంచరతాం భృంగాణాం రాజీవవాసస్స్వాభావ్యాదితి భావః. తమేవ శ్లిష్టవిశేషణైర్విశినష్టి—భృంగీచ్ఛానటనోత్కటః భృంగిణః భక్తవిశేషస్యేచ్ఛయా నటనే నర్తనే ఉత్కటః ఉత్కటేచ్ఛ అన్యత్ర భృం

గజాతేరిచ్ఛాయా అపేక్షాయాః నటనేఽనుకరణే ఉత్కటః ఉత్కటేచ్ఛః కరిమదగ్రాహీ కరిణో గజాసురస్య మదః బలవత్తాభిమానస్తం గృహ్ణాతి తత్సంహారణేన హంతీతి తథోక్తః అన్యత్ర కరిణాం గజానాం మదః మదజలం తద్గ్రాహణశీల స్తాచ్ఛీల్యే ణినిః. స్ఫురన్మాధవాహ్లాదః మాధవే మోహినీ రూపాపన్నే ఆహ్లాదః ప్రవృత్త్యౌత్సుక్యంస్ఫురన్ప్రకాశమానః మాధవాహ్లాదో యస్యాన్యత్ర మాధవే వసంతే ఆహ్లాదః ఆనందః స్ఫురన్మాధవాహ్లాదో యస్య నాదయుతః ప్రతిపాద్యత్వసంబంధేన ప్రణవనాదసహితః అన్యత్ర ఝుంకారధ్వనియుతః మహాసితవపుస్సితం శుభ్రం వపుర్యస్యసః మహాంశ్చాసౌ సితవపుశ్చేతి తథోక్తమన్యత్రాసితం నీలం వపుర్యస్య మహాంశ్చాసౌ నీలవపుశ్చ తథోక్తం పంచేషుణా చాదృతః పంచేషుణా మన్మథేనాదృత స్స్వబాణలక్ష్యత్వేన నిశ్చితః అన్యత్రాదృతస్స్వసహాయత్వేన నిశ్చితస్సుమనోఽవనేషు సత్పక్షస్సుమనసాం దేవానామవనేషు రక్షణేషు సత్పక్షస్సత్పక్షోఽభిమానో యస్య తథోక్తః అన్యత్ర సుమనసాం పుష్పాణాం వనేషూద్యానాదిషు సన్ విద్యమానః పక్షోఽభిమానో యస్య తథోక్తస్సాక్షాచ్చక్షురాదీంద్రియవిషయః ఉభయత్ర తుల్యార్థకమిదమేవం భూతస్స శ్రీశైలవాసీ భ్రమరాధిపతిర్విహరతామితి పూర్వేణాన్వయః సర్వదా మనస్యాత్యంతికసంయోగేన తిష్ఠత్వితి భావః.

మేఘముగా భావించిన శంకరుని నాచిత్తచాతకంబు కోరుచున్నదియని చెప్పుచున్నారు:—

కారుణ్యామృతవర్షిణం ఘనవిపద్గ్రీష్మచ్ఛిదాకర్మఠం
విద్యాసస్యఫలోదయాయ సుమనస్సంసేవ్యమిచ్ఛాకృతిమ్,
నృత్యద్భక్తమయూరమద్రినిలయం చంచజ్జటామండలం
శంభో వాంఛతి నీలకంధర సదా త్వాం మె మనశ్చాతకః.

టీ. హేశంభో = సుఖోత్పత్తికారణమైనవాఁడా! హేనీలకంధర = నల్లనికంఠముగలవాఁడా, (నీల = నల్లని, కం = జలము, ధర = ధరించినవాఁడు,

మేఘుఁడా) మే = నాయొక్క, మనశ్చాతకః = మనస్సనుచాతకపక్షి, కారుణ్యామృతవర్షిణం = దయయను నమృతమును వర్షించునట్టియు (కనికరమువల్ల జలమునువర్షించునట్టియు), ఘ...తం - ఘన = గొప్పదియగు, విపత్=ఆపదయను (సస్యనాశము మున్నగువిపత్తుగలిగిన), గ్రీష్మ=అతితాపమును (గ్రీష్మమును), ఛిదా=ఛేదించుటకు, కర్మఠం = సమర్థమైనట్టియు,వి...య-విద్యాసస్య = విద్యయను పైరుయొక్క, ఫలోదయాయ = ఫలము (బ్రహ్మానందానుభవము) జనించుటకొఱకు, సుమనస్సంసేవ్యం = దేవతలచేతను, పండితులచేతను (కర్షకులచేతను) ఆశ్రయింపఁదగినట్టియు, ఇచ్ఛాకృతిం = కామరూపమైనట్టియు, నృత్యద్భక్తమయూరం-నృత్యత్ = నాట్యముచేయుచున్న, భక్త = భక్తులనియెడు (మేఘమందుఁబ్రీతిగల), మయూరం = నెమళ్లుగలిగినట్టియు, అద్రినిలయం = పర్వతము నివాసస్థలముగాఁ గలిగినట్టియు, చం...లం-చంచత్ = చలించుచున్న, జటా = జడలయొక్క (మెఱుపులయొక్క), మండలం = సమూహము గలిగినట్టియు, త్వాం=నిన్ను, సదా = ఎల్లప్పుడును, వాంఛతి=కోరుచున్నది.

తా. హేశంభో! నీలకంధరా! నాచిత్తచాతకంబు నీలమేఘంబునుంబోలె వాంఛితసిద్ధికై నిన్ను దర్శింప వేచియున్నది. మేఘంబు కరుణతో జలంబును వర్షించును. నీవు కరుణామృతంబును వర్షింతువు. అది సస్యాదులనెండింపఁజేయు గ్రీష్మమును దొలఁగింపఁగలదు, నీవు మహావిపత్సంతాపములను దొలఁగింతువు. అది సస్యములు చక్కఁగా ఫలింపఁజేయును. నీవును విద్యయనుసస్యమునకు బ్రహ్మానందానుభవమును ఫలముగాఁ గలిగించెదవు. దేవతలు పండితులు మున్నగువారందఱు సుమనస్కులై నిన్ను భజించెదరు. కర్షకులెల్ల శుభప్రదమైన సస్యఫలమందు మనస్సుగలవారై మేఘునపేక్షింతురు. మయూరంబులు మేఘునిఁ జూచి ప్రీతిమంతములై నాట్యముసేయును. భక్తులట్లు నీయెదుర నాట్యము సల్పుదురు. నీవు కైలాసపర్వతమున నివసింతువు, మేఘుఁడును పర్వతంబున నివసించును. కామరూపంబును జటావల్లియు నుభయులకుం గలదు. (మేఘపక్షమున జట యనఁగా మెఱుపు.)

అవ. మేఘత్వేన నిరూప్యమాణం శంకరం మే మనశ్చాతకో వాంఛతీత్యాహ:—

వ్యా. కారుణ్యామృత ఇతి. హే నీలకంధర నీలః కంధరః గ్రీవా యస్య తస్య సంబుద్ధి రన్యత్ర ధరతీతి ధరః కస్య జలస్య ధరః కంధరః మేఘః నీలశ్చాసౌ కంధరశ్చ నీలకంధరః తస్య సంబుద్ధి శ్శంభో సుఖోత్పత్తికారణభూత త్వాం భవంతం సదా సర్వదా మే మమ మనశ్చేతఏవ చాతః పతత్మేఘబిందుభక్షణః పక్షివిశేషః వాంఛతీచ్ఛతి త్వద్దర్శనేన వాంఛితమర్థం ప్రాప్తు మిచ్ఛతీతి భావః. కథంభూతం త్వామిత్యాకాంక్షాయాం కారుణ్యామృతవర్షిణం కారుణ్యమేవామృతం తద్వర్షణశీల మన్యత్ర కారుణ్యాదమృత ముదకం వర్షతి తచ్ఛీలమస్యేతి కారుణ్యామృతవర్షిణం ఘనవిపద్గ్రీష్మచ్ఛిదాకర్మఠం ఘనా మహతీ విపత్ క్షయదుఃఖం సైవ గ్రీష్మః అతితాపస్తస్య ఛ్ఛిదా ఛేదనం భిదాదిభ్యోఽజిత్యజ్ ప్రత్యయః. స్త్రీలింగతా చ. తస్యాం కర్మఠం కర్మశూరం తచ్ఛేదనసమర్థమిత్యర్థః. అన్యత్ర ఘనా మహతీవిపత్సస్యాదిశోషణరూపా యస్య సః ఘనవిపత్స చాసౌ గ్రీష్మస్తస్య ఛిదా ఛేదనం తస్యాం కర్మఠం తద్భేదనసమర్థమిత్యర్థః. విద్యాసస్యఫలోదయాయ విద్యైవ సస్యం తస్య ఫలం బ్రహ్మానందానుభవ స్తస్యోదయః ఉత్పత్తిస్తస్తై సుమనస్సంసేవ్యం సుమనోభి ర్దైవై ర్విద్వద్భిశ్చ సంస్సేవం సమ్యక్సేవితు మర్హా మన్యత్ర సస్యఫలోదయాయ సుమనోభి శ్శోభనే సస్యాదిఫలే మనః యేషాం తే సుమనసః కర్షకాస్తైస్సంసేవ్యం సమ్యగపేక్షితు మర్హా మిచ్ఛాకృతిం స్వేచ్ఛయా ప్రాప్యాకార ముభయత్ర సమానమేవేదం నృత్యద్భక్తమయూరం భక్తా ఏవ మయూరాః కేకినః నృత్యంతో భక్తమయూరాః యస్య దర్శనేన తథోక్త మన్యత్ర భక్తాః మేఘే ప్రీతిమంతః అర్శఆదిభ్యోఽజితి భక్తి శబ్దాదచ్ప్రత్యయః. యే మయూరాః భక్తాశ్చ తే మయూరాశ్చ భక్తమయూరాః నృత్యంతో భక్తమయూరాః యస్య పురతస్స తథోక్తః అద్రినిలయ మద్రిః కైలాసస్సఏవ నిలయో నివాసో యస్య తథోక్త మన్యత్ర చ ఏష ఏవార్థః వర్షాకాలే అత్ర మేఘానా మవస్థానస్య

ప్రత్యక్షదృష్టత్వా దద్రినిలయత్వోపపత్తిః. చంచజ్జటామండలం జటానాం కేశపాశానాం మండలః చంచత్ జటామండలః యస్య తథోక్త మన్యత్ర జటానాం విద్యుతాం మండల శ్చంచత్ జటామండలో యస్య తథోక్తమే తాదృశం త్వామితి క్రియాయామన్వయః. ఈశ్వరస్య మేఘత్వేన స్తుతిః.

మహాదేవుని నెమిలిగా భావించి స్తోత్రము చేయుచున్నారు:—

ఆకాశేన శిఖీ సమస్తఫణినాం నేత్రా కలాపీ నతా
నుగ్రాహి ప్రణవోపదేశనినదైః కేకీతి యో గీయతే,
శ్యామాం శైలసముద్భవాం ఘనరుచిం దృష్ట్వా నటంతం ముదా
వేదాంతోపవనే విహారరసికం తం నీలకంఠం భజే. 53

టీ. యః=ఏశివుఁడు (ఏ నెమలి), ఆకాశేన = ఆకాశముచేత, శిఖీ = శిఖావంతుఁడు అనఁగా వ్యోమకేశుఁడనుట (శిఖండకముగలిగిన నెమలి), సమస్తఫణినాం = సకలసర్పములకును, నేత్రా=నాయకుఁడైన వాసుకిచేత, కలాపీ = భూషణవంతుఁడు (పింఛముగల నెమలి),న...దైః-నత=నమ్రులైన వారిని, అనుగ్రాహి = అనుగ్రహించుస్వభావముగల, ప్రణవ = ప్రణవమంత్రముయొక్క, ఉపదేశ = ఉపదేశమందలి, నినదైః = ధ్వనులచేత, కేకీతిచ = కేకాధ్వనిగల వాఁడు అనియును (కేకాధ్వనిగల నెమలి), గీయతే = గానముచేయఁబడు చున్నాఁడో, శ్యామాం=నీలవర్ణమైనట్టియు, ఘనరుచిం=మేఘకాంతివంటికాంతి గల, శైలసముద్భవాం=పార్వతిని (పర్వతమందు బయలుదేరిన మేఘకాంతిని), దృష్ట్వా=చూచి, నటంతం=నాట్యము సేయుచున్నట్టియు, వేదాంతోపవనే=వేదాంత మను నుద్యానవనమందు, విహారరసికం=సంచరించుటయందు రసికుఁడైనట్టియు, తం = ఆ, నీలకంఠం = నల్లనికంఠముగల యీశ్వరుఁడను నెమలిని, ముదా = సంతోషముతో, భజే=సేవించుచున్నాను.

తా. నెమలిశిఖండము, కలాపము (పింఛము) గలది గనుక శిఖియు, కలాపియు, కేకాధ్వనిచేయునది గనుక కేకియునని పేరువడసెను. దేవా! నీవును ఆకాశముచేత శిఖి (శిఖగలవాఁడు)యు, వాసుకిచేత కలాపి (భూషణము గలవాఁడు)యు, భక్తానుగ్రహార్థమైన ప్రణవనాదముచేత కేకియునైతివి.

ఇదిగాక యదిపర్వతమందుఁబుట్టిన మేఘకాంతిం జూచి యానందముతో నృత్యముసేయును. నీవును హిమవత్పర్వతమం దుదయించి మేఘకాంతితో నొప్పుచున్న యాశ్యామలాంబనుజూచి యానందనృత్యము సల్పుదువు. అది యుద్యానవనమందును దేవర యుపనిషదుద్యానవనమందు నానందసంచారము చేయుదురు. నీలకణ్ఠశబ్ద ముభయార్థక మేగదా! వ్యోమకేశుండును నాగయజ్ఞోపవీతుండును ప్రణవోపదేశముచేత భక్తుల ననుగ్రహించువాఁడును పార్వతీవల్లభుండును వేదాంతవేద్యుండునునగు నీలకంఠుని భజించెదను.

అవ. మహాదేవం మయూరత్వనిరూపణేన స్తౌతి:—

వ్యా. ఆకాశేతి. నీలకంఠం నీలః కంఠో యస్యే త్యుభయత్రాపి తుల్యా వ్యుత్పత్తిః నీలకంఠ మేవ నీలకంఠం మయూరం భజే కథం భూతం నీలకంఠ మిత్యాకాంక్షాయా మాహ.—యః మయూరత్వేననిరూపితః ఆకాశేన శిఖీ శిఖాస్యాస్తీతి శిఖీ ఆకాశేన శిఖ వ్యోమకేశత్వా త్సమస్తఫణినాం నేత్రా సమస్తసర్పాణా మధిపతినా ఆదిశేషేణ కలాపీ కలాపోఽస్యాస్తీతి కలాపీ 'కలాపో భూషణే బర్హే' ఇత్యమరః. నతానుగ్రాహి ప్రణవోపదేశనినదైర్నతానంతః ప్రణవమనస్కా— నను గృహ్ణాతి తచ్ఛీల మస్యేతి వ్యుత్పత్త్యా. నతానుగ్రాహీ నతానుగ్రహణశీల ఇత్యర్థః. స చాసౌ ప్రణవశ్చ తస్యోపదేశో విజ్ఞాపనం తజ్జన్యనినదైర్ధ్వనిభిః కేకీతి చ గీయతే త్రిభి ర్విశేషణైశ్శిఖిత్వ కలాపిత్వ కేకిత్వరూపధర్మాః పరమశివే ఉపపాద్యంత ఇతి భావః. శ్యామాం శ్యామలవర్ణాం ఘనరుచిం ఘనస్య మేఘస్యేవ రుచిః కాంతిర్యస్యాస్తాం శైలసముద్భవాం శైలస్సముద్భవః ఉత్పత్తిహేతుర్యస్యాస్తాం దృష్ట్వా ముదా సంతోషేణ నటంతం నృత్యంతం ఘనరుచిం మేఘశోభాం దృష్ట్వా నటంతమితి మయూరపక్షే వేదాంతోపవనే వేదాంతః ఉపనిషత్స ఏవోపవనం క్రీడావనం తస్మిన్విహారరసికం సరసం తం నీలకంఠ మహం భజే ఇతి క్రియాయా మన్వయః స్పష్టార్థోఽయమ్.

పార్వతీపరమేశ్వరులను మయూరీమయూరములుగా నిరూపించి ప్రార్థించుచున్నారు:—

సంధ్యాఘర్మదినాత్యయో హరికరాఘాతప్రభూతానక
ధ్వానో వారిదగర్జితం దివిషదాం దృష్టిచ్ఛటాచంచలా,
భక్తానాం పరితోషబాష్పవితతిర్వృష్టిర్మయూరీ శివా
యస్మిన్నుజ్జ్వలతాండవం విజయతే తం నీలకంఠం భజే.

టీ. సంధ్యా=సాయంకాలము, ఘర్మదినాత్యయః = వర్షారంభకాలముగను, హ...నః-హరి=విష్ణుమూర్తియొక్క, కర = హస్తములచేతనైన, ఆఘాత=వాయింపుచేత, ప్రభూత=పుట్టిన, ఆనక = మద్దెలయొక్క, ధ్వానః=ధ్వని, వారిదగర్జితం = ఉఱుముగను, దివిషదాం = దేవతలయొక్క, దృష్టిచ్ఛటా = చూపులపరంపర, చంచలా = మెఱుపుగను, భక్తానాం = భక్తులయొక్క, పరితోషబాష్పవితతిః=ఆనందాశ్రుధార, వృష్టిః=వర్షముగను, శివా = పార్వతీదేవి, మయూరీ=ఆడనెమిలిగను, యస్మిన్ = ఏనీలకంఠుఁడను నెమలియందు, ఉ...వం-ఉజ్జ్వల = ప్రకాశమానమైన, తాండవం = తాండవమనునృత్యము, విజయతే = సర్వోత్కృష్టముగానున్నదో, తం=ఆ, నీలకంఠం=శివుని, భజే=కొలుచుచున్నాను.

తా. ప్రదోషకాలమను వర్షాకాలంబున శ్రీహరివాయించు మద్దెల చప్పుడుఉఱుముగను నంతరిక్షమందుండి చూచుచున్న దేవతల చూడ్కులు మెఱుపులుగను, భక్తుల యానందబాష్పధార ధారావృష్టిగను జెలువొందఁ బరమానందముతోఁ డాము మయూరీమయూరములుగాఁ దాండవనృత్యక్రీడాభిరతులైన పార్వతీపరమేశ్వరుల నాశ్రయింతును.

అవ. పార్వతీపరమేశ్వరౌ మయూరీమయూరత్వనిరూపణేన స్తౌతి:-

వ్యా. సంధ్యా ఇతి. సంధ్యాసాయంసమయఏవ ఘర్మదినాత్యయః ఘర్మదినాని గ్రీష్మర్తుదివసాస్తా న్యతియంతి యస్మిన్ సః ఘర్మదినాత్యయః మేఘప్రాదుర్భావకాల ఇత్యర్థః. హరికరాఘాతప్రభూతానకధ్వానః హరేర్విష్ణోః కరాభ్యాం య ఆఘాతస్తాడనం తేన ప్రభూతః ప్రకర్షేణోత్పన్నః ఆనకస్య వాద్యవిశేషస్య ధ్వానః ధ్వనిస్సఏవ వారిదగర్జితం మేఘస్తనితమ్

దివిషదాం దేవానాం దృష్టిచ్ఛటా దృష్టీనాం వీక్షణానాం ఛటా సమూహ స్సైవ చంచలా విద్యుద్భక్తానాం సేవమానానాం పరితోషబాష్పాః ఆనందాశ్రూణి తేషాం వితతి ర్ధారా సైవ వృష్టిర్జలోత్సర్గ శ్శివా పార్వతీ సా మయూరీ పుంయోగే జీష్ నీలకంఠఏవ నీలకంఠః పుమా న్మయూర స్తం భజే యస్మిన్నీలకంఠే ఉజ్జ్వలతాండవ ముజ్జ్వలం ప్రకాశమానం తాండవం నటనం విజయతే సర్వోత్కర్షేణ వర్తతే స్వలింగసహితో వర్ష ర్తుర్యథామయూరాణా మానందతాండవహేతురేవం సంధ్యాసమయః పార్వతీపతే రానంద తాండవహేతురితి భావ స్తత్సమయే తస్య సాయంనటత్వప్రసిద్ధే ర్నీలకంఠే మయూరత్వారోపణమాత్రేణ ప్రకృతాలంకారపూర్తౌ సత్యాం శివాయాం మయూరీత్వారోపణం తస్యా అపి స్తుతికోటిప్రవేశం ద్యోతయతి శివాయాః యద్యపి భజనక్రియాయాం నాన్వయ స్తథాపి తస్యాః పృథఙ్మయూరీత్వా రోపణే స్తుతివిషయతాం వినా అన్యత్ఫలం న పశ్యామః.

శుద్ధరూపుండగుశంభుని నమస్కరించుచున్నారు:—

ఆద్యాయామితతేజసే శ్రుతిపదై ర్వేద్యాయ సాధ్యాయతే
విద్యానందమయాత్మనే త్రిజగతస్సంరక్షణోద్యోగినే,
ధ్యేయాయాఖిలయోగిభిస్సురగణై ర్గేయాయమాయావినే
సమ్యక్తాండవసంభ్రమాయ జటినే సేయం నతిశ్శంభవే. 55

టీ. ఆద్యాయ = ప్రపంచమునకు మొదటివాఁడును, అమితతేజసే = మితిలేని తేజస్స్వరూపముగలవాఁడును, శ్రుతిపదైః = వేదవాక్యములచేత, వేద్యాయ = తెలియఁదగినవాఁడును, సాధ్యాయ = భక్తానుగ్రహముకొఱకు ప్రతిమాదిరూపమునఁ బ్రతిష్ఠింపఁబడినవాఁడును, విద్యానందమయాత్మనే = చిదానందమయమైన యాత్మస్వరూపుఁడును, త్రిజగతః=ముల్లోకములయొక్క, సం... నే-సంరక్షణ = కాపాడుటయందు, ఉద్యోగినే=ప్రవృత్తిగలవాఁడును, అఖిలయోగిభిః = యోగులందఱిచేతను, ధ్యేయాయ = ధ్యానించఁదగిన వాఁడును, సురగణైః = దేవగణములచేతను, గేయాయ = గానముసేయఁదగిన వాఁడును, మాయావినే=చిచ్ఛక్తితోఁగూడినవాఁడును, సమ్యక్తాండవసంభ్ర

మాయ=చక్కని తాండవనృత్యమందు తొందరగలవాఁడును, జటినే = జడలు దాల్చినవాఁడును, శంభవే=సుఖకరుండునునగు, తే = నీకొఱకు, సా = ఆ, ఇయం=ఈ, నతిః=నమస్కారము అగుఁగాక.

తా. ఎవరెవరి నుద్దేశించి చేసిననమస్కారమైనను సర్వజగత్కారణుండును సర్వాంతర్యామియునగు శుద్ధస్వరూపుఁడైన యాపరమశివునికే చెందుఁగాక యని తాత్పర్యము.

అవ. శుద్ధరూపం శంభుం నమస్కరోతి:—

వ్యా. ఆద్యాయేతి. శంభవే శం సుఖమస్మాద్భవతీతి శంభుస్తస్మై సా యా నతిస్సర్వోద్దేశ్యకా భాతి లోకే సేయం నతిశ్శంభవే శంభూద్దేశ్యకా భవత్వితి ప్రార్థనా స్వర్వోద్దేశ్యకాయాః నతే శ్శంభుమాత్రోద్దేశ్యకత్వప్రార్థనాకథం ఘటతే ఇతిచే త్తస్యైవ కృత్స్నజగత్కారణత్వేనసర్వాత్మత్వా ద్ఘటత ఇత్యాహ.—ఆద్యాయ కృత్స్నజగదుత్పత్తేః పూర్వం విద్యమానాయ నిత్యాయేత్యర్థః. తత్కుత ఇతిచేదాహ —అమితతేజసే అమితమపరిచ్ఛిన్నం తేజః జ్యోతిస్తత్స్వరూపాయ. తత్కేన వేద్యతే ఇతిచేదాహ.-శ్రుతిపదైర్వేద వాక్యైర్వేద్యాయ బోధ్యాయ అర్చాదిరూపేణ కథందృశ్యతే ఇతిచేదాహ.- సాధ్యాయ భక్తానుగ్రహార్థం ప్రతిష్ఠాప్యాయతత్స్వరూపం కిమితి చేదాహ.- విద్యానందమయాత్మనే విద్యాచిత్ ఆనందస్సుఖం తన్మయం తదభిన్నం ఆత్మస్వరూపం యస్య తస్మై స్వార్థే మయట్ తస్యలీలామయం వ్యాపారమాహ.- త్రిజగత స్సంరక్షణోద్యోగినే త్రయాణాం జగతాం సమాహార స్త్రిజగత్తస్య సంరక్షణే ఉద్యోగినే ప్రవృత్తిమతే సఃయోగైకగమ్య ఇత్యాహ.-అఖిలయోగిభి రఖిలైర్యోగిభి స్సమాధిమద్భిర్ధ్యేయాయ ధ్యాతుమర్హాయ ఏవంభూతః కైర్గీయత ఇతి చేదాహ.—సురగణైర్దేవసంఘైర్గేయాయగాతుం యోగ్యాయ తస్య నిత్యశక్తియోగమాహ.—మాయావినే మాయాచిచ్ఛక్తి స్సాస్యాస్తీతి మాయావీ అస్మాయామేధాస్రజోవినిరితి వినిః సమ్యక్తాండవ సంభ్రమాయ సమ్యక్తాండవం సమీచీననర్తనం తస్మిన్సంభ్రమస్త్వరా యస్య తస్మై జటినే.

జటాః అస్య సంతీతి జటీ తస్మై భక్తానుగ్రహార్థం మునిరూప మాశ్రయమాణా యేత్యర్థః తస్మై నతిరితి క్రియాన్వయః. స్పష్టోఽర్థః.

సకలప్రపంచస్వరూపుఁడగు పరమశివుని గొనియాడుచున్నారు:—

నిత్యాయ త్రిగుణాత్మనే పురజితే కాత్యాయనీశ్రేయసే
సత్యాయాదికుటుంబినే మునిమనఃప్రత్యక్షచిన్మూర్తయే,
మాయాసృష్టజగత్త్రయాయసకలామ్నాయాంతసంచారిణే
సాయం తాండవసంభ్రమాయ జటినే సేయం నతిశ్శంభవే.

టీ. నిత్యాయ=నిత్యుఁడును (చలనములేనివాఁడు), త్రిగుణాత్మనే = సత్వరజస్తమోగుణములు శరీరములుగాఁ గలవాఁడును (బ్రహ్మవిష్ణు రుద్ర స్వరూపుఁడు), పురజితే=స్థూలసూక్ష్మకారణశరీరములను, లేక త్రిపురాసురులను జయించినవాఁడును, కాత్యాయనీశ్రేయసే = పార్వతీదేవియొక్క తపః ఫలమైనవాఁడును, సత్యాయ=భూతభవిష్యద్వర్తమానకాలములు మూఁటియందును బాధలేనివాఁడును,ఆదికుటుంబినే=మొట్టమొదటి సంసారియైనవాఁడును, ము...యే-మునిమనః=మునీశ్వరులయొక్క మనస్సులకు, ప్రత్యక్ష = గోచరమైన, చిన్మూర్తయే=చిత్స్వరూపముగలవాఁడును, మా...యా-మాయా = మాయాశక్తిచేత, సృష్ట=సృజింపఁబడిన, జగత్త్రయాయ = ముల్లోకములు గలవాఁడును, స...ణే-సకల=సమస్తమైన, ఆమ్నాయాంత = ఉపనిషత్తులయందును, సంచారిణే = సంచరించువాఁడును (ఉపనిషద్వాక్యములచే బోధింపఁబడువాఁడు), సాయం=సాయంకాలమున, తాండవసంభ్రమాయ = తాండవమాడుతొందరగలవాఁడును, జటినే=జడలుదాల్చినవాఁడును, శంభవే=సుఖోత్పత్తికారణమైనవాఁడును నగు పరమేశ్వరునికొఱకు, సా=ఆ, ఇయం= = ఈ, నతిః=నమస్కారము అగుఁగాక.

తా. నిత్యుండును, బ్రహ్మవిష్ణు రుద్రరూపములు గలవాఁడును, త్రిపుర విజయియు, కాత్యాయనీమనోహరుండును, సత్యస్వరూపుఁడును, మునుల మనంబులకు గోచరమగు చిత్స్వరూపుఁడును, మాయవలన ముల్లోకములు

గల్పించువాఁడును, వేదాంతవేద్యుండును, తాండవనృత్యమునందు బరమా
నందము నొందువాఁడును, జటాజూటముగలవాఁడును, మొట్టమొదటి సంసా
రియునగు శివునికి నానమస్కారము.

అవ. సకలప్రపంచరూపిణం పరమశివం స్తౌతి:—

వ్యా. నిత్యాయ ధ్రువాయ చలనరహితాయేత్యర్థః. త్రిగుణాత్మనే త్రయో గుణాస్సత్త్వరజస్తమాంస్యాత్మానః శరీరాణి యస్య తస్మై బ్రహ్మవిష్ణురుద్రాత్మనే ఇత్యర్థః. పురజితే పురాణి స్థూలసూక్ష్మకారణాఖ్యశరీరాణి తాని జయతీ త్యభిభవతీతి పురజిత్ తస్మై అథవా ప్రసిద్ధాని త్రీణి పురాణి 'తేషామసురాణా మి'త్యర్థవాదసిద్ధాని తాని జయతీ త్యభిభవతీతి పురజిత్తస్మై కాత్యాయనీ శ్రేయసే కాత్యాయన్యాః పార్వత్యాః శ్రేయసే తపఃఫలరూపాయ సత్యాయ కాలత్రయాబాధ్యాయ ఆదికుటుంబినే ప్రాథమిక సంసారిణే భక్తానుగ్రహాయ కుటుంబవేషధారిణే ఇత్యర్థః. మునిమనః ప్రత్యక్షచిన్మూర్తయే మునీనాం మనాంసి తేషాం ప్రత్యక్షో గోచరః చిన్మూర్తిశ్చ చిచ్ఛరీరం యస్య తస్మై మాయాసృష్టజగత్త్రయాయ జగతాం త్రయం జగత్త్రయం మాయయా సృష్టం మాయాసృష్టం మాయాసృష్టం జగత్త్రయం యేన తస్మై సకలామ్నాయాంతసంచారిణే సకలోపనిషత్ప్రతిపాద్యాయేతి భావః. సాయం తాండవసంభ్రమాయ తురీయపాదస్య పూర్వవదేవార్థః. స్పష్టోఽర్థః.

సేవించుటయందు నేర్పులేనివాఁడనైనను నన్ను తప్పక సంరక్షించవలయునని సహేతుకముగాఁ జెప్పుకొనుచున్నారు:—

నిత్యం స్వోదరపోషణాయ సకలానుద్దిశ్య విత్తాశయా
వ్యర్థం పర్యటనం కరోమి భవత స్సేవాం న జానే విభో,
మజ్జన్మాంతరపుణ్యపాకబలత స్త్వం శర్వ సర్వాంతర
స్తిష్ఠస్యేవహి తేనవాపశుపతే తేరక్షణీయోఽస్మ్యహమ్ 57

టీ. నిత్యం=అనుదినమును, స్వోదరపోషణాయ = తనపొట్టపోసికొనుటకొఱకు, విత్తాశయా = ధనలోభముతో, సర్వాన్ = ధనముగలవారినంద

అను, ఉద్దిశ్య=గుఱించి, వ్యర్థం = నిష్ప్రయోజనముగా, పర్యటనం = సంచారమును, కరోమి=చేయుచున్నాను. హేవిభో = సర్వవ్యాపకుఁడవైన యో దేవా! భవతః = నీయొక్క, సేవాం = భజనమును, నజానే = ఎఱుఁగను. హే పశుపతే = సర్వప్రపంచపాలకుండవును, హేశర్వ = భక్తపాపధ్వంసకుఁడవు నగు పరమేశ్వరా! మ...తః-మజ్జన్మాంతరపుణ్య = నాపూర్వజన్మార్జితపుణ్యము యొక్క, పాకబలతః=పరిపాకవశమువలన, త్వం=నీవు, సర్వాంతరః = అన్నమయాదికోశము లన్నిటికంటెను సూక్ష్మరూపుఁడవై యంతర్యామివిగా నా యంతరంగమున, తిష్ఠస్యేవహి = ఉన్నావుగదా. తేనవా = ఆహేతువుచేత నైనను, తే=నీకు, అహం=నేను, రక్షణీయః=రక్షింపఁదగినవాఁడను, అస్మి = అగుదును.

తా. దేవా! పొట్టపోసికొనుటకు ధనాశతో ధనవంతుల నెందఱినో యాశ్రయించి తిరుగుచుంటినేగాని నిను సేవించుట యెంతమాత్ర మెఱుంగక యుంటిని. ఇంతమాత్రముతో నన్నుపేక్షించి యూరకుండకుము. పూర్వజన్మమం దేదో యించుక పుణ్యముచేసికొంటిని గావుననేకదా! సర్వాంతర్యామివగు నీవు నాయందును పంచకోశవిలక్షణుండవై యున్నావు. కాన నన్ను రక్షించుభారము నీమీఁద నున్నది.

అవ. సేవాపరిజ్ఞానశూన్యోఽప్యహంతే ఆవశ్యం సంరక్షణీయ ఇత్యత్ర హేతుమాహ:—

వ్యా. నిత్యమితి. నిత్య మనవరతం స్వోదరపోషణాయ స్వోదరం కుక్షిస్తస్య పోషణాయ తదాదిసర్వాంగానాం పుష్టికారణాయ విత్తాశయా ధనవాంఛయా సకలానుద్దిశ్య సర్వాన్విత్తవతః నిమిత్తీకృత్య వ్యర్థం నిష్ప్రయోజనం పర్యటనం పరితస్సంచరణం కరోమి రచయామి మత్సేవాకరణేన సప్రయోజనం క్రియతామితి చేత్తత్రాహ.—హేవిభో సర్వవ్యాపక ఈదృశస్య భవత్సేవాం భజనం న జానే తర్హి కిం కర్తవ్యమితి ప్రార్థయసే ఇతిచేత్తత్రాహ.—హే పశుపతే పశూనాం బ్రహ్మాదినామాంతానాం సర్వేషాం పతే పాలక. హ యస్మా న్మజ్జన్మాంతరపుణ్యాపాకబలతః మమ జన్మాంతరే

ష్వన్యేషు జన్మసు కృతాని యాని పుణ్యాని తేషాం పాకబలతః పాకః ఫల ప్రదానోన్ముఖత్వం తద్వశాత్ హే శర్వ భక్తపాపహింసకః త్వం సర్వాం తరః అన్నమయాదిభ్యః కోశేభ్యః అంతరః సూక్ష్మత్వేనాంతర్యామితయా తిష్ఠస్యేవ స్థితిం కరోష్యేవ తేనవా హేతునా తే త్వయా కర్తరి షష్ఠీ అహం రక్షణీయోఽస్మి రక్షితుం యోగ్యో భవామి. స్పష్టార్థోఽయమ్.

అజ్ఞానమను తెఱఁ దొలఁగించి సాక్షాత్కరింపుమని పరమేశ్వరుని వేఁడుకొనుచున్నారు:—

ఏకో వారిజబాంధవః క్షితినభోవ్యాప్తం తమోమండలం
భిత్వా లోచనగోచరోఽపి భవతి త్వం కోటిసూర్యప్రభః,
వేద్యః కిం నభవస్యహో ఘనతరం కీదృగ్భవేన్మత్తమ
స్తత్సర్వం వ్యపనీయ మే పశుపతే సాక్షాత్ప్రసన్నో భవ.

టీ. హేపశుపతే=ఓయిపరమేశ్వరా! వారిజబాంధవః=పద్మబాంధవుఁడైనసూర్యుఁడు, ఏకః = ఒక్కఁడయ్యును, క్షితినభోవ్యాప్తం = భూమ్యంతరిక్షములు నిండిన, తమోమండలం = అంధకారరాశిని, భిత్వా = భేదించి, లోచనగోచరోఽపి=కన్నులకగపడుచున్నవాఁడును, భవతి=అగుచున్నాఁడు. త్వం=నీవు, కోటిసూర్యప్రభః = కోట్లకొలఁది సూర్యులయొక్క కాంతిగలవాఁడవు, వేద్యః = తెలిసికొనఁదగినవాఁడవు, కింనభవసి=ఏలకావు? అహో =ఎంతవింత! ఘనతరం = మిగులదట్టమైనది యయ్యును, మత్తమః = నాయజ్ఞానాంధకారము, కీదృక్ = ఏపాటిది, భవేత్=అగును? తత్ = కనుక, సర్వం=ఆయజ్ఞానమునంతను, వ్యపనీయ=తొలఁగించి, సాక్షాత్=ప్రత్యక్షమై, ప్రసన్నః=అనుగ్రహించువాఁడవు, భవ=అగుమా.

తా. దేవా! మహాదేవా! ఒక్కసూర్యుఁడే భూమి ఆకాశము నిండిన చీఁకటిని బోఁగొట్టి కన్నులకగపడుచున్నాఁడు. కోటిసూర్యులవెలుఁగొందుచున్నాఁడవు. నీవేల ప్రత్యక్షముగావు? ఎంతదట్టముగానున్నను నాయజ్ఞానాంధకారము దొలఁగించుట నీకొకలెక్కయా? కాదుకాదు. నాయజ్ఞానము బాపి సాక్షాత్కరించి యనుగ్రహింపుము.

అవ. అజ్ఞానరూపప్రతిబంధభేదనపూర్వకం పశుపతిసాక్షాత్కారం ప్రార్థయతే:—

వ్యా. ఏకేతి. హే పశుపతే అజ్ఞానవారక! వారిజబాంధవః పద్మబంధు రేకోఽద్వితీయస్సన్ క్షితినభోవ్యాప్తం క్షితి ర్భూమిః నభ ఆకాశం చ క్షితినభసీ తే వ్యాప్తం వ్యాప్య స్థితం తమోమండల మంధకారసమూహం భిత్త్వా లోచనగోచరోఽపి చక్షుర్విషయోఽపి భవతి. త్వం తు కోటిసూర్యప్రభః అపరిమితసూర్యాణాం ప్రభేవ ప్రభా యస్య తథోక్తస్త్వం వేద్యః జ్ఞానవిషయః కిం న భవసి కిమితి న భవసి ఘనతరమతిశయేన సాంద్రమపి మత్తమః మమాజ్ఞానరూపం తమః కీదృక్తవ కియదిత్యర్థః. తత్తస్మాత్సర్వం కృత్స్నం పూర్వోక్తం తమః వ్యపనీయాపనోద్య సాక్షాత్ ప్రత్యక్షః ప్రసన్నః అనుగ్రాహకశ్చ భవ ఏధి ఏకస్మిన్నేవ సూర్యే సకలజనప్రత్యక్షే సమస్తతమోభేదిని చ సతి తత్కోటిసదృశ స్త్వమప్రత్యక్షః అతమోభేదీ చ భవసీతి యత్తచ్చిత్రం తస్మాత్ప్రత్యక్షస్తమోనివర్తకశ్చ భవేతి భావః.

అయ్యో తెలుఁగున నీపాదారవిందభజనము సేయ నాచిత్తము గోరుచున్నది అనుచున్నారు:—

హంసః పద్మవనం సమిచ్ఛతి యథా నీలాంబుదం చాతకః
కోకః కోకనదప్రియం ప్రతిదినం చంద్రం చకోర స్తథా,
చేతో వాంఛతి మామకం పశుపతే చిన్మార్గమృగ్యం విభో
గౌరీనాథ భవత్పదాబ్జయుగళం కైవల్యసౌఖ్యప్రదమ్. 59

టీ. హేపశుపతే=సకలభూతములకు నధిపతియు, హేవిభో=సర్వవ్యాపకుఁడవునగు, హేగౌరీనాథ=ఓపార్వతీపతీ! హంసః=హంసపక్షి, పద్మవనం=కమలములగుంపును, చాతకః=చాతకపక్షి, నీలాంబుదం=నల్లమబ్బును, కోకః=చక్రవాకపక్షి, కోకనదప్రియం=సూర్యుని, చకోరః=చకోరపక్షి, ప్రతిదినం=దినదినమును, చంద్రం=చంద్రునిని, యథా=ఏప్రకారముగా, సమిచ్ఛతి=కోరు

చున్నదో, తథా=ఆప్రకారముగా, మామకం=నాసంబంధమైన, చేతః=చిత్తము, చిన్మార్గమృగ్యం = ఉపనిషత్తులయందు వెదుకఁదగిన, కైవల్యసౌఖ్యప్రదం =కేవలనిర్గుణపరబ్రహ్మభావంబనుసౌఖ్యం బొసఁగునట్టి, భవత్పదాబ్జయుగళం =మీపాదపద్మద్వంద్వమును, వాంఛతి=కోరుచున్నది.

తా. పార్వతీవల్లభా! హంస పద్మములను, చాతకము వర్షాకాల మేఘమును, చక్రవాకము సూర్యుని, చకోరము చంద్రునిఁ గోరినట్లు, ఉపనిష ద్వేద్యమై కైవల్యసౌఖ్యము నొసఁగునట్టి నీపాదకమలమును నాచిత్తము కోరు చున్నది.

అవ. సోపమానం త్వత్పాదారవిందభజనం మన్మనః వాంఛతీతి ప్రార్థ యతే:—

వ్యా. హంస ఇతి. హే పశుపతే హే విభో హే గౌరీనాథ! హంసః పద్మవనం కమలషండం యథా సమిచ్ఛతి వాంఛతి చాతకః జలదోత్సృజ్య మానోదకబిందూనపేక్షమాణః పక్షివిశేషః నీలాంబుదం వర్షుకమేఘం యథా వాంఛతి సమిచ్ఛతి కోకశ్చక్రవాకః కోకనదప్రియం పద్మబంధుం సూర్య మిత్యర్థః. యథా చకోరశ్చంద్రకిరణభు క్పక్షివిశేషశ్చంద్రం సమిచ్ఛతి తథా మామకం మదీయం చేతశ్చిత్తం చిన్మార్గమృగ్యం చిన్మార్గే షూపనిషత్సు మృగ్య మన్వేషణీయం కైవల్యసౌఖ్యప్రదం కైవల్యం కేవలం నిర్గుణం బ్రహ్మ తస్య భావస్తత్త్వం తదేవ సౌఖ్యం సుఖం తత్ప్రదాతీతి తత్ప్రదం భవత్ప దాబ్జయుగళం భవతః పదేబ్జే ఇవ భవత్పదాబ్జే తయోర్యుగళం వాంఛతి అభిలషతి. స్పష్టార్థోఽయమ్.

తనమనమును శంకరుపాదసేవచేయుమని నియమించుచున్నారు:—

రోధస్తోయహృతశ్శ్రమేణ పథికశ్ఛాయాం తరోర్వృష్టితో
భీతస్స్వస్థగృహం గృహస్థమతిథిర్దీనః ప్రభుం ధార్మికమ్,
దీపం సంతమసాకులశ్చ శిఖినం శీతావృతస్త్వం తథా
చేతస్సర్వభయాపహం వ్రజసుఖం శంభోః పదాంభోరుహమ్.

టీ. హేచేతః=ఓమానసమా! తోయప్లుతః=నీటివేగమునఁగొట్టుకొని పోవువాఁడు, రోధః=తీరమును, పథికః=బాటసారి, శ్రమేణ=అలసట చేత తరోః=చెట్టుయొక్క, ఛాయాం = నీడను, వృష్టితః=వర్షమువలన, భీతః= భయపడినవాఁడు, స్వస్థగృహం=సుఖమైనయిల్లును, అతిథిః = భోజనసమయ మునకుఁ బొరుగూరనుండి వచ్చినవాఁడు, గృహస్థం=సంసారిని, దీనః=దరి ద్రుఁడు, ధార్మికం=ధర్మాత్ముఁడైన, ప్రభుం = రాజును, సంతమసాకులః= చీఁకటిలోఁ గొట్టుకొనుచున్నవాఁడు, దీపం=దీపమును, శీతావృతః=చలిపట్టు కొన్నవాఁడు, శిఖినంచ=అగ్నిహోత్రమునున్ను, యథా=ఏప్రకారముగా (ఆశ్రయించునో), తథా=ఆప్రకారముగా, త్వం=నీవు, సర్వభయాపహం= ఎల్లభయములను బాపునదియుఁ, సుఖం = సుఖకరమైనదియునగు, శంభోః= శివునియొక్క, పదాంభోరుహం=పాదకమలమును, వ్రజ=ఆశ్రయింపుము.

తా. చెట్టునీడ నడకవలనిబడలిక మాత్రము దీర్చును. గట్టియిల్లు వాన కుఁ దడియకుండ గాపును. ఏటియొడ్డు ప్రవాహవేగమునఁ గొట్టుకొనిపోకుండ సహాయమగును. గృహస్థు అతిథియొక్క ఆఁకలినిమాత్రము తీర్చును. ధర్మాత్ముఁ డైన ప్రభువు దారిద్ర్యము మాత్రము తొలఁగించును. దీపము చీఁకటిఁబాపి వెలుతురునిచ్చును. నిప్పుదగ్గఱకుఁ బోయిన చలిపోవును. ఓచిత్తమా! పరమే శ్వరునిపాదపద్మము సంసారమందలి సమస్తభయములను బోఁగొట్టును. నీవీశ్వర పాదకమలము నాశ్రయించి సుఖంబు గనుము.

అవ. చేతసస్సోపమానం శంభోః పాదాంబుజభజనం విధత్తే:—

వ్యా. రోధఇతి. హే చేతః మానస! తోయప్లుత స్తోయేన వేగవతా జలేన ప్లుతః ఆకృష్టః పురుషః రోధః తీరం యథావ్రజతిపథికః మార్గగామీ శ్రమేణ గ్లాన్యా తరోర్వృక్షస్య ఛాయామనాతపం యథా వృష్టితః వర్షా ద్భీతః భయం ప్రాప్తః పురుష స్స్వస్థగృహం స్వరిత్యవ్యయం సుఖేన తిష్ఠం త్యస్మిన్నితి స్వస్థం సుఖాస్థావనాధికరణం గృహం యథా అతిథిర్వైశ్వ దేవాంతే అన్నాపేక్షయా గ్రామాంతరా దాగచ్ఛ న్పురుషః గృహస్థం గార్హ స్థ్యధర్మయుక్తం సంసారిణం యథా దీనః దారిద్ర్యతప్తః పురుషః ధార్మికం

ధర్మానుసారిణం ప్రభుం దానసమర్థం పురుషం యథా సంతమసాకుల స్సంతమసేన గాఢాంధకారేణ పీడ్యమానః దీపం యథా శీతావృత శ్శీతేన హిమేన ఆవృతః వ్యాప్తః పురుషః శిఖిన మగ్నిం యథా తథా త్వం సర్వ భయాపహం సకలభయఘ్నం సుఖం సుఖకరం శంభోశ్శివస్య పదాంభోరుహం వ్రజ ప్రాప్నుహి. దృష్టాంతభూతార్థజాతం తత్తత్సంకటమాత్రనివర్తకం దార్ష్టాంతికం పదాంభోరుహం తు సంకటసుఖయోర్నివర్తనప్రవర్తన హేతుత్వా దవశ్యగమ్యమితి భావః.

భక్తిస్వరూపము నిర్ణయించుచున్నారు:—

అంకోలం నిజబీజసంతతిరయస్కాంతోపలం సూచికా
సాధ్వీ నైజవిభుం లతా క్షితిరుహం సింధుస్సరిద్వల్లభమ్,
ప్రాప్నోతీహ యథా తథా పశుపతేః పాదారవిందద్వయం
చేతోవృత్తిరుపేత్య తిష్ఠతి సదా సా భక్తిరిత్యుచ్యతే. 61

టీ. ఇహ = ఈలోకమందు, నిజబీజసంతతిః = తనగింజలరాశి, అంకోలం=ఊడుగుచెట్టును, సూచికా = సూది, అయస్కాంతోపలం = సూదంటు ఱాయిని, సాధ్వీ = పతివ్రత, నైజవిభుం = తనభర్తను, లతా=తీఁగ, క్షితి రుహం = వృక్షమును, సింధుః = నది, సరిద్వల్లభం = సముద్రమును, యథా= ఏప్రకారముగా (తనంతట తానే), ప్రాప్నోతి = పొందుచున్నదో, తథా = ఆప్రకారముగా, చేతోవృత్తిః=చిత్తవృత్తి, పశుపతేః = ఈశ్వరునియొక్క, పాదారవిందద్వయం=పాదకమలయుగళమును, సదా=ఎల్లప్పుడును, ఉపేత్య= పొంది, తిష్ఠతి=ఉండుట ఏదికలదో, సా=అది, భక్తిరితి=భక్తియని, ఉచ్యతే= చెప్పఁబడుచున్నది.

తా. ఊడుగుగింజలు పండి నేలరాలిపోయి మరల వానికవియే యా చెట్ల నంటుకొనిపోవును. సూది సూదంటుఱాయిదగ్గరకు పరుగెత్తిపోయి దానినంటుకొనును. పతివ్రత యొడఁబాయక యెన్నఁడుఁ దనపతిని వెంబడించి యుండును. తీఁగ దాని కదియే చెట్టునల్లుకొని పెనవైచుకొనును. నదులు

దొరలి దొరలి పోయి సముద్రముతో నేకమగును. అట్లు మనోవృత్తి శివుని చరణకమలములయందుఁ జొచ్చియుండుటయే భక్తి (పరమశివసాయుజ్యము వలయునను ప్రీతి) యని పెద్దలు చెప్పుదురు.

అవ. భక్తిరూపం నిశ్చినోతి:—

వ్యా. అంకోలమితి. నిజబీజసంతతి ర్నిజాని చ తాని బీజాని చ తేషాం సంతతి స్సమూహః అంకోల మంకోలః వృక్షవిశేష స్తం యథా స్వయమేవ ప్రాప్నోత్యస్య వృక్షవిశేషస్య బీజాని పరిపాకకాలే భూమౌ పతిత్వా పురుష ప్రయత్నం వినైవ పునస్స్వస్థానం ప్రవిశంతీతి ప్రసిద్ధిః. సూచికా అయోమయీ సూక్ష్మశలాకికా అయస్కాంతోపల మయస్కాంత స్స్వయం లోహకర్షణశక్తోపలవిశేష స్తం యథా సాధ్వీ పతివ్రతా నైజమాత్మీయం విభుం భర్తారం యథా స్వయం లతా ప్రతతిః క్షితిరుహం వృక్షం యథా స్వయం సింధు స్సరిత్సరిద్వల్లభం నదీపతి మిహాత్ర యథా ప్రాప్నోతి చేతోవృత్తిః చిత్తస్య వ్యావృత్తిః పశుపతే ర్మహాదేవస్య పాదారవిందద్వయం చరణపద్మ యుగళం స్వయముపేత్య సదా సర్వదా తథా తిష్ఠతీతి యత్ సా భక్తిః పరమశివే ప్రీతి స్తత్సాయుజ్యం మే భూయాదితి ప్రీతిరిత్యుచ్యతే అభిధీయతే భక్తిరేతాదృశీతి నిశ్చినోమీతి భావః.

తల్లి బిడ్డను పోషించునట్లు భక్తి భక్తుని కాపాడుననిచెప్పుచున్నారు:-

ఆనందాశ్రుభిరాతనోతి పులకం నైర్మల్యతశ్ఛాదనం
వాచాశఙ్ఖముఖస్థితైశ్చ జఠరాపూర్తిం చరిత్రామృతైః,
రుద్రాక్షైర్భసితేన దేవ వపుషో రక్షాం భవద్భావనా
పర్యఙ్కే వినివేశ్య భక్తిజననీ భక్తార్భకం రక్షతి. 62

టీ. హే దేవ = స్వయంప్రకాశస్వరూపుఁడవైన ఓపరమేశ్వరుఁడా! భక్తిజననీ = నీభక్తియనియెడు తల్లి, ఆనందాశ్రుభిః = ఆనందబాష్పములచేత, పులకం=రోమాంచమును, ఆతనోతి = విస్తరింపఁజేయుఁను. నైర్మల్యతః = నిర్మలత్వముచేత, ఛాదనం (ఆతనోతి) = (ఈఁగలు దోమలు చలి మొదలగుబాధ

లేకుండ) బట్టకప్పుటయు నొనర్చును. వాచాశంఖముఖస్థితైః = వేదవాక్కులను శంఖముయొక్క ముఖమందున్నట్టి, చ...తైః-చరిత్ర = నీచరిత్రములని యెడు, అమృతైః = పాలతో, జఠరాపూర్తిం (ఆతనోతి) = కడుపునిండఁ జేయును. రుద్రాక్షైః = రుద్రాక్షలచేతను, భసితేన = విభూతిచేతను, వపుషః= శరీరముయొక్క, రక్షాం (ఆతనోతి) = సంరక్షణముచేయును. భవద్భావనా పర్యంకే = నీతలంపనియెడు మంచమందు, వినివేశ్య = పరుండఁబెట్టి, భక్తార్భకం=భక్తుండను శిశువును, రక్షతి=కాపాడును.

తా. ఓమహాదేవా! తల్లి ప్రేమవల్ల నానందబాష్పము లొలుక బిడ్డను జేరఁదీసి రోమాంచితగాత్రుని చేయునట్లు భక్తిరసము భక్తుని కానంద బాష్పము లొలికించి యొడలు పులకించి యుప్పొంగఁజేయును. తల్లి బిడ్డకు ఈఁగలు, దోమలు, చలి మున్నగుబాధలేకుండ బట్టకప్పినట్లు భక్తి నిర్మల భావము నావరింపఁజేయును. తల్లి శంఖములోఁ బోసి కడుపార పాలుగుడిపి నట్లు భక్తి వేదాదివాక్యముగా నీ చరిత్రామృతములు తనివిదీర నాస్వాదింపఁ జేయును. రుద్రాక్షములు ధరింపఁజేసి విభూతి పెట్టించి యంగరక్షఁ గావించును. తల్లి బిడ్డను మంచమునఁ బరుండఁబెట్టి కాపాడుచుండినట్లు భక్తి మన మనం దీశ్వరధారణయను మంచమునఁ బ్రవేశపెట్టి పరిపాలించును. భక్త రక్షకము భక్తిగాక వేఱొండు లేదని తాత్పర్యము.

అవ. జననీవద్భక్తిర్భక్తార్భకం రక్షతీత్యాహ:—

వ్యా. ఆనందాశ్రుభిరితి. హేదేవ స్వప్రకాశస్వరూప! భక్తిజననీ తవ భక్తిరేవ మాతా సా భక్తార్భకం భక్త ఏవార్భకశ్శిశుస్తం భవద్భావనా పర్యంకే భవతః భావనా మనసి ధారణం సైవ పర్యంకః మంచః తస్మిన్విని వేశ్య శాయయిత్వా రక్షత్యవతి. రక్షణప్రకారమాహ—ఆనందాశ్రుభిస్సంతోషబాష్పజలైః పులకం రోమాంచం శిశుశరీరే ఆతనోతి విస్తారయతి యథా మాతా శిశుప్రేమజన్యనేత్రసలిలైశ్శిశుశరీరపతితైశ్శిశుశరీరే పులక ముత్పాదయతి తథా స్వాశ్రయనిష్ఠచక్షుర్గళితైస్తచ్ఛరీరపతితైః పులకం జన యతీతి భావః. స్వాశ్రయభక్త్యోరభేదో వివక్షితః నైర్మల్యతః భక్తశిశునిష్ఠ

నిర్మలభావేన ఛాదనం శీతమశకాదిపీడానివర్తకం వస్త్రరూపకం వచనమా తనోతి నైర్మల్యేత ఇత్యత్ర సార్వవిభక్తిక స్తసిః. వాచాశంఖముఖస్థితైః వాచా వేదాదివాక్ హలంతానాం వాగురేర్మనే రాబంతత్వస్యేష్టత్వా ద్వాచాశబ్దో నశంకాస్పదః. 'వష్టివాగురిరల్లోప'మితి కారికాత్ర ప్రమాణం. సైవ శంఖ స్తన్ముఖస్థితై స్తన్నిష్ఠైశ్చరిత్రామృతై ర్భవచ్చరిత్రాణ్యేవామృతాని క్షీరాణి తైర్జఠరాపూర్తిం జఠరస్యోదరస్యాపూర్తిం సమంతాత్పూరణ మాత నోతి యథా శంఖస్థితేన పయసా శిశూదరం పూరయతి తథా భక్తజననీ పూర్వోక్తలక్షణై స్త్వచ్చరిత్రామృతై శ్శిశోః క్షుధానివృత్తిం సంపాదయ తీతి భావః. రుద్రాక్షై ర్భసితేన భస్మనాచ వపుష శ్శరీరస్య రక్షామాతనో తీతి సర్వత్రానుషజ్యతే. భక్తరక్షణవిషయే భక్తితుల్యాన్యారక్షికా నాస్తీతి భావః.

శివభక్తియొక్క వైచిత్ర్యము వర్ణించుచున్నారు:—

మార్గావర్తితపాదుకా పశుపతేరంగస్య కూర్చాయతే
గండూషాంబునిషేచనం పురరిపోర్దివ్యాభిషేకాయతే,
కించిద్భక్షితమాంసశేషకబళం నవ్యోపహారాయతే
భక్తిః కిం న కరోత్యహో వనచరో భక్తావతంసాయతే! 63

టీ. పశుపతేః = శివునియొక్క, అంగస్య=అవయవమునకు, మార్గావర్తితపాదుకా = పలుమారు దారినడచినప్రాంతచెప్పు, కూర్చాయతే=కనుబొమలనడుమైనది. పురరిపోః = త్రిపురాంతకునికి, గండూషాంబునిషేచనం = పుక్కిలించిన నీరుచల్లుట, దివ్యాభిషేకాయతే = గంగాజలముతోడియభిషేకమయినది. కించిద్భక్షితమాంసశేషకబళం = కొంచెము తినఁగా మిగిలినమాంసపుతునుక, నవ్యోపహారాయతే = క్రొత్తనివేదనద్రవ్య మగుచున్నది. వనచరః = కిరాతుఁడు, భక్తావతంసాయతే = ఉత్తమభక్తుఁ డగుచున్నాఁడు, భక్తిః = భక్తి, కిం న కరోతి = ఏమిచేయదు! అహో = ఎంతవిచిత్రము !

తా. ఆహాహా! ఏమి శివభక్తిమహిమ చమత్కారము! చిరకాలము దారినడచి ప్రాంతగిలిపోయిన కాలిచెప్పు ఆకాళహస్తీశ్వరునకు * కనుబొమలనడిమిచోటుగాఁ జేర్పనయ్యె. ఒకభక్తుఁడు పుక్కిలించి యుమిసిననీరు, త్రిపురహరునకు గంగాజలాభిషేకమయినది. సగము కొఱికితినఁగా మిగిలిన మాంసఖండము ఆజగదీశ్వరునకు మహానివేదనద్రవ్యముగా నుపయోగపడినది. అడవులందిరుగుచు మృగాదిహింసకుండైన కిరాతుండు భక్తాగ్రగణ్యుండయ్యె. ఇంతయేల? భక్తివల్ల ఏమేమి కానోపదు?

అవ. శివభక్తేర్వైచిత్ర్యం వర్ణయతి:—

వ్యా. మార్గేతి. పశుపతేశ్శివసంబంధినః అంగస్యావయవస్య మార్గావర్తితపాదుకా మార్గేష్వధ్వస్వావర్తితా సకృదనుభూతా పాదుకా పాదరక్షా కూర్చాయతే భ్రూమధ్యస్థానాయతే భ్రూమధ్యస్థానమివాచరతి పురరిపోస్త్రిపురాంతకస్యాంగస్య గండూషాంబునిషేచనం ముఖప్రవేశితజలనిషేచనం దివ్యాభిషేకాయతే దివ్యాంబునః గంగాజలస్యాభిషేక ఇవాచరతి కించి ద్భక్షిత మాంసశేషకబళం కించిదీష ద్భక్షితం ఖాదితం మాంసం పలలం తస్య శేషః అవశిష్టాంశఏవ కబళం గ్రాసస్తన్నవ్యోపహారాయతే నవ్యః నూతనః ఉపహారః నివేద్యద్రవ్యం సఇవాచరతి వనచరః వ్యాధః భక్తావతంసాయతే భక్తశ్రేష్ఠ ఇవాచరతి సర్వత్రాచారార్థే క్యంగ్భక్తిః కిం న కరోతి సర్వం కరోత్యేవేతి భావః. స్పష్టోఽర్థః. పాదుకా కూర్చాయత ఇత్యస్య కశ్చన భక్తః ఆరబ్ధకాళహస్తీశ్వరపూజనః భక్త్యతిశయేన మహాదేవస్య ప్రసాదసిద్ధయే భక్తదృఢతరభక్తి పరీక్షణాయ స్వముఖస్తయోర్నేత్రయో స్స్రావశ్రుణోః ప్రకటితయో స్సతో స్తత్స్థానే ప్రశస్తే స్వీయనేత్రే ఉత్పాట్య దిత్సు స్తన్నేత్రస్థానప్రత్యభిజ్ఞానాయ స్వపాదుకాం భ్రువోర్మధ్యస్థానే నిచిక్షేపేతి పురాణప్రసిద్ధిబలాదుపపత్తిః.

---

*ఒకభక్తుఁడు, భక్తిదార్ఢ్యము పరీక్షించుటకు భగవంతుఁడు కన్నులనీరు దెచ్చుకొనఁగా నవితీసి తనమంచికన్ను లమర్చఁబోయి గుఱుతునకుఁగాఁ దన కాలిచెప్పును దేవునికనుబొమలనడుమ నుంచినాఁడని పురాణప్రసిద్ధము.

దేవా! నాచిత్తపాదుకలు దొడిగికొని విహరింపుము. అని వేడుకొనుచున్నారు:—

వక్షస్తాడనమంతకస్య కఠినాపస్మారసంమర్దనం
భూభృత్పర్యటనం నమత్సురశిరః కోటీరసంఘర్షణమ్,
కర్మేదం మృదులస్య తావకపదద్వంద్వస్య గౌరీపతే
మచ్చేతోమణిపాదుకావిహరణం శంభో సదాంగీకురు. 64

టీ. గౌరీపతే=పార్వతీవల్లభా! శంభో=మంగళకరుఁడ! అంతకస్య = యమునియొక్క, వక్షస్తాడనం = ఱొమ్ముదన్నుటయు, క...నం - కఠిన = కఠినమైన (భేదింపరాని), అపస్మార = స్వరూపాజ్ఞానముయొక్క, సమ్మర్దనం = నిగ్రహించుటయు (చితుకఁద్రొక్కుట), భూభృత్పర్యటనం = వెండికొండయందు సంచరించుటయు, న...ణం-నమత్ = నమస్కరించుచున్న, సుర = దేవతలయొక్క, శిరః = శిరస్సులయందలి, కోటీర = కిరీటములయందు, సంఘర్షణం = ఒరయుటయు, ఇదం = ఈనాలుగును, మృదులస్య=మార్దవయుక్తమైన, తావక పదద్వంద్వస్య = నీపాదద్వయముయొక్క, కర్మ = వ్యాపారము, మచ్చేతోమణిపాదుకావిహరణం - మత్ = నాయొక్క, చేతః = చిత్తమనియెడు, మణిపాదుకావిహరణం = మణిమయమైన పాదుకలతో సంచారమును, సదా = ఎల్లప్పుడును, అంగీకురు = అంగీకరింపుము.

తా. పార్వతీవల్లభా! యమునిఱొమ్ము తన్నవలెను. అతికఠోరమైన యపస్మార మణఁగఁద్రొక్కవలెను. కొండమీఁదఁ దిరుగవలెను. నమస్కరింప వచ్చిన దేవతాదుల కిరీటములరాపిడి కోర్వవలెను. ఇదియంతయు మిగుల కఠిన కృత్యము. నీపాదము లతికోమలములు. నాచిత్తంబను నున్ననిమణిపాదుకలను దొడిగికొనుటకు దయచేసి యంగీకరింపుము. నామనస్సున మీపాదములు నిలిపి నన్ను రక్షింపుఁడని తాత్పర్యము.

అవ. స్వచేతః పాదుకావిహరణం ప్రార్థయతే:—

వ్యా. వక్షస్తాడన మితి. అంతకస్య యమస్య వక్షస్తాడనం వక్షస్యు రసి తాడనం పాదేన ప్రహరణం కఠినాపస్మారసంమర్దనం కఠినః దుర్భేదః యోఽపస్మారః స్వరూపాప్రత్యయస్తస్య సమ్మర్దనం విగ్రహణం భూభృత్పర్యటనం భూభృతి రజతాద్రౌ పర్యటనం పరిభ్రమణం నమత్సురశిరఃకోటీరసంఘర్షణం నమతాం సురాణాం శిరాంసి తదలంకారభూతేషు కోటీరేషు సంఘర్షణం సంస్పర్శనం హే గౌరీపతే పార్వతీపతే హేశంభో సుఖదాయక! ఇద మేతత్త్రయం మృదులస్య మార్దవయుక్తస్య తావకపదద్వంద్వస్య తవేదం తావకం పదయోర్ద్వంద్వం తచ్చ తథోక్తం తస్య కర్మ వ్యాపారః త్వం మచ్చేతోమణిపాదుకా విహరణం మణేః పాదుకామణిపాదుకా మణిమయీ పాదుకేత్యర్థః. మచ్చేతః మమ చిత్తమేవ మణిపాదుకా తయా విహరణం మచ్చేతోమణిపాదుకావిహరణం సదానవరత మంగీకురు స్వీకురు పూర్వోక్త కఠినవక్ష ఆద్యాకసంఘర్షణజన్యపీడానివృత్తయే అతిమృదుళమామకచిత్తమణి పాదుకావిహరణమంగీకృత్య మాం త్రాయస్వేతి ప్రార్థయితురభిప్రాయః.

పరమశివునిపాదారవిందములు సేవించువానికి దుర్లభమేమియును లేదని రూఢిగాఁ జెప్పుచున్నారు:—

వక్షస్తాడనశంకయా విచలితో వైవస్వతో నిర్జరాః
కోటీరోజ్జ్వలరత్నదీపకలికానీరాజనం కుర్వతే,
దృష్ట్వా ముక్తివధూ స్తనోతి నిభృతాశ్లేషం భవానీపతే
యచ్చేత స్తవ పాదపద్మభజనం తస్యేహ కిం దుర్లభమ్. 65

టీ. హేభవానీపతే = ఓపార్వతీవల్లభా! యచ్చేతః = ఏపురుషుల యొక్క చిత్తము, తవ = నీయొక్క, పాదపద్మభజనం = పాదకమలము సేవ చేయునో, దృష్ట్వా = వానిఁజూచి, వైవస్వతః = యముఁడు, వక్షస్తాడనశంకయా = ఱొమ్ముతన్నునను భయముచేత, విచలితః = పాఱిపోవుచున్నాఁడు. నిర్జరాః = దేవతలు, కో...నం-కోటీర = కిరీటములయందు, ఉజ్జ్వల = ప్రకాశించు

-చున్న, రత్నదీప = దీపములవంటి రత్నములయొక్క, కలికా = అంకురముల చేత, నీరాజనం=నీరాజనమును, కుర్వతే = చేయుచున్నారు. ముక్తివధూః= ముక్తికాంత, నిభృతాశ్లేషం = గాఢాలింగనమును, తనోతి = చేయుచున్నది. తస్య = ఆభక్తునికి, ఇహ = ఈలోకమందు, దుర్లభం = లభ్యముకానిది, కిం = ఏది?

తా. పార్వతీమనోహరా! చంద్రశేఖర! మీపాదసేవకునిజూచి మును పటియట్లే ఱొమ్మునఁ దన్నుదువేమోయని భయపడి యముఁడు పాఱిపోవును. దేవతలందఱు కాళ్లమీఁదఁబడి మ్రొక్కి తమకిరీటములయందలిమాణిక్య దీపములతో నీరాజనము లిత్తురు. ముక్తికాంత తనంతఁ దావచ్చి గాఢాలింగన మొసఁగును. ఇఁక నీభక్తునకేమి దుర్లభము! సర్వము సులభమ యని తా.

అవ. పరమశివపాదపద్మం భజమానస్య దుర్లభరాహిత్యం ప్రతిజానీతే:—

వ్యా. వక్షేతి. హేభవానీపతే పార్వతీరమణ! యచ్చేతః యస్య పురుషస్య చేతశ్చిత్తం తవ పాదపద్మభజనం భవతి తవ తే పాదపద్మభజనం పాద పద్మసేవకం భవతి జాయతే తం దృష్ట్వా వైవస్వతః యమః వక్షస్తాడనశం కయా శివభక్తద్రోహేణ పూర్వవన్మమ వక్షః పరమశివస్తాడయిష్యతీతి శం కయా విచలితః దూరం పలాయితో భవతి నిర్జరాః వార్ధకశూన్యాః దేవాః కోటీరోజ్జ్వలరత్నదీపకలికానీరాజనం కోటీరేషు కిరీటేషూజ్జ్వలాః ప్రకాశ మానాః రత్నాని దీపాఇవ రత్నదీపాః కోటీరోజ్జ్వలాశ్చ తే రత్నదీపాశ్చ తేషాం కలికాభి రంకురై ర్నీరాజనం కోటీరోజ్జ్వలరత్నదీపకలికానీరాజనం తత్తస్య కుర్వతే విరచయంతి ముక్తివధూ ర్ముక్తిరేవ వధూ రంగనా తస్య నిభృ తాశ్లేషం దృఢాలింగనం తనోతి విస్తరేణ కరోతి తత స్తస్య భక్తస్యేహాస్మిన్ లోకే కిం కిం ఫలం దుర్లభం లబ్ధుమశక్యం సర్వం సులభమేవేతి భావః. శివపాదారవిందార్పితచిత్తస్య సర్వం సులభమేవేతి భావః.

'నన్ను రక్షింపుము' అని వేఁడుకొనుచున్నారు:—

క్రీడార్థం సృజసి ప్రపంచమఖిలం క్రీడామృగా స్తే జనాః
యత్కర్మాచరితం మయా చ భవతః ప్రీత్యై భవత్యేవ తత్,
శంభో స్వస్య కుతూహలస్య కరణం మచ్చేష్టితం నిశ్చితం
తస్మాన్మామకరక్షణం పశుపతే కర్తవ్యమేవ త్వయా. 66

టీ. శంభో = సుఖకరుండవైన పరమేశ్వరుఁడా! అఖిలం = సమస్తమైన, ప్రపంచం = లోకమును, క్రీడార్థం = లీలామాత్రఫలముగా, సృజసి = సృజించుచున్నావు. తే=నీకు, జనాః=ప్రజలు, క్రీడామృగాః= = విలాసార్థమైన జంతువులు, మయా=నాచేత, యత్=ఏ, కర్మ = కర్మము, ఆచరితం=ఆచరింపఁబడినదో, తత్=ఆకర్మము, భవతః = నీయొక్క, ప్రీత్యై= ప్రేమకొఱకు, భవత్యేవ=అగుచున్నది. మచ్చేష్టితం=నావ్యాపారము, స్వస్య= నీసంబంధమైన, కుతూహలస్య = ఇష్టమునకు, కరణం = సాధకమైనది, నిశ్చితం=నిశ్చయము. తస్మాత్ = కాఁబట్టి, హేపశుపతే = ఓపరమశివుఁడా! మామకరక్షణం = నాసంరక్షణము, త్వయా = నీచేత, కర్తవ్యమేవ = చేయఁదగినదియ.

తా. పరమేశ్వరా! నీ వీప్రపంచమంతయు సృజించుట లీలార్థము గదా! ఈప్రజలందఱు నీవినోదార్థమైన జంతువులుగదా! వారివారి పెంపుడు జంతువుల నడవడులు వారికిఁ బ్రేమాస్పదములగుట జగత్ప్రసిద్ధమే కావున నేఁ జేయుసత్కర్మములుగాని దుష్కర్మములుగాని యేచేష్టలైనను నీకు తృప్తికరములగును. కాన నన్ను రక్షింపవలసినవాఁడ వగుచున్నావు.

అవ. ఆత్మరక్షణం కర్తవ్యమితి ప్రార్థయతే:—

వ్యా. క్రీడార్థమితి. హే శంభో ఇదం పరిదృశ్యమాన మఖిలం ప్రపంచం క్రీడార్థం క్రీడా లీలా అర్థః ప్రయోజనం యస్మిన్కర్మణి తద్యథా భవతి తథా సృజసి నిర్మాసి ఆప్తసర్వకామస్య తవ వినా క్రీడయా నాన్యత్ప్రయోజనం పశ్యామః తే తవేమేజనాః క్రీడామృగాః క్రీడాయై లీలాయై.

నిర్మితా మృగాః భవంతి మయా యత్కర్తాచరితం యద్యత్కర్తాచరితం కృతం చకారః అసాధుకర్మసముచ్చినోతి. తత్సర్వం భవత స్తవ ప్రీత్యై ప్రేష్ఠే భవత్యేవ ఏవకారః అప్రీతిం వ్యవచ్ఛినత్తి. మచ్చేష్టితం మద్వ్యాపారః స్వస్య భవత్సంబంధినః కుతూహలస్య కుతూహలవిషయస్య కరణ మనుష్ఠానరూపం భవతీదం నిశ్చితం నిశ్చయ ఇత్యర్థ స్తస్మాత్ హే పశుపతే మామక రక్షణం మదీయరక్షణం త్వయా భవతా కర్తవ్యమేవ ఏవకారేణాకర్తవ్యతాయాః వ్యుదాసః లోకే క్రీడామృగకృతం సర్వం క్రీడయితు రిష్టాయ యథా భవతి తథాఽస్మత్కృతం సర్వం భవదిష్టాయ భవత్వితి ప్రార్థయితు ర్భావః.

ఈశ్వరధ్యానము శరణుజేసికొనియెద ననుచున్నారు:—

బహువిధపరితోష బాష్పపూర
స్ఫుటపులకాంకిత చారుభోగభూమిమ్,
చిరపదఫలకాంక్షి సేవ్యమానాం
పరమసదాశివభావనాం ప్రపద్యే. 67

టీ. బ...మిం-బహువిధ = నానాప్రకారములైన, పరితోషబాష్పపూర = ఆనందబాష్పములయొక్క ప్రవాహమునకు, స్ఫుట = వ్యక్తపడిన, పులకాంకిత = రోమాంచరూపమైన, భక్తిచిహ్న=భక్తియొక్క గుఱుతునకు, చారు=రమ్యమైన, భోగభూమిం = భోగస్థానమును, చి...నాం—చిరపద= శాశ్వతకైలాసస్థానమనెడు, ఫల = ఫలమును, కాంక్షి = అపేక్షించువారిచే, సేవ్యమానాం = సేవింపఁబడునదియు, పరమసదాశివ భావనాం = సర్వోత్కృష్టుండగు, సాంబశివుని ధ్యానమును, ప్రపద్యే = శరణు పొందుచున్నాను.

తా. ఆనందబాష్పములు రోమాంచము మొదలగు భక్తిభావముల కాలవాలమై నిరంతరము కైలాసవాసము గోరువారి కాశ్రయణీయమైన యీశ్వరధ్యానము చేయుచుందునని తాత్పర్యము.

అవ. శివభావనాం ప్రపద్యఇతి నివేదయతి:—

వ్యా. బహ్వీతి. బహువిధపరితోషబాష్పపూరస్ఫుటపులకాంకితచారు భోగభూమిం పరితోషబాష్పాణ్యానందాశ్రూణి బహువిధాని బహుప్రకారాణి చ తాన్యానందాశ్రూణి చ తేషాం పూరః ప్రవాహ స్తస్య చ స్ఫుటం స్పష్టం పులకాంకితం పులకరూపం భక్తిచిహ్నం తస్యచ చారుభోగభూమిం రమణీయభోగస్థానం చిరపదఫలకాంక్షిసేవ్యమానాం చిరపదం శాశ్వతస్థానం కైలాస ఇత్యర్థః. తదేవ ఫలం ప్రయోజనం తత్కాంక్షంతే అపేక్షంత ఇతి తత్కాంక్షిణ స్తై స్సేవ్యమానా మాశ్రయమాణాం పరమసదాశివభావనాం సదాశివః నిత్యానందస్వరూపః పరమశ్చ సర్వేభ్యః ఉత్కృష్ట స్తథాభూతస్య భావనాం ధ్యానం ప్రపద్యే శరణీకుర్వే సర్వదా శివధ్యానపరో భవామీ త్యభిప్రాయః.

తన కావుపాలు కావలసి యావును మేపుకొనలేనివాఁ డందులకుఁగాఁ జాల పశువులుగలవాని నాశ్రయించినట్లు తనభక్తియను గోవుయొక్క పుష్టికై పశుపతియగు పరమశివుని బ్రార్థించుచున్నారు:—

అమితముదమృతం ముహుర్దుహంతీం
　　విమలభవత్పదగోష్ఠమావసంతీమ్,
సదయ పశుపతే సుపుణ్యపాకాం
　　మమ పరిపాలయ భక్తిధేనుమేకామ్. 68

టీ. సదయ = దయతోఁగూడినవాఁడా! పశుపతే = ఓపశుపాలకుఁడా! అమితముదమృతం = అపరిమితానందంబనుపాలు, ముహుః = మాటిమాటికి, దుహంతీం = పితుకనిచ్చునదియు, వి...ష్ఠం-విమల = నిర్మలంబగు, భవత్పద = నీపాదంబులనెడు, గోష్ఠం = పశువులచావడిని, ఆవసంతీం = నివసించునదియు, సుపుణ్యపాకాం = మంచిపుణ్యములకు ఫలమైనదియునగు, మమ=నాయొక్క, భక్తిధేనుం = భక్తియనుగోవును, ఏకాం=ఒక్కదానిని, పరిపాలయ = కాపాడుము.

తా. పశుపతీ! పరమేశ్వరా! నీ వపారమైన దయగలవాఁడవు. ఎంత యోపుణ్యము ఫలింపఁబట్టి నా కీభక్తియనుగోవు లభించినది. ఇది యపరిమితానందరూపమైనపాలు పదేపదే యిచ్చును. నీపాదరూపమైన పశువులచావడిలోఁ గట్టికొననిచ్చి యీయావు నొక్కటిఁ గాచిపెట్టుము.

అవ. భక్తిపరిపాలనం ప్రార్థయతే:—

వ్యా. అమితమితి. హే సదయ దయాసహిత! పశుపతే పశుపాలక! అమితముదమృతం అమితముదపరిచ్ఛిన్నానంద స్సైన్వామృతం క్షీరం తద్దుహంతీం ప్రపూరయంతీం విమలభవ త్పదగోష్ఠం భవతః పదమేవ గోష్ఠం గోస్థానం విమలం చ తత్ భవత్పదగోష్ఠం చ తదావసంతీం తత్ర వాసం కుర్వంతీమిత్యర్థః. ఉపాన్వధ్యాఙ్వస ఇత్యాధారస్య కర్మసంజ్ఞయా ద్వితీయా. సుపుణ్యాపాకాం విమలపుణ్యఫలభూతామేవంభూతాం మమ మే భక్తిధేనుం భక్తిరేవ ధేను స్తామేకాం పరిపాలయ పుష్య యథావా లోకే కశ్చన ధేనుజన్య ఫలం భోక్తుకామ స్తద్రక్షణాసమర్థస్సన్ తద్రక్షణసమర్థం కంచన గోమంతం దయాళుం ధేనురక్షణాయ ప్రార్థయతే తద్వత్త్వద్విషయకమద్భక్తిపరిపాలనాసమర్థ స్తత్ఫలభోగకామః అహం భక్తిపోషణసమర్థం త్వాం తత్పుష్టిం సంపాదయేతి ప్రార్థయామీతి ప్రార్థయితుర్భావః.

దేవా! నే ననేకదోషముల కాటపట్టైనను జంద్రునివలె నన్నునుంజేకొనుమని వేఁడుచున్నారు:—

జడతా పశుతా కళంకితా
కుటిలచరత్వం చ నాస్తి మయి దేవ,
అస్తి యది రాజమౌళే
భవదాభరణస్య నాస్తి కిం పాత్రమ్? 69

టీ. జడతా=మూఢత్వము (జలమయుఁడగుట), పశుతా = వివేకము లేమి (పశువగుట), కళంకితా = కళంకము గలిగియుండుట, కుటిలచరత్వం చ=కుటిలముఁగా సంచరించుటయు, మయి=నాయందు, నాస్తి=లేదు. దేవ =

మహాదేవా ! రాజమౌళే = చంద్రశేఖర ! అస్తియది=ఉన్నయెడల, భవదా భరణస్య = నీయలంకారమునకు, పాత్రం = తగినవాఁడను, నాస్మి కిం = కానా?

తా. దేవా ! జడత్వము, పశుత్వము, కళంకము, కుటిల సంచారము నాకులేవు. ఇవియన్నియు చంద్రుని కున్నవి. అతను జలమునఁ బుట్టినవాఁడు గనుక జడుఁడు. గురుపత్నీగమనము సేసినాఁడుగనుక పశువు. కళంకము గలవాఁడు గనుక కళంకి. వంకరగానున్న బింబముతోఁ దిరుగువాఁడు గనుక కుటిలచరుఁడు. అట్టిచంద్రుని శిరస్సునఁ బెట్టికొను చంద్రశేఖరుఁడ వైతివి. 'ఓచంద్రశేఖరా ! ననుగూర్చి ఈలక్షణములు నీకునుఁ గలవు. నీవు మూఢుఁడవు గనుక జడుఁడవు. వివేకము లేనివాఁడవు గనుక పశువు. పాప ములచేత కళంకివి. కుటిలప్రవర్తనవలన కుటిలచరుఁడవు' నని యందువా యేమి? అట్లయినచో భూషణముగా నన్నేల గ్రహింపవు? గ్రహింప వలసి నదే. అందుకు దగినవాఁడనే యగుదును. మేధావులు దోషశాలురను దరికి జేరనీయరు. నీవు దయతో నట్టివారలను సైతము చేరఁదీసి కాపాడుదువని నీతలమీఁది చంద్రునిమూలమున దెలిసికొంటిని. కాఁబట్టి నన్నును రక్షింపు మని తాత్పర్యము.

అవ. దోషాశ్రయమపి మాం చంద్రమివ భూషణాయ స్వీకుర్వితి ప్రార్థయతే:—

వ్యా. జడేతి. జడతా మాఢ్యం జలాత్మతా చ ప్రకాశా నాశ్రయ త్వమేవ మాఢ్యం సూర్యతేజసాభిభవాచ్చంద్రస్య ప్రకాశానాశ్రయత్వం తదా మాయాసంభవతి పశుతా పశువద్వివేకాభావః పశుతా సా చ గురుపత్నీగ్రహాణేన ప్రసిద్ధా కళంకితా కళంకలింగత్వం కుటిలచరత్వం బింబ కాటిల్యేన సంచరిష్ణుత్వం ఏతేషాం దోషాణాం సముదాయ శ్చంద్రేస్తి న మయి హే దేవ హేరాజమౌళే చంద్రశేఖర భవదాభరణస్య భవతః భూష ణత్వేన గ్రహాణస్య కిమితి పాత్రం నాస్మి యద్యపి దోషవద్గ్రహాణం బుద్ధి శాలినో న సమ్మన్వతే త్వంతు దయావశా త్తదపి సమ్మన్యసే దోషయుక్తచంద్ర

పరిగ్రహాదేవం ప్రత్యేమి తస్మాన్మద్గ్రహణమపి యుక్తమేవేతి ప్రార్థయితురభిప్రాయః.

శివుఁ డెల్లప్పుడును నా హృదయమందే కలఁడు గాన పూజించుట సులభమని చెప్పుచున్నారు:—

అరహసి రహసి స్వతంత్రబుద్ధ్యా
వరివసితుం సులభః ప్రసన్నమూర్తిః,
అగణితఫలదాయకః ప్రభుర్మే
జగదధికో హృది రాజశేఖరోఽస్తి. 70

టీ. ప్రసన్నమూర్తిః=సుముఖమైన మూర్తిగలవాఁడును, అ...కః- అగణిత=ఎంచఁ దరముగాని, ఫల = వాంఛితమునకు, దాయకః = దాతయు, ప్రభుః=సర్వసమర్థుఁడును, జగదధికః=జగత్తుకన్న నెక్కువవాఁడును నగు, రాజశేఖరః = చంద్రశేఖరుఁడు, మే = నాయొక్క, హృది = హృదయమందు, అస్తి = కలఁడు. అరహసి = బహిరంగముగను, రహసి = ఏకాంతమందును, స్వతంత్రబుద్ధ్యా=స్వాధీనమను తలంపుతో, వరివసితుం = పరిచర్య సేయుటకు, సులభః=సులభమైనవాఁడు, భవతి=అగును.

తా. స్వాధీనుఁడైన సార్వభౌముని తన యిష్టము వచ్చినచోటికిఁ గొనిపోయి తనయభీష్టము సాధించుకొనుట సులభమైనట్లు సుముఖుఁడై యెల్లకోర్కెలు దీర్చుచు సర్వసమర్థుఁడై జగదతీతుఁడుగానున్న యీరాజశేఖరుఁడు నాహృదయమందేయున్నవాఁడు గనుక యేకాంతముగను బహిరంగముగను గూడ స్వతంత్రముగాఁ బూజింప వచ్చును.

అవ. సర్వదా మమ హృదయవర్తిత్వాత్పూజయితుం సులభ ఇత్యాహ:—

వ్యా. అరహసీతి. ప్రసన్నమూర్తిః ప్రసాదోన్ముఖీ మూర్తిర్యస్య తథోక్తః అగణితఫలదాయకః అగణితం సంఖ్యారహితం ఫలం మనోవాంఛితం తస్య దాయకః ప్రదాతా ప్రభుః ప్రభవతి సృష్ట్యాదికర్మ కర్తుం శక్నో

తీతి ప్రభుః అభిలషితకర్మకరణసమర్థ ఇత్యర్థః జగదధికః జగతోఽధికః చిద్రూపత్వేన జగద్విలక్షణ ఇతి యావత్ జగదధిపఇతి పాఠే సర్వేషాం జగతాం సర్వేషు కర్మసు ప్రేరకః 'యస్సర్వేషు భూతేష్వి' త్యంతర్యామి బ్రాహ్మణ మంత్రప్రమాణమేవంభూతః రాజశేఖరః చంద్రమౌళి స్సార్వభౌమ ఇతి చ ధ్వన్యతే మమ హృది మనస్యస్తి స్థిరీభవత్యితః కారణాత్సః అరహసి బహిః ప్రదేశే అంతఃకరణా ద్భిన్నదేశ ఇత్యర్థః. రహస్యంతఃకరణప్రదేశేచ మనసీత్యర్థః స్వతంత్రబుద్ధ్యాస్వాయత్తఇతి బుద్ధ్యా వరివసితుం పరిచరితుం సులభః అనాయాసలభ్యః భవతీత్యధ్యాహారః. యథాలోకే స్వాయత్తః ప్రసాదాది పూర్వోక్తగుణోపేత స్సార్వభౌమ స్స్వాయత్తం ప్రదేశం ప్రాపయ్యస్వేష్టం సాధయితుం సులభ స్తథాయమపి సులభో భవతీతి భావః.

ఈశ్వర స్మరణములచేత పాపములు నిర్మూలమైపోయి విద్వద్వరిష్ఠుఁడు శివసారూప్యము పొందునని చెప్పుచున్నారు:—

ఆరూఢభక్తిగుణకుంచితభావచాప
యుక్తై శ్శివస్మరణబాణగణై రమోఘైః,
నిర్జిత్య కిల్బిషరిపూన్విజయీ సుధీంద్ర
స్సానందమావహతి సుస్థిర రాజలక్ష్మీమ్. 71

టీ. సుధీంద్రః = విద్వద్వరిష్ఠుండు, ఆరూఢభక్తిగుణకుంచితభావచాపయుక్తైః-ఆరూఢ=పాదుకొనిన, భక్తి=భక్తియను, గుణ=అల్లెత్రాటిచేత, కుంచిత = వంచఁబడిన, భావ = అంతఃకరణంబను, చాప = ధనుస్సునందు, యుక్తైః = కూర్చఁబడిన, అమోఘైః = విఫలములుగాని, శివస్మరణబాణగణైః - శివ = ఈశ్వరునియొక్క, స్మరణ = స్మరణమను, బాణగణైః = బాణపుంజములతో, కిల్బిషరిపూన్ = పాపంబులనెడు శత్రువులను, నిర్జిత్య =నిశ్శేషముగా జయించి, విజయీ = జయముగలవాఁడగుచు, సానందం= ఆనందముతోఁగూడునట్లుగా, సుస్థిరరాజలక్ష్మీం = స్థిరులైన బ్రహ్మాదులకు రాజైన పరమశివునియొక్క సారూప్యమను స్థిరమైన రాజలక్ష్మిని, ఆవహతి= పొందును.

తా. లోకమం దొకరాజు ధనుర్బాణములతో శత్రురాజుల జయించి ఆరాజలక్ష్మిని పొంది సార్వభౌముఁ డైనట్లు విద్వద్వరిష్ఠుఁడు ఆరూఢభక్తి యల్లెత్రాడుగను అంతఃకరణవృత్తి ధనుస్సుగను నమర్చుకొని అం దీశ్వరస్మరణము బాణముగా నెక్కుపెట్టి పాపంబులను శత్రువులనెల్ల జయించి పరమానందముతో పరమేశ్వర సారూప్యలక్ష్మిని పొంది దుష్టనిగ్రహ శిష్టపరిపాలనరూపముగా సర్వశాసకుఁ డగును.

అవ. శివస్మరణైః పాపాని నిర్మూలీకృత్య విద్వద్వరిష్ఠ శ్శివసారూప్యలక్ష్మీం ప్రాప్నోతీత్యాహ:—

వ్యా. ఆరూఢేతి. సుధీంద్రః బుద్ధిమద్వరిష్ఠః ఆరూఢభక్తిగుణకుంచితభావచాపయుక్తై రారూఢా అభివ్యాప్యోత్పన్నా భక్తిస్సైవ గుణః జ్యాధనుర్గుణ ఇత్యర్థః తేన కుంచితః నమీకృతః భావః అంతఃకరణవృత్తి రూపా బుద్ధిస్సఏవ చాపః కోదండః కుంచితశ్చాసౌ భావచాపశ్చ తత్రయుక్తై ర్యోజితైర్యోజన మంతర్భావితణిజర్థః అమోఘై రవిఫలై శ్శివస్మరణబాణగణై శ్శివస్మరణాన్యేవ బాణాస్తేషాం గణైః పుంజైః కిల్బిషరిపూన్ కిల్బిషాణ్యేవ రిపవ శ్శత్రవస్తాన్ నిర్జిత్య నిశ్శేషం జిత్వా విజయీ సన్ విజయవాన్ సన్ సానందమానందసహితం యథాతథా సుస్థిరరాజలక్ష్మీం రాజ్ఞో లక్ష్మీః రాజలక్ష్మీః దుష్టనిగ్రహశిష్టపరిపాలనరూపా లక్ష్మీ స్సర్వశాసనమితి యావదిత్యర్థాంతరం సుతరాం స్థిరాః బ్రహ్మోదయ స్తేషాం రాజా సుస్థిరరాజా పరమశివ స్తస్య లక్ష్మీస్సారూప్యలక్ష్మీస్తా మావహతి ప్రాప్నోతి. యథా లోకే కశ్చన భూపతి ర్బాణైస్సర్వాన్ రిపూన్ జిత్వా రిపురాజలక్ష్మీం ప్రాప్నోత్యేవం భక్తః భక్తిపూర్వక శివస్మరణైః కిల్బిషజయపూర్వకం శివసాయుజ్యం ప్రాప్నోతీతి భావః.

శివభక్తులు ధన్యులని చెప్పుచున్నారు:—

ధ్యానాంజనేన సమవేక్ష్య తమః ప్రదేశం
భిత్వా మహాబలిభి రీశ్వరనామమంత్రైః,

దివ్యాశ్రితం భుజగభూషణ ముద్వహంతి
యేపాదపద్మమిహ తే శివ తే కృతార్థాః. 72

టీ. శివ = సాంబశివుఁడా! ధ్యానాంజనేన = ధ్యానంబను కాటుక చేత, సమవేక్ష్య = లెస్సగా కనిపెట్టి, ఈశ్వరనామమంత్రైః = ఈశ్వరుని యొక్క నామమంత్రములనియెడు, మహాబలిభిః = గొప్పపూజోపకరణముల చేత, తమఃప్రదేశం = అజ్ఞానంబను స్థలమును, భిత్వా = త్రవ్వి, యే = ఏ భక్తులు, దివ్యాశ్రితం = దేవతలచేత పొందఁబడిన, భుజగభూషణం = సర్పమాభరణముగాఁ గలిగిన, తే = నీయొక్క, పాదపద్మం = పాదకమలమును, ఇహ = ఈజన్మమందు, ఉద్వహంతి = ఎత్తికొనుచున్నారో, తే = వారు, కృతార్థాః = జన్మసాఫల్యము బొందినవారు.

తా. నిధులు వెదుకువాఁడు కన్నుల కంజనము వేసికొని యది కనిపెట్టి యాచోట నిధిరక్షక దేవతలం బూజించి త్రవ్వి యానిధిఁగొని ముదమంది నట్లు భక్తుఁడు ధ్యానాంజనముతో మీపాదపద్మనిధిం గనుఁగొని మీనామ మంత్రముతో మహాబలియొనర్చి ఆవరణమైన యజ్ఞానము దొలఁగించి దేవ తాశ్రితమును భుజగభూషితమునగు మీపాదపద్మములం గొని కొల్చి జన్మ సాఫల్యముగాఁ బరమానంద మొందునని తాత్పర్యము.

అవ. శివపాదభక్తసేవకానాం కార్తార్థ్యమాహ:—

వ్యా. హే శివధ్యానాంజనేన ధ్యానమేవాంజనమంతః స్థాపిత పరోక్షవస్తుప్రకాశనసమర్థమౌషధం తేన సమవేక్ష్య సమ్యగంతస్థితం శివ పాదపద్మరూపం వస్తు జ్ఞాత్వా ఈశ్వరనామమంత్రైరేవ మహాబలిభి ర్నిధి పరిపాలకదేవతా ప్రసాదజననసమర్థైః పూజోపకరణై స్తమఃప్రదేశం తమః పదపద్మాజ్ఞానమేవ ప్రదేశః వస్త్వావారకస్థలవిశేష స్తం భిత్వా ఖాత్వా యే భక్తాః దివ్యాశ్రితం దివి భవాః దివ్యా స్సురాస్తైరాశ్రితం ప్రాప్తం భుజగ భూషణం భుజగ స్సర్పో భూషణం యస్య తథోక్తం తే పాదపద్మమి హాస్మిన్ జన్మన్యుద్వహంత్యుద్ధృత్యానుభవంతి తే కృతార్థాః ప్రాప్తజన్మ

ఫలా భవంతి లోకే యదా కశ్చిదంజనవిశేషాక్తే నేత్రే కృత్వా నిక్షేపప్రదేశం జ్ఞాత్వా నిక్షేపరక్షకదేవతాం బల్యాదిభిస్స్వాయత్తీకృత్యావారకప్రదేశభేదనేన తత్రత్యం నిధిం లబ్ధ్వా ముదమనుభవతి తథా భక్తాఅపిధ్యానాదిపూర్వోక్తోపాయై స్తవత్పాదారవిందం సాక్షాత్కృత్యానన్యసులభం తజ్జనితమానంద మనుభవంతీతి భావః.

శివపాదభజన మక్కఱయైన దనుచున్నారు:—

భూదారతా ముదవహ ద్యదపేక్షయా శ్రీ
భూదారఏవ కి మత స్సుమతే లభస్వ,
కేదార మాకలితము క్తిమహౌషధీనాం
పాదారవిందభజనం పరమేశ్వరస్య. 73

టీ. హే సుమతే = ఓసద్బుద్ధీ! యదపేక్షయా = దేనియపేక్షచేత శ్రీభూదారఏవ = లక్ష్మియు భూమియు భార్యలుగాఁగల మహావిష్ణువే, భూదారతాం=వరాహరూపమును, ఉదవహాత్ = తాల్చెనో, కిం = ఇది సుప్రసిద్ధమేకద! అతః=కనుక, ఆకలితముక్తిమహౌషధీనాం-ఆకలిత = అపేక్షితములైన, ముక్తి = సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యముక్తులనియెడు, మహౌషధీనాం = గొప్పమూలికలకు, కేదారం = పంటపొలమైన, పరమేశ్వరస్య = మహాదేవునియొక్క, పాదారవిందభజనం = పాదకమలసేవను, లభస్వ = పొందుము.

తా. ఓసుబుద్ధీ! చూచితివా! లోకవంద్యుఁడైన యామహావిష్ణువునైత మా మహాదేవుని పాదసందర్శనమునకై వరాహరూపమెత్తి పలువిధముల పరిశ్రమముల కోర్చినాఁడు! నీవా పరమేశ్వర పాదభజనముసేయుము. దానివలన సాలోక్యము సామీప్యము సారూప్యము సాయుజ్యము ననుముక్తులు పంటనేలయం దోషధులు ఫలించినట్లు ఫలించును.

అవ. పాదారవిందభజనస్యావశ్యకతామాహ:—

వ్యా. హే సుమతే శోభనా చ సా మతి శ్చ తస్యా స్సంబుద్ధిర్యద పేక్షయా యత్పాదారవిందదర్శనాపేక్షయా శ్రీ భూదార శ్రీ శ్చ భూ శ్చ శ్రీభువౌ తే దారాః యస్య సః విష్ణురేవ భూదారతాం వరాహభావ ముదవహాత్ ప్రాప్నోత్ కిం కిమితి ప్రసిద్ధౌ అతః కారణాదాకలితముక్తి మహౌషధీనా మాకలితాః ఆశంసితాః ముక్తయ స్సాలోక్యాద్యాశ్చతు ర్విధాః తా ఏవ ఓషధయ స్తాసాం కేదారముత్పాదకం పరమేశ్వరస్య తత్పాదారవిందభజనం పాదారవిందయో ర్భజనం సేవాం లభస్వ ప్రాప్నుహి యతః కారణాల్లోకవంద్యో మహావిష్ణురేవ స్వాభిలషితపూర్తయే వరాహీభూయ శివపాదారవిందదర్శనమైచ్ఛత్తాదృశం భజనం త్వమపి కురుష్వేతి ప్రార్థయితుర్భావః హంసి బ్రహ్మాణౌ పరస్పరశ్రైష్ఠ్యనిర్ధారణపరౌ శివపాద మూర్ధదిదృక్షయా వరాహహంసరూపం ప్రాప్తా ఇతి పురాణ ప్రసిద్ధిః.

ఈశ్వరపాదధ్యానము సదా మనస్సునం దుండుగాక యనుచున్నారు:—

ఆశాపాశక్లేశదుర్వాసనాది
　　భేదోద్యుక్తై ర్దివ్యగంధై రమందైః,
ఆశాశాటీకస్య పాదారవిందం
　　చేతఃపేటీం వాసితాం మే తనోతు. 74

టీ. ఆశాశాటీకస్య = దిగంబరుఁడైన యీశ్వరునియొక్క, పాదారవిందం = పాదపద్మము, మే = నాయొక్క, చేతఃపేటీం = చిత్తమనుపెట్టెను, ఆశాపాశక్లేశదుర్వాసనాదిభేదోద్యుక్తైః-ఆశాపాశ = పాశమువలె బంధకమైన యాశయు, క్లేశ = అవిద్య, అస్మిత, రాగము, ద్వేషము, అభినివేశ మను పంచక్లేశములు ననియెడు, దుర్వాసనాది = చెడ్డసంస్కారము. (దుర్గంధము) లను, భేద = భేదించుటయందు, ఉద్యుక్తైః = ప్రవృత్తములైన, అమందైః = కొలఁదిగాని, దివ్యగంధైః = దివ్యమైన పరిమళములచేత, వాసితాం = సువాసనగలదానిఁగా, తనోతు = చేయుఁగాక.

తా. దిగంబరుండగు పరమేశ్వరునియొక్క పాదకమలము నాచిత్త పేటికయందలి యాశాపాశములు పంచక్లేశములు మున్నగు దుర్వాసనల

నణంచి దివ్యమైన సువాసనలతో నింపుగాక. ఈశ్వరపాదపద్మము నాచిత్తమం దెడబాయక యుండుగాక యని తాత్పర్యము.

అవ. స్వచేతః పేటీ సౌగంధ్యం ప్రార్థయతే:—

వ్యా. ఆశాపాశఇతి. ఆశాశాటీకస్య ఆశా దిశ్శాటీ అంబరం యస్య బహువ్రీహౌ కప్రత్యయః ఆశాశాటీకస్య దిగంబరస్యేత్యర్థః తస్య పాదారవిందం పాదఏవారవిందం పద్మం తన్మే మమ చేతః పేటీం చేతశ్చిత్తమేవ పేటీ మంజూషాతా మాశాపాశక్లేశదుర్వాసనాదిభేదోద్యక్తైరాశావిషయతృష్ణా అలం బుద్ధివిరహరూపా సాపాశ ఇవ రజ్జురివ పాశసాదృశ్యం చ ఆసాయాః బంధకత్వేన ఆశాపాశః ఉపమానోత్తరపదకర్మధారయః క్లేశాః పంచ అవిద్యాస్మితా రాగద్వేషాభినివేశాః అవిద్యా స్వరూపాజ్ఞాన మస్మితా అస్మీత్యస్యభావః అస్మితా దేహే అహ మిత్యభిమానః రాగః విషయే అనురక్తి ర్ద్వేషః అనిష్టవిషయే అప్రీతి రభినివేశః వ్యర్థేషు కర్మసు కర్తవ్యత్వాగ్రహః క్లిశ్యంతేజనాః ఏభిరితి క్లేశాః అవిద్యాదయః ఆశాపాశ శ్చ క్లేశా శ్చ ఆశాపాశక్లేశ స్తఏవ దుర్వాసనాః దుస్సంస్కారాః దుర్గంధా శ్చ తాసాం భేదేభేదనే ఉద్యుక్తైః ప్రవృత్తైరమందై రనల్పై ర్దివ్యగంధై రేవమోగ్యపరిమళై ర్వాసితాం సంజాతవాసనాం వాసశబ్దాదితచ్ప్రత్యయ స్తనోతు కరోతు మమ చేతసి దిగంబరస్య పాదారవిందం సదా తిష్ఠత్వితి భావః.

దానినే మఱొక్కవిధముగాఁ జెప్పుచున్నారు:—

కల్యాణినం సరసచిత్రగతిం సవేగం
సర్వేంగితజ్ఞ మనఘం ధ్రువలక్షణాఢ్యమ్,
చేతస్తురంగ మధిరుహ్య చర స్మరారే
నేత స్సమస్తజగతాం వృషభాధిరూఢ. 75

టీ. వృషభాధిరూఢ=నందివాహనమెక్కువాఁడా! సమస్తజగతాం = ఎల్లలోకములకును, నేతః=నాయకుఁడా! స్మరారే=కామవైరీ! కల్యాణినం =

... ములు గలదియు, సరసచిత్రగతిం = సరసముగాఁ జిత్రములైన యాస్కందితము మున్నగు నడకలుగలదియు, సవేగం = వేగముతోఁగూడినదియు, సర్వేంగితజ్ఞం = అందఱి యింగితంబులు నెఱిఁగినదియు, అనఘం = నిర్దుష్టమైనదియు, ధ్రువలక్షణాఢ్యం=(సుళ్లు మొదలగు) స్థిరమైన చిహ్నములు గలదియునగు, చేతస్తురంగం = (నా) చిత్తంబను గుఱ్ఱంబును, ఆరుహ్య = ఎక్కి, చర=సంచరింపుము.

తా. సకల జగన్నాయకా ! మహాదేవా ! నీకు వృషభముగదా వాహనము ? అంతకన్న గుఱ్ఱము మెఱుఁగుగాదు ? ఇదిగో చూడు. ఇప్పుడు నామన స్సొక గుఱ్ఱముగా నున్నది. దీనినెక్కి చక్కగా స్వారిచేయుము. ఇది కల్యాణి. యజమానికి శుభసూచకములైన లక్షణములు గలిగియున్నవి. సరసమైనది. అనురాగముఁ జూపుచుఁ బోవును. దీనిపోకలు పలుతెఱఁగులు. కదము మున్నగు నడకలన్నియు నడచును. మిగుల వేగమైనది. ఇంగితము కనిపెట్టి ప్రవర్తించును. ఏదోషములు లేవు. స్థిరమైన లక్షణములున్నవి. అనఁగా సుళ్లుమంచివి. నీవు జగన్నాయకుఁడవు గనుక గుఱ్ఱమునెక్కి సంచరించుట యుక్తమైనది. నిత్యము నామనస్సునందు నీస్మరణము గలుగునట్లనుగ్రహింపుమని తాత్పర్యము.

అవ. తదేవ భంగ్యంతరేణ స్తౌతి:—

వ్యా. కల్యాణినమితి. హేవృషభాధిరూఢ హే సమస్తజగతాం నేతః సమస్తజగత్ప్రభో స్మరారే కామరిపో చేతస్తురంగం చేత ఏవాశ్వః అశ్వసాదృశ్యాదశ్వస్త మధిరుహ్యారుహ్య చర భ్రమ. చేతస్తురంగం కల్యాణిన మిత్యాది విశేషణై ర్విశినష్టి—కల్యాణినం కల్యాణాఖ్యలక్షణయుక్తం యజమానస్యాశ్వపతే శ్శుభసూచక మిత్యపి ద్యోత్యతే సరసం చిత్రగతిం సరసా సానురాగా చిత్రా బహుప్రకారా చ గతి ర్యస్య తం తథోక్త మాస్కందితం ధౌరితకం రేచితం వల్గితం ప్లుత మిత్యేవం రూపాగతిః సవేగం వేగసహితం సర్వేంగితజ్ఞం సర్వేషా మింగిత మంతర్గతం భావం జానాతీతి తజ్జ మనఘం నిర్దోషం ధ్రువలక్షణాఢ్యం రేఖాయూపావర్తనాది స్థిరలక్షణ

సహితం చేతః పక్షే విషయపరిత్యాగేన ఈశ్వరే స్థిరవృత్తిత్వం లక్షణం నిర్మలమనసః లక్షణమేతత్ చేతసి తురంగత్వారోపణస్య చేత స్తురంగయో స్సాదృశ్యం వినా అనౌచిత్యాదిమాని విశేషణాని చేతస్యపి యోజనీయాని తురంగస్య వృషాధికగుణత్వా జగన్నేతృత్వా త్తవ తురంగాధిరోహణేన సంచరణం యుక్తమితి భావః.

జన్మసాఫల్యమును వేఱొకవిధముగాఁ జెప్పుచున్నారు:—

భక్తి ర్మహేశ పదపుష్కర మావసంతీ
కాదంబినీవ కురుతే పరితోషవర్షమ్,
సంపూరితో భవతి యస్య మన స్తటాక
స్తజ్జన్మసస్య మఖిలం సఫలం చ నాన్యత్. 76

టీ. భక్తిః = సేవ, మహేశపదపుష్కరం = ఈశ్వరపాదరూపమైన యాకాశమున, ఆవసంతీ=స్థిరముగానున్నదై, కాదంబినీవ=మేఘమాలయుం బోలె, పరితోషవర్షం=ఆనందవృష్టిని, కురుతే=కలిగించుచున్నది. (తేన=ఆ వర్షముచేత) యస్య = ఏపురుషునియొక్క, మన స్తటాకః = మనస్సనుచెఱువు, సంపూరితః=నిండింపఁబడినది, భవతి=అగునో, తజ్జన్మసస్యం=వానిజన్మమనుపైరు, అఖిలం=నిశ్శేషముగా, సఫలం=ఫలవంతమైనది (అగును), తదితరంచ=అదిగాక తక్కినదిమాత్రము, న=(సఫలము) కాదు.

తా. భక్తి మేఘమాలిక బోలె మహాదేవుని పాదపద్మంబను గగనంబు నందు వ్యాపించినదియై యానందవర్షము కురియును. అట్టి యావర్షమున కేపురుషుని మానససరోవరమంతయు నిండునో వానిజన్మంబను సస్యంబ సఫలమైనది యగునుగాని తక్కినది కాదు. ఈశ్వర చరణారవిందభక్తి లేక యానందము కలుగుట దుర్లభమని తాత్పర్యము.

అవ. జన్మసాఫల్యం భంగ్యంతరేణాహ.—

వ్యా. భక్తిరితి. భక్తి స్సేవా మహేశ పదపుష్కరం మహేశస్య పదపుష్కరం చరణాకాశం. ని 'వ్యోమపుష్కర మంబర' మిత్యమరః. ఆవ

సంతీ సతీ తత్ర స్థిరా భవంతీ సతీత్యర్థః కాదంబినీవ మేఘమాలేవ పరితోష వర్ష మానందవృష్టిం కురుతే జనయతి యస్య పురుషస్య మన స్తటాకః మన ఏవ తటాకస్తేన సంపూరితో భవతి సంవర్ధితో భవతి తజ్జన్మ సస్యం తస్య పురుషస్య జన్మ ఉత్పత్తి స్తదేవ సస్య మోషధి రఖిలం నిశ్శేషం యథాభవతి తథా సఫలం ఫలవద్భవత్యన్యచ్చాన్యత్తదితరజ్జన్మసస్యం చోత్పత్తిసస్యం న సఫలం చ శబ్దోఽయం తు స్థానినివేశీ పూర్వపక్షవ్యావృత్తిప్రయోజనః ఈశ్వరచరణారవిందభక్తిం వినా ఆనందో దుర్లభఇతి భావః.

ఇంక రెండుశ్లోకములలో పలుదెఱంగుల విచారపడుచున్న బుద్ధియొక్క విచారము బాపుమని వేడుకొనుచున్నారు:—

బుద్ధి స్థ్సిరా భవితుమీశ్వరపాదపద్మ
సక్తా వధూ ర్విరహిణీవ సదా స్మరంతీ,
సద్భావనా స్మరణదర్శనకీర్తనాది
సమ్మోహితైవ శివమంత్ర జపేన వింతే. 77

టీ. హే ఈశ్వర=నిగ్రహానుగ్రహసమర్థుఁడవైన ఓదేవా ! విరహిణీ= భర్తృవియోగములఁ బొందిన, వధూరివ=భార్యవలె, పాదపద్మసక్తా=(మీ) పాదకమలములయం దాసక్తికలిగినది గనుకనే, సదా=ఎల్లప్పుడును, స్మరంతీ= తలఁచుచున్న, బుద్ధిః=అంతఃకరణవృత్తి, శివమంత్రజపేన='శివ' అను మీనామ మంత్రముయొక్క జపముచేత, సంమోహితైవ = మోహపడినదియేయగుచు, స్థిరా=స్థైర్యము గలిగినది, భవితుం=అగుటకు, సద్భావనాస్మరణదర్శనకీర్తనాది- సత్=సత్యమైన మీపాదపద్మముయొక్క, భావనా=ధ్యానము, స్మరణ=స్మర ణము, దర్శన=దర్శనము, కీర్తన=కీర్తనము, ఆది=మున్నగువానిఁగూర్చి, వింతే= విచారపడుచున్నది.

తా. కరుణాసముద్రుండవైన మహాదేవా! మీపాదపద్మములయం దాసక్తి గలిగియున్న నాబుద్ధి భర్తృవియోగముఁ బొందినభార్యవలె నిరంతరము ధ్యానముచేయుచు 'శివ' యను మీనామమంత్రము జపించుచు మోహము

నొందినదియై స్థైర్యముకొఱకు మీపాదధ్యానము, మీపాదస్మరణము, మీపాద సందర్శనము, మీపాదసంకీర్తనము, మీపాదపూజనము మొదలగువానిఁగూర్చి విచారించుచున్నయది. దీని నుద్ధరింపుము.

అవ. అనేకధా విచారయంతీం బుద్ధిం విచారా త్సముద్ధరేతి ద్వాభ్యాం ప్రార్థయతే:—

వ్యా. బుద్ధీతి. హే ఈశ్వర కర్తు మకర్తు మన్యథాకర్తుం చ సమర్థ విరహిణీ వధూరివ విరహిణీ భర్తృవియోగం ప్రాప్తవతీ వధూరివ భార్యేవ పాదపద్మసక్తా తవ పాదపద్మే సక్తా ఆసక్తిమతీ అతఏవ సదా సర్వదా స్మరంతీ ధ్యాయంతీ బుద్ధి రంతఃకరణవృత్తి శ్శివమంత్రజపేన శివఇతి మంత్ర స్తస్య జపేనావృత్త్యా సమ్మోహితై వేదం కర్తవ్య మిదం నేతి విచారం ప్రాప్తైవ సతీ స్థిరా స్వయమేకత్ర స్థైర్యశాలినీ భవితుం సద్భావనా స్మరణదర్శన కీర్తనాది ప్రతి సతః సత్యస్య పాదపద్మస్య భావనా ధ్యానం చ స్మరణ మనుభూతానుసంధానం చ దర్శనం తద్విషయకచాక్షుషజ్ఞానం చ కీర్తనం తదభిలాషక శబ్దోచ్చారశ్చ తాన్యేవాదయో యస్య తత్ప్రతి విచతే విచార యతి విచారణార్థోఽయం శ్నమ్ వికరణస్థో విదధాతు 'స్వత్తాయాం విద్యతే జ్ఞానే వేత్తి విందతే విచారణే, విందతే విందతి ప్రాప్తౌ శ్యన్ లుక్శ్నంశేష్వ యం క్రమాత్'.

ధ్యానము మున్నగువ్యాపారములయం దేమి చేయుదునని సంశయపడు చున్న యీనాబుద్ధికి శ్రేష్ఠగుణము లుపదేశించి విచారము దొలఁగింపుమని వేడుకొనుచున్నారు:—

సదుపచారవిధిష్వనుబోధితాం
 సవినయాం సుహృదం సముపాశ్రితామ్,
మమ సముద్ధర బుద్ధి మిమాం ప్రభో
 వరగుణేన నవోఢవధూమివ. 78

టీ. ప్రభో=సమర్థుఁడవైన పరమేశ్వరా! సదుపచారవిధిషు-సత్ = సత్యమైన మీపాదపద్మముయొక్క, ఉపచారవిధిషు = పూజావిధానముల యందు, అనుబోధితాం = క్రమముగా సుశిక్షితమైనదియు, సవినయాం = విధేయమైనదియు, సుహృదం=శుద్ధమైన మనస్సుకలదియు, సదుపాశ్రితాం= మంచియాశ్రయణముగలదియునగు, మమ=నాయొక్క, ఇమాం=ఈ, బుద్ధిం= బుద్ధిని, వరగుణేన=శ్రేష్ఠమైనగుణము నుపదేశించుటచేత, నవోఢవధూమివ= క్రొత్తగాఁ బెండ్లాడిన భార్యనుంబోలె, సముద్ధర=ఉద్ధరింపుము.

తా. సర్వార్థ సిద్ధిదాయకుఁడవగు పరమేశ్వరా! మీపాదపూజయందు సుశిక్షితమై వినయముతోఁగూడి పరిశుద్ధభావముతోఁ బెద్దలయాశ్రయణము చేయు నాబుద్ధికి, ఉపచారము చేయుటయందు సుశిక్షితురాలును, వినయ వంతురాలును, శుద్ధాంతరంగము గలిగినదియు, ఆశ్రయించి యున్నదియు నగు క్రొత్తగాఁ బెండ్లిచేసికొనిన భార్యకుంబోలె సద్గుణముల నుపదేశించి సంశ యము దీర్చి చేకొనుము.

అవ. భావనాదిషు వ్యాపారేషు కిం కుర్యా మితి సందిహానా మిమాం పూర్వోక్తాం బుద్ధిం శ్రేష్ఠగుణోపదేశేన విచారాత్సముద్ధరేతి ప్రార్థయతే:—

వ్యా. సదుపచారేతి. హే ప్రభో! సర్వార్థఘటనసమర్థ! సదుపచార విధిషు సత స్తవ త్పాదపద్మస్యోపచారవిధిషు పూజావిధానే ష్వనుబోధితా మను క్రమేణ బోధితాం శిక్షితాం సవినయాం సన్మనోనుసరణయుక్తాం సుహృ దం శుద్ధమనస్కాం సంతముపాశ్రితా మాశ్రయమాణాం కర్తరి క్తః మమ మే ఇమాం బుద్ధిం వరగుణేన శ్రేష్ఠగుణోపదేశేన నవోఢవధూమివ నవం య థాతథా ఊఢా పత్నీత్వేన స్వీకృతా సా చ సా వధూశ్చ తామివ సముద్ధ రోద్గమయ ప్రకృతసందేహం పరిహరేతి భావః యథా కశ్చిద్వర స్సద్యో వివాహసంస్కృతాం భార్యాం శ్రేష్ఠగుణోపదేశేన సంశయాదుద్ధరతి తథే మాం బుద్ధిం సంశయా త్సముద్ధరేతి భావః.

ఈశ్వరపాదప్రత్యక్షముఁ గోరుచున్నారు:—

నిత్యం యోగిమనస్సరోజదళసంచారక్షమ స్త్వత్క్రమ
శ్శంభో తేన కథం కఠోరయమరాడ్వక్షః కవాటక్షతిః,
అత్యంతంమృదులంత్వదంఘ్రియుగళం హా మే మనశ్చింతయ
త్యేతల్లోచనగోచరం కురు విభో హస్తేన సంవాహయే. 79

టీ. హేశంభో=ఓయీశ్వరుఁడా! త్వత్క్రమః=మీపాద విన్యాసము, నిత్యం=ఎల్లప్పుడును, యోగిమనస్సరోజదళసంచారక్షమః-యోగిమనః=యోగీశ్వరులయొక్క మనస్సనియెడు, సరోజ=పద్మముయొక్క, దళ = రేకులతోఁ గూడ, సంచార=కూడితిరుగుటయందు, క్షమః=సమర్థమైనది. తేన=అట్టిమృదువైన మీపాదముతో, కఠోరయమరాడ్వక్షః కవాటక్షతిః - కఠోర = మిక్కిలికఠినమైన, యమరాట్ = యమధర్మరాజుయొక్క, వక్షఃకవాట = తలుపువంటిఱొమ్ముయొక్క, క్షతిః = భేదనము (తన్నుట), కథం = ఎట్లు? అత్యంతం=మిక్కిలి, మృదులం=మార్దవముగలిగిన, త్వదంఘ్రియుగళం = మీ పాదయుగ్మమును గూర్చి, మే=నాయొక్క, మనః=మనస్సు, చింతయతి = చింతిల్లుచున్నది. హా=అయ్యో! ఏతత్=ఈపాదయుగ్మమును, లోచనగోచరం=కన్నులకగపడుదానిఁగా, కురు=చేయుము. హస్తేన = చేతితో, సంవాహయే=పట్టియొత్తెదను.

తా. దేవా! యోగిమానసపద్మములయందు సంచరింపఁదగిన మీపాదములతోనా? మొద్దుతలుపువలె కఠోరమైనయాయమునిఱొమ్ము దన్నుట! మీ పాదములు మిగుల కోమలమైనవి. అన్నన్నా! నామనస్సునకు మిగుల విచారముగా నున్నది. దేవా! నాకన్నులకగపడునట్లుచేయుము. నాచేతులతో మీ యడుగులొత్తి సేవించెదను.

అవ. శివపాదాపరోక్ష్యం ప్రార్థయతే:—

వ్యా. హే శంభో త్వత్క్రమస్త్వత్పదవిన్యాసః నిత్యం సదా యోగిమనస్సరోజదళసంచారక్షమః, యోగిమనఏవ సరోజం పద్మం తస్య

దశైశ్ఛదై స్సహ సంచారోఽఘటనం తత్ర క్షమ స్సమర్థ స్తేన మృదు లేన పదేన కఠోరయమరాడ్వక్షఃకవాటక్షతిర్యమరాడ్ధర్మరాజ స్తస్య వక్షః ఉరః కఠోర మతికఠినం తచ్చ తత్ తత్కవాటఇవ కవాటసదృశం తస్య క్షతిర్భేదనం కథ మాసీదితి చిత్ర మత్యంతం మృదులం త్వదంఘ్రియుగ ళం మే మనశ్చింతయతి హా కష్టం హే విభో ఏతత్పదయుగళం మే లోచన గోచరం నేత్ర విషయం కురు, త ద్ధస్తేన ;కరేణ సంవాహయే పీడయామి. స్పష్టో భావః.

దానినే మఱొకవిధముగాఁ జెప్పుచున్నారు:—

ఏష్యత్యేష జనిం మనోఽస్య కఠినం తస్మి న్నటానీతి మ
ద్రక్షాయై గిరిసీమ్ని కోమలపదన్యాసః పురాభ్యాసితః,
నోచే ద్దివ్యగృహాంతరేషు సుమన స్తల్పేషు వేద్యాదిషు
ప్రాయ స్సత్సు శిలాతలేషు నటనం శంభో కిమర్థం తవ. 80

టీ. హేశంభో=ఓశంకరుఁడా! ఏషః = వీఁడు, జనిం = ఉత్పత్తిని, ఏష్యతి = పొందఁబోవుచున్నాఁడు. అస్య=వీనియొక్క, మనః = మనస్సు, కఠినం = కఠోరమైనది, తస్మిన్ = దానియందు, అటాని = సంచరింపవలసిన వాఁడను, ఇతి = అని, మద్రక్షాయై = నాసంరక్షణముకొఱకు, కోమలపద న్యాసః = మృదువైనయడుగులు పెట్టుట, గిరిసీమ్ని=పర్వత ప్రదేశమందు, పురా = (నేను=పుట్టక) మునుపు, అభ్యాసితః = అలవాటు చేయఁబడినది. నోచేత్ = అట్లుకాదేని, దివ్యగృహాంతరేషు = రమ్యమైన గృహముల యొక్క మధ్యప్రదేశములును, సుమన స్తల్పేషు=పూవులపాన్పులును, వేద్యాదిషు =అరుఁగులు మొదలగునవియు, ప్రాయః=బాహుళ్యముగా, సత్సు = ఉండఁ గా, శిలాతలేషు=ఱాతినేలలయందు, తవ=నీకు, నటనం=నాట్యము, కిమర్థం= ఎందుకొఱకు?

తా. ఓకైలాసవాసా! సాంబశివ! నీవు నన్నుగూర్చి యీపురుషుఁడు భూమిలోఁబుట్టఁబోవును. వీని మనస్సు మిగుల కఠినముగానుండును. అప్పుడు నాకు దానియందు సంచరింపవలసివచ్చును. అని యాలోచించి నాసంరక్షణ

మునకై నేను పుట్టకపూర్వమే కొండలమీఁద నీకోమలపాదములతో నడచుట కలవాటుచేసితివి. లేకపోయినచో మిద్దెలు, మేడలు, పూలపాన్పులు, మంచిమంచియరుఁగులు నుండఁగా నీకేల యీబాళ్లమీఁద నాట్యముచేయ వలసివచ్చినది?

అవ. ప్రకారాంతరేణ స్తౌతి:—

వ్యా. ఏష్యతీతి. హే శంభో ఏషజనః జనిముక్తి మేష్యతి లప్స్యతే అస్యమనః కఠినం కఠోరం తస్మిన్ స్ఫుటాని సంచరాణీతి హేతునా మత్ప్రత్యక్షా యై మమ త్రాణాయ కోమలపదన్యాసః మృదులపదయోర్విన్యాసః గిరిష్విన్న పర్వతమస్తకప్రదేశే పురా మజ్జననాత్పూర్వ మభ్యాసితః, ఆవర్తితః నోచే న్నైవం యది దివ్యగృహాంతరేషు రమణీయగృహాదుర్గేషు కమనీయతల్పేషు పుష్పసమానశయనేషు వేద్యాదిషు వేదికాప్రభృతిషు చ స్థానేషు ప్రాయ స్సత్సు శిలాతలేషు పాషాణప్రదేశేషు తవ నటనం నాట్యం కిమర్థం కిం ఫల కం స్పష్టోఽర్థః.

ఇట్టి లక్షణములుగలవాఁడు జీవన్ముక్తుఁడగునని చెప్పుచున్నాఁడు:—

కంచిత్కాలముమామహేశ భవతః పాదారవిందార్చనైః
కంచిద్ధ్యానసమాధిభిశ్చ నతిభిః కంచిత్కథాకర్ణనైః,
కంచిత్కంచిదవేక్షణైశ్చ నుతిభిః కంచిద్దశామీదృశీం
యః ప్రాప్నోతి ముదా త్వదర్పితమనా జీవన్ సముక్తః ఖలు.

టీ. హే ఉమామహేశ = పార్వతీప్రాణవల్లభుఁడవైన ఓమహాదేవా! కంచిత్కాలం = కొంతసేపు, భవతః = నీయొక్క, పాదారవిందార్చనైః = కమలములవంటిపాదముల పూజలతోడను, కంచిత్ = కొంతసేపు, ధ్యానసమాధిభిశ్చ = నిరంతరధ్యానముయొక్క నియమములతోడను, కంచిత్ = కొంతసేపు, నతిభిః = నమస్కారములతోడను, కంచిత్ = కొంత సేపు, కథాకర్ణనైః = చరిత్రలు వినుటతోడను, కంచిత్ = కొంతసేపు, అవేక్షణైశ్చ = దర్శనములతోడను, కంచిత్ = కొంతసేపు, నుతిభిః = స్తోత్రముల

తోడనుంగూడి, ముదా = సంతోషముతో, త్వదర్పితమనాః = నీయందు నిలుపఁబడిన మనస్సుగలవాఁడై, ఈదృశీం = ఇట్టి, దశాం = స్థితిని, యః = ఏపురుషుఁడు, ప్రాప్నోతి = పొందుచున్నాఁడో, సః = వాఁడు, జీవన్ =జీవించియున్నవాఁడగుచునే, ముక్తః ఖలు = మోక్షముబొందినవాఁడగును గదా !

తా. ఉమామహేశ్వరా ! మీయందు మనసు నిలిపి యెడతెఱిపిలేక యొకప్పుడు మీపాదపూజలును, వేఱొకప్పుడు నియతమైన మీనిరంతర ధ్యానంబులును, మఱియొకప్పుడు మీపాదవందనములును ఇంకొకప్పుడు మీకథలువినుటయు, కొన్నివేళల మీదర్శనమునుం జేయుచు సంతోషము నొందువాఁడు జీవన్ముక్తుఁడగును.

అవ. ఏవంభూతో జీవన్ముక్తో భవతీత్యాహ:—

వ్యా. కంచిదితి. హే ఉమామహేశ మహాంశ్చాసావీశశ్చ మహేశః ఉమయా పార్వత్యా సహితో మహేశః మధ్యమపదలోపీసమాస స్తస్య సంబుద్ధిః కంచిత్కాలం కంచిత్సమయా భవత స్తవ పాదారవిందార్చనై రరవిందసదృశ పాదపూజాభిః కంచిత్కాలం ధ్యానసమాధిభి ర్ధ్యానం నిరంతరం భవచ్చింతనం, తస్య సమాధిభిర్నియమైః కంచిత్కాలం నతిభి ర్నమస్కారైః కంచిత్కాలం, కథాకర్ణనైః కథాశ్రవణైః కంచిత్కాల మవేక్షణై ర్దర్శనైః కంచిత్కాలం, నుతిభిస్తోత్రైశ్చ సహితః ముదా సంతోషేణ త్వదర్పితమనా స్త్వయి నిహితచిత్తః యః యీదృశీం దశాం పూర్వోక్తార్చనాదియుక్తత్వేనావస్థితిం ప్రాప్నోతి లభతే సః జీవన్నేవ ముక్తః ఖలు మోక్షం ప్రాప్త ఏవ భవతీత్యధ్యాహార్యం పూర్వోక్తై స్తృతీయాంతవిశేషణై ర్భవత ఇత్యస్యాన్వయః కాల మిత్యస్యాధ్యాహృతసహిత పదార్థేనాన్వయః.

శివునియనుగ్రహామువలననె విష్ణుమూర్తి మిగుల పూజ్యుం డయ్యెనని చెప్పుచున్నారు:—

బాణత్వం వృషభత్వమర్ధవపుషా భార్యాత్వమార్యాపతే!
ఘోణిత్వం సఖితామృదంగవహతా చేత్యాదిరూపం దధౌ,
త్వత్పాదే నయనార్పణం చ కృతవాన్ త్వద్దేహభాగో హరిః
పూజ్యాత్పూజ్యతరస్సఏవ హి నచేత్కో వా తదన్యోఽధికః.

ప. ఆర్యాపతే = ఓపార్వతీపతీ! హి = ఏకారణమువలన, హరిః = విష్ణుమూర్తి, బాణత్వం = (నీకు) బాణమగుటయు, వృషభత్వం = (నీ యొక్క) నందివాహన మగుటయు, అర్ధవపుషా=సగముశరీరముతో, భార్యాత్వం=(నీ) భార్యయగుటయు, ఘోణిత్వం = (నీపాదదర్శనమునకై) వరాహ మగుటయు, సఖితా = (మోహినీరూపముతో) మిత్రమగుటయు, మృదంగ వహతాచ = (తాండవమప్పుడు) మద్దెలగాఁడగుటయు, ఇత్యాదిరూపం = ఈమొదలగు నాకారమును, దధౌ = ధరించెనో, త్వత్పాదే = నీపాదము నందు, నయనార్పణంచ = (కమలములు పూజించునప్పుడు వేయింటిపూర్తికిఁ గా) నేత్రమును సమర్పించుటయు, కృతవాన్ = చేసినవాఁడయ్యెనో, చ= ఇంతియకాక, త్వద్దేహభాగః = నీ దేహమందొక్కభాగము గలవాఁడు నయ్యెనో (అందువలన) సఏవ=ఆవిష్ణువే, పూజ్యాత్ = పూజ్యులైన బ్రహ్మాదుల కన్న, పూజ్యతరః = ఎక్కువగాఁ బూజింపఁదగినవాఁడు, నోచేత్ = అట్లు కాదేని. తదన్యః=ఆవిష్ణువుదక్క మఱియొక్కఁడు, అధికః = ఎక్కువవాఁడు, కోవా = ఎవ్వఁడు?

తా. ఓపార్వతీవల్లభా! శ్రీమహావిష్ణువు త్రిపురసంహారకాలమందు నీకు బాణమయ్యె. వృషభరూపమై నీకు వాహనముగానుండె. ఆర్యారూపంబుతో నీయర్ధాంగంబున భార్యయై యొప్పారె. నీపాదసందర్శనమునకై వరాహరూపమెత్తె. జగన్మోహినీరూపంబున నీవాల్లభ్యంబువడసె. నీవానంద తాండవమాడుచో మద్దెల వాయించుచు నెలఁగె. తాను సహస్రకమలార్చనము చేయునప్పు డొక్కకమలము తక్కువగాఁగఁ దననేత్రంబును మీ పాదములయం దర్పించియుండె నిటుల నీయనుగ్రహమునకుఁ బాత్రుఁడై మీయర్ధాంగసంగి యగుటంబట్టియేగదా బ్రహ్మాదు లందఱకంటెఁ బూజ్య

తరుండయ్యెను. కానిచో వానియంతవాఁడింకెవ్వఁడైన గలఁడా? దీనిచే బ్రహ్మాదులు పూజ్యులనియు, విష్ణువు పూజ్యతరుఁడనియు, శివుఁడు పూజ్యతముఁడనియుఁ దాత్పర్యము తేలుచున్నది.

అవ. శివప్రసాదాదేవ విష్ణోః పూజ్యతరత్వం సిద్ధమిత్యాహ:—

వ్యా. హే ఆర్యాపతే పార్వతీపతే ! ఇదం చ సంబోధన మార్యాయా విష్ణ్వభేదం సూచయతి. తత్సూచితమర్థం వక్ష్యమాణప్రకారేణ వివృణోతి. హరిః విష్ణుః హి యస్మాత్కారణా త్తవ బాణత్వం శరభావః వృషభత్వం వృషభవాహనభావః అర్ధవపుషా శరీరార్ధేన భార్యాత్వం కళత్రభావః ఘోణిత్వం వరాహతా మహాదేవస్య పాదదర్శనాయ వరాహరూపస్వీకారాదితి భావః. సఖితా సఖిత్వం మోహినీరూపాపన్నవిష్ణోశ్శివవాల్లభ్య ప్రసిద్ధేరితి భావః. మృదంగవహతా మృదంగవాద్యవాదిత్రత్వ మానందతాండవకాలే తత్ప్రసిద్ధేరితి భావః. ఏవమాదిరూపం చ దధౌ దధార త్వత్పాదే నయనార్పణం చ నేత్రార్పణం చ కృతవా నాచరితవాన్ సహస్రకమలార్చనవేళాయాం సహస్రతమసంఖ్యాపూరకత్వా త్తన్నేత్రకమలస్యేతి భావః. కిం చ త్వద్దేహభాగ స్తవ దేహే భాగో యస్య స తథోక్త స్తస్మాత్స ఏవ పూజ్యాత్ బ్రహ్మాదిసమూహా త్పూజ్యతరః అతిశయేన పూజయితు మర్హః అభవత్ నచే దేవం నో యది తదన్యః విష్ణోరితరః అధికః కో వా? న కోపీత్యర్థః. ఏతేన బ్రహ్మాదయః పూజ్యాః హరిః పూజ్యతర స్త్వం పూజ్యతమః ఇత్యర్థో లభ్యతే.

ఇతరదేవతలను సేవించుటచే సుఖము లభింపదనియు శివుని సేవించుటచేత పరమసౌఖ్యము లభించుననియుఁ జెప్పుచున్నారు:—

జననమృతియుతానాం సేవయా దేవతానాం
న భవతి సుఖలేశస్సంశయో నాస్తి తత్ర,
అజని మమృతరూపం సాంబమీశం భజంతే
య ఇహ పరమసౌఖ్యం తేహి ధన్యా లభంతే. 83

టీ. జననమృతియుతానాం=చావుపుట్టుకతోఁగూడిన, దేవతానాం = దేవతలయొక్క, సేవయా = భజనముచేత, సుఖలేశః=సుఖము లేశమైనను (విషయసుఖమైనను), న భవతి=కలుగదు. తత్ర=అక్కడ, సంశయః = సందేహము, నాస్తి=లేదు, యే = ఏపురుషులు, అజనిం = ఉత్పత్తిశూన్యుఁడును, అమృతరూపం=మరణరహితమైన రూపముగలవాఁడును, సాంబం = జగత్కర్త్రి యగు శక్తితోఁగూడినవాఁడును, ఈశం = నిరతిశయానందము నిచ్చుటకు సమర్థుఁడునునైన శివుని, ఇహ = శరీర ముండియుండఁగనే, భజంతే = సేవించుచున్నారో, తే = వారు, ధన్యాః = కృతార్థులై, పరమసౌఖ్యం = మోక్షానందమును, లభంతే = పొందుదురు.

తా. ఇతరదేవతలందఱును జననమరణములుగలవారు. అట్టిక్లేశములు గలవారిని సేవించువారలకు విషయానందమైనను దృప్తిగాఁ గలుగదు. ఇది నిశ్చయము. పార్వతీసమేతుఁడైన పరమేశ్వరుఁడు జననమరణములు లేని వాఁడును బరమసౌఖ్యప్రదుండునుంగావున శరీరవంతులై యుండఁగనే శివుని సేవించువారు కృతార్థులై మోక్షానందము బొందుదురు.

అవ. శివేతరదేవతానాం సేవయా సుఖాలాభశ్శివసేవయా సౌఖ్యంచ భవతీత్యాహ:—

వ్యా. జనన ఇతి. జననమృతియుతానా ముత్పత్తిమరణభాజాం దేవతానాం సేవయా భజనేన సుఖలేశః సుఖస్య లేశోఽపీతి లేశపదమహిమ్నా విషయసుఖమపీతి గమ్యతే న భవతి న జాయతే స్వయం దుఃఖవతీనాం తాసాం సేవయా సేవకస్య సుఖం భవతీతి న వక్తవ్యమితి భావః. అత్ర సంశయో నాస్తి. యేత్వజనిం జననశూన్య మమృతరూపం మరణరహితం రూపం యస్యతం తథోక్తం సాంబమంబయా సహితం మత్రపీశం నిరతిశయసుఖదాన సమర్థం శివమిహదేహే సత్యేవ భజంతే సేవంతే తే ధన్యాః కృతార్థాస్సంతః పరమసౌఖ్యం మోక్షం లభంతే సర్వోత్తమత్వా చ్ఛివసకాశాన్మోక్షప్రాప్తౌ న సంశయలేశోఽపీతి భావః.

హృదయమును బుద్ధితోఁగూడ విడువకయుండఁగోరుచున్నారు:—

శివ తవ పరిచర్యాసన్నిధానాయ గౌర్యా
భవ మమ గుణధుర్యాం బుద్ధికన్యాం ప్రదాస్యే,
సకలభువనబంధో సచ్చిదానందసింధో
సదయ హృదయగేహే సర్వదా సంవస త్వమ్ 84

టీ. శివ=ఓశుభప్రదుఁడా, భవ=ఓసర్వోత్పాదకుఁడా! సకల భువన బంధో = సమస్తలోకములకు బంధువైనవాఁడా, సచ్చిదానందసింధో=సచ్చిదానందములకు సముద్రుఁడైనవాఁడా! సదయ=దయాళుఁడా! గౌర్యా = పార్వతీదేవితోఁగూడ, తవ=నీయొక్క, పరిచర్యాసన్నిధానాయ=సేవించుటకై సమీపమునుండుటకొఱకు, మమ=నాయొక్క, గుణధుర్యాం=సకలగుణములను వహించిన, బుద్ధికన్యాం=బుద్ధియనుకన్యకను, ప్రదాస్యే=దానముచేసెదను, త్వం=నీవు, హృదయగేహే=(నా) హృదయమను గృహమందు, సర్వదా=ఎల్లప్పుడును, సంవస=సుఖముగా నివసింపుము.

తా. మహాదేవా! నీవు సకలసౌభాగ్యదాయకుఁడవు గాన కన్య కిచ్ఛ గలిగించుపుంస్త్వగుణంబును, సకలప్రపంచోత్పాదకుండవుగాన సంతానోత్పాదకత్వగుణంబును, సకలలోకబాంధవుఁడవుగాన బంధుమత్త్వగుణంబును, సత్స్వరూపుఁడవుగాన సాధుకారిత్వగుణమును, చిత్స్వరూపుఁడవుగాన శ్రుతసత్త్వగుణంబును, ఆనందస్వరూపుఁడవుగాన నీరోగత్వాదిగుణంబులును, సదయుండవుగాన దయాళుత్వంబును. మొదలుగా వరగుణంబులన్నియు నీయందు గన్పట్టుచున్నవి. నీవు తగినవరుఁడవు. బుద్ధియనునాకన్యయు శాస్త్రోక్తంబైనయెల్లగుణంబులుం గలిగి గుణధుర్య యై యున్నది. గౌరీదేవితోఁగూడ నీకు పరిచర్య చేయుచు నీయొద్దనుండునట్లుగా నీకిఁ గన్యాప్రదానము చేసెదను. బ్రాహ్మ వివాహవిధితోఁ బరిగ్రహించి చాతుర్యముతోడ నీయుభయపత్నులకును సామరస్యము సంపాదించు నాహృదయ గేహమం దెప్పుడును గృహస్థుఁడవై సుఖముగా నివసింపుము. నాబుద్ధి యెప్పుడును శివుని విడువకయుండు

గాక యనియు నిట్లు శివునికి మామగారినై యానందించెద ననియుఁ దాత్పర్యము.

అవ. హృదయే బుద్ధ్యా సహావినాభావం ప్రార్థయతే:—

వ్యా. శివ ఇతి. హే శివ భవ సకలభువనబంధో సచ్చిదానందసింధో సదయ శివేత్యనేన కన్యాయా మిచ్ఛాజనకపుంస్త్వాఖ్యో గుణ స్సూచ్యతే. భవేత్యనేన భవత్యస్మాత్సర్వమితి వ్యుత్పత్త్యా సంతానోత్పాదకత్వాఖ్యో గుణః సకలభువనబంధో ఇత్యనేన బంధుమత్త్వాఖ్యోగుణస్సచ్చిదానందసింధో ఇత్యనేన సదిత్యస్య సత్త్వమర్థః. భావప్రధానో నిర్దేశః. అనేక సాధుకారిత్వం సూచ్యతే. చిదిత్యనేన శ్రుతసత్త్వాఖ్యో గుణః ఆనందేత్యనేన ఆరోగిత్వ గుణః సదయ ఇత్యనేన దయాళుత్వ మేభిర్వరగుణాః నిర్ణీయంతే. గుణ ధుర్యామిత్యనేన శాస్త్రబోధ్యాస్సర్వే గుణా ఉచ్యంతే. ఇత్థం వధూవర గుణాన్ మనసి ధృత్వా కన్యాం దాస్యామీత్యాహ.—సచ్చిదానంద సింధో సత్యం చ చిచ్చ ఆనందశ్చ తేషాం సింధో నదీనాం సింధుపదాస్పదభూత పూర్వోక్త యావద్గుణ విశిష్ట గౌర్యా సహ పార్వత్యా సహ ఏవ పరిచర్యా సన్నిధానాయ పరిచర్యార్థం సమీపస్థితయే పూర్వోక్తగుణవిశిష్టాం మమ మేబుద్ధికన్యాం బుద్ధిరేవ కన్యా తాం ప్రదాస్యే. దాజ్దానే ఇత్యస్మిన్ ధాతౌ ప్రేత్యుపసర్గసాహిత్యేన బ్రాహ్మో వివాహ ఇతి గమ్యతే. ఉభయోః పత్న్యోర్వ స్సమరసతాసంపాదనచతురత్వాచ్ఛివస్య గౌర్యా సహేత్యుక్త మిమాం వివాహ్య త్వం హృదయగేహే హృదయమేవ గేహ మంతర్గృహం తస్మి న్సర్వదా అనైరాశ్యేన సంవస సుఖేన వసేత్యర్థః. బుద్ధేశ్శివావినాభూతత్వం భవత్వితి భావః. శివశ్వశురతాం ప్రాప్య మోదిష్యే ఇతి చ భావః.

నీకుఁ గావలసిన యుపచారములు నేను సమకూర్పఁజాలనని వేఱొక తెఱఁగున ననుచున్నారు:—

జలధిమథనదక్షో నైవ పాతాళభేదీ
న చ వనమృగయాయాం నైవ లుబ్ధః ప్రవీణః,

అశనకుసుమభూషావస్త్రముఖ్యాం సపర్యాం
కథయ కథమహం తే కల్పయానీందుమౌళే. 85

టీ. ఇందుమౌళే=చంద్రుని శిరస్సునందు ధరించినవాఁడా! తే=నీకు, అశన...ఖ్యాం, అశన=ఆహారము, కుసుమ=పుష్పము, భూషా=భూషణము, వస్త్ర=వస్త్రమును, ముఖ్యాం=ప్రధానములుగాఁ గలిగిన, సపర్యాం=పూజోపచారమును, కథం=ఎట్లుగా, కల్పయాని=కలిగించెదను? కథయ=చెప్పుము. అహం=నేను, జలధిమథనదక్షః-జలధి=సముద్రమును, మథన=తరుచుటకు, దక్షః=చాలినవాఁడను, నైవ=కాను, పా...డ-పాతాళ=పాతాళలోకమును, భేదీ=భేదించువాఁడను, నచ = కాను, వ...యాం-వన=అడవియందు, మృగయాయాం = వేఁటాడుటయందు, ప్రవీణః=నేర్పుగల, లుబ్ధః = బోయవాఁడను, నైవ=కాను.

తా. చంద్రశేఖరా! సముద్రము మథింపఁజాలినవాఁడనా కాను. నీ కిష్టమైన కాలకూటాహారముగాని పుష్పమువలె శిరోభూషణంబుగ చంద్రుని గాని యెట్లు నేర్తును? పాతాళలోకము భేదించువాఁడనైనఁ గాను. నీకిష్టమైన భుజగభూషణ మెట్లు గల్పించఁగలను? అడవులలో మృగముల వేఁటాడ నేర్చిన బోయవాఁడనైనఁగాను. నీకభిమతంబైన గజచర్మవస్త్ర మెట్లియ్యఁగలను? దేవా! నిన్ను నే నెట్లు పూజింపఁగలుగుదునో చెప్పుము?

అవ. తవేష్యమాణాం సపర్యాం కర్తుం నాహం సమర్థ ఇతి భంగ్యంతరేణాహ:—

వ్యా. జలధీతి. హే ఇందుమౌళే చంద్రశేఖర! తే తవాశనకుసుమభూషావస్త్రముఖ్యామశనం చ కుసుమం చ తయోస్సమాహారః అశనకుసుమం తచ్చ భూషా భూషణం చ వస్త్రం వసనం చ ఏతాని ముఖ్యానియస్యాం తాం సపర్యా ముపచారం కథం కేన ప్రకారేణ కల్పయాని కరవాణి కథయ వద కల్పయితుమసమర్థ ఇతి భావః. కుత ఇతి చే దనేవం భూతత్వా దిత్యాహ—అహం జలధిమథనదక్షస్సముద్రమథనసమర్థో నైవ భవామి తథా త్వే

త్వదభిమత విషయా పాశనచంద్రరూపకుసుమప్రదానే సమర్థస్స్యాం న చ పాతాళభేదీ పాతాళం భినత్తి తచ్ఛీల మస్యేతి పాతాళభేదీ తథాత్వే తవాభిమత భుజంగభూషణం కల్పయితుం సమర్థస్స్యాం వనమృగయాయాం నిపుణస్సమర్థః లుబ్ధః మృగహింసకః నభవామి తథాత్వే త్వదభిమతగజచర్మాఖ్య వస్త్రం కల్పయితుం సమర్థ స్స్య మనేవంభూతత్వాత్ త్వదభిమత ముపచారం కర్తు మసమర్థోఽహమితి భావః.

పూజాసామగ్రి యున్నను పూజాస్థానము దెలియక పోవుటవలనఁ బూజింప సమర్థుఁడను గాననుచున్నారు:—

పూజాద్రవ్యసమృద్ధయో విరచితాః పూజాం కథం కుర్మహే
పక్షిత్వం న చ వా కిటిత్వమపి న ప్రాప్తం మయా దుర్లభం,
జానే మస్తకమంఘ్రిపల్లవముమాజానే న తేఽహం విభో
న జ్ఞాతం హి పితామహేన హరిణా తత్త్వేన తద్రూపిణా. 86

టీ. ఉమాజానే = పార్వతీదేవిభార్యగాఁ గలవాఁడా! పూ...యః = పూజాద్రవ్య = పూజించుటకుఁ గావలసిన వస్తువులయొక్క, సమృద్ధయః = అతిశయములు, విరచితాః=సమకూర్పఁబడినవి. పూజాం=పూజను, కథం = ఎట్లుగా, కుర్మహే = చేయుదుము? దుర్లభం=పొందశక్యముగాని, పక్షిత్వం= హంసపక్షిరూపమగుటయు, న-చ-వా=లేనిచో, కిటిత్వమపి=వరాహరూపమగుటయైనను, మయా=నాచేత, న ప్రాప్తం = పొందఁబడలేదు. అహం= నేను, తే=నీయొక్క, మస్తకం=శిరస్సును, అంఘ్రిపల్లవం = చిగురువంటి పాదమును, న జానే = ఎఱుఁగను. విభో = సర్వవ్యాపకుఁడా! తద్రూపిణా= హంసకిటిరూపములు బొందిన, పితామహేన = బ్రహ్మదేవునిచేతను, హరిణా=విష్ణుమూర్తిచేతను, తత్త్వేన=యథార్థముగా, నజ్ఞాతంహి= తెలియఁబడలేదుగదా!

తా. పార్వతీమనోహరా! పూజాద్రవ్యములు విశేషముగా సమకూర్పఁబడియుండ నిమ్ము. అపుడు మాత్రము నిన్ను పూజించుట యెట్లు?

నీ శిరస్సును తెలియదు. నీ పాదములును దెలియవు. హంసరూపము, వరాహరూపమును దుర్లభములు. అవి నాకుఁ గలిగినవి కావు. ఆరూపములు దాల్చిన బ్రహ్మదేవుఁడు, విష్ణుమూర్తియుఁ మాత్ర మేపాటి తెలిసికొనఁగలిగిరి? యదార్థము తెలియనేలేదు గదా!

అట్టి బ్రహ్మవిష్ణువులే తెలిసికొనలేకపోయిన పూజాస్థానమగు మీమస్తకమును పాదపల్లవమునుఁ దెలిసికొని నే నెట్లు పూజింపఁగలుగుదునని తాత్పర్యము.

అవ. పూజాసామగ్ర్యం సత్యామపి పూజాస్థానాపరిజ్ఞానాత్ పూజాం కర్తుమసమర్థ ఇత్యాహ:—

వ్యా. హే ఉమాజానే ఉమా పార్వతీ జాయా యస్య తస్య సంబుద్ధి రుమాజానే యద్యపి పూజాద్రవ్యసమృద్ధయః పూజాయాః ద్రవ్యాణి పూజాసాధనవస్తూని తేషాం సమృద్ధయః అతిశయాః విరచితా స్సంపాదితా స్తథాపి పూజాం పూజనం కథం కుర్మహే న కథమపీత్యర్థః. దుర్లభం దుష్ప్రాపం పక్షిత్వం పక్షిభావః కించ నవా నో వా కిటిత్వమపి వరాహభావోఽపి మయా న ప్రాప్తం నాలంబిత మత స్తే తవ మస్తకమంఘ్రిపల్లవం చాంఘ్రిః పల్లవమివేత్యుపమితసమాసః. హేవిభో వ్యాపక న జానే హి యస్మాత్తత్త్వేన యాథార్థ్యేన తద్రూపిణా పక్షిరూపిణా కిటిరూపిణా చ పితామహేన బ్రహ్మణా హరిణా విష్ణునాచ న జ్ఞాతం న విదితం తస్మాదహం తం న.జాన ఇతి కిముత? పూజాద్రవ్యసంపత్తిషు సతీష్వపి తద్రూపాపన్నేన బ్రహ్మణా విష్ణునా చానవగతం పూజాస్థానం మస్తకమంఘ్రిపల్లవఞ్చ జ్ఞాత్వా కథమహం పూజాం కర్తుం శక్నుయామితి భావః.

శివపాదభక్తిమాత్రము కావలెనని కోరుచున్నారు:—

అశనం గరళం ఫణీ కలాపో
వసనం చర్మ చ వాహనం మహోక్షః,

మమ దాస్యసి కిం కి మస్తి శంభో
తవ పాదాంబుజభక్తిమేవ దేహి. 87

టీ. శంభో = ఓశంకరుఁడా! తవ=నీకు, అశనం = భోజనము, గరళం=విషము, కలాపః = భూషణము, ఫణీ = పాము, వసనం = వస్త్రము, చర్మ=ఏనుఁగుతోలు, వాహనంచ=వాహనమును, మహోక్షః=ముసలియెద్దు, కిం=ఏమి, దాస్యసి=ఇచ్చెదవు? మమ=నాకుఁగావలసినది, కిం = ఏమి, అస్తి= ఉన్నది? తవ = నీయొక్క, పాదాంబుజభక్తిమేవ - పాదాంబుజ = పాద పద్మములయందు, భక్తిమేవ=భక్తిమాత్రమే, దేహి = ఇమ్ము.

తా. సౌఖ్యనిధీ! నీవు భుజించునది విషము. అలంకరించుకొనునది పాము. కట్టుకొనునది యేనుఁగుతోలు. ఎక్కితిరుగు వాహనము ముసలియెద్దు. ఇంక నాకిష్టమైనది నీయొద్ద నేమి యున్నది? నీవేమి యిచ్చెదవు? నీపాద భక్తి యొక్కటే చాలు నది యిమ్ము.

ఇచ్చట పరమేశ్వరుని నిందించినట్లు తోఁచును. కాని దాని పర్యవసానము స్తుతియేగాని నిందగాదు. "ఏషఆత్మాఽపహతపాప్మా" శ్రుతి. ఈశ్వరుఁడు సర్వదోషవర్జితుఁడు, గరళము భోజన మనుట భక్తరక్షణాభిప్రాయముచేతను, పాము భూషణ మనుట అభయుండు 'అనునభిప్రాయము చేతను, గజచర్మము వస్త్రమనుట నిస్పృహుఁడను నభిప్రాయముచేతను, నాకుఁ గావలసినదేదియు నీయొద్ద లేదనుట 'నేను నిస్పృహుఁడను' అను నభిప్రాయముచేతను నని వక్తయొక్క తాత్పర్యమును గమనింపవలయును. కావుననే భక్తియొసఁగుమని వేఁడుకొనుటయు సమంజస మగు.

అవ. శివపాదాంబుజభక్తిమేవ యాచతే:—

వ్యా. అశనమితి. హేశంభో సుఖనిధే! భక్తాపేక్ష్యమాణం దేయం త్వయి నాస్తీత్యాహ.—తవాశనం భక్షణం గరళం హాలాహలం కలాపో భూషణం ఫణీ భుజగః వసనం వస్త్రం చర్మకృత్తివిశేషః వాహనం చ చ స్త్వర్థః. మహోక్షః వృద్ధవృషభః అతో హేతోర్భక్తాభీష్టం కిం దాస్యసి మమ ప్రా-

ర్థనీయం తవ కిమస్తి కిమపి నాస్తీత్యర్థః. తథాపి దేయం కించి దస్తీతి మత్వాహ.—తత్కిమితి చేత్తత్రాహ—తవపాదాంబుజభక్తిమేవ దేహి నాన్యదస్త్య పేక్షితమితి భావః. ఈశ్వరే భాసమానా నిందా స్తుతిపర్యవసాయినీ ఈశ్వరస్తు "ఏష ఆత్మా పహత పాప్మే" త్యాదిశ్రుత్యా సర్వదోషశూన్యః ప్రతీయతే అశనే గరళత్వప్రతిజ్ఞానం భక్తరక్షణాభిప్రాయేణ ఫణిని భూషణత్వప్రతిజ్ఞాన మభయత్వాభిప్రాయేణ వసనే చర్మత్వకల్పనం నిస్పృహత్వాభిప్రాయేణ దుష్టనిగ్రాహకత్వసూచనాభిప్రాయేణ వాహనే మహోక్షత్వకథనం మమ ప్రార్థనీయం కిమస్తీత్యనేన స్వస్య నైస్పృహ్యం ద్యోత్యతే ఇతి వక్తృతాత్పర్యం.

ఇట్టివాఁడ నగుదునేని నీయర్చనము, స్తోత్రము, ధ్యానముంజేయ సమర్థుఁడనగుదును. అని చెప్పుచున్నారు:—

యదా కృతాంభోనిధిసేతుబంధనః
కరస్థలాధఃకృతపర్వతాధిపః,
భవాని తే లంఘితపద్మసంభవ
స్తదా శివార్చాస్తవభావనక్షమః. 88

టీ. శివ=ఓ సాంబమూర్తీ! యదా = ఎప్పుడు, కృ...నః - కృత = చేయఁబడిన, అంభోనిధి = సముద్రమందు, సేతుబంధనః = వారధినిర్మాణము గలవాఁడను, కర...పః-కరస్థల = అఱచేతితో, అధఃకృత = దిగువకఁణఁచఁబడిన, పర్వతాధిపః = వింధ్యపర్వతముగలవాఁడను, లంఘి...వః - లంఘిత = అతిశయింపఁబడి, పద్మసంభవః = బ్రహ్మదేవుఁడు గలవాఁడను, (అగుదునో) తదా=అప్పుడు, తే = నీయొక్క, అర్చా...మః-అర్చా = పూజయందును, స్తవ=స్తోత్రమందును, భావన=ధ్యానమందును, క్షమః = సమర్థుఁడను,భవాని= అగుదును.

తా. సాంబశివా! సముద్రమునకు వారధి గట్టిన శ్రీరాములును అఱచేతితో వింధ్యపర్వతము నేల కణఁచిన యగస్త్యులును, బ్రహ్మదేవునికన్న

నెక్కువవాఁడును నే నగుదునేని క్రమముగా నీపూజాస్తోత్రధ్యానములు చేయుటకు సమర్థుఁడనుగా నుందును.

అవ. ఏవంభూతశ్చేత్తవార్చాస్తోత్రభావనాక్షమస్స్యామిత్యాహ:—

వ్యా యదాకృత ఇతి హే శివ! యదా యస్మిన్ కాలే కృతాంభోనిధిసేతుబంధనః అంభసాం నిధిస్తస్మిన్ సముద్రస్తస్మిన్ సేతుబంధన సేతుర్వారివారకమృత్కూటవిశేష స్తస్య బంధనం నిర్మాణం కృతం యేన తథోక్తః కరస్థలాధఃకృతపర్వతాధిపః కరస్థలేన హస్తప్రదేశే నాధఃకృతః భూమౌ నిమజ్జితః పర్వతాధిపః వింధ్యాద్రిర్యేన తథోక్తః లంఘితపద్మసంభవః లంఘితః అతిశయితః పద్మసంభవః బ్రహ్మా యేన తథోక్త ఏవంభూతో భవిష్యామి తదా తే తవార్చాస్తవభావనక్షమః అర్చా అర్చనం స్తవస్తుతిర్భావనం ధ్యానం తేషు క్షమ స్సమర్థః భవాని శ్రీరామః అగస్త్యః బ్రహ్మా చ యది భవిష్యామ్యుక్తేషు త్రిష్వర్థేషు తదా సమర్థో భవామీతి భావః.

ఈశ్వరునికి పూజనమును తాడనమునుఁగూడ ప్రియమైనది అని యెఱిఁగి తా నాచరించుటకు 'అందెక్కువప్రియమైనది ఏది?' అని అడుగుచున్నారు:—

నతిభిర్నుతిభి స్త్వమీశ పూజా
విధిభిర్ధ్యానసమాధిభిర్న తుష్టః,
ధనుషా ముసలేన చాశ్మభిర్వా
వద తే ప్రీతికరం తథా కరోమి. 89

టీ. ఈశ = ఓ ఈశ్వరుఁడా! త్వం=నీవు, నతిభిః=నమస్కారముల చేతను, నుతిభిః=స్తోత్రములచేతను, పూజావిధిభిః = పూజావిధానములచేతను, ధ్యానసమాధిభిః = ధ్యానసమాధులచేతను, ధనుషా = వింటి దెబ్బలచేతను, ముసలేన = రోకలిపోట్లచేతను, అశ్మభిర్వా = ఱాళ్లు రువ్వుటచేతనుంబలె,

తుష్టః=సంతోషించినవాఁడవు, న=కావు, తే=నీకు, ప్రీతికరం=(పైరెంటిలో) ప్రియమైనది, వద=చెప్పుము. తథా=అట్లు, కరోమి=చేయుదును.

తా. పరమేశ్వరా! నమస్కారములు, స్తోత్రములు, పూజలు, ధ్యానములు, సమాధులు మున్నగువానితోఁ దృప్తినొందక వింటిదెబ్బలు, రోఁకలిపోట్లు, తాళ్లురువ్వుట మొదలగువానితోఁ బరమప్రీతి నొందితివని పురాణగాథలువింటిని. ఇందు నీకేదిప్రియమో చెప్పు మట్లుచేయుదును.

కొందఱు భక్తులు భక్తిపరీక్షయందు ధైర్యశాలురై వింటిదెబ్బలు మున్నగువానితో శివుని సంతోషపఱచి తమమనోరథముల నీడేర్చుకొనిరి. అని అర్జునాదులకథలు పురాణప్రసిద్ధముగా నున్నవి.

అవ. శివస్య పూజనతాడనయో రుభయోరపి ప్రీతికరత్వం బుద్ధ్వా స్వానుష్ఠానాయ తత్రాతిశయేన ప్రీతికరం పృచ్ఛతి:—

వ్యా. నతిభిరితి. హే ఈశ! త్వం నతిభి ర్నమస్కారై ర్నుతిభిః స్తోత్రైః పూజావిధిభిస్సపర్యావిధానైర్ధ్యానసమాధిభిస్సమాధిర్విషయిణి సర్వకారణే కృత్స్నవిషయ విలాపనం, ధ్యానం మనసః ధ్యేయైకరూపతా. తదా సమాధయః ధ్యానసమాధయస్తైస్తథా న తుష్టః ధనుషా కార్ముకతాడనేన ముసలేన ముసలప్రహారేణాశ్మభిః పాషాణప్రక్షేపైర్వా యథా తుష్టః. ఇత్థం పురాణకథాశ్రవణేన జానా మ్యుభయోర్మధ్యే య దతిప్రీతికరం తవ తద్వద తత్కరోమి విదధే. కేచన భక్తాః భక్తిపరీక్షణే ధృతిం విందంతః ధనుస్తాడనాదిభి శ్శివం సంతోష్య స్వేష్టం ప్రాపురితి పురాణప్రసిద్ధిః.

శక్తిగోలది త్రికరణశుద్ధిగా నిన్ను సేవింతును, అనుచున్నారు:—

వచసా చరితం వదామి శంభో
రహముద్యోగవిధాసు తేఽప్రసక్తః,
మనసాకృతి మీశ్వరస్య సేవే
శిరసా చైవ సదాశివం నమామి. 90

టీ. అహం=నేను, తే=నీయొక్క, ఉ...సు-ఉద్యోగ = ఉన్నత యోగములయొక్క, విధాసు=విధానములయందు, అప్రసక్తః = పరిచయము లేనివాఁడను, వచసా = వాక్కుచేత, శంభోః = సుఖస్వరూపుఁడవగు, తే = నీయొక్క, చరితం = చరిత్రమును, వదామి = చెప్పుచున్నాను. మనసా = మనస్సుచేత, ఈశ్వరస్య = ఈశ్వరుఁడవైన, తవ = నీయొక్క, ఆకృతిం= ఆకారమును, సేవే=సేవించుచున్నాను, శిరసా = శిరస్సుచేత, సదాశివం= నిత్యసుఖస్వరూపుఁడవైన, త్వామేవ = నిన్నే, నమామిచ = నమస్కరించు చున్నాను.

తా. దేవా! ఉత్తమంబులైన శివయోగంబుల పరిచయము లేదు. చిత్తమంత స్థిరముగా నిలువదు. కావున వాక్కుతో మీచరిత్రంబులు పలుకుచు మనస్సున మీయాకృతి ధ్యానించుచు శిరస్సుతో మీపాదపద్మములకు నమస్కరించుచు శక్తివంచనలేక సేవించెదను.

అవ. త్రిభిః కరణైర్యథోచితం త్వాం సేవే ఇత్యాహ:—

వ్యా. అహం తే తవోద్యోగవిధా సూచ్చైర్యోగ ఉద్యోగః స్థిరతయా చిత్తసమర్పణం తస్య విధాసు ప్రకారేష్వప్రసక్తః ప్రసక్తిః పరిచితి స్తద్రహితః, అర్శఆదిత్వాదచ్ప్రత్యయః. అతః కారణాద్వచసా వాచా శంభో స్సుఖస్వరూపస్య తే తవ చరిత్రం వదామి వచ్మి మనసా ఈశ్వరస్య తవాకృతి మాకారం సేవే ధ్యాయామి శిరసా మూర్ధ్నా సదాశివం సదా సుఖస్వరూపం త్వామేవ నమామి చ నమస్కరోమి. స్పష్టోఽర్థః.

ఆద్యాఽవిద్యా హృద్గతా నిర్గతాసీ
ద్విద్యా హృద్యా హృద్గతా త్వత్ప్రసాదాత్,
సేవే నిత్యం శ్రీకరం త్వత్పదాబ్జం
భావే ముక్తేర్భాజనం రాజమౌళే 91

టీ. రాజమౌళే=ఓచంద్రశేఖరా! త్వత్ప్రసాదాత్ = నీయనుగ్రహము వలన, హృద్గతా=హృదయము నంటియున్న, ఆద్యా = మొట్టమొదటిది

యశ్చ, అవిద్యా=అజ్ఞానము, నిర్గతా=తొలఁగిపోయినది, ఆసీత్ = అయ్యెను. యా=ఏజ్ఞానము, హృత్=హృదయగ్రంథిని హరించునదియో, (సా=అ), విద్యా=జ్ఞానము, హృద్యా=హృదయమునఁ బ్రవేశించిన (దయ్యెను.) శ్రీకరం=సంపత్కరమును, ముక్తేః=మోక్షమునకు, భాజనం=ఆధారమైనదియునగు, త్వత్పదాబ్జం=నీపాదపద్మమును, భావే=మనస్సునందు, నిత్యం = ఎప్పుడును, సేవే=ధ్యానించుచున్నాను.

తా. సాంబశివా! నీయనుగ్రహమువలన నాయజ్ఞానము తొలఁగిపోయి హృదయగ్రంథిభేదకం బగుసుజ్ఞానంబు గలిగినది. లక్ష్మీకరంబును మోక్షప్రదంబునునగు నీపాదపద్మము సేవించెదను.

అవ. త్వత్పదాబ్జం సేవ ఇత్యాహ:—

వ్యా. హేరాజమౌళే చంద్రశేఖర! త్వత్ప్రసాదాత్తవానుగ్రహాద్ధృద్గతా మానసం ప్రాప్తా ఆద్యా ఆదౌ భవా ఆద్యా అనాదిభూతేత్యర్థః. అవిద్యా అజ్ఞానం నిర్గతా మనసః నివృత్తా ఆసీదభూద్ధృద్యా హృత్ యేతి ఛ్ఛేదః యా హరతి హృదయగ్రంథిం నాశయతీతి హృత్సా విద్యాజ్ఞానం విద్యతే అస్తి తస్మాచ్ఛ్రీకరం సంపత్కరం ముక్తేర్భాజనం మోక్షస్య కారణం తే తవపదాబ్జం భావే మనసి నిత్యం సేవే సదా ధ్యాయామి.

తన నీసంసారసాగరమునుండి కడతేర్పుమని వేఁడుకొనుచున్నారు:—

దూరీకృతాని దురితాని దురక్షరాణి
దౌర్భాగ్యదుఃఖదురహంకృతిదుర్వచాంసి,
సారం త్వదీయచరితం నితరాం పిబంతం
గౌరీశ మామిహ సముద్ధర సత్కటాక్షైః. 92

టీ. గౌరీశ = ఓపార్వతీరమణా ! దురక్షరాణి = బ్రహ్మలలాటమందు వ్రాసినదుష్టలిపిసూచకములును, దురితాని = పాపకర్మముచేతఁ గలిగినదియు, దౌ...సి-దౌర్భాగ్య = దురదృష్టము, దుఃఖ = దుఃఖము, దురహంకృతి =

దుష్టములగు దేహాదులయందు 'అహం' అనునభిమానమును, దుర్వచాంసి=పరుష భాషణమును, సత్కటాక్షైః = నీకడకంటిచూపులచేత, దూరీకృతాని = దూరముగాఁబోఁగొట్టఁబడినవి. సారం=సారమైన, త్వదీయచరితం=నీచరిత్రను, నితరాం=మిక్కిలి, పిబంతం=వినుచున్న, మాం=నన్ను, ఇహ= ఈజన్మమందు, సముద్ధర=ఉద్ధరింపుము.

తా. సాంబశివా! ఉత్పత్తికాలమున బ్రహ్మ నుదట వ్రాసినవ్రాతలకు సూచకంబులై పాపకరమువలన గలిగిన దురదృష్టము, దుఃఖము, దురహంకారమును నీకటాక్ష వీక్షణముచేఁ బాసినవి. ఇంక సారభూతమైన నీచరిత్రంబులు వినుచుంధును. నన్నీ జన్మమునుండి తరింపఁజేయుము.

అవ. సంసారా దాత్మనస్సముద్ధరణం ప్రార్థయతే:—

వ్యా. దూరీకృత ఇతి. హే గౌరీశ ఉమారమణ! దురక్షరాణి బ్రహ్మకృత దుర్లిపిసూచకాని సూచ్యసూచకయో రభేదవివక్షయా తద్విశేషణ త్వేన నిర్దేశః దురితాని దోషేణ ప్రాప్తాని దౌర్భాగ్యదుఃఖదురహంకృతిదుర్వచాంసి దుఃఖదః భగః అథర్మో యస్య సః దుర్భగః తస్య భావః దౌర్భాగ్యం దురదృష్టమితి యావత్ దుఃఖం సర్వప్రతికూలతయా వేద్యోఽంతఃకరణవృత్తివిశేషః దురహంకృతిః దుష్టే దేహాదావహ మిత్యభిమానకరణం దుర్వచః పరుషోక్తిరేతాని త్వత్కటాక్షై స్త్వదపాంగపాతై ర్దూరీకృతాని దూరస్థాని కృతాని వ్యుదస్తానీతి యావత్ త్వచ్చరితం తవ చరితమేవ సార మితరచరిత్రేభ్యో బలవత్త్వదీయచరితం తవ సంబంధిచరిత్రం పిబంతం శృణ్వంతం మా మిహాస్మిన్నేవ జన్మని సముద్ధర పునరావృత్తిరహితం యథా తథా సంసారసాగరా దుత్తారయేతి భావః.

సోమకళాధరమౌళౌ
  కోమలఘనకంధరే మహామహసి,
స్వామిని గిరిజానాథే
  మామకహృదయం నిరంతరం రమతామ్. 93

టీ. మామకహృదయం = నామనస్సు, సోమకళాధరమౌళౌ=శిరస్సున చంద్రకళధరించినట్టియు, కో... రే-కోమల = కోమలమైన, ఘన=మేఘము వంటి, కంధరే = మెడగలిగినట్టియు, స్వామిని = సర్వనియామకమైనట్టియు, గిరిజానాథే=పార్వతీపతిరూపమైన, మహోమహసి=మహాజ్యోతియందు, నిరంతరం = ఎల్లప్పుడును, రమతాం = క్రీడించుగాక.

తా. శిరస్సున చంద్రరేఖ, కోమలమైన మేఘమువంటి కంఠమును గలిగి సర్వనియంతయై పార్వతీపరమేశ్వర రూపముతో వెలయుచున్న పరంజ్యోతిస్స్వరూపమైన పరబ్రహ్మమునందు నాచిత్తమెప్పుడును విహరించుచుండుఁగాక.

అవ. మనోరథం ప్రార్థయతే:—

వ్యా. సోమకళాధర ఇతి. మామకహృదయం మత్సంబంధి చేతస్సోమకళాధరమౌళౌ - ధరతీతి ధరః సోమకళాయాః ధరస్సోమకళాధరస్సః మౌళౌ యస్య తథోక్తే కోమలఘనకంధరే కోమలః మృదుళః ఘనః నీరదః స ఇవ కంధరః గ్రీవా యస్య తథోక్తే గ్రీవాయాః కంధరత్వేన ఘనసాదృశ్యం నైల్యేన వా స్వామిని సర్వనియంతరి గిరిజానాథే పార్వతీనాథే మహోమహసి మహతి మహసి జ్యోతిషాం జ్యోతిః బ్రహ్మణి నిరంతరం రమతాం రతిం ప్రాప్నోతు.

నాలుక మొదలగునవి యీశ్వరాయత్తము లగుటచేతనే సాఫల్యంబు నొందునని చెప్పుచున్నారు:—

సా రసనా తేనయనే తావేవకరౌ స ఏవ కృతకృత్యః,
యా యే యౌ యో భర్గం వదతీక్షేతే సదార్చతః స్మరతి.

టీ. యా=ఏనాలుక, భర్గం = పరమశివుణ్ణిబోధించు 'భర్గ' శబ్దమును, వదతి=పలుకుచుండునో, యే=ఏకన్నులు, భర్గం = శివుని, ఈక్షేతే = చూచుచుండునో, యౌ = ఏచేతులు, భర్గం=శివుని, సదా=ఎల్లప్పుడును, అర్చతః= పూజించుచుండునో, యః = ఏభక్తుడు, భర్గం = శివుని, స్మరతి=తలంచు

చుండునో, సా = అదియే, రసనా=నాలుక, తే=అవియే, నయనే=కన్నులు, తావేవ = అవియే, కరౌ = చేతులు, సఏవ = వాఁడే, కృతకృత్యః = కృతార్థుఁడు.

తా. ఎల్లప్పు డీశ్వరనామ ముచ్చరించుచుండు నాలుకయే నాలుక. ఎల్లవేళల నీశ్వరునిచూచుచుండు కన్ను లేకన్నులు. ప్రతిదిన మీశ్వరుని పూజించుచుండు చేతు లేచేతులు. నిరంతరము పరమేశ్వరుని ధ్యానించుచుండు భక్తుఁడే కృతకృత్యుండునగును. తక్కినవి నిరర్థకంబులని తాత్పర్యము.

అవ. రసనాదీనాం తదేకవిషయత్వేన సాఫల్యమాహ:—

వ్యా. సఇతి యా రసనా భర్గం పరమశివవాచకం భర్గనామవ దతి యే నయనే భర్గం శివమీక్షేతే పశ్యతః యౌ కరౌ భర్గ మర్చతః పూజయతః, యః భక్తః భర్గం స్మరతి చింతయతి సదేతి సర్వత్రాన్వేతి సా రసనా నాన్యేత్యర్థః సఏవ కృతకృత్యః ప్రాప్తకర్తవ్యః నాన్యఇత్యర్థః స్పష్టోఽర్థః.

మిగుల కఠినంబగు ప్రదేశమందు సంచరింపవలసివచ్చె నని సంశయము విడువుమని వేఁడుకొనుచున్నారు:—

అతిమృదులౌ మమ చరణా వతికఠినం తే మనో భవానీశ,
ఇతి విచికిత్సాం సంత్యజ శివ కథ మాసీద్గిరౌ తథా ప్రవేశః.

టీ. శివ = ఓమంగళస్వరూపుఁడా! భవానీపతే = ఓపార్వతీపతీ! మమ = నాయొక్క, చరణౌ = పాదములు, అతిమృదులౌ = మిగుల కోమలమైనవి, తే = నీయొక్క, మనః=మనస్సు, అతికఠినం = మిక్కిలి కఠినమైనది, ఇతి = అని, విచికిత్సాం = సంశయమును, సంత్యజ = విడువుము. తథా = అట్టి, గిరౌ = పర్వతముమీఁద, ప్రవేశః=సంచారము, కథం=ఎట్లు, ఆసీత్ = అయ్యెను?

తా. దేవా! భవానీసనాథా ఈభక్తునిచిత్తము మిక్కిలి కఠోరముగా నుండును. కోమలమైన నాపాదములతో దానియందు సంచరించుట యెట్లని

మీరు సంశయింపఁ బనిలేదు. అంతకఠోరముగా నుండు పర్వతముమీఁద గౌరీసమేతులై మీరు సంచరించుటలేదా?

అవ. అతికఠినప్రదేశసంచారవిచికిత్సాం సంత్యజేతి ప్రార్థయతే:—

వ్యా. అతీతి. హే శివమంగళస్వరూప హేభవానీశ భవాన్యాః పార్వత్యాః ఈశ రమణ భవానీపతే. త్వమచరణౌ చాతిమృదులావతిమార్దవవంతౌ తే తవ భక్తస్య మనః అతికఠిన మతి కర్కశ మిత్యేవం ప్రకారేణ విచికిత్సాం సంశయం సంత్యజ నిశ్శేషం పరిహార దోషః కథం సుపరిహార ఇతిచే దభ్యస్త కఠినప్రదేశసంచరణత్వాత్తవ నదోషఇత్యాహ.—తథాభూతే కఠినే గిరౌ ప్రదేశ స్సంచరణం కథమాసీదభూత్ భవాన్యాసహ కఠిన గిరౌ సంచరణాద్ధేతోః కఠినే మమ మనసి సంచరణం యుక్తమేవేతి భావః.

ఈశ్వర పాదమందు తన మనస్సును నిర్బంధింప వేఁడుకొను చున్నారు:—

ధైర్యాంకుశేన నిభృతం
  రభసా దాకృష్య భక్తిశృంఖలయా,
పురహారచరణాలానే
  హృదయ మదేభం బధానచిద్యంత్రైః. 96

టీ. పురహర=త్రిపురములు జయించినవాఁడా! హృదయమదేభం = (నా)మనస్సును మదపుటేనుంగును, ధైర్యాంకుశేన=ధైర్యంబనెడి యంకుశముతో, రభసాత్ = వేగమువలన, ఆకృష్య=వశపఱచుకొని, భక్తిశృంఖలయా= భక్తియనుగొలుసుతో, చరణాలానే=మీపాదంబను యేనిక కట్రాఁడునందు, చిద్యంత్రైః=ఈశ్వరమహిమజ్ఞానంబు లనెడి యంత్రములతో, నిభృతం=కదలకుండ, బధాన = బంధింపుము.

తా. పురహరుండవైన ఓ మహాదేవా! శత్రుపురంబులు జయించినరాజు మత్తగజంబుల నంకుశంబుతో వశపఱచుకొని గొలుసులతో బిగించి యుపాయ

మున కట్టుఁగంబంబులం గట్టియుంచునట్లు నామనోగజంబును స్థైర్యమంకుశముగా నీవశము చేసికొని భక్తియను సంకెలతో నీమహత్త్వజ్ఞానము ముడివెట్టి నీపాదంబున బంధింపుము.

అవ. ఈశ్వరచరణే స్వమనోబంధం ప్రార్థయతే:—

వ్యా. ధైర్యాంకుశ ఇతి. హే పురహర త్రిపురజయిన్ త్వం హృదయమేవ మదేభః మత్తగజః మదోస్యాస్తీతి మదః, అర్శ ఆదిత్వా న్మత్వర్థీయోచ్ప్రత్యయః మదవత్వసామాన్యాద్ధృదయే మదేభత్వా రోపస్తథా ధైర్యాంకుశేన ధీరస్య భావో ధైర్యం త్వయి స్థిరతా నిశ్చయరూపం తదేవాంకుశస్తేన రభసా వేగా దాకృష్య స్వాయత్తీకృత్య భక్తిశృంఖలయా భక్త్యాఖ్యయా శృంఖలయా అర్గళేన చరణాలానే చరణమేవాలానం గజబంధనస్తంభ స్తస్మిన్ చిద్యంత్రైశ్చిదః ఈశ్వరమహిమవిషయకజ్ఞానాని తా ఏవ యంత్రాణి గజనియమనోపాయా స్తైర్నిభృతం నిశ్చలం యథా తథా బధాన బద్ధం కురు రిపుపురహృతో రాజ్ఞః మత్తేభవశీకరణవత్తవేదం యుక్తమేవేతి భావః.

మనసునకు శాశ్వతపద విమ్మని వేఁడుకొనుచున్నారు:—

ప్రచరత్యభితః ప్రగల్భవృత్త్యా
మదవానేష మనఃకరీ గరీయాన్,
పరిగృహ్య నయేన భక్తిరజ్వా
పరమ స్థాణుపదం దృఢన్నయాముమ్. 97

టీ. పరమ=ఓపరిచ్ఛిన్నస్వరూపుఁడా! మదవాన్=మదముగలిగిన, గరీయాన్=గొప్పదియగు, ఏషః=ఈ, మనఃకరీ=చిత్తగజము, ప్రగల్భవృత్త్యా=అపరానిగమనముతో, అభితః = అంతటను, ప్రచరతి = సంచరించుచున్నది, అముం=దీనిని, భక్తిరజ్వా=భక్తియనుత్రాడుతో, నయేన=అనునయముతో, పరిగృహ్య=పట్టుకొని, స్థాణు=స్థిరమగు పదం=స్థానమును, దృఢం=మరల తిరిగి రాకుండ, నయ = పొందింపుము.

తా. ఓఅపరిచ్ఛిన్నానందమూర్తీ! ఈనామానసమత్తగజము నిలువుటకు వీలుపడని గమనముతో నలువంకలఁ బరువు లిడుచున్నది. దీని నీభక్తి యను త్రాడుతో గట్టి మెల్లగాఁ బట్టుకొని పునరావృత్తిరహితముగా స్థిరమైన బ్రహ్మపదము జేర్పుము.

సగుణోపాసనముచేయునాత్మ పర్యవసానమున నిర్గుణభావమునొందుఁ గాన మనస్సునకు బ్రహ్మాకారత్వము గలిగింపుమనివేడుకొనుట గ్రంథాంతమందు .సమంజసముగా నున్నది. దీనికిఫలము నిర్విశేషానందావిర్భావము అని తాత్పర్యము.

అవ. మనసశ్శాశ్వతపదప్రాప్తిం ప్రార్థయతే:—

వ్యా. ప్రచరతీతి. హే పరమ అపరిచ్ఛిన్నస్వరూప మదవాన్మదోస్యాస్తీతి మదవాన్ గరియానేషోయం మనఃకరీ చిత్తగజః ప్రగల్భవృత్త్యా దుర్నివారవ్యాపారేణాభిత స్సర్వత్ర శ్చరతి సంచరతి తథా సంచరంత మముం మనఃకరిణం భక్తిరజ్వా భక్తిరేవ .రజ్జుః పాశ స్తయానయేనానునయే నానుశాసనే నేత్యర్థః పరిగృహ్య స్వీయత్వేన గృహీత్వా స్థాణుస్థావరం పదం స్థానం బ్రహ్మపదం దృఢ మపునరావృత్తి యథా తథా నయప్రాపయ సగుణోపాసనస్యాత్మనః నిర్గుణభావపర్యవసాయిత్వా దిహ మనసః బ్రహ్మాకారతాప్రార్థనం నిర్విశేషఫలకం గ్రంథాంతే సమంజస మితి భావః.

కవి కన్యగా భావించినతనకవితను గౌరీప్రియుండగు పరమేశ్వరున కర్పించుచున్నారు:—

సర్వాలంకారయుక్తాం సరళపదయుతాం సాధువృత్తాం సు
వర్ణాం, సద్భిస్సంస్తూయమానాం సరసగుణయుతాం లక్షి
తాంలక్షణాఢ్యాం,ఉద్యద్భూషావిశేషాముపగతవినయాం
ద్యోతమానార్థరేఖాం, కల్యాణీం దేవ గౌరీప్రియ మమ
కవితా కన్యకాం త్వం గృహాణ.

టీ. గౌరీప్రియ = గౌరీదేవి ప్రియురాలుగాఁగల, దేవా = మహా దేవా! స...క్తాం - సర్వ=సమస్తమైన, అలంకార = ఉపమ, ఉత్ప్రేక్ష మొదలగుఅలంకారములతోడను (భూషణములతోడను), యుక్తాం=కూడిన దియు, స...తాం-సరళ = మృదువైన, లేక, సుబోధమైన (మందమగు) పద=శబ్దములతో (నడకలతో), యుతాం = కూడినదియు, సాధువృత్తాం =సలక్షణమైన ఆర్యావృత్తము మొదలగువృత్తములు కలదియు (మంచినడత గలదియు),సువర్ణాం=పరుషములుగాని అక్షరములుగలదియు (చక్కనిరూపము ముగలదియు), సద్భిః = కావ్యలక్షణము (శరీరలక్షణము) తెలిసిన పెద్దలచేత, సంస్తూయమానాం=కొనియాడఁబడుచున్నదియు, సరసగుణయుతాం = శృం గారాదిరసములు మాధుర్యాదిగుణములు వీనితోఁగూడినదియు(భర్తకిష్టంబగు గుణములతోఁ గూడినదియు), లక్షితాం=ప్రతిపాద్యవస్తువుగలదియు (వరింపఁ దగినదిగా నెన్నఁబడినదియు), లక్షణాఢ్యాం = సర్వలక్షణములనొప్పునదియు, ఉ...షాం-ఉద్యత్ = ఎక్కువగాఁ ప్రకాశించుచున్న, భూషావిశేషాం = అలంకారవిశేషముగలదియు (సుశీలత్వముగలదియు), ఉపగతవినయాం- ఉప గత=తెలియఁబడినది, వినయాం=(కవియొక్క) వినయముగలదియు (పొందఁ బడినన మ్రతగలదియు,ద్యో...ఖాం-ద్యోతమాన = స్పష్టముగా స్ఫురించుచున్న, అర్థరేఖాం = అర్థములపరంపరగలదియు (భాగ్యరేఖగలదియు), కల్యాణిం = అర్థపుష్టిగాభాషించునదియు నగు, మమ=నాయొక్క, కవితాకన్యకాం=కవిత యనుకన్యకను, త్వం=నీవు, గృహాణ=స్వీకరింపుము.

తా. గౌరియందు ప్రేమగలవాఁడవైన ఓమహాదేవా! ఈనాకవితా కన్య కన్యకాలక్షణంబులు గలిగి కల్యాణమునకుఁ దగియున్నది. లోకమందు కన్య సర్వాభరణంబులు గలిగియుండును. ఇయ్యదియు సర్వాలంకారములఁ గలిగియున్నది. కన్యక సరళపదంబు (మందగమనంబు)ల నొప్పారు. ఇయ్య దియు మృదువై సుబోధంబులగు పదంబులతో సొంపు నింపుచున్నది. కన్యక సాధువృత్త (సత్కర్మములయందు ప్రవర్తించునది) యగును. ఇయ్యదియుం లక్షణ విరుద్ధముగాని వృత్తములు గలిగియున్నది. 'సువర్ణ' మనఁగా కన్యకు

సురూపంబును గవితకుఁ బురుషంబులుగాని యక్షరములుం గలవు. శరీరలక్షణ మెఱింగినవా రాకన్యను మెచ్చుకొందురు. కావ్యలక్షణవేత్త లీ కవితనుఁ గొనియాడుచున్నారు: కన్యకు సరసమైన గుణములుండును. దీనికి శృంగారాది రసంబులును మాధుర్యాది గుణంబులుం గలవు. కన్యవరుల యెన్నిక వడసినట్టు లియ్యదియు నొక్కొకయంశమును గూర్చిన యెన్నికగలదియై యున్నది. సర్వలక్షణసంపత్తి యిరువురకుం గలదు. కన్య వినయము గలది యగును. కవితయుఁ గవివినయముఁ దెలుపఁగలిగి యున్నది. కన్యకు సుశీలత్వము ఆభరణవిశేషముగాఁ బ్రకాశించును. కవితయందును విశేషాలంకారములు ప్రకాశించుచున్నవి. కన్యయం దర్ధరేఖలనఁగా భాగ్యరేఖలు స్ఫురించుచుండును. కవితయందును పదార్థ పరంపర స్ఫురించుచున్నది. అర్థపుష్టి గలిగిన భాషణము సాధారణముగాఁ గలదు. ఇట్టి నాకవితాకన్యను నీకిచ్చెదం బ్రతిగ్రహింపుము.

అవ. కన్యాత్వేన భావితాం కవితాం ప్రబంధం గౌరీప్రియాయ ప్రయచ్ఛతి:—

వ్యా. హే దేవ క్రీడాసమర్థ గౌరీప్రియ గౌరీ పార్వతీ ప్రియా ఇష్టభార్యా యస్య తథోక్త స్సర్వాలంకారయుక్తాం సర్వే ఉపమాదయః అలంకారా స్తై ర్యుక్తా మన్యత్ర సర్వభూషణభూషితాం సరళపదయుతాం సరళాని మృదూని సుబోధార్థానివా పదాని .తై ర్యుతా మన్యత్ర సరళం మందం పదం పదవిన్యాస స్తేన యుతాం హంసగామినీ మితి యావత్ సాధువృత్తాం సాధుసలక్షణం వృత్త మార్యాదికం యస్యాం తామన్యత్ర సాధుషు కర్మసు వృత్తాం ప్రవర్తమానాం కర్తరి క్తః సువర్ణా మపరుషాణి వర్ణా న్యకారాదీని యస్యాం తా మన్యత్ర సురూపాం సద్భిః కావ్యలక్షణవిద్భి రన్యత్ర శరీరలక్షణవిద్భి స్సంస్తూయమానాం సమ్యక్ శ్లాఘ్యమానాం సరసగుణయుతాం శృంగారాదిరసమాధుర్యాది గుణయుతా మన్యత్ర భర్తు రిష్యమాణగుణయుతాం లక్షితాం సంజాతలక్షాం ప్రతిపాద్య వస్తుసహితా మితి యావత్ అన్యత్ర కన్యార్థిభిర్లక్షితాం వరణీయత్వేన నిశ్చితా మిత్యర్థః

లక్షణాఢ్యాం సర్వలక్షణసంపన్నా ముద్యద్భూషావిశేషాముద్యత్ప్రకాశ మానః భూషావిశేషః అలంకారవిశేషో యస్యాం తామన్యత్ర సుశీలతా సంపన్నా ముపగతవినయాముపగతః జాతః కవివినయః యస్యాం తామన్యత్ర పరిప్రాప్తవినయాం ప్రద్యోతమానార్థరేఖామర్థానాం రేఖా పరంపరా ద్యోతమానా ఝుడితి స్ఫురంతీ అర్థరేఖా యస్యాం తామన్యత్ర ద్యోతమానా అర్థరేఖా భాగ్యసూచకరేఖా యస్యాం తథోక్తాం కల్యాణీం తాం మమ కవితాకన్యాం సాహితీకన్యాం త్వం గృహాణ ప్రతిగృహ్ణీష్వ.

హరిబ్రహ్మాదులకుఁగూడ గోచరముగాని నీవు నాకెట్లు ప్రసన్నుఁడ వగుదువో దేవా! యని ప్రార్థించుచున్నారు:—

ఇదం తే యుక్తం వా పరమశివ కారుణ్యజలధే
గతౌ తిర్యగ్రూపం తవ పదశిరోదర్శనధియా,
హరిబ్రహ్మాణౌ దివి భువి చరంతౌ శ్రమయుతౌ
కథం శంభో స్వామి న్కథయ మమ వేద్యోసి పురతః. 99

టీ. పరమశివ=సకలదేవతా సార్వభౌముఁడవైన శివుఁడా! కారుణ్య జలధే=కరుణాసముద్రుఁడా! తవ=నీయొక్క, పదశిరోదర్శనధియా = పాద ములను, శిరస్సును గనుఁగొనవలయు నను బుద్ధితో, తిర్యగ్రూపం = తిర్య గ్జంతువు (పంది, హంస) ల రూపమును, గతౌ = పొందిన, తౌ=ఆ, హరి బ్రహ్మాణౌ = విష్ణుమూర్తియు-బ్రహ్మదేవుఁడును, దివి=ఆకాశమందును, భువి= భూమియందును, చరంతౌ=సంచరించుచున్నవారలై, శ్రమయుతౌ = ఆయా సముతోఁ గూడినవారలు, (స్యాతాం=అయిరి,) శంభో=సుఖప్రదుఁడా! స్వామిన్ = సర్వలోకాధినాథా! మమ = నాయొక్క, పురతః = ముం దరను, వేద్యః = కనుఁగొనఁదగినవాఁడవు, కథం=ఎట్లుగా, అసి = అగుదువు? కథయ=చెప్పుము. ఇదం = ఇది, తే=నీకు, యుక్తంవా = తగునా?

తా. పరమశివా! మీపాదదర్శనమునకై పందిరూపముదాల్చి శ్రీహ రియు శిరోదర్శనమునకై హంసరూపముదాల్చి బ్రహ్మయుఁ బాపమిట్లు తిర్య

గ్జంతువు లగుటయేగాక భూమ్యంతరిక్షము లందంతటఁ దిరిగి పలువిధములఁ బాటుపడిరేకాని ఫలము లభింపరైరి. ఓశంకరా! స్వామీ! సరియే! ఇప్పుడు మీరు నాయెదుట ప్రసన్నులై నాకెట్లు తెలియనగుదురో తెలనిండు. శివుఁడు భక్తపరాధీనుఁడు గాన హరిబ్రహ్మల కలవిగాని తనదర్శనమును భక్తుల కొసంగునని ముఖ్యాభిప్రాయము.

అవ. హరిబ్రహ్మణోరప్యగోచరస్త్వం మమ కథం ప్రసన్నో భవిష్యసీతి ప్రార్థయన్నాహ:—

వ్యా. ఇద మితి. హే పరమశివ సకలదేవతాసార్వభౌమ హే కారుణ్యజలధే కరుణాసముద్ర తవ తే పదశిరోదర్శనధియా పాదమస్తకయోర్దర్శన మవలోకనం తస్మిన్ ధీర్బుద్ధిస్తయా తిర్యగ్రూపం పశుపక్షిస్వరూపం గతౌ ప్రాప్నువంతౌ తౌ ప్రసిద్ధౌ హరిబ్రహ్మాణౌ హరి ర్విష్ణుః బ్రహ్మధాతా చ తౌ దివ్యాకాశే భువి భూమ్యాం చ చరంతౌ భ్రమంతౌ సంతౌ శ్రమయుంతౌ శ్రమేణాయాసేన యుతౌ సంయుక్తౌ స్యాతామిత్యధ్యాహార్యం మహాదేవ హరిబ్రహ్మాణౌ పాదశిరోదర్శనాసమర్థత్వాద్దుఃఖితావిత్యర్థః అత శ్శంభో సుఖప్రదాయక స్వామిన్ సర్వలోకప్రభో మమ మే పురతోఽగ్రే వేత్తుం యోగ్యః వేద్యః కథం కేన ప్రకారేణాసి కథయ వద ఇదమేతత్కార్యం తే తవ యుక్తం యోగ్యం వా అనేన శివస్య భక్తపరాధీనత్వా ద్విష్ణు బ్రహ్మణో రప్యదర్శితం స్వస్వరూపం భక్తానాం దర్శయతీతి భావః.

శ్రీ పరశివ పరబ్రహ్మమునందును సకల దేవతాస్తోత్రములకు సర్వ తయు సకలదేవతలకన్న నెక్కుడగు మాహాత్మ్యమునుఁ గలదని తెలుపుచున్నారు.—

స్తోత్రేణాలమహం ప్రవచ్మి నమృషా దేవావిరించాదయ
స్తుత్యానాంగణనాప్రసంగసమయే త్వామగ్రగణ్యం విదుః,
మాహాత్మ్యాగ్రవిచారణప్రకరణే ధానాతుషస్తోమవ
ద్ధూతాస్త్వాంవిదురుత్తమోత్తమఫలంశంభోభవత్సేవకాః.

టీ. శంభో = సుఖకారణమైనవాఁడా! భవత్సేవకాః = నీభక్తులయిన, విరించాదయః=బ్రహ్మాదులగు, దేవాః=దేవతలు, స్తుత్యానాం = స్తుతింపఁదగిన వారలయొక్క, గణనాప్రసంగసమయే = లెక్కను గుఱించిచర్చించునప్పుడు, త్వాం=నిన్ను, అగ్రగణ్యం = మొదటగణింపఁదగినవానిఁగా, విదుః = తెలిసికొనుచున్నారు. మా...ణే-మాహాత్మ్య=సృష్టిస్థితిలయ సామర్థ్యమునుగూర్చిన, అగ్రవిచారణ = మొదటిచర్చను, ప్రకరణే = చేయునప్పుడును, ధానాతుష స్తోమవత్ = సారములేని ధ్యానమునందలి పొట్టంతయుంబోలె, ధూతాః = కదలిపోయినవారలై, త్వాం=నిన్ను, ఉత్తమోత్తమఫలం = మిగులసారమైన ధ్యానముగా, విదుః = తెలిసికొనుచున్నారు. స్తోత్రేణ = స్తుతిచేత, అలం = చాలును, అహం=నేను, మృషా=అసత్యము, నప్రవచ్మి=చెప్పను.

తా. శంభో! మహాదేవ! బ్రహ్మాదులగు ముప్పదిమూడుకోట్లదేవతలును స్తోత్రార్హులను లెక్కించునప్పుడు నిన్ను మొట్టమొదటివానిగా లెక్కపెట్టుచున్నారు. సృష్టిస్థితిలయసామర్థ్యరూపమైన మాహాత్మ్యమును గుఱించి చర్చించునప్పుడు, ధాన్యపురాశి యెగురఁబట్టునప్పుడు పొట్టంతయు దూరముగాఁ బోయినట్లు తామందరు దూరమైపోయి సారమైన ధాన్యమునట్లు నిన్నుత్తమోత్తమునిగాఁ గనుఁగొనుచున్నారు. దేవా! ఇవి వట్టిస్తుతిపాఠములుగావు. నేను చెప్పినదంతయు నిజముగాని యిసుమంతయు నసత్యము గాదు. సకల శ్రుతిస్మృతి ప్రసిద్ధము. స్వామీ! బ్రహ్మాదులందఱు మీసేవకులేగదా!

ఇది శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమచ్ఛంకరాచార్యవిరచిత శివానందలహరిమీఁద విద్యానంద శ్రీశ్రీపాద నరసింహశాస్త్రిచే వ్రాయఁబడిన ‘మరందనిష్యంద’ మను ఆంధ్రటీకాతాత్పర్యము ముగిసెను.

అవ. శివే పరబ్రహ్మణి సకలదేవతాస్తోత్రార్హతాం తదధికమాహాత్మ్యం చ ప్రతిపాదయన్నాహ:—

వ్యా. స్తోత్రే ణేతి. శంభో శం సుఖ మస్మా ద్భవతీతి శంభు స్తస్య సంబుద్ధిః హేశంభో భవత్సేవకా స్తవ సేవకాః భక్తాః విరించాదయః విరించః బ్రహ్మావిరించః కమలాసన ఇత్యమరకోశాదదంతత్వ మిదం తత్వేన

పాఠస్తు సకలకోశకార సమ్మతయే సవివాదిర్యేషాం తే దేవా స్త్రిషు లోకేషు యే ప్రసిద్ధాః బ్రహ్మాది త్రయస్త్రింశత్కోటిదేవా ఇత్యర్థః కర్తారః స్తుత్యానాం స్తోతుం యోగ్యాః స్తుత్యాస్తేషాం గణనాప్రసంగసమయే గణనా సంఖ్యా తస్యాః ప్రసంగశ్చర్చా తత్సమయే స్తోత్రార్హదేవతా విచారణసమయ ఇత్యర్థః త్వామగ్రగణ్యం గణయితుం సంఖ్యాతుం యోగ్యాః గణ్యాః అగ్రే గణనాప్రారంభే గణ్యాస్తం త్రిషు లోకేషు త్వమేవాదిమస్తోత్రార్హదేవతేతియావత్ తాదృశం విదుర్జానంతి, కించ మాహాత్మ్యాగ్ర విచారణప్రకరణే మాహాత్మ్యం-మహాత్మా బుద్ధి ర్యేషాం తేషాం భావ స్తత్వం సృష్టిస్థిత్యంతసామర్థ్య మితి భావ స్తస్యాగ్రవిచారణా ప్రాథమికచర్చా తస్యాః ప్రకరణం ప్రకర్షేణ కరణం క్రియా తస్మిన్ ధానాతుషస్తోమవద్ధూతాః ధానాః క్షుద్రవ్రీహయః "అసారవత్సు ధాన్యేషు ధానాలాజేషు చ స్త్రియా" మితివైజయంతీ. తాసాం తుషా స్త్వచః 'ధాన్యత్వచి తుషః పుమా'నిత్యమరః. తేషాం స్తోమస్సమూహ స్తద్వద్ధూతాః పలాయితాస్సంతస్త్వాముత్తమోత్తమఫలం సర్వోత్తమాంతస్సారవ్రీహిం తద్విదుర్జానంతి. యథాఖలే ధాన్యశుభ్రీకరణే వాతాహతతుషాః దూరీభవంతి తద్వత్తదన్యదేవతాఃమాహాత్మ్యవిచారణకాలే దూరీకృతా ఇతి ఫలితార్థః స్తోత్రేణాలంస్తోత్రేణ సాధ్యం నాస్తీత్యర్థః మృషా అనృతం నప్రవచ్మి నవదామి యన్మయా స్తుతం తత్సత్యమితి శ్రుతిస్మృతిప్రసిద్ధమితిచ అన్యమతాకాంక్షా సాధ్యమితిచ వక్తురభిప్రాయస్య గమ్యమానత్వాత్సకలలోకసమ్మతోఽయమర్థఇతి రాద్ధాంతః.

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్య శ్రీమచ్ఛంకరాచార్య
విరచిత శివానందలహరీ సంపూర్ణా.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1937.

సంస్కృతగ్రంథములు.

ప్రతి 1-కి రూ. అ.

పురాణములు.

ప్రతిపదాంధ్రటీకాతాత్పర్యవిశేషార్థసహిత శ్రీమద్రామాయణము, షట్కాండలు, 15 వాల్యములు	...	70	0
శ్రీమద్రామాయణము, మూలము, మేలుకాకితములు 2 వాల్యములు		6	0
,, సుందరకాండము, మూలము	...	1	4
,, ఉత్తరకాండము, మేలుప్రతి	...	1	0
అధ్యాత్మరామాయణము, మూలము	...	1	0
,, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	8	0
శ్రీమద్రామాయణము, వ్యాఖ్యానచతుష్టయవిశిష్టము, 2 సంపుటములు		15	0
బాలకాండ, ఆంధ్రతాత్పర్యసహితము	...	2	0
అయోధ్యాకాండము ,,	...	3	0
ఆరణ్యకాండము ,,	...	2	0
కిష్కింధాకాండము ,,	...	2	8
సుందరకాండము ,,	...	2	0
యుద్ధకాండము ,,	...	4	0
ఉత్తరకాండము ,,	...	2	8
పద్మపురాణాంతర్గత మాఘపురాణము, ఆంధ్రతాత్పర్యసహితము		2	0
కార్తీకమాహాత్మ్యము ,,	...	0	12
కాశీమాహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	8
గయామాహాత్మ్యము, తెనుఁగువచనము	...	0	6
గరుడపురాణము, సవ్యాఖ్యానాంధ్రతాత్పర్యసహితము	...	1	0
ధనుర్మాసమాహాత్మ్యము, ఆంధ్రతాత్పర్యము	...	0	2

వైదికగ్రంథములు.

అమావాస్యాతర్పణము	...	0	1
ఆపస్తంబగృహ్యసూత్రములు	...	0	3

		ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రద్రావిడసంధ్యావందనము	...	0	2
ఋగ్వేదదేవతార్చన	...	0	2
ఋగ్వేదశ్రాద్ధప్రయోగము	...	0	4
ఋగ్వేదసంధ్యావందనము, సటీక	...	0	2
ఋగ్వేదపూర్వప్రయోగాదర్శము	...	2	0
తిథిమంత్రములు, (ఆరాధ్యులది)	...	0	2
దేవతార్చన, చిన్నసైజు	...	0	1
పంచసూక్తములు, సస్వరము	...	0	2
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, సస్వరము	...	0	12
పితృతర్పణము, చిన్నసైజు	...	0	1
బ్రహ్మయజ్ఞము, సస్వరము	...	0	2
మహాన్యాసము, చిన్నసైజు	...	0	6
మంత్రప్రశ్నములు, సస్వరము	...	0	6
మంత్రపుష్పము, సటీక	...	0	1
యజ్ఞోపవీతధారణవిధి	...	0	2
యజుర్వేదసంధ్యావందనము, మూలము	...	0	2
యజుర్వేదసంధ్యావందనము, శ్రీసూక్తము, పురుషసూక్తము, ఆంధ్రటీకాసహితము	...	0	4
,, ఆబ్దికమంత్రములు	...	0	6
యజుర్వేదసంధ్యావందనభాష్యము	...	0	8
యాజుషపూర్వప్రయోగచంద్రిక, సస్వరము	...	2	0
శ్రీవైష్ణవాహ్నికము	...	0	4
శ్రీవైష్ణవశ్రాద్ధప్రయోగము	...	0	4
రుద్రము-నమకము, చమకము, సస్వరము	...	0	2
వ్రతరత్నాకరము, ప్రథమభాగము	...	0	8
,, ద్వితీయభాగము	...	1	0
సూర్యనమస్కారము, చిన్నసైజు	...	0	1

ప్రతి 1-కి రూ. అ.

జ్యోతిషగ్రంథములు.

ఆరూఢరత్నసిద్ధాంజనము	...	0	12
కాలామృతము, మేలుప్రతి	...	1	0
గౌళిశాస్త్రము, తెనుఁగు	...	0	2
జలార్గళశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	4
జాతకచంద్రిక, గోపాలరత్నాకరము, సాంధ్రతాత్పర్యము	...	0	8
ముహూర్తదర్పణము, సటీక	...	0	12
బృహజ్జాతకము, ఆంధ్రటీకాతాత్పర్యవ్యాఖ్యానసహితము, చక్కని ప్రతి, నూతనముద్రితము	...	2	0
షోడశప్రశ్నరత్నావళి, నెపోలియన్ అనుష్ఠించిన ప్రశ్నగ్రంథమునకు తెనుఁగు	...	0	3
నక్షత్రచూడామణి, చక్కనిప్రతి	...	0	6
సర్వార్థచింతామణి, చక్కనిప్రతి	...	0	12
లఘుజాతకము, సాంధ్రతాత్పర్యము	...	0	12
భృగుసూత్రములు ,,	...	0	6
భావార్థచంద్రిక ,,	...	0	8
వృద్ధపారాశర్యము ,,	...	0	10
కేరళప్రశ్నము ,,	...	0	3
సనత్కుమారగృహవాస్తువు	...	0	3
మయవాస్తువు, సాంధ్రతాత్పర్యము	...	0	3
వాస్తుసర్వస్వము ,,	...	0	4
వనమాల (వర్షఫణి) ,,	...	0	3
స్వప్నశాస్త్రము ,,	...	0	3
సాముద్రికశాస్త్రము, సటీక	...	0	4
అష్టకవర్గు, సాంధ్రతాత్పర్యము	...	0	4
శకునశాస్త్రము (శిఖినరసింహశతకము)		0	4
సారావళి, సాంధ్రతాత్పర్యము	...	3	0

		రు.	అ.

ప్రతి 1-కి రు. అ.

ధర్మశాస్త్రములు.

అభినవషడశీతి, సవ్యాఖ్యా	...	0	10
ఆశౌచనిర్ణయము, తెనుఁగు	...	0	3
దేవలస్మృతి, సాంధ్రటీక	...	0	3
పరాశరస్మృతి, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	12
బుధస్మృతి, సాంధ్రతాత్పర్యము	...	0	2
బృహస్పతిస్మృతి ,,	...	0	3
వృద్ధపరాశరస్మృతి ,,	...	0	2
శంఖలిఖితస్మృతి, సాంధ్రతాత్పర్యము	...	0	2
శంఖధర్మస్మృతి ,,	...	0	12
హారీతస్మృతి ,,	...	0	8

వేదాంతములు.

అద్వైతసంగ్రహము, తెనుఁగువచనము	...	0	2
అపరోక్షానుభూతి, సాంధ్రతాత్పర్యము	...	0	4
అద్వైతపంచరత్నములు ,,	...	0	2
అద్వైతోపదేశపంచరత్నములు	...	0	2
అద్వైతానుభూతి	...	0	2
ఆత్మబోధము, సాంధ్రటీక	...	0	4
ఆత్మపూజ, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	1
ఆత్మవిద్యావిలాసము ,,	...	0	6
మహావాక్యదర్పణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	1	8
ఆత్మానాత్మవివేకము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	4
ఉత్తరగీతా, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	0	12
వ్రతచూడామణి, 360 వ్రతములు	...	2	0
ఉపదేశసాహస్రి, ఆంధ్రతాత్పర్యసహితము	...	2	8
పంచదశప్రకరణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	5	0
బ్రహ్మసూత్రములు, మూలము	...	0	8
,, తెనుఁగువచనము	...	12	0